ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, 19 ఆగస్టు, 2000

-- వాల్యూం --V, నంబరు –2

శక సంవత్సరము – 1922, శ్రావణం – 28

SATURDAY, THE 19TH AUGUST, 2000

-- VOL --V, NO. –2

28 - SHRAVAN, 1922 - S.E.

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్ధిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# అధికార నివేదిక

( మూడవ సమావేశము ః ఎనిమిదవ రోజు )
శనివారము, 19 ఆగస్టు, 2000
సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. ప్రభుత్వ ప్రతిపాదన
   1. కొంత మంది కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్ గురించి
   2. 18వ తేదీన సస్పెండ్ ఐన సభ్యుల సస్పెన్షన్ ఉపసంహరణ గురించి
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు

5. జీరో అవర్

6. సంతాప ప్రతిపాదనలు
   కొంత మంది మాజీ శాసన సభ్యుల మృతి పట్ల

7. ప్రభుత్వ బిల్లు
   2000, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల (సవరణ) బిల్లు

8. ప్రభుత్వ తీర్మానం
   లాటరీలపై పూర్తి నిషేధం విధించుట గురించి

9. 2000 – 2001 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
   సాధారణ చర్చ (కొనసాగింపు)

10. ప్రభుత్వ తీర్మానం
    పదకొండవ ఆర్థిక సంఘం సిఫారసుల గురించి

------------

**సభా కార్యక్రమము**

మేడమ్ స్పీకర్ :– సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోండి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు):– అధ్యక్షా, నిన్న తమరు చేసిన సస్పెన్షన్ లిస్ట్‌లో నా పేరు లేదు. Then, how did the marshals lift me. I want an apology from the marshals and from the government as well.

మేడమ్ స్పీకర్ :– దయచేసి సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోండి. రెడ్యానాయక్ గారు మీరు మాట్లాడండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్) :– అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి ప్రతిపక్షాలు, ముఖ్యముగా కాంగ్రెస్, సి.పి.ఐ. (ఎం) వారు అపారమైన, అపరిమితమైన విధంగా ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను ప్రజలు మోయలేని పరిస్థితులలో ఉన్నారని ప్రస్తావిస్తునే ఉన్నారు. పేద వారికి కూడా రెండితలు, మూడింతలుగా విద్యుత్ ఛార్జీల బిల్లులు వస్తున్నాయి.

(అంతరాయం)

గత 80 రోజుల నుండి ఈ సమస్యపై ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి గారిని పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తారా, లేదా ఒక్క మాటలో చెప్పండని విన్నవించాము.

(అంతరాయం)

నన్ను పూర్తిగా మాట్లాడనివ్వండి.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, హౌజ్‌లో నిర్ణయం తీసుకొన్నాక, హౌజ్‌లో రిజల్యూషన్ పాస్ చేసిన తరువాత, మీరు దానిని హౌజ్‌లో చదివి వినిపించిన తరువాత,సభ్యులను సస్పెండ్ చేసిన తరువాత, ఆ రిజల్యూషన్‌ని క్వశ్చన్ చేసే అధికారం ఈ సభలో ఎవరికీ లేదు. గౌరవ సభ్యులు ( కాంగ్రేస్ ) డిబేట్‌లో పార్టిసిపేట్ చేయదలచుకొంటే ఎజండా ప్రకారంగా క్వశ్చన్ అవర్ ఉంది. దీంట్లో పార్టిసిపేట్ చేయండి. నిన్న జరిగిన ఇష్యూపై వారు మాట్లాడితే మాత్రం పర్మిట్ చేయకండని గౌరవ అధ్యక్షుల వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- రెడ్యానాయక్ గారు మాట్లాడుతుంటే మైక్ కట్ చేశారు.

(అంతరాయం )

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- గౌరవ ముఖ్యమంత్రి గారు ససేమిరా విద్యుత్ ఛార్జీలను తగ్గించమన్నారు. ఈ రోజు పేపర్ చూడండి.

(అంతరాయం )

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I have a point of submission. Once the resolution is passed by this august House, it cann't be questioned. As per the agenda, you have posted the Question Hour today, let it be taken-up now.

(అంతరాయం )

That subject was over yesterday itself. The Government has also given its reply. The Members have no right to re-open it again. If they want to participate in the regular agenda of the House, let them do it, we have no objection.

( Interruptions)

మేడమ్ స్పీకర్ :- ఆ సబ్జక్టుపై డిస్కషన్ అయిపోయింది. ముఖ్యమంత్రి గారు రిప్లయి ఇవ్వడం జరిగింది. బడ్జటుపై మీకు మాట్లాడే అవకాశం వస్తుంది. మీరు అప్పుడు మాట్లాడవచ్చు. Please resume your seats.

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, దాదాపు 5,6 రోజుల నుండి క్వశ్చన్ అవర్ రావడం లేదు. ఇతర బిజినెస్ కూడా టేకప్ చేయలేదు. ఇక్కడున్న 70 మంది మూడు బ్యాచెస్‌గా తయారై 21 రోజులు అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ని స్టాల్ చేస్తామంటే more than half of the Assembly time will be lost. ఇది కరెక్ట్ కాదు. నిన్ననే ఆ సబ్జక్ట్ క్లోజ్ అయిపోయింది. దీనిపై మాట్లాడడానికి ఎవరికీ హక్కు లేదు. Therefore, that cannot be re-opened again. రెగ్యులర్ ఎజండా ఉంది. దీంట్లో వార్ని పార్టిసిపేట్ చేస్తే చేయమనండి.

(అంతరాయం )

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- సమస్య తీవ్రతను గుర్తించి ముఖ్యమంత్రి గారు హౌజ్ కమిటీ వేశారు. హౌజ్ కమిటీ రిపోర్ట్ వచ్చే వరకైనా, పెంచిన విద్యుత్ ఛార్జీలను నిలుపు చేసే బాధ్యత ప్రభుత్వం పైన ఉందా ? లేదా ?

(అంతరాయం )

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :-నన్ను కంప్లీట్ చేయనీయండి.

మేడమ్ స్పీకర్ :- ముఖ్యమంత్రి గారు నిన్న వారివ్వాల్సిన రిప్లయి ఇచ్చారు. మీరింకా మాట్లాడాలనుకొంటే బడ్జెటుపై మాట్లాడండి.

(అంతరాయం )

ఉ.8.40

(అంతరాయం )

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, the terms of referene of the House Committee will be decided by the Speaker.

మేడమ్ స్పీకర్:- వాళ్ల రిప్లయ్‌లో వాళ్లు చెప్పేశారు. మీరు కూర్చోండి.

శ్రీ టి. జీవన రెడ్డి:- అధ్యక్షా, కమిటీ వేసారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- మీరు కూర్చోండి. Question No 440.

(కాంగ్రెసు పార్టీ సభ్యులంతా పోడియం వద్దకు వెళ్లి '' ఉయ్ వాంట్ రోల్ బ్యాక్, ప్రజాహక్కులను కాపాడండి. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి'' అని నినాదాలు చేయసాగారు )

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- మీ మీ స్థానాలలో కూర్చోండి.

( కాంగ్రెసు సభ్యులంతా పోడియం నుండి వెళ్లి తమ స్థానాలలో కూర్చున్నారు)

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, my request to you is that you kindly revoke the suspension of Congress Party, CPI (M) and CPI - ML (New Demoracy) Lelgislators , as the presence of the largest Opposition Party is very much required for the democracy to be vibrant. Madam Speaker, it is very unfortunate that some of the Legislators who did not attend to the House are also suspended. While suspending the Legislators, it is the bounden duty and responsibility of the Hon'ble Minister for Legislative Affairs to ensure that who has attended and who has not attended the House. Just randomly, the Government can't name and suspend the Legislators. Madam Speaker, I once again request you to kindly revoke the suspension.

SRI Y. RAMAKRISHNUDU: If you see the approach of the Congress Party Members who have come today to the House, it will be very clear. But, both should go simultaneously. ఒవైసీగారు చెప్పిన దానికి నేను అంగీకరిస్తున్నాను. వారన్నట్లుగా సస్పెన్షనును రివోక్ చేయడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇప్పుడు జరుగుతున్నది దృష్టిలోకి తీసుకోవాలి, ముందుగా వాళ్లంతా వాళ్ల సీట్లలో కూర్చోమనండి. నిన్న ఎవరైతే సస్పెండ్ చేయబడ్డారో వాళ్ల సస్పెన్షనును రివోక్‌చేయమని ఒవైసీగారన్నారు. But, where does it end? Let Sri Asaduddin Owaisi take responsibility to ensure the running of this House without any interruptions from the Opposition Parties. Already, the Chair has posted Questions and other agenda for the day. Let them come and participate in the regular business of the House. I have no objection.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the parliamentary practices clearly say that this august House is being mostly used by the Government and the Cabinet Ministers. Under the circumstances, Madam Speaker, how can I take the responsibility of running this House? I can't give guarantee for so many things to be done in this House. It is the bounden duty and responsibility of the Government to protect the interests of the Opposition Parties irrespective of any political party. Madam Speaker, you are the repository of the powers and privileges of this august House. You kindly see that the suspension is revoked.

ఉ.8.50

శ్రీ వై. రామకృష్ణుడు: కాకపోతే ఇప్పుడు వెల్‌లోకి వస్తునటువంటి వారు నిన్న సస్పెండు అయినటువంటి సభ్యులు ఒకటే పార్టీకి సంబంధించిన వాళ్లు. రెండు గ్రూపులు, మూడు గ్రూపులుగా వచ్చి సభా సమయం వృధా చేయడం మంచి పద్దతి కాదు. మాకు సస్పెషన్ రిటక్ చేయడానికి అభ్యంతరం లేదు. మీరు నిర్ణయం తీసుకోవచ్చు. ఇవాళ చేస్తున్నటువంటి ఈ కార్యక్రమం చూస్తుంటే సస్పెండు అవడంకోసం ఇంకో బ్యాచ్ బయట వుంది. ఆ బ్యాచ్ రావడం వాళ్లు సస్పెండు కావడం .... ఎన్ని రోజులు ,ఎన్ని గంటలు ఈ విధంగా సభా సమాయాన్ని వృధా చేసుకొంటాము అన్న బాధ తప్ప మరొకటి కాదు. అదే కాకుండా సాయంత్రం 11వ ఫైనాన్సు కమీషన్ మీద చర్చ వుంది. అన్ని పార్టీల వాళ్లు దాంట్లో పార్టిసిపేటు చేయాలని మా ఆలోచన, వారి అభిప్రాయాలు కూడా చెప్పాలి.

శ్రీఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ హౌస్ ప్రారంభంకాగానే మిమ్ములను రిక్వెస్టు చేద్దామని అనుకొంటే మైక్ దొరకలేదు. మెయిన్ ఆపోజిషన్ పార్టీ వాళ్లని నిన్న చాలా మందిని సస్పెండు చేసారు . వాళ్లు అందరూ కూడా ఈ రోజు రాలేదు. మనం బడ్జెటు మీద డిస్‌కస్ చేయాలి , సాయంత్రం 11వ ఆర్థిక కమీషన్ మీద డిస్‌కస్ చేయాలి ముఖ్యమైన ఇష్యూస్ ఉన్నాయి. డెమొక్రటిక్ సిష్టమ్‌లో ప్రొటెస్టుచేసేటటువంటి సిష్టమ్ వుంది ఆ రకంగా చేసుకోవచ్చు. నిన్న వారు ప్రొటెస్టు చేసినప్పుడు వారిని సస్పెండు చేసినప్పుడు మంత్రిగారు ముందు ఒక్క రోజు అన్నారు, తరువాత తీరా 3 రోజులు అన్నారు. మూడు రోజులు సస్పెండు చేయడం అంటే సరైనటువంటిదని నాకు అనిపించడంలేదు. బడ్జెటు మీద కూడా మనం డిస్‌కస్ చేయాలి చాలా ముఖ్యమైన ఇష్యూస్ ఉన్నాయి. వాళ్లు అందరు ఉన్నప్పుడు చర్చించుకోవడం మంచిది. సాయంత్రం 11వ ఫైనాన్సు కమీషన్ మీద చర్చ ఉన్నది. దానిని దృష్టిలో పెట్టుకొని ఉన్నటువంటి సస్పెషన్‌ను కుదించి, ఎత్తివేయాలని నేను మనవిచేస్తున్నాను.అదే రకంగా నేను

రాజశేఖరరెడ్డిగారిని మిగతా  వాళ్లను రిక్వెస్టు చేస్తున్నాను. మనం యాజిటేషన్ చేయడానికి పార్టీస్‌కు వాళ్ల యొక్క కార్యక్రమాలు ఉన్నాయి. డిఫరెంటు ఫోరమ్స్ ఉన్నాయి, డెమోక్రటిక్ సిస్టమ్‌లో  అసెంబ్లీ ఒక ఫోరమ్.  అసెంబ్లీలో  రైజ్ చేయడానికి మనకు అవకాశం వుంది. కాబట్టి వారు నిరాహారదీక్షను ఉపసంహరించుకొని వచ్చి  ఇక్కడ ఇష్యూస్ మీద పార్టిసిపేటు చేయాలి. ఈ ప్రభుత్వం చేసేటటువంటి తప్పులు,సలహాలు పాజిటివ్  దాంట్లో ఉన్నాసరే  ప్రభుత్వ దృష్టికి ప్రజల దృష్టికి తీసుకొని వచ్చే సరైనటువంటి ఫోరమ్‌గా దీనిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం కొరకు ఈ రోజు సాయంత్రం వారిని పార్టిసిపేటు చేయాలని నేను మా  తరఫున  సవినయంగా రిక్వెస్టుచేస్తున్నాను.

శ్రీ వై రామకృష్ణుడు: అధ్యక్షా,  నేను కూడా ఫీలు అవుతుంది అదే ఎందుచేత అంటే  11వ ఆర్థిక సంఘం మీద చర్చ జరగవలసియున్నది , ప్రధాన ప్రతిపక్షం వారు అందరూ కూడా ఉండాలి వారి యొక్క అభిప్రాయాలు చెప్పాలి. మిగతా పార్టీస్ సభ్యులు కూడా వారి అభిప్రాయాలు చెప్పాలి. మేము మొదటి నుంచి కూడా  ఎంత తొందరగా ఒక్కొక సబ్జెక్టు క్లోజ్ చేసుకొంటూ మిగతా సబ్జెక్సులోకి వెళ్లాలి  అనే ఉద్దేశంతో ఉన్నాము.  స్టేటుకు, ప్రాంతాలకు సంబంధించినటువంటి విషయాలు ఉన్నాయి. ఇవి అన్నీ చర్చించుకోవాలి. ఇప్పటికే 7 రోజులు పూర్తి చేసుకొన్నాము.  7 రోజులు కూడా  ప్రధానమైనటువంటి చర్చ సరైనటువంటి సబ్జక్టు  కూడా రాలేదు.క్వొశ్చన్ అవర్, 304,74, జీరో అవర్ ఇవి అన్నీ కూడా పోయాయి.సభ్యులయొక్క  హక్కులు అన్నీ కూడా వాళ్లు వినియోగించుకోకుండానే  7 రోజులు పోయాయి. ఫర్దర్‌గా మనం లూజ్ అవడానికి మనం ప్రిపేర్డ్‌గా లేము.

XI Finance Commission is also a State issue and it is a very important issue  in which everybody is expected to participate. మాకు ఏమి అభ్యంతరంలేదు నిన్న జరిగిన దానికి మాకు విచారంగానే వున్నది. మేము రిజల్యూషన్ మువ్ చేశాము. రిటక్ చేయమని గౌరవ సభ్యులు అడిగారు,రిటక్ చేయండి మాకు ఏమి అభ్యంతరం లేదు. We are appealing  through this House to the Members who are on agitation to come to the House and participate in the proceedings of the day.

శ్రీ టి .జీవన్‌రెడ్డి : అధ్యక్షా, పెంచిన విద్యుత్ చార్జీల పట్ల  ఆందోళన చెందుతున్నటువంటి ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు నిన్నటిరోజు హౌస్ కమిటీ వేయడానికి అంగీకరించారు.

(అంతరాయం)

ఈ హౌస్ కమిటీ వేయడానికి అంగీకరించి ఈ సమస్య తీవ్రత గుర్తించినట్లు మనకు కనపడుతుంది.ఈ హౌస్ కమిటి మిగతా రాష్ట్రాలలో  ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి రిపోర్టు సబ్‌మిట్ చేయడానికి  ఒక మాసం కంటే ఎక్కువ పట్టకపోవచ్చు. నిన్న శాసనసభా మంత్రిగారు ఏమన్నారు అంటే    terms of reference would be decided by the Hon'ble Chair.  మా అభిప్రాయం ఏమంటే ఈ హౌస్ కమిటి రిపోర్టు వచ్చేంతవరకు  పెంచినటువంటి విధ్యుత్ చార్జీలు నిలుపు చేయమని అంటున్నాము.ఈ హౌస్ కమిటి రిపోర్టు  సభకు సమర్పించడం జరుతుంది .  ఈ హౌస్ కమిటిలో పాలకపక్ష సభ్యులు మెజారిటీ ఉంటారు.   వారి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొంటారు. మా అభిప్రాయం కూడా మేము చెప్పడానికి అవకాశం ఉంటుంది వాస్తవాలు కమిటీ ద్వారా వెలుగులోకి వస్తాయి. ఆంధ్ర రాష్ట్రంలోపల  సంస్కరణలవల్ల మెరుగైనటువంటి  విధ్యుత్ తక్కువ ధరల లోపల విద్యుత్ అందచేయడం జరుగుతుందని చెప్పి తీసుకురావడం జరిగింది.పేదప్రజానీకంపై విపరీతంగాభారం పడుతున్నది . ముఖ్యమంత్రిగారు  కేవలం 15 శాతం మాత్రమే పెంచుతామని చెప్పారు కానీ,  వాస్తవంగా  ఆ పెంపు 40 నుంచి 70 శాతానికి పోతుంది.

MADAM SPEAKER:  No, I don't allow.

SRI Y.RAMAKRISHNUDU: I would like to know from the Chair as to whether the subject is reopened.

MADAM SPEAKER: It is already over.

SRI Y.RAMAKRISHNUDU: When the Subject was already closed yesterday, Members are not supposed to reopen the subject.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: Please resume your seats. మీరు ఎంతవరకు మాట్లాడతామంటే అంతవరకు అవకాశం ఇస్తామాండీ? No, I won't allow anybody. ఎంతసేపండీ మీరు చెప్పాల్సింది చెప్పారు. మళ్లా మీరు స్పీచ్ ఇస్తే ఎట్లా? పూర్తి అయిన చర్చను మళ్లీ మొదలు పెడితే ఎట్లా?

శ్రీ వై .రామకృష్ణుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తమ రిప్లయిలో హౌస్ కమిటీ వేసామని చాలా సుస్పష్టంగా చెప్పారు. హౌస్ కమిటి చర్చ చేస్తుంది. వాళ్లయొక్క రికమెండేషన్సు ఇస్తారు. ఆ రికమెండేష న్సును మళ్లీ గవర్నమెంటు పరిశీలిస్తుంది. పరిశీలించిన తరువాత జనవరిలో రెగ్యులేటరీ కమీషన్ వస్తుంది. రెగ్యులేటరీ కమీషన్ ముందు ప్రభుత్వ ం వ్యూస్, హౌస్ కమిటీ వ్యూస్ చెప్పడానికి అవకాశం ఉంటుంది. నిన్న క్లోజ్ చేసిన తరువాత Members have no right to reopen the subject today.

MADAM SPEAKER: Let us go to Question Hour.

(At this stage, Members belonging to the Congress Party rushed to the podium.)

ఉ.9.00

(అంతరాయం)

ఎంతసేపు మాట్లాడతారండీ? Please resume your seats.

శ్రీ వై. రామకృష్ణుడు: ఓవైసిగారు కూడా నిలబడ్డారు. ఓవైసిగారు చెప్పిన ప్రకారం మేము తప్పకుండా అన్నివిధాల పరిశీలిస్తాము. ఓవైసిగారి మాట, మీ మాట ఖాతరు చేయకుండా ప్రొసీడింగ్స్ స్టాల్ చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. Once again I appeal to the Members through you to resume their seats and participate in the proceedings.

( ఈ సందర్భంగా పోడియంవద్ద గుమికూడిన కాంగ్రెస్ శాసనసభ్యులనుంచి "We want justice", "We demand roll back" , ''పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'' మరియు ''ప్రతిపక్షాల గొంతును ప్రభుత్వం నొక్కేస్తుంది'' అని నినాదాలు )

SRI Y. RAMAKRISHNUDU: I request Sri Asaduddin Owaisi to appeal to the Members because he defended their cause. They are not listening.

SRI ASADUDDIN OWAISI: How can I give guarantee on behalf of them? I am only requesting the Chair to revoke the suspension order.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, దయచేసి మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు: మేడమ్ స్పీకర్, అంతకుముందు మాట్లాడిన గౌరవ శాసనసభ్యులకు అప్పీలు చేయటానికి అవకాశం ఇస్తే వారి అప్పీలునైనా వింటారో, లేదో చూద్దాం.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, till yesterday the Opposition Parties were demanding for roll back. Now they have come up with a proposal seeking suspension of the implementation of the hike in power tariff. We have bogged down from roll back to suspension. Therefore, the Ruling Party and the Opposition Parties should come half way through. We can do it. It is an important issue involving peoples problems. It is not a matter of egos. Madam Speaker, the reply given by the Hon'ble Chief Minister yesterday was inconclusive. Our demand was not considered to. The Chief Minister did not say anything about it. Madam Speaker, I once again request through you that let it be half way through.

( అంతరాయం )

శ్రీ ఎ. వివేకానందరెడ్డి (నెల్లూరు): మమ్మల్ని మాట్లాడనీయండి.

మేడమ్ స్పీకర్: మీరందరూ సహకరిస్తేనే సభ సక్రమంగా జరుగుతుంది. ఇలా స్పీకర్ పోడియంవద్దకు వచ్చి గొడవ చేస్తే మీకు చెడ్డ పేరు వస్తుంది. వెళ్లి కూర్చోండి, మీరందరూ సహకరించాలి. సభను సక్రమంగా నడిపించటం ఒక్కరి రెస్పాన్సిబిలిటి కాదు, అన్ని పక్షాలకు సంబంధించిన సభ్యుల రెస్పాన్సిబిలిటి.

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్): మేడమ్ స్పీకర్, కాంగ్రెస్ సభ్యులు వచ్చి వారివారి సీట్లలో కూర్చో వలసినదిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

MADAM SPEAKER: Please resume your seats.

( ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు పోడియంను వదిలి వెళ్లి తమతమ సీట్లలో ఆసీనులయ్యారు )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: నేను ఇంతకుముందే రిక్వెస్ట్ చేశాను మేడమ్ స్పీకర్. చాలామంది సభ్యులు మూడు రోజులపాటు సస్పెండై నిన్న బయటకు వెళ్లారు. వారు 'ఇన్‌డెఫినెట్ ఫాస్టింగ్' చేస్తున్నారు. నా రిక్వెస్ట్ ఏమంటే వారు కూడా వచ్చి సభలో కూర్చుని డిస్కషన్స్‌లో పాలుపంచుకుంటే బాగుంటుంది. కాబట్టి వారి సస్పెన్షన్ రివోక్‌చేయాలని కోరుతున్నాను. అందరూ ఉన్నప్పుడే చర్చలు అర్థవంతంగా ఉంటాయి. అదేవిధంగా సస్పెన్షన్ రివోక్ చేసి వారందరూ కూడా సభలోకి వచ్చేంతవరకు మిగిలిన సభ్యులు సహకరించాలి.

మేడమ్ స్పీకర్: సక్రమంగా సభ జరగటానికి అందరూ సహకరించాలని మీ అపోజిషన్ పార్టీలవారంతా చెప్పాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అదే చెబుతున్నాను కదా. సస్పెండైన సభ్యులు ఉన్నారు. వారి సస్పెన్షన్‌ను రివోక్ చేయటానికి మిగిలినవారు సహకరించాలి. వారు కూడా వస్తారు, వచ్చిన తరువాత ఈ సభను సక్రమంగా నిర్వహించుకోవటానికి అందరూ సహకరించండని కోరుతున్నాను. సస్పెన్షన్ రివోక్ చేసిన తరువాత, అందరూ వచ్చిన తరువాత విషయాలు మాట్లాడవచ్చు. అయితే పాజిటివ్‌గా అసెంబ్లీని నడిపించటానికి అందరూ సహకరించాలి. సస్పెన్షన్ ఎత్తివేయాలి. అయితే మధ్యలో ఈరకంగా చేయకూడదని, సభ సక్రమంగా నడవటానికి సహకరించమని గౌరవసభ్యులకు విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు: నిన్న సబ్జక్ట్ చాలా క్లియర్‌గా ఎండ్ అయినది. దాదాపు 7 రోజులు అదే పాయింట్ మీద డిస్కస్ చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు చాలా కేటగారికల్‌గా రిప్లై ఇచ్చారు. Therefore, the subject has ended yesterday itself and there is no question of reopening the subject. సస్పెన్షన్‌ను రివోక్ చేయటానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఈరోజు ఎజెండా ఉంది. వారు హౌస్‌లోకి వచ్చి ఈరోజు ఎజెండాలో పార్టిసిపేట్ చేస్తామంటే మాకెటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: మేడమ్ స్పీకర్, ఈ పెంచిన విద్యుత్ ఛార్జీల సమస్య తీవ్రతను గుర్తించి ........................

(అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU: I have categorically stated that the subject cannot be reopened. Another point I would like to stress on the Floor of the House is that we also request the Members who are under suspension to come to the House and participate in the Discussion on the XI Finance Commission. The discussion pertaining to the XI Finance Commission is very important. It pertains to the State and it has to be discussed on the Floor of the House and the House is expected to pass an Unanimous Resolution. Therefore, వారిపై సస్పెన్షన్‌ను రివోక్ చేయండి, వీరిని కూడా కామ్‌గా ఉండమనండి. ఈరోజు ఎజెండాలో పార్టిసిపేట్ చేయమనండి, మాకెటుంవటి అభ్యంతరం లేదు. If they have any interest in the State, if they have any interest in the interests of the people, they can come and participate in the discussion and see that an Unanimous Resolution is passed. We have no objection.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: సమస్య తీవ్రతను గుర్తించి గౌరవ ముఖ్యమంత్రిగారు హౌస్ కమిటీని వేసారు. హౌస్ కమిటి వేసిన సందర్భంగా హౌస్ కమిటి రిపోర్ట్ ఇచ్చేంతవరకు రేట్లు నిలుపుచేయమని కోరాము. It is not only a demand from the main Opposition Party, but also this demand is from both B.J.P. and M.I.M. Parties.

ఉ.9.10

అధ్యక్షా, మేము ఏమి అడుగుతున్నామంటే, మీరు వేసిన హౌస్ కమిటి రిపోర్టు వచ్చేంత వరకు ఈ పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయాలని కోరాం, దానికి లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ హౌస్ కమిటీకి సంబంధించిన టెర్మ్స్ అండ్ రెఫరెన్సెస్‌ను స్పీకర్‌గారు నిర్ణయిస్తారు, ప్రస్తుతం ఇష్యూ మీముందు ఉంది , సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించి హౌస్ కమిటి వేయడానికి ఒప్పుకున్నది. But, we are not demanding roll back now. We are demandig only suspension of the present hike till the submission of the House Committee Report**.** ముఖ్యమంత్రిగారికి ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజల పట్ల అభిమానం వుంటే, వారి సమస్యల పట్ల నిజంగా ఆసక్తి వుంటే, వెంటనే ఈ పెంచిన విద్యుత్ ఛార్జీలను

సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం . మేము ఆరోజు ఒక హెచ్.పి. రేటును రూ.50 నుంచి రూ.75 కు పెంచితేనే ఈ తెలుగుదేశం పార్టీ వాళ్లు ఆందోళన చేసారు, కాని ఈనాడు వీళ్లు రూ .150 నుంచి రూ.250కి, రూ.250 నుంచి రూ.400 కు పెంచారు , 15 శాతం మేరకు పెంచారు.

శ్రీ వై.రామకృష్ణుడు:- హౌస్ కమిటి వేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్న తర్వాత, దానికి సంబంధించిన టెర్మ్ ఆఫ్ రెఫరెన్సెస్ ను ఈ సభలో నిర్ణయించరు, మీ ఛేంబర్‌లోకి మమ్ములను, వాళ్లను పిలిపించి మాట్లాడిన తర్వాత మీరు నిర్ణయిస్తారు, మీ ఛేంబర్‌లో వారు ఏదైనా చెబుతే, దాన్ని మీరు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు . హౌస్ కమిటీకి సంబంధంచిన టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్సెను ఈ సభలో నిర్ణయించే సాంప్రదాయం గత 50 ఏళ్లలో లేదు.

శ్రీ టి .జీవన్‌రెడ్డి :- మేము ఒక్కరమే డిమాండ్ చేయడం లేదు, ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా ఈ పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయాలని కోరుతున్నారు, కాబట్టి హౌస్ కమిటి రిపోర్టు వచ్చేంత వరకు ఈ పెంచిన రేట్లను అబయన్స్‌లో పెట్టి, ఆతర్వాత ఏమి చేయాలో నిర్ణయం చేద్దాం .

శ్రీ డి.ఎస్ .రెడ్యానాయక్:- మేడమ్, మీరు దయచేసి గవర్నమెంటును ఆదేశించండి , హౌస్ కమిటి రిపోర్టు వచ్చేంతవరకు పెంచిన రేట్లను ఉపసంహరించుకోమని చెప్పండి, ఆతర్వాత ప్రభుత్వం ఏమి చేసినా దానికి మేము కూడా సహకరిస్తాం .

శ్రీ టి .జీవన్‌రెడ్డి:- ఈ ప్రభుత్వానికి పేద ప్రజలపట్ల చిత్తశుద్ధి *లేదు,* పెంచిన విద్యుత్ రేట్లను సస్పెండ్ చేయాలి.

మేడమ్ స్పీకర్:- జీవన్‌రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- మేడమ్, మాకు మైకు ఇవ్వరా?

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు లేచి నిలబడ్డారు)

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- సభాసంఘం రిపోర్టు వచ్చేంత వరకు పెంచిన ఛార్జీలను సస్పెండ్ చేయాలని కోరుతున్నాం, ఓల్డ్ ఎ .ఎల్.ఎ . క్వార్టర్స్‌లో మాపార్టీకి చెందిన ప్రతిపక్ష నాయకులు, మహిళా శాసనసభ్యులతో సహా 70 మంది ఈవిషయంపై నిరవధిక ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే ముఖ్యమంత్రిగారు స్పందించరా?

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- 70 మంది శాసనసభ్యులు ఈ విషయంపై నిరవధిక ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు మేడమ్, పెంచిన రేట్లను సస్పెండ్ చేయాలని మీరు గవర్నమెంటును ఆదేశించండి.

మేడమ్ స్పీకర్:- నేను ప్రభుత్వానికి రేట్లు సస్పెండ్ చేయమని ఎలా చెబుతాను, దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- అధ్యక్షా, మీరు సభాసంఘాన్ని వేసారు, ఆ సభాసంఘం తన రిపోర్టు ఇచ్చేంత వరకు పెంచిన రేట్లను ఉపసంహరించమని ప్రభుత్వాన్ని మీరు ఆదేశించండి.

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, వారు చెప్పేదేమీ పద్ధతిగా లేదు, సమాధానం కావాలి, హౌస్ కమిటీ కావాలని వారు డిమాండ్ చేస్తే, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు, హౌస్ కమిటీ వేయాలని కూడా ప్రతిపాదించారు, మళ్లీ ఇపుడు గొడవ చేస్తున్నారు, ఇది మంచి పద్ధతి కాదు.

SRI ASADUDDIN OWAISI:Madam, the Opposition has come down from roll back to suspension.

MADAM SPEAKER: Please resume your seat.

SRI ASADUDDIN OWAISI:Madam, the terms of reference can be decided in your Chambers. The Opposition has come down from the demand of Roll back to suspension.Why can't the Government come down on its stand?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నిన్న అందరమూ డిస్కస్ చేసాం, ఈరోజు 8వ రోజు, నిన్న డిస్కస్ చేసిన తర్వాత కొంతమంది సభ్యులు సస్పెండ్ కావడం జరిగింది. మేము చాలా స్పష్టంగా చెప్పాం, హౌస్ కమిటి వేశాం, సస్పెండ్ కాని కొంతమంది సభ్యులు మళ్లీ ఈరోజు సబ్జెక్టును రీఓపెన్ చేయాలని కోరడం మంచి పద్ధతి కాదు, చాలా ముఖ్యమైన సబ్జెక్ట్స్ వున్నాయి, ఇప్పటికే 8 రోజుల సమయం అయిపోయింది. ఈసంవత్సరం జీరో బేస్డ్ బడ్జెట్ పెట్టుకున్నాం, సాయంత్రం 11వ ఫైనాన్స్ కమిషన్ గురించి మాట్లాడాలి, మనకు వచ్చే వనరుల్లో ప్రతి సంవత్సరం దాదాపు రూ.738 కోట్లను కోల్పోయే పరిస్థితి వుంది, అయిదు సంవత్సరాలకు కలిపి దగ్గర దగ్గరగా రూ.3700 కోట్లు పోతోంది. ఈరోజు బిజినెస్ కూడా చాలా వుంది, నేను మిమ్ములను ఒక్కటే కోరుతున్నాను. మీరేమో రేట్లను సస్పెండ్ చేయాలంటున్నారు. నేను చెప్పేది కూడా వినండి.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం లోకి వచ్చారు)

చాలా ముఖ్యమైన ఇష్యూలున్నాయి , ఈరోజు సాయంత్రం బిజినెస్ వుంది, మీరు ఈవిధంగా హౌస్‌లో చేస్తుంటే, హౌస్‌ను ఏవిధంగా రన్ చేస్తారో దయచేసి ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈ హౌస్ ఒక వ్యక్తి ప్రాపర్టీ కాదు, ఇది ప్రజా సమస్యలను చర్చించే వేదిక, ఇది ఒక వ్యక్తి కోసం కాదు, సస్పెండ్ అయిన ప్రతిపక్ష నాయకులను హౌస్‌లోకి పిలిస్తే మాకెటువంటి అభ్యంతరం లేదు.

(పోడియంలో ఉన్న కాంగ్రెస్ సభ్యులనుంచి ''ప్రతిపక్షాల గొంతు నొక్కవద్దు''- అంటూ గట్టిగా నినాదాలు)

ప్రభుత్వ ప్రతిపాదనలు

1. కొంతమంది కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు అప్పీల్ చేశారు, నేను కూడా అప్పీల్ చేసాను, మిగతా సభ్యులు కూడా అప్పీలు చేసారు, అయినా వారు వినడం లేదు. Therefore, I have no other alternative but to move motion under Rule 300.

Madam, I beg to move:

'That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members named by the Hon'ble Speaker be suspended from the servi ce of the House for the Morning Session.

Sri M.Budda Prasad, Sri Jaleel Khan, Sri T. Jeevan Reddy, Sri N. Kiran Kumar Reddy, Sri J.Krishna Rao, Sri D.S. Redya Naik, Sri Y.G. Sivarama Reddy, Sri N. Sreedhar Reddy, Sri N.Uttam Kumar Reddy, Sri K.Venkata Reddy, Sri M.Venkata Ramana Rao, Sri Bomma Venkateswar, Sri P.Venugopal Reddy and Sri Anam Vivekananda Reddy.'

MADAM SPEAKER: Motion moved. The question is:

'That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members named by the Hon'ble Speaker be suspended from the servi ce of the House for the Morning Session.

Sri M.Budda Prasad, Sri Jaleel Khan, Sri T. Jeevan Reddy, Sri N. Kiran Kumar Reddy, Sri J.Krishna Rao, Sri D.S. Redya Naik, Sri Y.G. Sivarama Reddy, Sri N. Sreedhar Reddy, Sri N.Uttam Kumar Reddy, Sri K.Venkata Reddy, Sri M.Venkata Ramana Rao, Sri Bomma Venkateswar, Sri P.Venugopal Reddy and Sri Anam Vivekananda Reddy.'

(Pause)

The motion was adopted and the Members were suspended from the Service of the House for the Morning Session.

( The suspended Members continued to shout slogans of 'We demand roll back' repeatedly.)

(At this juncture, Sri T. Jeevan Reddy tore some papers into pieces and threw up while he was being carried out of the House by the Marshals.)

ఉ. 9 .20

2. 18 వ తేదీన సస్పెండ్ అయిన సభ్యుల సస్పెన్షన్ ఉపసంహరణ గురించి

SRI Y. RAMAKRISHNUDU: Madam, I beg to move:

'That under Proviso to Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the suspension of the following Members who were suspended from the House for three days on 18th August,2000 be revoked.

Smt.Galla Aruna Kumari, Sri S.Chandrasekhar, Sri R.Chenga Reddy, Dr.G. Chinna Reddy, Sri N.Diwakar Rao,Sri J.C.Diwakara Reddy, Sri Fareeduddin, Sri G.Gaddenna, Sri D.Gopal, Sri P.Goverdhan Reddy, Sri Gurunatha Reddy, Sri M.Hanumantha Rao, Smt.P,Sabitha, Sri A.Indrakaran Reddy, Sri P.Jagan MohanRao, Sri K.Jana Reddy, Sri P.Kista Reddy, Smt.G. Kuthuhalamma, Sri Kanna Lakshminarayana, Sri P.Lakshmaiah, Sri M. Mareppa, Dr.M.V. Mysoora Reddy, Sri K. Nagarjuna Reddy, Sri R. Papa Rao, Sri S.Pitchi Reddy, Sri.K.Prabhakar Reddy, Sri D.Prasada Rao, Sri.N .Raghuveera Reddy, Sri D.Raghya Naik, Sri N.Rajalingam, Smt.N.Rajyalakshmi, Sri P.Ramachandra Reddy, Sri Ch.Ramakrishna Reddy, Sri . Rama Mohan Rao, Sri Anam Ramanarayana Reddy, Sri G.S. Rao, Sri J.Ratnakar Rao, Sri P.Sambasiva Raju, Sri.B.Saraiah, Sri K.Satyanarayana

Goud,Sri B.Satya Rao, Dr.P.Shankar Rao,Sri M.Sivunnaidu, Sri D.Sridhar Babu, Sri D.Srinivas, Sri R.Sreenivasu, Sri Sudarshan Reddy, Smt.V.Suneetha Reddy, Smt.K.Surekha, Sri K.Surya Pratapa Reddy, Sri S.Udaya Bhanu, Sri N.Varadarajulu Reddy, Sri P.Veeraiah, Sri G.Venkata Reddy, Sri R.Venkata Reddy, Sri Pinnamaneni Venkateswara Rao, Sri Vanama Venkateswara Rao, Sri S.Vijaya Rama Raju, Sri A.Vittal Reddy, Sri N.Narasimhaiah, Sri S. Rajaiah and Sri Gummadi Narasaiah.'

MADAM SPEAKER: Motion moved. The question is:

'That under Proviso to Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the suspension of the following Members who were suspended from the House for three days on 18th August,2000 be revoked.

Smt.Galla Aruna Kumari, Sri S.Chandrasekhar, Sri R.Chenga Reddy, Dr.G. Chinna Reddy, Sri N.Diwakar Rao,Sri J.C.Diwakara Reddy, Sri Fareeduddin, Sri G.Gaddenna, Sri D.Gopal, Sri P.Goverdhan Reddy, Sri Gurunatha Reddy, Sri M.Hanumantha Rao, Smt.P,Sabitha, Sri A.Indrakaran Reddy, Sri P.Jagan MohanRao, Sri K.Jana Reddy, Sri P.Kista Reddy, Smt.G. Kuthuhalamma, Sri Kanna Lakshminarayana, Sri P.Lakshmaiah, Sri M. Mareppa, Dr.M.V. Mysoora Reddy, Sri K. Nagarjuna Reddy, Sri R. Papa Rao, Sri S.Pitchi Reddy, Sri.K.Prabhakar Reddy, Sri D.Prasada Rao, Sri.N .Raghuveera Reddy, Sri D.Raghya Naik, Sri N.Rajalingam, Smt.N.Rajyalakshmi, Sri P.Ramachandra Reddy, Sri Ch.Ramakrishna Reddy, Sri . Rama Mohan Rao, Sri Anam Ramanarayana Reddy, Sri G.S. Rao, Sri J.Ratnakar Rao, Sri P.Sambasiva Raju, Sri.B.Saraiah, Sri K.Satyanarayana Goud,Sri B.Satya Rao, Dr.P.Shankar Rao,Sri M.Sivunnaidu, Sri D.Sridhar Babu, Sri D.Srinivas, Sri R.Sreenivasu, Sri Sudarshan Reddy, Smt.V.Suneetha Reddy, Smt.K.Surekha, Sri K.Surya Pratapa Reddy, Sri S.Udaya Bhanu, Sri N.Varadarajulu Reddy, Sri P.Veeraiah, Sri G.Venkata Reddy, Sri R.Venkata Reddy, Sri Pinnamaneni Venkateswara Rao, Sri Vanama Venkateswara Rao, Sri S.Vijaya Rama Raju, Sri A.Vittal Reddy, Sri N.Narasimhaiah, Sri S. Rajaiah and Sri Gummadi Narasaiah.'

(Pause)

The motion was adopted and the suspension was revoked.

SRI Y. RAMAKRISHNUDU: Madam, I beg to move:

'That under Proviso to Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the suspension of Sri D.Nagender who was suspended from the House for six days on 18th August,2000 be revoked.'

MADAM SPEAKER: Motion moved. The question is:

'That under Proviso to Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the suspension of Sri D.Nagender who was suspended from the House for six days on 18th August,2000 be revoked.'

(Pause)

The motion was adopted and the suspension was revoked.

SRI ASADUDDIN OWAISI: Madam, I want to make protest. Once again, the Government, with its brute majority, has curtailed the voice of democracy. Once again the Government has suspended the Opposition Members. If the Opposition Party Members are not here then, this House becomes one party House and there will be endorsement of the business by one party only. As a result, we are staging walk out from the House.

(At this juncture, the Hon'ble Members belonging to M.I.M staged a walk-out.)

SRI Y. RAMAKRISHNUDU: I would like to make it once again clear. I have already moved moved motion for revocation of the suspension and the motion is carried. Then, where is the necessity for staging walk-out from the House?

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

**గ్రంథాలయాలకు భవనాల నిర్మాణం**

ప్రశ్న నెం.51 (440) --సర్వ శ్రీ డా. వై .ఎస్ . రాజశేఖరరెడ్డి(పులివెందుల).

గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

(ఎ) ప్రభుత్వం, రా ష్ట్రంలోని గ్రంథాలయాల కోసం భవనాల నిర్మాణానికి నిధులను కేటాయించాలని యోచిస్తున్నాదా?

(బి) అయితే, మొదటి దశలో ఎన్ని భవనాలను చేపట్టాలని ప్రతిపాదించడమైనది?

పాఠశాల విద్యా శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి ):

(ఎ) అవునండి .

(బి 2 ప్రాంతీయ గ్రంథాలయాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది . 1998 -99 లో 14 గ్రంథాలయ భవనాలు, 1999 - 2000 సంవత్సరంలో మరో 14 భవనాల కోసం ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంస్థ పరిపాలక మంజూరును పొందింది .

శ్రీమతి జి . ఉమ (తెనాలి):- అధ్యక్షా, రాష్ట్రంలో గ్రంథాలయాలకు మొత్తం స్వంత భవనాలు ఎన్ని ఉన్నాయి? భవనాలు లేనివాటికి ఎప్పటిలోగా నిర్మిస్తారు? వాటికి నిధులు ఏ విధంగా సమకూరుస్తారు? ఈ ప్రశ్నలకు సమాధాన్ని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని తెలియచేయాల్సిందిగా కోరుచున్నాను .

శ్రీ కడియం శ్రీహరి:- అధ్య క్షా, ప్రభుత్వ అధ్వర్యంలో మొత్తం 8 గ్రంథాలయాలు పని చేస్తున్నాయి . 7 రీజినల్ లైబ్రరీలు, 1 మోబైల్ లైబ్రరి , జిల్లాస్థాయి గ్రంథాలయాలు జిల్లాస్థాయి సంస్థల అధ్వర్యంలో 1828 పని చేస్తున్నాయి . వీటిలో దాదాపుగా 1480 స్వంత భవనాలలో ఉన్నాయి . అందులో 23 డిస్ట్రిక్టు సెంటర్స్ లో లైబ్రరీస్ ఉన్నాయి . బ్రాంచి లైబ్రరీలకు సంబంధించి 367 స్వంత భవనాలు ఉన్నాయి . 73 వాటికి ఉచితంగా ఆ భవనాలు సమకూర్చడం జరిగింది. 347 వాటికి రెంటెడ్ భవనాలు ఉన్నాయి . వీటికి స్వంత భవనాలు కావాలి . విలెజ్ లైబ్రరిస్‌కు 58 కి స్వంత భవనాలు ఉన్నాయి . 297 విలే జ్ లైబ్రరీస్‌కు ఉచితంగా ప్రజలు అందించిన భవనాలు ఉన్నాయి . ఒకటి మాత్రం రెంటెడ్ భవనంలో వుంది . దానికి స్వంతంగా భవనం నిర్మించాలి . ఇప్పటివరకు 1480 గ్రంథాలయాలకు స్వంత భవనాలు ఉన్నాయి . 348 గ్రంథాలయాలకు మాత్రమే అద్దె భవనాలు న్నాయి . వాటికి నిర్మాణం చేయడానికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాము .

శ్రీ కె. అ చ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): - రాష్ట్రంలో గ్రంథాలయాల్లో కంప్యూటరైజేషన్ చేయడాటనికి ప్రభుత్వం ఆలోచ్తిసున్నదా? గత 5 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజి గణనీయంగా అభివృద్ధి చెందింది . అభివృద్ధి చెందిన దృష్ట్యా రాష్ట్రంలో వున్న ప్రతి ఒక్క గ్రంథాలయంలో ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదాయని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- ప్రయోగాత్మకంగా సిటి సెంటర్స్‌లో కంప్యూటరైజేషన్ చేస్తున్నాము . 52 లక్షలతో కంప్యూటరైజేషన్ కార్యక్రమాలు జరుగుచున్నాయి . నెల రోజులలో పూర్తి చేయాలని ఆలోచిస్తున్నాము . రాష్ట్రంలో 7 రీజినల్ లైబ్రరీస్‌కు , 23 డిస్ట్రిక్టు లైబ్రరిస్‌కు అనుసంధానం చేస్తున్నాము . అంతేగాకుండా, 7 రీజినల్ లైబ్రరిస్‌కు , 23 డిస్ట్రిక్టు

లైబ్రరిస్‌కు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించడానికి రెండున్నర కోట్లతో ఒక ప్రతిపాదన కూడా తయారు చేయడం జరిగింది. దా నికి త్వరలో మంజూరు చేసి, ఇంటర్‌నెట్ సౌకర్యం కుడా ప్రయోగాత్మకంగా 30 లైబ్ర రీస్‌లో ప్రయత్నించాలని, ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

డా. కోడెల శివప్రసాదరావు (నర్సరావుపేట):- గౌరవ మంత్రిగారు స్వంత భవనాలు లేని లైబ్రరీలు 380 పైగా వున్నాయనిచెప్పారు. పోయిన సంవత్సరం 14, ఈ సంవత్సరం 14 కడుతున్నామని చెప్పారు. ఈ విధంగా చూస్తే, ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో వీటిని పూర్తి చేయడానికి. రెండవది – స్వంత భవనాలు వున్న చోట మరమ్మత్తులు చేయడం లేదు. వర్షాలతో విలువైన పత్రాలు గాని, గ్రంథాలు గాని తడిసి శిథిలావస్థకు వచ్చిన విషయం తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. వాటికి మరమ్మత్తులు చేసే అవకాశం వుందా? కంటేనర్స్ సంగతి ఆలోచిస్తే, – గ్రంథాలయాలకు రావలసిన మునిసిపల్ సెస్సు రావడం లేదు. ప్రతి జిల్లాకు లక్షలాది రూపాయలు రాకపోవడం వల్ల దినపత్రికలు కూడా కొనలేకుండా వున్నాయి. వాటి మీద చర్య తీసుకుంటారా? బకాయిలు ఎంత ఉన్నాయి.

శ్రీ గద్దె బాబూ రావు (చీపురుపల్లి):- మేడమ్, రాష్ట్రంలో ఉన్న గ్రంథాలయాలన్నిటిలో ఎంత మంది పని చేస్తున్నారు? వారి జీతభత్యాలు, పెన్షన్లు ఖర్చులు ఎవరు భరిస్తున్నారు? ఈ జీతభత్యాల బకాయి ఎంతవరకువుంది? ఇది ఎప్పటిలోగాచెల్లిస్తారు?

**جناب کے سری ہری:-** ہمارے رکن کو ٹھیک سے سمجھ میں نہیں آرہاہے- میں ہندی اور اردو میں بات کرسکتاہوں لیکن سمجھنے میں فرق ہورہاہے- میں اردو اور ہندی میں جواب دینے کے لئے تیار ہوں-

**جناب پریم سنگھ راٹھور:-** لائبریری کیلئے کوئی گورنمنٹ بلڈنگ نہیں ہے- میں منسٹر صاحب سے پوچھنا چاہتاہوں کہ ان لائبریرس کیلئے کوئی ذاتی بلڈنگ نہیں ہے اور کئی بلڈنگس کی حالت بہت خراب ہے- اس کی مرمت کرنے کی ضرورت ہے- اتناہی نہیں وہاں پروقت کیلئے کوئی دھیان نہیں دیا جاتا اور وہاں پراسٹاف (Staff) بھی برابر نہیں ہے- اس تعلق سے کبھی منسٹر صاحب لائبریرس کا اچانک معائنہ کیاہے یا نہیں؟

---

ఉ.9.30

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, మంత్రిగారిని మీద్వారా ఒక విషయం అడుగుతున్నాను. రాజమండ్రిలోని గౌతమి ప్రాంతీయ గ్రంథాలయం 105 సంవత్సరాల క్రితం స్థాపించబడింది, దానికి భవనం లేక అక్కడ వున్న తాళపత్ర గ్రంథాలు, ఎంతో విలువైన గ్రంథాలు పాడైపోతున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? ఎన్ని సార్లు కోరినా భవన నిర్మాణానికి పూనుకోకపోవడానికి కారణమేమిటి? మరొక విషయం ఏమంటే, జిల్లా గ్రంథాలయ సంస్థలకు రావలసిన సెస్సులు చాలాకాలంగా బకాయి పడ్డాయి. మున్సిపాలిటీలుగాని, మున్సిపల్ కార్పోరేషన్లు గాని, స్థానిక సంస్థలు గాని తాము చెల్లించవలసిన

సెస్సును సరిగా  పే చేయకపోవడం వల్ల పుస్తకాలను కొనడానికి కూడా ఇబ్బంది ఏర్పడుతోంది.  ఆ బకాయిలను రాబట్టడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోంది?  దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:-  అధ్యక్షా, పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలు తమకు వచ్చే ఆదాయం నుంచి 8శాతం లైబ్రరీ సెస్ క్రింద చెల్లించవలసిన అవసరం వుంది.  అన్ని గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలు కచ్చితంగా ఈ 8 శాతం లైబ్రరీ సెస్‌ను చెల్లించినట్లయితే, గ్రంథాలయ సంస్థకు దాదాపు రూ.30 కోట్ల పైన ఆదాయం వచ్చే అవకాశం ఉంది.  సభ్యులు చెప్పినట్లు, గ్రంథాలయ సంస్థకు సెస్ పూర్తిగా రావడం లేదు, ఈ సంవత్సరం రూ.4 కోట్లు మాత్రమే వసూలు చేయడం జరిగింది.  దీన్ని సమీక్ష చేసి సెస్ కలెక్షన్ కొరకు  స్పెషల్ డ్రైవ్‌ను టేకప్ చేయడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.   అంతేగాకుండా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీ రాజ్, స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన ముగ్గురు సెక్రటరీస్‌తో సమావేశం ఏర్పాటు చేసి గ్రంథాలయ సెస్‌ను వెంటనే పే చేయాలని ఆదేశాలను పంపడం జరిగింది.  గత సంవత్సరం కంటె ఇపుడు సెస్ కలెక్షన్ పెరిగింది.  ఇంకా దీన్ని పెంచవలసిన అవసరం వుంది.

అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయాలకు సొంత భవనాల ఏర్పాటు గురించి  అడిగారు .    వాటికి సంబంధించి స్పెషల్‌గా ఫండ్స్ ఏర్పాటు చేయడం జరగలేదు. గ్రంథాలయ భవనాల పరిస్థితి బాగాలేదు, వాటిని రిపేర్ చేయవలసిన అవసరం వుంది., ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈసంవత్సరం కొంత అమౌంటును స్పేర్ చేసి వాటిని రిపేర్ చేయడం జరుగుతుంది.

అదేవిధంగా   సాలరీస్ గురించి అడిగారు, జిల్లా గ్రంథాలయ సంస్థలు, రీజినల్ గ్రంథాలయాల్లో పని చేసే సిబ్బందికి ఇచ్చే జీతభత్యాలను ప్రభుత్వమే భరిస్తోంది.  వారికి చెల్లించవలసిన జీతభత్యాలకు సంబంధించి కొన్ని బకాయిలున్నాయి, గత సంవత్సరం దీనికి సంబంధించి రూ.5కోట్లు రిలీజ్ చేశాం.  ఇంకా రూ.14 కోట్లు రిలీజ్ చేయవలసిన అవసరం వుంది, దానికి ఏర్పాట్లు చేస్తున్నాం .

సిటీ గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో  దాదాపు 56 గ్రంథాలయాలను  మన హైదరాబాదు సిటీలో మున్సిపల్ కార్పోరేషన్ వారి సొంత భవనాలలో రన్ చేస్తున్నారు,  కార్పోరేషన్ వారివి  కాబట్టి ఆ భవనాలు సరైన కండిషన్‌లో లేవు, వీటి గురించి మున్సిపల్ కార్పోరేషన్ వారితో మాట్లాడడం జరిగింది, ఆ భవనాలను గ్రంథాలయాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తే వాటిని రిపేర్ చేసుకుంటామని అడగడం జరిగింది, వారు కూడా ఆ ప్రాపర్టీస్‌ను అంటే భవనాలను గ్రంథాలయాలకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి 'ఇన్ ప్రిన్సిపుల్' ఒప్పుకున్నారు.      ఆ భవనాలు ట్రాన్స్‌ఫర్ కాగానే వాటికి సంబంధించిన రిపేర్లను టేకప్ చేయడం జరుగుతుంది.  మన హైదరాబాదులో సిటీ గ్రంథాలయ సంస్థ క్రింద మొత్తం 86 శాఖా గ్రంథాలయాలు  వున్నాయని తెలియజేసుకుంటున్నాను.

రాజమండ్రిలో వున్న గౌతమి ప్రాంతీయ గ్రంథాలయం గురించి చెప్పారు, అది చాలా ప్రాశస్త్యం గల లైబ్రరి .   దానికి సంబంధించి గత సంవత్సరం రూ.5 లక్షలు భవన నిర్మాణం కోసం మంజూరు చేశాం, అయితే అనుకున్న ప్రకారం నిధులు విడుదల కాకపోవడం వల్ల నిర్మాణం జరుగలేదు, కాబట్టి వెంటనే నిధులను రిలీజ్ చేసి భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్(మహరాజ్‌గంజ్):-    అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు అసలే సమాధానం రాలేదు, బహుశా మంత్రిగారికి  నేను మాట్లాడింది అర్థం కాలేదేమో, హిందీ జాతీయ భాష . గ్రంథాలయ భవనాలు సరిగా లేవు, గ్రంథాలయ సిబ్బంది సరిగా విధులకు హాజరు కావడం లేదు, వారు టైం పాటించడం లేదు, ఒకవేళ మంత్రిగారు సర్‌ప్రైజ్ విజిట్స్ ఎపుడైనా చేశారా? అని అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:–హైదరాబాదు సిటీ గ్రంథాలయ సంస్థ పరిధిలో 86 శాఖా గ్రంథాలయాలు పనిచేస్తున్నాయి, అందులో 56 గ్రంథాలయాలను మున్సిపల్ కార్పోరేషన్ వారి భవనాలలో రన్ చేస్తున్నారు. ఆ భవనాలను మాకు ట్రాన్స్‌ఫర్ చేయాలని అడిగితే వారు సంసిద్ధత వ్యక్తం చేశారు, మాకు ట్రాన్స్‌ఫర్ అయిన వెంటనే రిపేర్లను టేకప్ చేస్తాం . సిబ్బంది సరిగా పని చేయడం లేదు, సర్‌ప్రైజ్ విజిట్స్ చేశారా? అని అడిగారు, రెండుసార్లు సిటీ సెంట్రల్ లైబ్రరీని విజిట్ చేశాను, శాఖా గ్రంథాలయాలకు కూడా వెళతాను . మున్సిపల్ కార్పోరేషన్ వారు తమ భవనాలను మాకు ట్రాన్స్‌ఫర్ చేసిన వెంటనే వాటికి రిపేర్లు టేకప్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి):– అధ్యక్షా, గతంలో గ్రామ పంచాయతి గ్రంథాలయానికి కొన్ని పుస్తకాలు పంపించే వారు, అవి అక్కడ ఉండే యువకులకు, వారి మేథో వికాసానికి ఉపయోగపడే పరిస్థితి వుండేది, కాని ఇపుడు ఎటువంటి పుస్తకాలు రావడం లేదు, గ్రామ పంచాయతీల నుంచి సెస్ వస్తోంది, అదేవిధంగా ప్రభుత్వ తరఫున కొంత గ్రాంటు వస్తోంది కాబట్టి గ్రామ పంచాయతీలకు పుస్తకాలు పంపే అవకాశం ఉందా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి.వెంకట రమణారెడ్డి( మెట్‌పల్లి):– అధ్యక్షా, మెట్‌పల్లిలో సుమారు 50వేల జనాభా వుంది, ఇప్పటికీ కూడా అక్కడ టైల్స్‌తో కూడిన ఒక పురాతన భవనంలో లైబ్రరీ నడుస్తోంది, వర్షాకాలంలో బుక్స్ తడిసిపోయి పాడై పోతున్నాయి. అంత పెద్ద జనాభా గల విలేజ్‌లో గ్రంథాలయానికి సంబంధించి ఒక ఆర్.సి.సి . బిల్డింగును నిర్మించడానికి మంత్రిగారి వద్ద ఏవైనా ప్రతిపాదనలున్నాయా? అదే విధంగా అదనంగా బుక్స్ ఇచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, రాష్ట్రంలో కొత్తగా గ్రంథాలయాలు ప్రారంభించాలనే ఆలోచనగాని, ప్రతిపాదన గాని దాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థలు చేయవలసిన అవసరం వుంటుంది. జిల్లా గ్రంథాలయ సంస్థ రాబడిని దృష్టిలో పెట్టుకుని, సెస్ కలెక్షన్, పబ్లిక్ డిమాండును దృష్టిలో పెట్టుకుని, లైబ్రరీలను ప్రారంభించే అధికారం ఆయా జిల్లా గ్రంథాలయ సంస్థలకు వుంటుంది. అందుకే స్పెషల్‌గా సెస్ కలెక్షన్ డ్రైవ్ పెట్టాం . సెస్ కలెక్షన్, పబ్లిక్ డిమాండును దృష్టిలో పెట్టుకుని ఆలోచన చేయడం జరుగుతుంది.

గతంలో గ్రామ పంచాయతీలకు న్యూస్ పేపర్స్ సప్లై చేసే అవకాశం ఉండేది. సెస్ కలెక్షన్ తగ్గిపోయింది కాబట్టి న్యూస్ పేపర్స్ సప్లై చేయలేకపోతున్నాము , ఏది ఏమైనా సెస్ కలెక్షన్ పెంచడానికి ప్రయత్నం చేస్తాం, తర్వాత న్యూస్ పేపర్స్, ఇతర మేగజైన్స్ పంపించే ఏర్పాట్లు చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

ఉ 9.40

మెట్‌పల్లి గ్రంథాలయానికి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కావలసివుంది. జిల్లా గ్రంథాలయ సంస్థ తమ నిధుల నుంచి బిల్డింగ్ రిపేర్ చేసే అవకాశం వుంది . కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రతిపాదనలు తెప్పించి, దాని రిపేర్లు వెంటనే టేకప్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్):– అధ్యక్షా, లైబ్రరీ అంటే డిపాజిటరీ ఆఫ్ నాలెడ్జ్ అని అర్థ ం . ఈనాడు చాలా గ్రామాలలో గ్రంథాలయాలు లేక చదువుకున్న యువకులు వేరే రిక్రియేషన్ లేక దురలవాట్లకు గురవుతున్నారు . గ్రంథాలయాలుంటే అందులో కూర్చుని, వాళ్లు బుక్స్ చదువుకుని నాలెడ్జ్ పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. వరల్డ్ స్టాటిస్టిక్స్

ప్రకారం బుక్స్ రీడింగు తగ్గిపోతున్నది . దీన్ని పెంచడానికి ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన వుందా? లేకుంటే అక్కడ కూడా కంప్యూటర్స్ పెట్టాలనే ఆలోచన ఏమైనా వున్నదా?

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ప్రస్తుతం ఉన్న శాఖా గ్రంథాలయాలను బలోపేతం చేయాలని ఆలోచన చేస్తున్నాము, చాలా వాటికి భవనాలు లేవు, వాటి నిర్మాణం జరగాలని ఆలోచన చేస్తున్నాము . అందుకని జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు పర్మిషన్ ఇచ్చాము . ఎం.పి. ఫండ్స్‌నుంచి శాఖా గ్రంథాలయ భవన నిర్మాణం కొరకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఆరకంగా ఫండ్స్‌ను మోబలైజ్ చేసుకుని సెస్ కలెక్షన్‌ను మెరుగుపరచుకొని, గ్రంథాలయాలను బలోపేతం చేయాలని ఆలోచన చేస్తున్నాము. సెస్ కలెక్షన్ బాగా పెంచుకోవడం ద్వారా దాదాపు 30 నుంచి 32కోట్ల రూపాయలు వస్తుందనే ఆలోచనలో వున్నాం . అందులో మూడవ వంతు మాత్రమే వస్తోంది . గత సంవత్సరం కేవలం ఆరు లేదా ఏడు కోట్ల రూపాయలు సెస్ రూపకంగా వచ్చేది, ఇపుడు దాదాపు పది కోట్ల రూపాయల వరకు మేము తీసుకున్న డ్రైవ్ వల్ల అదనంగా పెంచుకోగలిగాము. గౌరవ సభ్యులు సూచించిన విధంగా ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు వుండాలనేది చాలా చక్కటి సూచన . మన రాష్ట్రం లో అది చాలా అవసరం . అందుచేత సెస్ కలెక్షన్‌లో గౌరవసభ్యులందరూ సహకరించవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ సెస్ కలెక్షన్ జరిగినట్లయితే, తప్పకుండా ఆ ప్రతిపాదనలను అమలుచేయడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## విమానాశ్రయాల అభివృద్ధి

**క్వశ్చన్ నెం: 52 (1063)**

శ్రీమతి పి .వరలక్ష్మి (విశాఖపట్నం), సర్వశ్రీ గద్దె బాబూరావు, జి.బుచ్చయ్య చౌదరి, పి .రఘునాథరెడ్డి(నల్లమడ), కె .కోటేశ్వరరావు (మధిర), రమేష్ రాథోర్(ఖానాపూర్), సి.ముత్యంరెడి(దొమ్మాట) –

గౌరవ నీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

ఎ) రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు, విశాఖపట్నం విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధిపరచవలసిందిగా కేంద్రాన్ని కోరిందా?

బి) విజయవాడు, తిరుపతి, వరంగల్, రాజమండ్రి, నాగార్జునసాగర్, పుట్టపర్తి ఇతర ప్రాంతాల్లో వున్న దేశీయ విమానాశ్రయాలను కూడా అభివృద్ధి చేయడానికి ఈ విషయంలో ఏవైనా చర్యలను తీసుకోవడం జరిగిందా?

సి) అయితే ఈ విషయం ప్రస్తుతం ఏ దశలో వుంది?

రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ కె .విజయరామారావు):

ఎ) అవునండీ
బి) అవునండీ

సి ) హైదరాబాదు, విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయాలను కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేటు అభివృద్ధిదారుల ఉమ్మడి రంగంలో అభివృద్ధి పరచాలని ప్రతిపాదించడమైంది.

1) హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయంః-

భూ సేకరణకు అయిదువేల ఎకరాలు గుర్తించడమైంది . భూసేకరణ పురోగతిలో వుంది . పదికోట్ల రూపాయల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది . బిల్డింగు ప్రక్రియ ప్రారంభించడమైంది. ఎంపిక ప్రక్రియ కోసం లబ్ధిదారుల నుంచి తుది ఆఫర్లు అందవలసి వున్నాయి.

2) విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంః

అచ్యుతాపురంలో స్థల ఎంపిక సంఘం గుర్తించిన స్థలం తగిన విధంగా లేదని భారత విమానాశ్రయాల అధికార వర్గం(ఎఎ ఐ) కనుగొన్నది. విశాఖపట్నం, కాకినాడ ల మధ్య మరో స్థలాన్ని ఎంపిక చేయాలని నిర్ణయించడమైంది. ఈకార్యం నిమిత్తం ఇదివరకే ఎంపిక చేసిన టాటా ఎకనామిక్స్ కన్‌సల్టెంట్ వారు హైదరాబాదు-శంశాబాద్ విమానాశ్రయం కోసం మనకు ఫీజిబిలిటీ రిపోర్టు ఇచ్చారు. వారినే ఈ విశాఖపట్నం విమానాశ్రయం గురించి రిపోర్టు తయారు చేయవలసిందిగా చెప్పడం జరిగింది. వారు ఇంకా తయారు చేయవలసి వుంది.

3) దేశీయ విమానాశ్రయాల ఏకీకృత అభివృద్ధిపై సాధ్యాసాధ్యత నివేదికను తయారుచేయడం కోసం పేరుగాంచిన కన్‌సల్టెంటును నియమించడం జరుగుతున్నది. తిరుపతి, పుట్టపర్తి విమానాశ్రయాలు లోగడ నుండే పని చేస్తున్నాయి. ఇండియల్ ఎయిర్‌లైన్స్, జెట్ ఎయిర్‌వేస్ తిరుపతికి విమానాలు నడుపుతున్నాయి. ఇండియన్ ఎయిర్‌లైన్స్ 16.7.2000 నుంచి పుట్టపర్తికి విమాన సర్వీసులను నడుపుతున్నది.

శ్రీమతి పి.వరలక్ష్మి:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు తర్వాత అతి ముఖ్యమైన పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న నగరం విశాఖపట్నం . అలాగే భారతదేశంలోనే రానున్న రోజుల్లో ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునే అవకాశం విశాఖపట్నానికి వున్నది. అలాంటి నగరానికి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు చాలా ముఖ్యం . కాకినాడు, విశాఖల మధ్య దాన్ని లొకేట్ చేయడానికి ప్రతిపాదన వుందని మంత్రిగారు చెప్పారు . ఇది ఇక్కడ చేపడితే విశాఖపట్నానికి కాస్త దూరంగా ఉంటుంది కాబట్టి విశాఖ దరిదాపుల్లో దీన్ని ఏర్పాటు చేయడానికి ఏమైనా అవకాశం వుందా?

విశాఖపట్నం ఎయిర్‌పోర్టును ఆనుకుని వెయ్యి ఎకరాలు పోర్టు ట్రస్టు ల్యాండ్ వున్నది, దాన్ని తీసుకుని అభివృద్ధి చేయడానికి అవకాశం వున్నదా? నైట్ ల్యాండింగుకు విశాఖపట్నంలో అవకాశాలు లేవు . అక్కడ వున్న ఎయిర్‌పోర్టును ఆధునీకీకరణ చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది . నగరాన్ని పారిశ్రామిక దిశగా ముందుకు తీసుకొస్తున్న పారిశ్రామిక వేత్తలకు అక్కడ నైట్ ల్యాండింగు పెడితే ముందుముందు ఇంకా అభివృద్ధికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ సదుపాయాన్ని కల్పించవలసిందిగా కోరుతున్నాను . ఈ విషయంలో కేంద్రంతో చర్చలు ఎంతవరకు వచ్చాయి?

శ్రీ కె. విజయరామారావు:- అధ్యక్షా, కాకినాడ, విశాపట్నంల మధ్య అంతర్జాతీయ విమానాశ్రయానికి అనువుగా వున్న స్థలాన్ని ఎంపిక చేయడానికి నిర్ణయించాము. ఎందుకంటే విశాఖపట్నం దరిదాపుల్లో వున్న స్థలం ఒక పరిధికి మించి వున్న ఎయిర్‌క్రాఫ్ట్‌ను రిసీవ్ చేసుకోవడానికి ఇబ్బందికరంగా వుంటుందని ఒక స్థలాన్ని అచ్యుతాపురం దగ్గర సెలెక్ట్ చేయడం జరిగింది.

అది అనువుగా లేదని వాళ్లు అభిప్రాయపడ్డ విషయాన్ని కేంద్రానికి తెలియజేసాము. అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు విశాఖపట్నానికి ఎంత దగ్గరగా వీలైతే అంత దగ్గరగా వుండాలనే అభిప్రాయంతో ఈ ప్రతిపాదన చేయడం జరిగింది. ఇదేగాక, ఇపుడు విశాఖపట్నంలో వున్న డొమెస్టిక్ ఎయిర్‌పోర్టులో ఎ-300 విమానాలు ల్యాండ్ కావాలంటే పదివేల అడుగుల పొడవున రన్‌వే వుండవలసిన అవసరం వున్నది. దానిని పొడిగించడానికి సుమారు వంద కోట్లు ఖర్చు అవుతుంది. ఈవిధంగా దీనిని డెవలప్ చేయడం కోసం మన ప్రభుత్వం, ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారి చొరవ వల్ల ఎయిర్‌పోర్టు అథారిటి ఆఫ్ ఇండియా వారు అంగీకరించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

నైట్ ల్యాండింగు సదుపాయాలు, ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ ఇవన్నీ కూడా ఇపుడున్న ఎయిర్‌పోర్టులో డె వలప్ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే దీనితోబాటు మనం ముందుచూపుగా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు ప్రత్యేకమైన స్థలం ఎంపిక చేయవలసి వచ్చినపుడు కాకినాడ, విశాఖలకు మధ్య స్థల సేకరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇపుడున్న ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంటు విషయంలో ఇప్పటికే చాలా చర్యలు తీసుకోవడం జరిగింది.

ఉ.9-50

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, '' రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు , విశాఖపట్నం విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి పరచవలసినదిగా కేంద్రాన్ని కోరిందా'' అంటే మంత్రిగారు
''అవునండీ'' అని సమాధానం చెప్పారు. ఇప్పుడు అంతర్జాతీయ విమానాలు లిమిటెడ్‌గా కొన్ని దేశాల నుంచే మనకు సౌకర్యం వున్నది. అది ఇంకా ఇతరత్రా దేశాలకు కుడా పొడిగించే అవకాశం వున్నదా? ఏ,ఏ దేశాలకు పొడిగిస్తారు? విశాఖపట్నంను ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా చేయడానికి భీమునిపట్నం ఏరియాలో ఇంచుమించు 12 వందల ఎకరాలకు ప్రతిపాదనలు వచ్చినట్లు, దానిని గుర్తించినట్లుగా తెలిసింది. అది ఏ దశలో వున్నది. దానిని చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది? ఎంత వరకు వచ్చింది? ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేస్తారు? వెనుకబడ్డ జిల్లాలు అయిన విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల విషయంలో మంత్రిగారి దృష్టికి ఒక ప్రతిపాదన వచ్చింది. బాడంగి ఓల్డ్ ఎయిర్‌పోర్టులో రెండు జిల్లాలకు ప్రయాణ సదుపాయాలు బాగుంటాయనే దృష్టితో అక్కడ విమాన సర్వీసులను పెట్టాలనే ప్రతిపాదన ఏదయినా మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వాస్తవంగా ఏ రూపంలో వున్నది? ఎప్పటిలోగా ఆ ప్రతిపాదనను అమలుపరుస్తారు?

అలాగే విజయవాడ, వరంగల్, రాజమండ్రి, నాగార్జునసాగర్, పుట్టపర్తి వీటిని కూడా డెవలప్ చేయాలనే ప్రతిపాదన వున్నదని చెప్పారు. విజయవాడకు రాత్రి లాండింగ్ ఫెసిలిటీ కల్పించడానికి గత రెండు సంవత్సరాల నుంచీ ప్రతిపాదనలు వుంటే రెండు, మూడు నెలల్లో రాత్రి లాండింగ్ ఫెసిలిటీ విజయవాడకు ఇస్తామని అంటున్నారు. కానీ ఇంతవరకు రాలేదు.. రాత్రి వేళల్లో విమానాలు ఆగడానికి తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకొన్నామని చెబుతున్నారు. మరి ఆగక పోవడానికి గల కారణాలు ఏమిటి? ఎప్పటిలోగా విజయవాడ ఎయిర్‌పోర్టులోరాత్రి వేళల్లో విమానాలు ఆగుతాయి? విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో రాత్రి వేళల్లో విమానాలు ఆగడానికి ఒకటే ప్రాబ్లం వున్నది. అక్కడ ఒక చిన్న కొండ విమానాలు దిగడానికి అడ్డం వున్నది. అంతకుముందు ఎయిర్‌పోర్టు లేనపుడు గ్రానైట్ చిప్స్ కింద కొండ కొట్టికొట్టి చిన్నదిగా ఉండిపోయింది. తర్వాత దాన్ని ఆపుజేశారు, అది తీసివేస్తే రాత్రి వేళల్లో విమానాలు ఆగడానికి ఏమీ అభ్యంతరం ఉండదని అంటున్నారు, ఇది వాస్తవమేనా? వాస్తవమే అయితే ఆ చిన్న పనిని నాలుగైదు రోజుల్లో పూర్తి చేయవచ్చు, అది ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ కె. విజయరామారావు:- విశాఖపట్నంలో చిన్న కొండ విషయం వారు చెప్పింది నిజమే. పదివేల అడుగుల ఎయిర్ స్ట్రిప్ నిర్మాణం చేసినపుడు, ఎయిర్ పోర్ట్ అథార్టీ ఆఫ్ ఇండియా ప్రపోజల్స్ క్లియర్ చేసింది. అందులో ఈ కొండ పగులగొట్టి పదివేల అడుగుల వరకు పొడిగించడంలో అంతర్భాగంగా, ఈ డెవలప్‌మెంట్ జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఇక్కడ ఎయిర్‌స్ట్రిప్ కేవలం ఆరువేల అడుగుల మటుకే ఉన్నది. ఇది నేషనల్ హై వే ప్రక్కన ఉండడం వల్ల అందులో వెయ్యి అడుగులు పనికి రాదు. అంటే మనకున్న రన్‌వే అయిదు వేల అడుగులు. ఈ అయిదువేల అడుగుల్లో చిన్న ఎయిర్‌క్రాఫ్ట్స్ ల్యాండ్ అవుతాయి. దాన్ని ఇంకొక వైపు పొడిగించడానికి, ఏ ప్రక్క అయితే నేషనల్ హైవే ఉందో దానికి ఆపోజిట్ డైరెక్షన్‌లో పొడిగించడానికి రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో 82 ఎకరాల స్థలం సేకరించడం జరిగింది. ఎయిర్ స్ట్రిప్ రిపేర్ కోసం రూ.4 కోట్లు వారికి ఇవ్వడం జరిగింది. ఎయిర్ స్ట్రిప్ మొత్తం రిపేర్ అయిపోయింది. నైట్ ల్యాండింగ్ సదుపాయం కూడా పెట్టబోతున్నాం, అయితే బోయింగ్ ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ కావడానికి అక్కడ ఇబ్బందులున్నాయి. రన్ వే ను పొడిగించడం జరిగినపుడు బోయింగ్ ఎయిర్ క్రాఫ్ట్ దిగడానికి వీలవుతుంది. అపుడు విమాన సర్వీసులు రెజ్యూమ్ చేయడానికి విజయవాడలో ఏ అడ్డంకులుండవు. దీనికి సంబంధించి ప్రైవేట్ సర్వీసుల వారిని కూడా అడగడం జరిగింది. ఇండియన్ ఎయిర్ లైన్స్ దగ్గర బోయింగ్ కంటె చిన్న ఎయిర్ క్రాఫ్ట్స్ ఇపుడు లేవు. ఇంతవరకు యావ్రోస్ వుండేవి. వాటిని యిపుడు ఫేజవుట్ చేశారు. డార్నియర్ అనే 32 సీటర్స్ ఎయిర్ క్రాఫ్ట్స్ రెండే రెండు ఇండియన్ ఎయిర్‌లైన్స్ వద్ద వున్నాయి. అందులో ఎక్కడో నార్త్ ఈస్ట్‌లో, ఇంకొకటి కొచ్చిన్‌లో వాడుకుంటున్నారు. కాబట్టి ఎయిర్ క్రాఫ్ట్స్ లేవనే అభిప్రాయంతో రిపోర్టు రెడీ అయినా కూడా, అన్ని వసరులున్నా, దాన్ని వాళ్లు ఆపరేట్ చేయడం లేదు.

ఈ మధ్య ప్రభుత్వం ప్రైవేట్ ఆపరేటర్స్‌ను అడగడం జరిగింది. విశాఖపట్నం నుంచి తిరుపతికి ఎయిర్ క్రాఫ్ట్ ఏ 50, 60 సీటర్సుదో, లేక 30 సీటర్సుదో లీజుకు తీసుకుని, ఆంధ్రప్రదేశ్‌లో వున్న వేరువేరు ప్రాంతాలకు ఆపరేట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. త్వరలోనే విజయవాడలో ఎయిర్ సర్వీసును రెజ్యూమ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ముఖ్యమంత్రిగారు కూడా సివిల్ ఏవియేషన్ మినిస్టర్‌గారికి లెటర్ వ్రాయడం, మన ఎం .పి .లు కూడా అక్కడ చాలా మందిని కలవడం జరిగింది. త్వరలోనే ఎయిర్ సర్వీసులు విజయవాడకు రెజ్యూమ్ అవుతున్నాయని తెలియజేస్తున్నాను. అదేవిధంగా భీమునిపట్నంలో సైట్ సెలెక్షన్ కమిటి వారు ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఆసైట్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కోసం సెలెక్షన్ కమిటి పరిశీలనలో వున్నది. దాని గురించి ఏ నిర్ణయం తీసుకోలేదు.

విశాఖపట్నంలో నైట్ ల్యాండింగు గురించి అడిగారు. ఈ సదుపాయానికి చిన్న కొండలు అడ్డం కాదు, పెద్ద కొండలు మాత్రమే నైట్ ల్యాండింగ్ సదుపాయానికి అడ్డంగా వున్నవి, అయినా కూడా నేవీ ఆధీనంలో వున్న ఒక చిన్న కొండ అడ్డంగా వున్నది. దాన్ని తొలగించి, నైట్ ల్యాండింగ్ సదుపాయం ఏర్పాటు చేయడం కోసం ఎయిర్‌పోర్టు అథారిటి వారు ఒప్పుకున్నారు, దాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇంతకుముందే చెప్పాను. సరైన స్థలం సేకరించినట్లయితే, పెద్ద ఎయిర్‌పోర్టు వస్తుందని, ఈవిధంగా ప్లానింగ్ జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. బాడంగి గురించి, వరంగల్ గురించి అడిగారు, ఈ ఎయిర్‌పోర్టులన్నింటినీ సమగ్రంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విజన్ డాక్యుమెంటులో కాకుండా ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవడం జరిగింది . దాని ప్రకారం ఏవైతే ఎయిర్‌స్ట్రిప్స్ ఇన్‌ఆపరేషన్‌లో వున్నాయో వాటిని అభివృద్ధి చేయడం, వాటి సర్వీసులను సాధ్యమైనంత వరకు నడిపించడం, ముఖ్యంగా ప్రైవేటు ఆపరేటర్ల ద్వారా దానికి కావలసిన సహాయం ప్రభుత్వం చేయడం, ఈవిధంగా ఒక పాలసీని నిర్ణయించుకున్నాము.

ఉ. 10.00

ఆ పాలసీ ప్రకారం మీరు అన్నట్లు బాడంగి దగ్గర విజయనగరం జిల్లాలో అక్కడ ఉన్నటువంటి ఎయిర్ స్ట్రిప్ చూడడం జరిగింది. అది 5400 అడుగుల పొడుగులో ఉంది. దానిని, అదే విధంగా ఇంక చాలా జిల్లాలలో ఉన్నటువంటి ఎయిర్ స్ట్రిప్స్‌ను రక్షించుకోవడం, వాటిని కాపాడడం, వాటిని అభివృద్ధి చేయడం ,ఫిజిబిలిటీ ఉన్నచోట ఎయిర్ లైన్స్‌ను నడిపించడం, దాని కోసం

అని చెప్పి ఒక స్టడీ కమీషన్ కూడ వేశాము. ఫిజిబిలిటీ స్టడీ కన్సల్టన్సీస్ తయారు చేస్తున్నారు. మన ప్రభుత్వ పాలసీ కూడ ఒక కార్పొరేషన్ ఫార్మ్ చేసి ఇప్పుడు ఇండియన్ ఎయిర్ లైన్స్ ఏ విధంగా నడుపుతున్నారో ఆవిధంగా ప్రైవేట్ సర్వీసుల ద్వారా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విధానం ఉంది. దానిని కూడ అమలు చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. హరిబాబు(విశాఖపట్నం):- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు విశాఖపట్నం విమానాశ్రయం గురించి అక్కడ ఉన్నటువంటి విమానాశ్రయం అభివృద్ధి చేయడంతోబాటు, అంతర్జాతీయ విమానాశ్రయం గురించి కూడ మేము ప్రయత్నం చేస్తున్నాము, అది కూడ వస్తుందని చెప్పారు. చాలా సంతోషం . ఈ రోజు విశాఖపట్నానికి బోయింగ్ 737 విమానం, దాని కంటే చిన్న విమానాలు నడుస్తున్నాయి. మీకు అందరికీ తెలుసు – ఈ రోజున భారత ప్రభుత్వం బోయింగ్ 737 విమానాన్ని ఉపసంహరించే పరిస్థితి ఉంది.. ఈ విమానాలను కూడ పూర్తిగా ఉపసహరించబడనట్లయితే విశాఖపట్నానికి పెద్ద ఎ 320 విమనాలు దిగే అవకాశం లేదు. నేను తమరి ద్వారా అడిగేది ఈ 737 విమానాన్ని భారత ప్రభుత్వం ఉపసంహరించే లోపల విశాఖపట్నం యొక్క ఎయిర్ స్ట్రిప్ 10 వేల అడుగులకు విస్తరించే కార్యక్రమం చేస్తారా? అది కనుక పూర్తి చేయకపోతే విశాఖపట్నంలో విమానాలు దిగే అవకాశమే పూర్తిగా పోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఆ చర్య త్వరగా పూర్తి చేస్తారా?

రెండవది – అంతర్జాతీయ విమానాశ్రయం గురించి అచ్యుతాపురం దగ్గర ఏదయితే స్థలం చూశామో అది సాంకేతికపరంగా అనువైనది కాదని నిపుణులు చెప్పారని చెప్పారు. వేరే స్థలం విశాఖపట్నం, కాకినాడ మధ్యలో చూడాలని ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. ఏ విమనాశ్రయం అభివృద్ధి చేసుకున్నా అది ప్రయాణీకులకు అనుకూలంగా లేనట్లయితే, చాలా దూరంగా ఉన్నట్లయితే దాని వల్ల ఉపయోగం ఉండదు. కనుక భీముని పట్నం ఏదయితే విహార యాత్రా కేంద్రంగా మనం అభివృద్ధి చేస్తున్నాము. 40 కి. మీ దూరం కంటే ఎక్కువ ఉన్నట్లయితే ఆ విమానాశ్రయం వల్ల ప్రజలకు ఉపయోగం ఉండదు. అచ్యుతాపురం అనువైనది కాదు. ఇంకో స్థలం కనుక చూడవలసిన పరిస్థితి వస్తే సుమారు 60 నుంచి 70 కి. మీ దూరం పోయే ప్రమాదం ఉంది. కాబట్టి సాధ్యమైనంతవరకు అతి దగ్గరలో చూడవలసిన అవసరం ఉంది. కాకినాడ విశాఖపట్నం అనే బేసిస్ పెట్టుకోకుండా భీముని పట్నం యొక్క ఆల్టర్నేట సైట్ పూర్తిగా పరిశీలన చేసే ప్రయత్నం చేస్తారా? మీరు ఒక నిర్ణయం చేస్తారా? దీనిమీద త్వరగా ఒక నిర్ణయం తీసుకోకపోతే విశాఖపట్నం, కాకినాడ మధ్య ఉన్న భూముల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అలాగే భీమునిపట్నం దగ్గర ఉన్న భూముల ధరలు పెరిగిపోతున్నాయి. ఎంత ఆలస్యం అయితే అంత ఎక్కువగా ప్రాజెక్టు ఖర్చు అవుతుంది కాబట్టి మనకు ప్రైవేట్ సెక్టార్ నుంచి వచ్చేవారు రాలేరు కాబట్టి త్వరగా నిర్ణయం తీసుకుని చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.విజయరామారావు:- ఏదయితే కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్నదో అది విశాఖపట్నానికి దగ్గరలోనే ఉంటుంది. చుట్టూ ఉన్న కొండల మూలంగా ఏది అనువైన స్థలమో అక్కడే పెట్టాలి. అది టెక్నికల్ సంబంధించిన విషయం కాబట్టి. ఎంత దగ్గరలో వీలైతే అంత దగ్గరలో ఈ స్థలం చూడడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. బోయింగ్ విమానాలను విత్‌డ్రా చేస్తున్నారు. మనం 1000 అడుగులు దానిని పొడిగించుకోవడానికి ఏర్పాటు చేసుకుంటున్నాము. తప్పకుండా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఇండియన్ ఎయిర్‌లైన్స్ అన్నది సెంట్రల్ సబ్జెక్ట్. అయినప్పటికీ మనం వారి మీద వత్తిడి తీసుకు వచ్చి సాధ్యమైనంత త్వరలో చేస్తామని చేస్తున్నాను.

మేడమ్ స్పీకర్:- హియర్ ఆఫ్టర్ సింగిల్ సప్లిమెంటరీస్. మినిస్టర్ ఫర్ హోమ్.

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి:- మేడమ్, తెలంగాణాలో కూడా ప్రైవేట్ విమానాశ్రయాలు ఉన్నాయి. మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:– యు ఆర్ నాట్ సిగ్నెటరీ. బడ్జెటులో మాట్లాడండి. కూర్చోండి. మొదటి ప్రశ్నలో కూడ మీరు సిగ్నెటరీ కాకపోయినా ఆపర్చ్యునిటీ ఇచ్చాను. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్.

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి:– తెలంగాణాలో బసంత్‌నగర్‌లో ఎయిర్‌పోర్ట్ ఉంది. దానిని గురించి చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:– ఇంద్రసేనా రెడ్డి గారూ, మీ మెంబర్లకు చెప్పండి. మనం సమయం కూడా చూసుకోవాలి కదా.

శ్రీ ఎన్.. ఇంద్రసేనా రెడ్డి:– వారు కొత్త సభ్యులు. వారికి అవకాశం ఇవ్వండి, మేడమ్.

మేడమ్ స్పీకర్:– మొదటి ప్రశ్నలో వారు సిగ్నెటరీ కాకపోయినా వారికి అవకాశం ఇచ్చాను. రవీంద్రనాథ్ రెడ్డి గారికి, రామకృష్ణారెడ్డి గారికి, రాథోడ్ గారికి అవకాశం ఇచ్చాను. మీరే ఇలా చేస్తే ఎలా? సమయం గురించి కూడ ఆలోచించుకోవాలి కదా? ఎంత చెప్పినా అర్థం చేసుకోకపోతే ఎలా? వాట్ ఐ హావ్ టు డూ? మొదటి ప్రశ్నలో అందరికీ అవకాశం ఇచ్చాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– ఒక చిన్న ప్రశ్నకు వారికి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:– దీసీజ్ నాట్ ది వే.

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి:– మేడమ్, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా చాలా వెనుకబడిన ప్రాంతం. ఇక్కడ తినడానికి తండిలేక విదేశాలకు లేబర్‌గా వెళ్లి డబ్బు సంపాదించుకుని వారు ముంబాయిలో దిగిన తరువాత అక్కడ డబ్బు మోసపోతున్నారు. అక్కడే డబ్బు విడిచిపెట్టి రావలసిన పరిస్థితి వస్తున్నది. ఇది అంతా ఎందుకు చెబుతున్నానంటే కరీంనగర్ బసంత్‌నగర్‌లో ఒక ప్రైవేటు విమానాశ్రయం ఉంది. దానిని అభివృద్ధి చేసి ల్యాండింగ్ ఫెసిలిటీ చేసినట్లయితే ఇక్కడ తెలంగాణా ప్రజలను రక్షించిన వారవుతారు. అన్ని విధాలుగా మేలు చేసిన వారవుతారు.

శ్రీ కె. విజయరామా రావు:– అధ్యక్షా, విమానాలు ప్రాంతాలకు సంబంధం లేకుండా ఎయిర్ పోర్ట్స్ డెవలప్ చేసి తెలంగాణాలో వరంగల్, ఆదిలాబాద్, వారు చెప్పినట్లు బసంత్‌నగర్ లో కూడా ఉంది. నాగార్జునసాగర్‌లో ఉంది. హైదరాబాద్‌లోనే ఉంది. ఇందులో ప్రాంతాల విషయాలు ఉండవు. ఆ విషయాలు చర్చించుకోవడం సరయిన పద్ధతి కాదు. హైదరాబాదు నగరం ఉన్నది తెలంగాణాలో. తెలంగాణా కాని, రాయలసీమ కాని మన రాష్ట్రానికి అంతటికీ సమగ్రమైన పథకాలు వేసి ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. సెలవు.

మేడమ్ స్పీకర్:– క్వశ్చన్ నెం. 507.

(అంతరాయం)

శ్రీ మాతంగి నర్సయ్య(మైడారం):– అధ్యక్షా చేస్తారా, లేదా అని సమాధానం చెప్పమనండి. అది నా కాన్‌స్టిట్యుయన్సీలో ఉంది. చాలా ఖర్చు పెట్టి ఎయిర్ పోర్ట్స్ డెవలప్ చేస్తున్నారు. దీనిని కూడా చేయమనండి.

ఉ.10.10

శ్రీ కె విజయరామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ మీ ద్వారా నేను మనవి చేసేదేమిటంటే, ప్రయివేట్ రంగంలో ఉన్నవి, సివిల్ ఏవియేషన్ పరిధిలో ఉన్న ఎయిర్‌పోర్టులన్నంటిని మన రాష్ట్రానికి హ్యాండోవర్ చేయడానికి కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రయివేట్ రంగంలో ఉన్న వాటిని జాయింట్ వెంచర్స్‌గా డెవలప్ చేయాలనే ఆలోచన ఉన్నట్లుగా నేను ముందే స్పష్టం చేసాను. బసంత్‌నగర్ మాత్రమే కాకుండా, ఆదిలాబాద్, వరంగల్‌లో ఉన్న ఎయిర్ స్ట్రిప్స్‌తో సహా, రాజమండ్రి దగ్గర ఉన్న మధురపూడి, నాగార్జునసాగర్, కడప, బాడంగిల్లో ఉన్న ఏయిర్‌స్ట్రిప్‌లన్నింటిని నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం డెవలప్ చేసి, అన్ని జిల్లాల్లోనూ ఏయిర్ స్ట్రిప్ లేని చోట డెవలప్ చేయాలని చెప్పి మనం ఒక పథకం ప్రకారం చేస్తున్నాం . దాని కోసం అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.

శ్రీ ఎన్.నర్శింహయ్య (నక్రెకల్): బసంత్‌నగర్ గురించి చెప్పడం లేదు .

శ్రీ కె .విజయరామారావు: కరీంనగర్ జిల్లాకు సంబంధించి, బసంత్‌నగర్‌లో కూడ చేస్తాం అధ్యక్షా.

## సాంఘిక సంక్షేమ శాఖ జనరల్ మేనేజర్ సహకార బ్యాంకులలో సొమ్మును డిపాజిట్ చేయుట

క్వ .నం ..54 (507)
శ్రీ టి .సన్యాసి అప్పలనాయుడు (గజపతినగరం) ః గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) ట్రైకార్ వద్ద వున్న రూ .9.00 కోట్లు మొత్తాన్ని, సాంఘిక సంక్షేమశాఖ జనరలు మేనేజర్, డెప్యూటీ జనరలు మేనేజరు ప్రస్తుతమున్న నియమావళిని ఉల్లంఘించి, హైదరాబాదులోని సిటీ సహకార బ్యాంకు, చార్మినార్ సహకార బ్యాంకు, ట్రినిటీ సహకార బ్యాంకు, జవహర్ సహకార బ్యాంకులలో జమ చేసిన విషయం నిజమేనా?

(బి) అయితే, సదరు మొత్తాన్ని ఎప్పుడు జమ చేశారు? విత్ డ్రాయిల్స్ మొదలగు వాటి వివరాలేమిటి?

(సి) సంబంధిత అధికార్లపై ఏదైనా విచారణకై ఉత్తరువు చేసారా?

(డి) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి టి.మణికుమారి):**

(ఎ) అవునండీ.
(బి) పరిశీలన నిమిత్తం వివరణ సభా సమక్షంలో ఉంచబడినది.(అనుబంధం – 1)
(సి) అప్పటి జనరలు మేనేజర్, డెసప్యూటి జనరలు మేనేజరు (ఎ అండ్ ఎఫ్ )సంబంధిత సిబ్బందిపై ఇదివరకే విచారణకు ఉత్తరువు చేయడమయింది. విచారణ కొనసాగుతున్నది.
(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

## మహిళలపై అత్యాచారాలను విచారించుటకు ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు

క్ర.సం .55 (550)

సర్వశ్రీ ఎ.వి.సూర్యనారాయణరాజు(రాజోల్) గద్దె బాబూరావు, ఎస్.వెంకటేశ్వరరావు (ఎల్లవరం), కె.కోటేశ్వరరావు: గౌ .హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) మహిళలపై అత్యాచారాలకు సంబంధించిన కేసులను పరిష్కరించడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

(బి) మహిళలపై అత్యాచారాలకు సంబంధించిన వేలాది కేసులు చాలా కాలం నుండి పెండింగులో ఉన్న మాట కూడా వాస్తవమేనా?

(సి) అట్టి కేసులను పరిష్కరించడంలో జాప్యం జరగడం వల్ల నేరస్తులు ఎలాంటి శిక్ష పడకుండా తప్పించుకుంటున్నారా?

**హోంశాఖ మంత్రి (శ్రీ టి .దేవేందర్‌గౌడ్):**

(ఎ) లేదండి .మహిళలపై అత్యాచారాలకు సంబంధించి కొత్తగా ప్రత్యే క కోర్టులను ఏర్పాటు చేసే ప్రతిపాదన రాష్ట్రం ప్రభుత్వం వద్ద పెండింగులో లేదు.

(బి) అవునండీ.మహిళలపై అత్యాచారాలకు సంబంధంచి 31-12-1999 తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని క్రిమినల్ కోర్టులలో 4,32,556 కేసులలో నుండి 21,063 కేసులు మాత్రమే పెండింగులో వున్నాయి.

(సి) లేదండీ .

శ్రీ ఎ.వి .సూర్యనారాయణరాజు: అధ్యక్షా, మహిళలపై అత్యాచారాలకు సంబంధించినటువంటి కేసులు చాల ఉన్నాయని గౌ. మంత్రిగారు కూడ ఒప్పుకున్నారు. ఇవి ఎప్పటిలోగా పరిష్కారం అవుతాయి. ఇంకొకటి ఏమిటంటే, వరకట్న వేధింపులకు సంబంధించిన కేసుల గురించి కూడ మనం పత్రికల ద్వారా తెలుసుకుంటున్నాం . కొన్ని సందర్భాల్లో సూయిసైడ్‌కూడ చేసుకుంటున్నారు.. ఆంధ్ర ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజకుమారిగారు 30, నవంబర్, 1999వ తేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో చాల క్లియర్‌గా చెప్పారు ఈవ్ టీజింగ్ గురించి. చాల ప్రాంతాల్లో హైస్కూల్, కాలేజీలకు వెళ్లే విద్యార్థినులను ఈవ్ టీజింగ్ చేస్తున్నారు. మా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన రాజోలులో కాలేజీ, హైస్కూల్‌కు వెళ్లే దారిలో లైసెన్సుడ్ బ్రాందీ షాపులతోపాటు, బెల్టు షాప్స్ కూడ ఉండటం వల్ల చాల మంది విద్యార్థినులు ఈవ్ టీజింగ్‌కు గురవుతున్నారు. కాబట్టి దీనిపై చర్య తీసుకొంటారా?

శ్రీ టి .దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలియచేసినట్లుగా మహిళలపై అత్యాచారాలకు సంబంధంచిన కేసులు చాల పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రంలో 8 వరకు ఫ్యామిలీ కోర్ట్సు ఉన్నాయి. మహిళలపై అత్యాచారాల కేసులకు సంబంధించి రాష్ట్రంలో మూడు కోర్టులున్నాయి. ఈ కేసుల్ని ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయడానికి, పరిష్కారానికి సంబంధించి హైకోర్టు వాళ్లు చర్యలు తీసుకొంటున్నారు. అదే విధంగా వారు ప్రత్యేకంగా వారి నియోజకవర్గానికి సంబంధించిన సమస్య గురించి చెప్పారు. దాని

గురించి చర్యలు తీసుకోవలసిందిగా కన్సర్న్డ్ ఆఫీసర్స్‌తో మాట్లాడి, ఆ ప్రాంతంలో అటువంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

## రాష్ట్రంలో సహకార నూలు మిల్లులు

Question No. 56 (65)

Sarvasri Kodela Siva Prasada Rao, P.Raghunadha Reddy, M.Anantha Varma (Bapatla) , Y.V.Anjaneyulu(Sathenapalli), P.Pulla Rao(Chilakaluriper), Smt. B.Shobha Rani(Allagadda), D.Narender Kumar(Ponnur), and M.Peda Rataiah(Prathipadu) : Will the Minister for Handlooms and Textiles be pleased to state:

(a) whether the Co-operative Spinning Mills under the State Government are running on profits;

(b) if not, the reasons therefor;

(c) whether it is also a fact that Sathavahana Spinning Mill at Sathenapalli and another at Yedlapadu are closed down; and

(d) if so, whether there is any proposal with the Government to re-open the same and the time by which they will be re-opened?

MINISTER FOR HANDLOOMS AND TEXTILES (SRI PADALA BHUMANNA):

(a) No. Sir,

(b) Due to unsatisfactory market conditions, low productivity, high overheads and non achievement of physical targets of performance all the Coopertive Spinning Mills are incurring huge losses, since inception.

(c) Yes. Sir,

(d) No. Sir.

డా.కోడెల శివప్రసాదరావు: మేడమ్ స్పీకర్, ఇది చాల ముఖ్యమైన ప్రశ్న . గౌరవ మంత్రివర్యులు సమాధానం చెపుతూ, మెజార్టీ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ నష్టాల్లో ఉన్నాయన్నారు . 5 వేల కండెలు మాత్రమే గల ప్రయివేట్ స్పిన్నింగ్ మిల్స్ లాభాల్లో నడుస్తుండగా, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ నష్టాల్లో నడవడానికి కారణం ఏమిటి? రైతుల ప్రయోజనాల కోసం, అదే విధంగా ఎంప్లాయిమెంట్ కోసం రాష్ట్రంలో అటు ప్రభుత్వ రంగంలోనూ, ఇటు కోఆపరేటివ్ రంగంలో నెలకొల్పితే, అటు రైతులకు ప్రయోజనం కలుగలేదు, ఇటు ఎంప్లాయిమెంట్ పెరగలేదు. కోట్లాది రూపాయల పెట్టుబడి మురిగిపోతున్నది. నేను మీ ద్వారా గౌ. మంత్రివర్యులను కోరేది, ప్రయవేట్ రంగంలోని కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లాభాల్లో నడుస్తుండగా, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ నష్టాల్లో నడవడానికి కారణం ఏమిటి? దానికి బాధ్యులెవరు? దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్లుగా, బాధ్యులెవరో తెలిసినా కూడ చర్యలు తీసుకోవడం లేదు . మూడవది, నాసి రకం పత్తి కొనుగోలు చేసి తప్పుడు లెక్కలు వ్రాయడం లేదా అసలు పత్తి కొనకుండానే కొన్నట్లుగా బిల్లులు చూపిస్తున్న వారిపై చర్యలు తీసుకొన్నారా? నాలుగవది, లేబర్ మిల్లుకు వచ్చి పనిచేయకపోయినా, వారిని చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దానిపై మీరు తీసుకున్న చర్యలేమిటి? ఫలానా వాళ్లు

దోషులు అని  తెలిసినా కూడ, వారి మీద ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? చిట్టచివరగా, నష్టాల్లో నడుస్తున్న స్పిన్నింగ్ మిల్ కార్మికులకు వి.ఆర్.ఎస్.  ఇచ్చి పంపిస్తున్నారు, దాని తరువాత కార్యక్రమం ఏమిటి?  వాటిని మళ్లీ తెరుస్తారా?  అమ్మేస్తారా? లీజుకిస్తారా?  లేకపోతే బిల్డింగ్స్ బూజు పట్టిపోతున్నాయి. యంత్రాలు తుప్పు పట్టిపోతున్నాయి. అంతా అగమ్యగోచరంగా ఉంది. వీటికి గౌ. మంత్రివర్యులు సవివరమైన సమాధానం  ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ  పడాల భూమన్న  :  అధ్యక్షా, రాష్ట్రంలో 1 2  కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ ఉన్నాయి. అన్నీ కూడ లాసెస్‌లో నడుస్తున్నాయి.  దానికి కారణం లో ప్రొడక్షన్, కెపాసిటీ యుటిలైజేషన్ కానందుకు, మరొక కారణం ఏమిటంటే, మొత్తం భారతదేశంలో యార్న్ సెక్టార్‌లో రెసిషన్ వచ్చింది.  ఆ కారణంతో కూడ  అవి తట్టుకోలేకపోతున్నాయి.  ఈ విధంగా మొత్తం కోఆపేరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ వాటిని ప్రారంభించినప్పటి నుండి నష్టాల్లోనే నడుస్తున్నాయి.  దాని వివరాలు ఈ విధంగా ఉన్నాయి.
ఉ.10.20
ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ , గుంతకల్‌లో మొత్తం లాసెస్ రూ.7.48 కోట్లు,  అదే విధంగా చీరాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.11.30 కోట్లు,  రాజమండ్రి కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.2.86 కోట్లు, నెల్లూరు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.5.84 కోటు,  కరీంనగర్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.2.68 కోట్లు,  ఆదిలాబాద్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.3.27 కోట్లు, శాతవాహన కాటన్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.6.81 కోట్లు, నంద్యాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.11 .61 కోట్లు, పర్చూర్ కాటన్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.3.35 కోట్లు, చిలకలూరిపేట కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.21.71 కోట్లు, సిరిసిల్ల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.17.48 కోట్లు, ఊల్ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ రూ.45 లక్షలు నష్టాలు వచ్చాయి.  ఈ విధంగా...

డా. కోడెల శివప్రసాదరావు :– స్పిన్నింగ్ మిల్లు ప్రారంభం నుంచి ప్రతి సంవత్సరం నష్టాలొస్తున్నాయి.  వందల కోట్లు నష్టాలొస్తున్నాయి.  ఎందుకు నష్టాలు వచ్చాయని అడుగుతున్నాను.

శ్రీ పడాల భూమన్న :– నష్టానికి కారణాలు  లో– ప్రొడక్టివిటీ, హై ఓవర్‌హెడ్స్, అండర్ యుటిలైజేషన్ ఆఫ్ కెపాసిటీ. పవర్ కట్.  ప్రారంభం నుంచి అనగా 20 సంవత్సరాల నుంచి ఈ నష్టాలు ఉన్నాయి.  గౌరవ సభ్యులు చెప్పినట్లు దీనికి కారణం అవినీతి కూడా.  మరియు మిస్‌మేనేజ్‌మెంటు, ఇనెఫిషియెన్సీ కూడా కారణాలు.  ఒక్కొక్కసారి, క్యాండీ  మార్కెట్ రేటు రూ.8 వేలు ఉండగా, రూ.12 వేలు పెట్టి కొన్న సందర్భా లున్నాయి.  ఉదాహరణకు ఆదిలాబాదు స్పిన్నింగ్ మిల్ తీసుకుంటే 1991–92లో  ఏ విధంగా అవినీతి  జరిగిందంటే, రూ.8 వేలు ఉన్న క్యాండీని రూ.12 వేలు పెట్టి కొనడం వల్ల రూ.8 లక్షలు ఖర్చు అయినాయి. 1991–92లో ఎంక్వయిరీ జరిగింది.  స్పిన్నింగ్ మాస్టర్, ఎం .డి. లను ప్రాసిక్యూషన్ చేసిన సందర్భాలున్నాయి.  మొత్తం స్పిన్నింగు మిల్సు లాసెస్‌లో నడుస్తున్నాయి.  వాటిని ప్రైవేటైజు చేసాము.  రాజమండ్రి మిల్లులో రూ.7 కోట్ల 79 లక్షలు వి.ఆర్.ఎస్.  క్రింద ఉద్యోగులకు ఇచ్చాము. అదే విధంగా ఆదిలాబాదు, నెల్లూరు, గుంతకల్ ఎ.సి.ఎస్ , శాతవాహన , కె.సి.ఎస్., రాజరాజేశ్వరి మిల్సు––  వీటిలో ఎఫిషియెన్సీని పెంచాలని ప్రైవేటైజు చేసాం .  ప్రైవేటు ఇన్‌వెస్టుమెంటును ఎట్రాక్ట్ చేయాలనే ఉద్దేశంతోను, ఎంప్లాయిమెంటును ఎక్కువ చేయాలనే ఉద్దేశంతోనూ ప్రైవేటీకరణ చేశాము.  వీటిలో రాజమండ్రి, నెల్లూరు, ఆదిలాబాదు –– ఈ 3 మిల్లుల్లో బిడ్సుకు కాల్‌ఫర్ చేసాం.  ఆదిలాబాదు మిల్లులో 75 శాతం ఎస్టిమేట్ కాస్టుకు బిడ్సు వచ్చాయి.  నెల్లూరులో 5 శాతం వచ్చింది.  రాజమండ్రి మిల్లులో అయితే ఆశించిన వాల్యూకు బిడ్సు రాలేదు.  మళ్లీ టెండర్సు కాల్‌ఫర్ చేస్తున్నాము.  ఎసెట్స్ ప్రైవేటైజు చేశాక, దేశంలో ఎకనామిక్ యాక్టివిటీ రివైవ్ చేయాలనే ఉద్దేశంతో ప్రైవేటైజ్ చేసాం .  ఎఫిషియన్సీ పెంచాలని చేసాం . ప్రైవేటు ఇన్‌వెస్టుమెంట్‌ను ఎట్రాక్ట్ చేయాలని చేసాం .  అతి త్వరలో బిడ్సు కాల్‌ఫర్ చేస్తాం .

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- ఈ క్వశ్చన్ పోస్టుపోన్ చేయడమయింది.

## పరిధి ఆనకట్ట పథకం

ప్రశ్న నెం . 57 (7)

శ్రీ వి. వరదరామారావు (తెర్లాం): గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. పరధిఆనకట్ట పథకం క్రింద పాల్‌టేరు, పరిధి కాలువల నిర్మాణానికి విజయనగరం జిల్లాలో వెచ్చించిన సొమ్ము ఎంత?

బి. 1998-99 నుండి ఈ కాలువల నుండి ఏమైనా నీరు ప్రవహిస్తున్నదా? ఈ కాలువల మరమ్మతులకు, నిర్వహణకు ఖర్చు చేసిన మొత్తం ఎంత?

సి. 1998-99 , 1999-2000 సంవత్సరాలకు నీటి పన్నును రద్దు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

డి. ఈ కాలువల క్రింద ఉన్న పంటలను కాపాడటానకి వెంగళరాయసాగర్ ప్రాజెక్టు నుండి పారధి ఆనకట్టను నింపడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఇ. అయితే, అందుకు సంబంధించిన వివరాలను తెలపండి.

**చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):-**

ఎ. పాల్టేరు, పెంట కాలవల (పారధి కాదు) క్రింద ఖర్చు చేసిన మొత్తం వరుసగా రూ.4.28 లక్షలు, రూ.5 55 లక్షలు.

బి. అవునండీ. మరమ్మతులు, నిర్వహణ కోసం 1998-99లో రూ.5.74 లక్షలు, 1999-2000 లో రూ.7.18 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది.

సి. ఖరీఫ్ సీజనులో ఆయకట్టు భూములకు నీటి సరఫరాను చేయడానికై హామీ ఇచ్చినందున ఈ ప్రశ్నకు తావు లేదు.
డి. అవునండి.

ఇ. వెంగళరాయసాగర్ ప్రాజెక్టు నుండి పారధి ఆనకట్టను నింపే ప్రతిపాదనను 1996-97 లో పరిశీలించడం జరిగింది. వెంగళరాయసాగర్ ప్రాజెక్టుకు కావలసిన నీటికి పైబడి మిగులు నీరు లభ్యంగా లేని కారణంగా ఇది సాధ్యం కాదని తెలుసుకొనడమయింది.

## నీటి పారుదల అభివృద్ధి సంస్థకు
## చెందిన యంత్ర సామాగ్రికి మరమ్మత్తుల

ప్రశ్న నెం . 58 (812)

సర్వశ్రీ కె . రేవతీపతి (టెక్కలి), కె . అచ్చన్నాయుడుః గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేస ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. రాష్ట్రంలోని సాగునీటి అభివృద్ధి సంస్థ యంత్రాలు పాడయిపోతున్నమాట వాస్తవమేనా?

బి. అయితే, సదరు యంత్రాలను మరమ్మత్తు చేయించేందుకు లేదా అమ్మివేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ముఖ్యమంత్రి తరపున చిన్నతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్)ః**

ఎ. అవునండి.

బి. యంత్రాలు, పరికరాలను టెండరు-కం-బహిరంగ వేలం ప్రాతిపదికపై విక్రయించేందుకు చర్య తీసుకోవలసిందని ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ని ఆదేశించడం జరిగింది.

సి. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. రేవతీపతి ః మేడమ్ స్పీకర్, ఆంధ్రరాష్ట్రంలో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఉన్న భారీ యంత్రాంగం సుమారు 7-8 సంవత్సరాలుగా ఎటువంటి రిపేర్సుకూ నోచుకోకుండా శిధిలావస్థకు చేరుకున్నాయి. ఆక్షను వేసెయ్యమని చెప్పినట్లు ఇప్పుడు చెబుతున్నారు. ఉదాహరణకు, శ్రీకాకుళం జిల్లాలో 3 రిగ్సు, అదే విధంగా 2 ట్రాక్టర్సు, 2 టిప్పర్లు ఉన్నాయి. 1985లో అప్పటి రాష్ట్ర కమిటీ నిర్ణయించిన మేరకు ఒక చిన్న రిగ్ వాల్యూ రూ. లక్షా 45 వేలుగా నిర్ణయించారు. అయితే కొనుగోలుదార్లు రూ. లక్షా 40 వేలు ఇస్తామని అంటే రూ.5 వేలు డిఫరెన్సు ఉందని ఆ వెహికిల్సు డిస్‌పోజ్ చేయడం మానేశారు. ఇప్పుడు రూ.60 వేలు మాత్రమే వాల్యూ చేస్తోందని అంచనాలు చెబుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న 50 రిగ్గులు, మిగిలిన యంత్రాల విషయంలో ప్రభుత్వం చక్కని నిర్ణయం తీసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టరు, ఆర్‌టిఓ, గ్రౌండు వాటర్ డిపార్టుమెంటు వారితో ఒక కమిటీ వేసి వాటి వాల్యూ నిర్ణయించాలి. అలా డిస్‌పోజ్ చేసినందు వల్ల అతి తక్కువ ఖర్చుతో ఒకవైపు అద్దెకు తీసుకోవడం, రెండవది కొంత సొమ్ము సేకరించడానికి అవకాశం ఉంటుందని, ప్రభుత్వం ద్వారా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ .ప్రభాకర్ ః- మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటివరకూ కేటగిరీవైజ్ చూస్తే దాదాపు 'ఎ' కేటగిరీలో 9, 'బి' కేటగిరీలో 1, 'సి' కేటగిరీలో 6 మొత్తం 16 రిగ్సు కాని,ట్రాక్టర్సు గాని, టిప్పర్సు గాని ఉన్నాయి. ఇంతవరకు ఎటువంటి టెండర్సూ రాలేదు. ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. టెండర్సు రాగానే పరిశీలించడం జరుగుతుంది.

రైతు బజారుల వద్ద పార్కింగు ఫీజు

ప్రశ్న నెం . 59  (788)

డా. కె . లక్ష్మణ్(ముషీరాబాద్),  శ్రీ ఎం .ఎస్ .పార్థసారధి(కదిరి),  శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః   గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ.   నగర ప్రధాన రోడ్లలో ముఖ్యంగా రైతు బజారు ప్రాంతాలలో కొంతమంది ప్రయివేటు వ్యక్తులు అమితమైన  పార్కింగు ఫీజులను వసూలు చేస్తున్న మాట నిజమేనా?

బి.   అయితే, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను ఏదేని ఫీజులను నిర్ణయించి, దానిని వసూలు చేయడానికి అనుమతించిందా?

సి.  లేనట్లయితే ఆ ప్రదేశాలలో అట్టి అక్రమ పార్కింగ్ ఫీజు వసూళ్లను అరికట్టడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎండి. ఫరూఖ్ )ః-**

ఎ.   లేదండీ.  రెండు చక్రాల వాహనాలకు రూ.1/-, నాలుగు చక్రాల వాహనాలుకు రూ.5/- వంతున వసూలు చేయడమవుతున్నది.

బి.   అవునండీ  మొదటి రెండు గంటల కాలపరిమితికి రెండు చక్రాల వాహనాలకు రూ.1/-, నాలుగు చక్రాల వాహనాలకు రూ.5/- వంతున నిర్ణయించడమయినది.

సి.   అక్రమ పార్కింగు ఫీజు వసూళ్లను అరికట్టడం కోసం హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను అమలు సిబ్బంది దాడులను నిర్వహిస్తున్నది.

శ్రీ కె . లక్ష్మణ్ ః-  అధ్యక్షా, ముఖ్యంగా ఈ రైతు బజార్లు రైతుల ఉత్పత్తుల కోసం, వినియోగదారులకు సరసమైన ధరలకు  కాయగూరలు ఇవ్వాలని ఏర్పాటు చేస్తే, అక్కడ ద్విచక్రవాహనాలకు మంత్రిగారు చెప్పిన ప్రకారం రూ.1/-, 5/-, 10/- వసూలు  చేస్తున్నారు.

ఉ.10 .30

ఏ ప్రాతిపదిక మీద  ఈ   ప్రైసెస్ ఫిక్స్ చేశారు ?  నగరంలో  ఎన్నిచోట్ల పార్కింగ్‌ఫీజు  ఫిక్స్ చేసినదానికంటే అధికంగా వసూలు చేస్తున్నారు  ?  నో పార్కింగ్ అన్నదానిని కూడా పార్కింగ్ జోన్‌లోకి తీసుకొని  వసూలు చేస్తున్నారు .   నెలకు  ఒక వాహనానికి రు  450 వసూలు చేస్తున్నారు , మునిసిపల్ వారు కంట్రాక్టుకు ఇచ్చిన తరువాత  దానిమీద   ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నారా ? లేక అనుకొన్న కలక్షన్ రావడంలేదని  అధికంగా వసూలు  చేయడానికి కారణం అవుతోందా ?  మంత్రిగారు చెప్పాలి  .

శ్రీ ఎన్. ఎండి. ఫరూఖ్ ః  ఎర్రగడ్డ, మెహదీపట్నం, ఫలక్‌నామా- ఈ మూడు చోట్ల రైతుబజార్లు వున్నాయి .  ఇందులో కలక్టరేట్ వారు మాత్రమే వసూలు చేస్తున్నారు, మునిసిపాలిటీవారు కలక్ట్ చేయడంలేదు . అధికంగా వసూలు చేస్తున్నారనీ,  నో పార్కింగ్ ప్లేసులలో వసూలు చేస్తున్నారని  చెబుతున్నారు .   అటువంటిది మాదృష్టికి  తెస్తే తప్పకుండా  యాక్షన్ తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

డా . కె. లక్ష్మణ్ ః అప్‌సెట్ ప్రైస్ ఏ విధంగా ఫిక్స్ చేశారు ?

శ్రీ ఎన్ ఎం . డి . ఫరూఖ్ ః బిడ్డింగ్ ద్వారా వసూలు చేస్తాము ఆక్షన్ వేస్తాము పాటదారుల పాటను బట్టి వసూలు చేయడం జరుగుతుంది .

డా . కె. లక్ష్మణ్ ః కొన్ని చోట్ల రు .6 లక్షలు వసూలు చేస్తునానరు కొన్నిచోట్ల రు . 4 లక్షలు వసూలు చేస్తున్నారు . అసలు మీరు ఏ ప్రాతిపదిక మీద వసూలు చేస్తున్నారు .

శ్రీ ఎన్ ఎం డి . ఫరూఖ్ ః మేడమ్ స్పీకర్ , మొత్తం ఇటువంటివి 103 చోట్ల వున్నాయి . కాబట్టి పర్టిక్యులర్ ప్లేస్ చెబితే చర్య తీసుకొంటాము .

డా కె లక్ష్మణ్ ః ఫలక్‌నామా రైతుబజారు కార్పొరేషన్ కాదు, అయినా రు 2,50,000 లు ఫిక్స్ చేశారు .

మేడమ్ స్పీకర్ ః ఆ సమాచారం పంపండి . చర్య తీసుకొంటారు .

పారిశ్రామిక సంబంధాలను మెరుగు పర్చడానికై
మంత్రివర్గ ఉప – సంఘం

ప్రశ్న నెం . 60 (1097)

సర్వశ్రీ పల్లె రఘునాథ రెడ్డి, ఎస్ చంద్ర మోహన్ రెడ్డి (సర్వేపల్లి), జి బుచ్చయ్య చౌదరి, ఎ వి సూర్యనారాయణ రాజు, గద్దె బాబూ రావు, కె కోటేశ్వర రావు, సి ముత్యం రెడ్డి, రమేష్ రాథోడ్ , శ్రీమతి పి . వరలక్ష్మి ః

భారీ పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ?

( అ) ఉత్పాదనను పెంచడానికి, పారిశ్రామిక సంబంధాలను మెరుగుపర్చడానికి, ఉద్యోగులతోను, పనివారలతోను, ఇతర యూనియన్లతోను క్రమబద్ధ చర్యలు జరపడానికి నలుగురు సభ్యులున్న మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం నియమించిందా ?

(ఆ) తర అంశాలపై కూడా మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించుటకు ప్రతిపాదన ఏదయినా ఉన్నదా ?

(ఇ) అయినచో ఆ వివరాలేవి ?

**భారీ పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు) ః**

ఎ . అవునండి .

బి . లేదండి .

సి . ఈ ప్రశ్నకు తావు లేదు .

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగస్థుల జీతభత్యాలు గానీ, జిపిఎఫ్‌గానీ , వారి పిల్లల చదువులకు సంబంధించిన ఇతర సౌకర్యాలు మంత్రివర్గ ఉపసంఘం పరిశీస్తుందా ? రెండవది పాతబడి కాలంచెల్లిన యంత్రాల స్థానంలో, ఆధునికి సాంకేతిక విలువలు కలిగిన సామగ్రిని ప్రవేశపెడతారా ? వాటిపై ఉద్యోగులకు శిక్షణ ఇస్తారా ? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ కె . విద్యాధర రావు : తప్పకుండా అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకొని తగు సూచనలు ఇవ్వడం జరుగుతుంది

నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 2)

## జీరో అవర్

శ్రీ ఎం . ధర్మారావు (హనుమకొండ): అధ్యక్షా, గత శాసనసభ సమావేశాలలో, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని టీచింగ్ హాస్పిటల్స్‌లో సిటి స్కానింగ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది . దీనికి సంబంధించి హైదరాబాదు, కర్నూలు, విశాఖపట్టణంలలో ఏర్పాటుచేస్తామని చెప్పడం జరిగింది. అదేరోజు ముఖ్యమంత్రిగారు 26.3.2000 నాడు ఇదేహౌస్‌లో వరంగల్ టీచింగ్ హాస్పిటల్లో కూడా సిటి స్కాన్ ఏర్పాటు చేస్తామని సభకు హామీ ఇచ్చారు కానీ 5 .8.2000 నాడు ఇష్యూచేసిన జివో లో వరంగల్ ఎంజిఎం చోటు చేసుకోకపోవడం తెలంగాణా ప్రాంతానికి తీరని అన్యాయం అని తెలియజేస్తున్నాను . దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : మేడమ్ స్పీకర్, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ బి . దుర్గాప్రసాద రావు (గూడూరు): మేడమ్ స్పీకర్, తెలుగుగంగ ప్రాజెక్టు కెనాల్స్ త్రవ్వకంలో జాప్యం జరుగుతోంది కాబట్టి నెల్లూరుజిల్లా, బంగారుపేట వద్ద వరదగేట్లు ఏర్పాటు చేయాలి . దీనికి కేవలం రు .15 లక్షలు మాత్రమే ఖర్చవుతుంది . బ్రాంచి కాలువల నిర్మాణానికి జాప్యం జరుగుతున్నందున అక్కడి రైతాంగం నాలుగయిదు సార్లు మంత్రిగారి దృష్టికి కూడా తేవడం జరిగింది. ఇది చాలా కీలకమయింది వరదగేట్లు ఏర్పాటు చేసుకొంటే కెనాల్స్ ఇమీడియట్‌గా రాకపోయినా దీనిని సబ్‌స్టిట్యూట్ చేసి మరో నాలుగయిదు మండలాలకు సాగునీరు అందించవచ్చు . ఎన్నోసార్లు అక్కడి రైతాంగం అభ్యర్థించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదు . బంగారుపల్లి వద్ద వరదగేట్లు ఏర్పాటుచేసే కార్యక్రమం ఎప్పుడు చేపడతారు సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు (డిచ్‌పల్లి) : గౌరవసభ్యులు దుర్గాప్రసాద రావుగారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది . తప్పకుండా చర్యలు తీసుకొంటాము.

## సంతాప ప్రతిపాదనలు
## కొంత మంది మాజీ శాసనసభ్యుల మృతిపట్ల

మేడమ్ స్పీకర్ ః

1. ''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ కె . సి . శ్రీరంగయ్య చెట్టిగారిమృతి పట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది .''

శ్రీ కె .సి శ్రీ రంగయ్య చెట్టిగారు 1967 –72 సంవత్సరాలలో అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు అనంతపురం జిల్లా, పమిడిగూటి తాలూకా ఎల్ . ఎం . బ్యాంకు డైరెక్టరుగా పనిచేశారు . వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికై ఎంతో కృషిచేశారు . వీరివయస్సు 71 సంవత్సరములు .

వీరు కొంతకాలంగా అస్వస్థులుగా ఉంటూ, 2000, ఆగష్టు 10వ తేదీన మరణించారు .

2 ''ఆంధ్రప్రదేశ మాజీ శాసనసభా సభ్యురాలు శ్రీమతి రత్నమ్మ రెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీమతి రత్నమ్మరెడ్డిగారు 1962 .67 మరియు 1967 –72 సంవత్సరములలో మెదక్ జిల్లా రామాయంపేట నియోజకవర్గానికి శాసనసభా సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహించారు . వీరు శాసనసభలో ఆసక్తికరంగా పాల్గొనేవారు. వీరి వయసు 70 సంవత్సరములు .

వీరు 2000, జూలై 31వ తేదీన మరణించారు .

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషములపాటు మౌనం పాటిద్దాము .

( సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటించింది )

ఉ.10.40

## ప్రభుత్వ బిల్లు
## 2000, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల (సవరణ) బిల్లు

SRI P. CHANDRASEKHAR: Madam Speaker, with your permission, I beg to move

"That leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2000"

MADAM SPEAKER: The motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2000".

(Pause)

The motion was adopted and the bill was introduced.

## ప్రభుత్వ తీర్మానం
## లాటరీల పై పూర్తి నిషేధం విధించుట గురించి

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, with your permission, I beg to move

"That in the interest of General Public, this House, under Article-252 of the Constitution of India, authorises the Parliament to undertake a Legislation, in respect of Entry-34 (betting and gambling) of the State List, in the Seventh Schedule to the Constitution of India in order to put a complete ban on Lottories throughout the Country".

MADAM SPEAKER: The resolution is moved. The question is:

"That in the interest of General Public, this House, under Article-252 of the Constitution of India, authorises the Parliament to undertake a Legislation, in respect of Entry-34 (betting and gambling) of the State List, in the Seventh Schedule to the Constitution of India in order to put a complete ban on Lottories throughout the Country".

(Pause)

The resolution was adopted.

MADAM SPEAKER: The issue to be raised under the Rule 302 is postponed.

Now, discussion on the budget. Sri N. Indrasena Reddy garu, please initiate the discussion on the budget.

## 2000 – 2001 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
## సాధారణ చర్చ (కొనసాగింపు)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, 2000-01 సంవత్సరానికి గాను గత సోమవారంనాడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై టెక్నికల్‌గా చర్చను ప్రారంభిస్తూ ఈ బడ్జెట్ ప్రజల ఆశయాలకు, ఆశలకు అనుగుణంగా లేదని చెప్పాను. బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు ఇచ్చిన ఉపన్యాసపు పుస్తకాన్ని తీసుకుని, అందులో వారు చేసిన కేటాయింపులను, మిగిలిన వివరాలను ఒకటికి పది సార్లు చదివాను. ఎంత చదివినా, ఎన్నిసార్లు చదివినా గర్వంగా చెప్పుకోడానికి అందులో ఒక్క అంశం కూడా కనిపించలేదు.

జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు ప్రభుత్వంవారు వందలాది ప్రకటనలు చేశారు. అవన్నీ చూసిన తరువాత, ఆర్థిక మంత్రి గారు, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఇంటర్వ్యూలను చదివిన తరువాత, నిజంగానే ఈ రాష్ట్రం స్వర్ణాంధ్ర ప్రదేశ్ అవుతుందని ఆశ పడ్డాను. అలాగే ప్రజలు కూడా ఆశ పడ్డారు. కాని చివరకు వారి ఆశలు అడియాశలుగాను, వారి కలలు పగటి కలలుగాను రుజువు చేసారు. చాలా ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే, జీరో బేస్డ్ బడ్జెట్ యొక్క ప్రధానమైన అంశాలు, లక్ష్యాలు ఏవైతే వున్నాయో అవేవీ కూడా ఈ బడ్జెట్‌లో కనపడలేదు. ప్రభుత్వం ఇచ్చిన వివరణ ప్రకారం నాకు అర్థమైందేమిటంటే జీరో బేస్డ్ బడ్జెట్ అంటే వచ్చే ఆదాయం, పెట్టే ఖర్చు రెండూ కూడా సక్రమంగా వుంటాయని, సమంగా వుంటాయని, అదే రకంగా ఖర్చు పెట్టే ప్రతి పైసా కూడా సక్రమంగా వినియోగించబడేటట్లు చేయడమని ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో చెప్పారు. అదే రకంగా జీరో బేస్డ్ బడ్జెట్ అంటే పొదుపు చర్యలు చేపడతామని, దుబారా ఖర్చు తగ్గిస్తామని చెప్పారు. కాని అటువంటి అంశాలేమీ కూడా ఇందులో కనిపించలేదు.

జీరో బేస్డ్ బడ్జెట్‌కు వెళ్లేముందు ప్రభుత్వం ఇది ఎట్లా వుండాలి, ఏ రకంగా పొందుపరచాలి అనే విషయాలకు సంబంధించి ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసింది. ఆ ఎక్స్‌పర్ట్స్ కమిటీలో ఎవరున్నారు, వారు ఏమైనా రిపోర్టు ఇచ్చారా లేదా , ఒకవేళ ఇచ్చినట్లయితే దీంట్లో ఎక్కడైనా పొందుపరిచారా లేదా అనేది వివరణ ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే పేపర్లో చూసాము, కొంతమంది సభ్యులు వచ్చారని, కొంతమంది వెళ్లిపోయారని, స్టాఫ్ రిపోర్ట్ ఇస్తున్నారని చెప్పారు. కాని దీంట్లో అదేమీ కనిపించడంలేదు. అదేరకంగా జీరో బేస్డ్ బడ్జెట్ విషయంలో ఏమి అవసరం, ఏమి అవసరం లేదు అనేది చూసి, ఆచి, తూచి ఖర్చు పెడతామని చెప్పారు. మీరు డిపార్ట్‌మెంట్స్‌కు ఒక సర్క్యులర్ పంపించారు. అందులో వున్నదేమిటంటే, మీకు ఇచ్చిన నిధులలో ఎంత అవసరం వుంది, స్కీమ్స్ ఏమి అవసరం లేదో వాటిని ప్రభుత్వానికి సరెండర్ చేయండి, మీకు ఉన్న సిబ్బందిలో ఎక్కువ వున్నారా, తక్కువ వున్నారా అనేది తెలియజేయండని వుంది. అలా సర్క్యులర్ పంపించిన తరువాత ఆ డిపార్ట్‌మెంట్స్ నుండి మీకు ఏమైనా రిప్లయ్స్ వచ్చాయా? కాని నాకు తెలిసినంతవరకు ఒక్క డిపార్ట్‌మెంట్ నుండి కూడా మాకు ఈ ప్రాజక్టు అక్కరలేదని కాని, ఈ డబ్బులు మిగులుతాయని కాని, మిగులు సిబ్బంది వున్నారని కాని పంపించినట్లుగా మాకు ఇన్‌ఫర్మేషన్ లేదు.

అసలు ఈ రకంగా సర్క్యులర్ పంపించవలసిన అవసరం ఏముంది? సెక్రటేరియట్‌లో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వుంది. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ చేసే పని ఏమిటి? ఎక్కడైనా ఒక ప్రపోజల్ వచ్చిందంటే ఈ ప్రపోజల్ యొక్క అవసరం వుందా లేదా అని ప్రతిసారీ, ప్రతి ఒక్క చిన్న విషయాన్ని ఆచి, తూచి స్క్రూటినీ చేసే డిపార్ట్‌మెంట్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్. గత 50 సంవత్సరాల నుంచి ఈ డిపార్ట్‌మెంట్ చేస్తున్న పని ఇదే. ఇది అవసరం వుంది, ఇది అవసరం లేదని చెప్పే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వున్న తరువాత ఈ రకంగా ఎక్సర్‌సైజ్ చేయవలసిన అవసరం ఏమొచ్చింది? అందుకని, ఇంతకు ముందు, గత 50 సంవత్సరాల నుంచి చేస్తున్న ఎక్సర్‌సైజుకు, ఈ రోజు జీరో బేస్డ్ బడ్జెట్ పేరు మీద ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ఏ రకమైన వ్యత్యాసం కని పించడంలేదు.

ఇది ఒక కొత్త ప్రయోగంలాగ కనిపిస్తుంది కాని వాస్తవంగా ఇందులో కొత్తదనం ఏమీ లేదు. ఇంతకు ముందు ఈ జీరో బేస్డ్ బడ్జెట్ పేరు మీద వేరే డవలప్డ్ కంట్రీస్ ప్రయోగం చేసాయి కాని అవేవీ సక్సెస్ కాలేదు. తిరిగి మామూలు పద్ధతులలోకి వచ్చేసాయి. అదేవిధంగా జీరో బేస్డ్ బడ్జెట్‌లో దుబారా ఖర్చు తగ్గిస్తాము, నీడ్ బేస్డ్ ప్రాజక్టులు ఏవైతే వున్నాయో వాటిని మాత్రమే తీసుకుంటామని చెప్పారు. కాని నాకు అనిపించేదేమిటంటే, రెండు సంవత్సరాల క్రితం వరల్డ్ బ్యాంకు నుంచి రుణం తీసుకోవడం కోసం, ఈ ప్రభుత్వం ఒక లెటర్ వ్రాసి ఇచ్చింది . మా ఫైనాన్సెస్ బాగు

చేసుకుంటాము, జీరో బేస్డ్ బడ్జెట్ ప్రయోగం చేస్తాం, దీనిని ప్రవేశపెట్టడం వల్ల మా ఫైనాన్షియల్ పొజిషన్‌ను మేము ఇంప్రూవ్ చేసుకుంటామని ఒక రిటెన్ కమిట్‌మెంట్ వరల్డ్ బ్యాంకుకు ఇచ్చారు .

ఉ.10 .50

వరల్డు బ్యాంకుకు ఇచ్చిన రిటెన్ కమిట్‌మెంటుకు, దానిని మేము ఆచరిసున్నామని చెప్పడం కొరకు , గత సంవత్సర కాలంగా ఈ యొక్క జీరో బడ్జెట్ అని చెపుతూ వచ్చారు . కాని, వాస్తవంగా ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చూస్తే గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన వాటి డబ్బులు ఖర్చు పెట్టి , అప్పులు చేసి, కాంట్రాక్టర్సుకు 2,500 కోట్ల రూపాయలు బకాయిలు పడుతూ, ఆ బకాయిలకు ఈ బడ్జెట్ ప్రపోజ్ చేసినట్లయితే, అవన్ని చూపుకోవడానికి 5 నెలల కాలం సరిపుచ్చడానికి , రిఎడ్జస్టు చేయడానికి ఈ సంవత్సరం వారు తీసుకున్నారనేది నాకు అనిపిస్తున్నది . లేనట్లయితే, ఈ జీరో బేస్డ్ బడ్జెట్ గత సంవత్సరం పెట్టేవారు . (మార్చిలో ) ఎపుడు అయితే కొత్త ప్రభుత్వం వస్తుందో, అప్పుడు మాత్రమే ఓట్ ఆన్ ఎకౌంట్ పెడతారు . 5 సంవత్సరాలు ఈ ప్రభుత్వం వుంది కాబట్టి, ఈ ప్రభుత్వం జీరో బడ్జెట్ అనే పేరుతో ఓట్ ఆన్ ఎకౌంటు పెట్టి, ఇంతవరకు లాక్కొచ్చారంటే వారు చేసినటువంటి పాత అప్పులు, బకాయిలు ఏ వైతే వున్నాయో వాటిని పే చేయడం కొరకు ఈ రకంగా ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు . 5 నెలల కాలాన్ని వారు ఉపయెగించుకున్నారు అని నేను మనవి చేస్తున్నాను . జీరో బడ్జెట్ అనేది పొలిటికల్‌గా వుంది. వాస్తవంగా ఇది ఈ రాష్ట్రానికి మేలు చేసే పద్ధతిలో మాత్రం ఆలోచన చేయలేదని నా అభిప్రాయం . ఈ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి చూస్తే, 40 వేల కోట్ల అప్పులతో వుంది, సంవత్సరానికి 4 వేల కోట్లు మనం వడ్డీ కడుతున్నాము . 40 వేల కోట్లు అప్పు చేస్తూ, 4 వేలు కోట్లు వడ్డీ కడుతూ, ఇంటర్నల్‌గా ఆర్థికపరమైన డెవలప్‌మెంటు ఏమీ చేసుకోలేదు . ఈ రోజు ఎవరు ఇస్తారని చూస్తున్నది రాష్ట్రప్రభుత్వం?. సెంట్రల్ గవర్నమెంటు ఇస్తుందా? వరల్డు బ్యాంకు ఇస్తుందా, ఏజెన్సిస్ ఇస్తున్నాయా? ఏ బ్యాంకులు ఇస్తున్నాయని – వారు ఏమైనా అప్పు ఇస్తున్నారా అని చూస్తున్నారు కాని,ఇంటర్నల్‌గా ఖర్చు తగ్గించుకుందామని, అనవసరమైన ఖర్చును తగ్గిస్తామని, రెవిన్యూ వచ్చే వైపు ఖర్చు చేవద్దామనే ఆలోచన ఈ ప్రభుత్వం ఏమాత్రం కూడా చేయడం లేదని నేను భావిస్తున్నాను . ఈరోజు ఈ రాష్ట్ర పరిస్థితి ఏ రకంగా వుందంటె, నెల తిరిగే వరకు డబ్బులు లేవే, జీతాలు ఇవ్వడానికి, ఎక్కడ పోవాలి, ఏమి చేయాలి? అని ఆలోచన చేస్తున్నారు . చివరకు ఓవర్ డ్రాఫ్టుకు పోతున్నాము . సంవత్సరంలో మామూలుగా ఒకటి, రెండుసార్లు తీసుకుంటాము, కాని గత సంవత్సరం చూస్తే, 220 రోజులలో ఓ .డి . మీద ఓ .డి . తీసుకున్నారు .ఓడికి కూడా ఒక లిమిట్ వుంటుంది . రిజర్వు బ్యాంకు ఇచ్చిన టార్గెట్ లిమిట్ వుంటుంది . దానికి 350 కోట్లు మాత్రమే వుంది . కాని మన ప్రభుత్వం 850 కోట్ల మేరకు తీసుకొన్నారు . ఈ రకంగా ఓ .డి . పెరుగుతుంటె, రిజర్వు బ్యాంకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే చెక్కులను ఆనర్ చేయవద్దంటె, అప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇన్ వాల్వు అయినందున, 450 కోట్లు అడ్జస్టు చేసి , ఆరకంగా ఈ ప్రభుత్వాన్ని ఆదుకుందని నేను మనవి చేస్తున్నాను . ఈరొజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఈ రకంగా ఎందుకు అయుందని ఆలోచిస్తే, ముఖ్యమంత్రిగారు చెప్పారు –– మంత్రులు చెప్పారు . ఈ రాష్ట్రంలో మిగులు సిబ్బంధి వుందన్నారు . కాబట్టి, జీతాలకు ఎక్కువ నిధులు పోతున్నాయి అన్నారు . రెవిన్యూ సైడ్, డెవలప్‌మెంటు సైడ్ ఎక్కడ అయితే రిటర్న్సు వస్తాయె అక్కడ యుటిలైజ్ చేయలేదని చెప్పారు . ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటె, 1 లక్షా 50 వేల మంది మిగులు సిబ్బంధి వున్నారని, వారితో ప్రత్యేకంగా ఒక గ్లోబల్ కార్పొరేషన్‌ను పెడతారని అన్నారు . అది చాలా మంచి ఆలోచన . మన దగ్గర వున్న సిబ్బంధి, ఎక్సుపర్ట్సు ఎవరు అయితే వున్నారా, మాన్ పవర్ వుందో వారి ద్వారా సేవలు అందించడానికి ప్రయత్నించి, మనకు ఇన్‌కం వచ్చేవిధంగా చుడాలి . వారిని యుటిలైజ్ చేసుకునే అవకాశం వుంది . ఇది మొదటి సారి కాదు,. రాష్ట్రంలో ఇంతకు ముందు ఇంజనీర్సును యుటిలైజ్ చేసుకోవడానికి అప్పటి రాష్ట్రప్రభుత్వం ఇండస్ట్రియల్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఒకటి నిర్మాణం చేసి,వారికి కాంట్రాక్ట్సు ఇవ్వడం జరిగింది వారి ద్వారా లాభం పొందాలి . ఈరోజు

సెంట్రల్ గవర్నమెంటు కార్పొరేషన్స్ ఉన్నాయి . వేరే స్టేట్స్‌లో ఇది వుంది . ఇది మంచి ఆలోచన . కాని, గ్లోబల్ కార్పొరేషన్ ఏమి అయిందని అడుగుతున్నాను . ఇంతవరకు దానికి ఎందుకు ప్రపోజల్స్ పెట్టలేదు . ఈ మిగులు సిబ్బంధి ని యుటిలైజ్ చేసుకోవడానికి ఏమి చేస్తున్నారు? ఎందుకు గ్లోబల్ కార్పొరేషన్‌ను ఎస్టాబ్లిష్ చేయలేదు . దాంట్లో ఉండే ఇబ్బంధులు ఏమిటి? దాని విషయం కూడా చెప్పాలని కోరుచున్నాను . మిగులు సిబ్బంధి ఒక వైపు వుండగా, ఈ సిబ్బంధిలో వున్న అవినీతి ఈ రాష్ట్ర పరిస్థితి కి ఒక మూల కారణమని నేను భావిస్తున్నాను . ఈరోజు కరప్టు అఫిషియల్స్ మాత్రమే వున్నారు కాని, కమిట్‌మెంటు వున్న ఆఫీసర్స్ లేరు . రోజురోజుకు కరప్టు ఆఫీసర్స్ పెరుగుతున్నారు . అవి నీతి అంటె, ఎక్కువ డబ్బులు కొరకు కాదు – దీంట్లో, ఈ రాష్ట్రంలో వుండె డబ్బు అంతా, వారు అనవసరమైన ప్రాజెక్టులకు ఖర్చు చేస్తున్నారు . ఎందుకంటె, ఆ రకంగా ఫలానా ప్రాజెక్టు తీసుకుంటే తప్పఎక్కువ ఇన్‌కంరాదు అని చెప్పి, కేవలం దుర్బుద్దితో, దురుద్దేశ్యంతో ఈ ఆఫీసర్స్ జేబులు నింపుకోవడానికి చేస్తున్నారతో. వాటిని ఆరికట్టకపోతే, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుపడదని నా అభిప్రాయం . అవినీతి అధికారులను అరికట్టడానికి మనం ఇంకో డిపార్టుమెంటును పెట్టాము . దానిని ఎ .సి.బి . అంటారు . ఎసిబి వుండె పెద్దపెద్ద ఆఫీసర్స్ వారి జీతం ఎంత, ఎంత సంపాదిస్తున్నారు? వారి జీవనసరళి చూడడానికని పెట్టారు . వారికి వచ్చే ఫైల్స్, మనుష్యులు, ఏ రకంగా వారి దగ్గర డబ్బులు గుంజుతున్నారు?-- ఇది అంతా ఆలోచనచేసి చర్య తీసుకోవడానికి పెట్టడం జరిగింది .. గవర్నమెంటు ఆఫీసర్స్ – ఒక క్యాడర్ పై వున్నవారు, వారి మీద ఏక్షన్ తీసుకోవాలంటె, గవర్నమెంటు పర్మిషన్ ఇవ్వదు . 120 నుండి 200 మంది అధికారుల మీద ఏక్షన్ తీసుకోవాలని పర్మిషన్ ఇవ్వండని అడిగితే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు ఒక జీవో ఇవ్వడానికి, పర్మిషన్ ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఆలోచన చేయలేదు. అధ్యక్షా, ఇంతకు ముందు ఆఫీసర్స్ కొంత సిన్సియర్‌గా వుండేవారు . వారు చాలా సీనియర్ ఆఫీసర్స్ . సీనియర్ కరప్ట్ ఆఫీసర్స్‌ను కంట్రోల్ చేయకుంటే కొత్తగా వచ్చిన ఆఫీసర్స్ కూడా కరప్టు అయ్యే అవకాశం వుంది . ఈ అవినీతి అధికారులను కంట్రోలు చేయకపోతే, కొత్తగా వచ్చినవారు కుడా చెడిపోతారు . అప్పుడు రాష్ట్ర పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా తయారవుతుంది . ఎన్ని జీరో బడ్జట్‌లు పెట్టినా, ఈ రాష్ట్ర పరిస్థితిని కంట్రోలు చేయలేరని నేను భావిస్తున్నాను .

ఉ. 11.00

అందుకని, నాకున్న సమాచారం ప్రకారం ఒక కమర్షియల్ ట్యాక్స్ శాఖలో ఈ అవినీతిని ఆపగల్గితే, కనీసం కంట్రోల్ చేయగల్గినా, వెయ్యి కోట్ల రూపాయల ఆదాయం వస్తుందన్న సమాచారం ఉంది. కరప్ట్ అఫీషియల్స్ పేర్లను ఇంటర్నెట్‌లో కేంద్రప్రభుత్వ ఆధీనములో ఉన్న సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ పెట్టింది. అలాగే ఇక్కడ ఉన్న కరప్ట్ అఫీషియల్స్ పేర్లను పెడతామని, వారిని ప్రజల ముందుంచుతామని మోరల్‌గా వీరిని కంట్రోల్‌లో ఉంచుతామని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇంతవరకు ఎటువంటి చర్యలు వీరిపైన తీసుకున్నట్లు కనిపించడం లేదు. మిగులు సిబ్బంది ఒకవైపైతే, దుబారా ఖర్చు మరోవైపు ఎక్కువగా ఉంది. దీనికి లిమిట్ లేకుండా పోతోంది. రూ.700 కోట్లు దుబారా (మిస్‌లేనియస్) ఖర్చు ఔతోందని రామకృష్ణుడు గారు చెప్పారు. పేపర్‌లో కూడా వచ్చింది. ఈ రోజు ప్రతిపాదించిన బడ్జెటులో ఇది 10 నుండి 12 శాతం వరకు ఉంటుంది. ఈ రూ.700 కోట్లను కంట్రోల్ చేయకుండా మిగతా వాటితో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళతామంటే తీసుకు వెళతారనిఅడుగుతున్నాను.

అవసరమున్న ప్రాజక్టుని అవసరమున్న ఫైనాన్షియల్ అలకేషన్ మనము బడ్జటులో పెట్టుకొని, సభలో చర్చించుకొని బడ్జెట్ పాస్ చేసుకొన్న తరువాత కూడా వీటిని డైవర్ట్ చేసుకొంటున్నాము. ఆమోదించిన ఖర్చునే కాకుండా కేంద్రం నుంచి వచ్చే నిధులను కూడా మనం డైవర్ట్ చేస్తున్నాము. ఇ.ఎ.ఎస్. తదితర సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్స్ ద్వారా ఇక్కడ ఉన్న కార్మికులకు వంద పని దినాలు కల్పించాల్సినదని కేంద్రప్రభుత్వం రూ.3300 కోట్లు కేటాయిస్తే మన ప్రభుత్వం రూ.465 కోట్లు మాత్రమే 1998-99వ సంవత్సరంలో ఖర్చు చేసింది. కార్మికులకు కేవలం 12 దినాల పని మాత్రమే కల్పించింది మిగతా సొమ్ముని వేరే పథకాలకు డైవర్ట్ చేసిందని తెలియజేస్తున్నాను. డ్రిప్ ఇరిగేషన్ తదితర స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో వాటి ద్వారా ప్రభుత్వానికి తిరిగి డబ్బు వచ్చే అవకాశం ఉంటుంది. అటువంటి స్కీమ్స్ యొక్క సొమ్ముని కూడా ప్రభుత్వం డైవర్ట్ చేసిందని

మనవి చేస్తునాను. ఈ రోజు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి డబ్బు కావాలనీ, అందువల్లే ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెస్తున్నామని అన్నారు. వీటిని రాష్ట్రం యొక్క అభ్యున్నతికి ఖర్చు చేస్తే తిరిగి రెవిన్యూ వస్తుందని చెప్పారు. ఆ విధంగా తెచ్చిన వరల్డ్ బ్యాంక్ నిధులు ఖర్చు చేశాము. ఇక్కడ ఉన్న మురికి కాలువల పూడికలు తీయిస్తామని, ఎడ్యుకేషన్‌కి, పాఠశాలల భవనాల నిర్మాణానికి, ఆసుపత్రుల నిర్మాణాల గురించని కోట్లాది రూపాయలు అప్పు తెచ్చి ఖర్చు చేశాము. అయితే ఎంత మనకు వీటి నుంచి రిటర్న్ వచ్చింది. కాలువల పూడికలు తీయించినా ఏకరేజీ పెరగ లేదు. పూడికలు తీయించక ముందు ఎంత సాగయ్యేదో ప్రభుత్వం ఇచ్చిన లెఖ్ఖలతో దానిని పోల్చి చూస్తే ఏకరేజీ తగ్గిందే తప్ప పెరగలేదని తెలియజేస్తున్నాను. మనం తెచ్చిన సొమ్ము ఏమౌతోందని అడుగుతున్నాను. రూ. 5 కోట్ల పైగా వెచ్చించి ఆసుపత్రులను నిర్మించాము, కానీ ఈ రోజు అనేక ఆసుపత్రులు ప్రారంభించబడలేదు. ఈ విషయం చెప్పడానికి బాధ పడుతున్నాను. కొన్ని చోట్ల ప్రారంభించిన ఆసుపత్రులలో డాక్టర్లు లేరు. డాక్టర్లు ఉన్న చోట మందులు లేవు. మనం బయట నుంచి అప్పు తెచ్చి ప్రతి సంవత్సరం వాటిపై వడ్డీ కడుతున్నాము. ప్రజారోగ్యం పెరిగితే తిరిగి ఫర్‌దర్‌గా మనం దీనిపై ఖర్చు చేయాల్సిన అవసర ఉండదు. అలాగే ఏకరేజ్ పెరిగితే మన రెవిన్యూ పెరుగుతుది. గ్రామాలలో మనం పాఠశాల భవనాలు కట్టాము. గత సంవత్సరం కంటే విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరమేమైనా పెరిగిందా అని అడుగుతున్నాను. నాకు తెలిసినంత వరకు పెరగలేదని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో ఈ రకమైన ఎక్స్‌పెండీచర్ పై, తప్పకుండా రిటర్న్స్ వస్తాయా లేదా అన్న అంశాలను మానిటర్ చేయడానికి **సోషల్ ఆడిట్** వేస్తామని చెప్పారు. మన అధికారులను ఈ విషయమై అడిగితే చాలా బాగున్నాయని చెపుతారు. అంత బ్రహ్మాండముగా ఖర్చౌతోందని చెపుతారు. రెవెన్యూ పెరిగిందని లెఖ్ఖలు చెపుతారు. ఈ ప్రభుత్వాన్ని నేను అభ్యర్థించేది ఏమంటే, **సోషల్ ఆడిట్ లో** బయట ఉన్న ఇంజనీర్లు, ప్రొఫెసర్‌లు, ఎకానమిస్టులతో కమిటీ వేసి ప్రపంచబ్యాంకు నుండి, ఇతర ఇన్‌స్టిట్యూషన్స్ నుండి తెచ్చిన అప్పు సరిగా ఖర్చు చేశారా లేదా అని పరిశీలింపజేస్తే వాటి ద్వారా రిటర్న్స్ వచ్చాయా లేదా అన్నది చూస్తే బాగుంటుంది. రిటర్న్స్ బాగున్నాయని ఆ కమిటీ తెలియజేస్తే, ఇంకా అప్పు తెచ్చి వివిధ పథకాలకు ఖర్చు చేద్దాము. లేదు, వివిధ శాఖలలో ఖర్చు చేయాల్సిన అవసరం లేదంటే ఆయా శాఖలకు ఇవ్వకుండా అవసరమున్న ప్లేసెస్‌లో ఖర్చు చేస్తే బాగుంటుందని తెలియజేస్తూ, ప్రభుత్వం సోషల్ ఆడిట్ కమిటీని వేయాలని కోరుతున్నాను. ఏ రంగంలో చూసినా మనకు ఇంత వరకు బ్రేక్‌త్రూ కనిపించడం లేదు. రాష్ట్రములొ ఉండే ప్రతి నీటి చుక్కనీ సంరక్షించుకొందామని, వాడకంలోకి తీసుకువస్తామని గవర్నర్ గారు తన ప్రసంగంలో చెప్పారు. నిన్ననే నేను గోదావరి నది విషయమై ప్రస్తావించడం జరిగింది. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజక్టుల విషయంలో ఈ సంవత్సరం ఈ ప్రాజక్టులని పూర్తి చేస్తామని చెపుతారని ఆశించాను. మా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బడ్జెటులో చెప్పిన వాటికి ప్రెయారిటీ ఇవ్వాలని చెప్పాను. ఆ ప్రపోజల్స్‌కి సంబంధించి ఈ బడ్జెటులో ఏమీ కనిపించడం లేదు. ఈ ఈ ప్రాజక్టులు తీసుకొంటున్నామనీ వీటికి గాను రూ.1430 కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పారు. ఇందులో ఎంత ఖర్చు చేస్తారో తెలియదు. ఈ సొమ్ము సరిపోతుందో లేదో తెలియదు. ఈ ఈ ప్రాజక్టులు తప్పక పూర్తి చేస్తామని కమిట్‌మెంట్ ఇవ్వలేదు. గత 40 సంవత్సరాల నుంచి కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న ప్రాజక్టులు నేటికీ యింప్లిమెంటేషన్‌కి రాలేదు. నాగార్జున సాగర్ చివరి భూములు, జూరాల, శ్రీరాంసాగర్, తెలుగుగంగ, హంద్రీ-నీవా లను తీసుకొంటే ఏ ఒక్క ప్రాజక్టు ఇంతవరకూ పూర్తి కాలేదు. ఈ సంవత్సరం పూర్తి చేస్తామని, దీని ద్వారా ఇంత ఏకరేజ్ రిటర్న్స్ వస్తాయని పంటలు పండుతాయని ఖచ్చితమైన కమిట్‌మెంట్ వస్తుందని నేను ఆశించాను. కానీ నా ఆశలను నిరాశ చేశారు.

అవసరమున్న ప్రాజక్టుని అవసరమున్న ఫైనాన్షియల్ అలకేషన్ మనము బడ్జటులో పెట్టుకొని, సభలో చర్చించుకొని బడ్జెట్ పాస్ చేసుకొన్న తరువాత కూడా వీటిని డైవర్ట్ చేసుకొంటున్నాము. ఆమోదించిన ఖర్చునే కాకుండా కేంద్రం నుంచి వచ్చే నిధులను కూడా మనం డైవర్ట్ చేస్తున్నాము. ఇ.ఎ.ఎస్. తదితర సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్స్ ద్వారా ఇక్కడ ఉన్న కార్మికులకు వంద పని దినాలు కల్పించాల్సినదని కేంద్రప్రభుత్వం రూ.3300 కోట్లు కేటాయిస్తే మన ప్రభుత్వం రూ.465 కోట్లు మాత్రమే 1998-99వ సంవత్సరంలో ఖర్చు చేసింది. కార్మికులకు కేవలం 12 దినాల పని మాత్రమే కల్పించింది మిగతా సొమ్ముని వేరే పథకాలకు డైవర్ట్ చేసిందని తెలియజేస్తున్నాను. డ్రిప్ ఇరిగేషన్ తదితర స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో వాటి ద్వారా

ప్రభుత్వానికి తిరిగి డబ్బు వచ్చే అవకాశం ఉంటుంది. అటువంటి స్కీమ్స్ యొక్క సొమ్మును కూడా ప్రభుత్వం డైవర్ట్ చేసిందని మనవి చేస్తునాను. ఈ రోజు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి డబ్బు కావాలనీ, అందువల్లే ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెస్తున్నామని అన్నారు. వీటిని రాష్ట్రం యొక్క అభ్యున్నతికి ఖర్చు చేస్తే తిరిగి రెవిన్యూ వస్తుందని చెప్పారు. ఆ విధంగా తెచ్చిన వరల్డ్ బ్యాంక్ నిధులు ఖర్చు చేశాము. ఇక్కడ ఉన్న మురికి కాలువల పూడికలు తీయిస్తామని, ఎడ్యుకేషన్‌కి, పాఠశాలల భవనాల నిర్మాణానికి, ఆసుపత్రుల నిర్మాణాల గురించని కోట్లాది రూపాయలు అప్పు తెచ్చి ఖర్చు చేశాము. అయితే ఎంత మనకు వీటి నుంచి రిటర్న్ వచ్చింది. కాలువల పూడికలు తీయించినా ఏకరేజీ పెరగ లేదు. పూడికలు తీయించక ముందు ఎంత సాగయ్యేదో ప్రభుత్వం ఇచ్చిన లెఖ్ఖలతో దానిని పోల్చి చూస్తే ఏకరేజీ తగ్గిందే తప్ప పెరగలేదని తెలియజేస్తున్నాను. మనం తెచ్చిన సొమ్ము ఏమౌతోందని అడుగుతున్నాను. రూ. 5 కోట్ల పైగా వెచ్చించి ఆసుపత్రులను నిర్మించాము, కానీ ఈ రోజు అనేక ఆసుపత్రులు ప్రారంభించబడలేదు. ఈ విషయం చెప్పడానికి బాధ పడుతున్నాను. కొన్ని చోట్ల ప్రారంభించిన ఆసుపత్రులలో డాక్టర్లు లేరు. డాక్టర్లు ఉన్న చోట మందులు లేవు. మనం బయట నుంచి అప్పు తెచ్చి ప్రతి సంవత్సరం వాటిపై వడ్డీ కడుతున్నాము. ప్రజారోగ్యం పెరిగితే తిరిగి ఫర్‌దర్‌గా మనం దీనిపై ఖర్చు చేయాల్సిన అవసర ఉండదు. అలాగే ఏకరేజ్ పెరిగితే మన రెవిన్యూ పెరుగుతుది. గ్రామాలలో మనం పాఠశాల భవనాలు కట్టాము. గత సంవత్సరం కంటే విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరమేమైనా పెరిగిందా అని అడుగుతున్నాను. నాకు తెలిసినంత వరకు పెరగలేదని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో ఈ రకమైన ఎక్స్‌పెండీచర్ పై, తప్పకుండా రిటర్న్స్ వస్తాయా లేదా అన్న అంశాలను మానిటర్ చేయడానికి **సోషల్ ఆడిట్** వేస్తామని చెప్పారు. మన అధికారులను ఈ విషయమై అడిగితే చాలా బాగున్నాయని చెపుతారు. అంత బ్రహ్మాండముగా ఖర్చౌతోందని చెపుతారు. రెవెన్యూ పెరిగిందని లెఖ్ఖలు చెపుతారు. ఈ ప్రభుత్వాన్ని నేను అభ్యర్థించేది ఏమంటే, **సోషల్ ఆడిట్ లో** బయట ఉన్న ఇంజనీర్లు, ప్రొఫెసర్‌లు, ఎకానమిస్టులతో కమిటీ వేసి ప్రపంచబ్యాంకు నుండి, ఇతర ఇన్స్టిట్యూషన్స్ నుండి తెచ్చిన అప్పు సరిగా ఖర్చు చేశారా లేదా అని పరిశీలింపజేస్తే వాటి ద్వారా రిటర్న్స్ వచ్చాయా లేదా అన్నది చూస్తే బాగుంటుంది. రిటర్న్స్ బాగున్నాయని ఆ కమిటీ తెలియజేస్తే, ఇంకా అప్పు తెచ్చి వివిధ పథకాలకు ఖర్చు చేద్దాము. లేదు, వివిధ శాఖలలో ఖర్చు చేయాల్సిన అవసరం లేదంటే ఆయా శాఖలకు ఇవ్వకుండా అవసరమున్న ప్లేసెస్‌లో ఖర్చు చేస్తే బాగుంటుందని తెలియజేస్తూ, ప్రభుత్వం సోషల్ ఆడిట్ కమిటీని వేయాలని కోరుతున్నాను. ఏ రంగంలో చూసినా మనకు ఇంత వరకు బ్రేక్‌త్రూ కనిపించడం లేదు. రాష్ట్రములో ఉండే ప్రతి నీటి చుక్కనీ సంరక్షించుకొందామని, వాడకంలోకి తీసుకువస్తామని గవర్నర్ గారు తన ప్రసంగంలో చెప్పారు. నిన్ననే నేను గోదావరి నది విషయమై ప్రస్తావించడం జరిగింది. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజక్టుల విషయంలో ఈ సంవత్సరం ఈ ప్రాజక్టులని పూర్తి చేస్తామని చెపుతారని ఆశించాను. మా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బడ్జెటులో చెప్పిన వాటికి ప్రైయారిటీ ఇవ్వాలని చెప్పాను. ఆ ప్రపోజల్స్‌కి సంబంధించి ఈ బడ్జెటులో ఏమీ కనిపించడం లేదు. ఈ ఈ ప్రాజక్టులు తీసుకొంటున్నామనీ వీటికి గాను రూ.1430 కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పారు. ఇందులో ఎంత ఖర్చు చేస్తారో తెలియదు. ఈ సొమ్ము సరిపోతుందో లేదో తెలియదు. ఈ ఈ ప్రాజక్టులు తప్పక పూర్తి చేస్తామని కమిట్‌మెంట్ ఇవ్వలేదు. గత 40 సంవత్సరాల నుంచి కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న ప్రాజక్టులు నేటికీ యింప్లిమెంటేషన్‌కి రాలేదు. నాగార్జున సాగర్ చివరి భూములు, జూరాల, శ్రీరాంసాగర్, తెలుగుగంగ, హంద్రీ-నీవా లను తీసుకొంటే ఏ ఒక్క ప్రాజక్టు ఇంతవరకూ పూర్తి కాలేదు. ఈ సంవత్సరం పూర్తి చేస్తామని, దీని ద్వారా ఇంత ఏకరేజ్ రిటర్న్స్ వస్తాయని పంటలు పండుతాయని ఖచ్చితమైన కమిట్‌మెంట్ వస్తుందని నేను ఆశించాను. కానీ నా ఆశలను నిరాశ చేశారు.

ఉ. 11.10

ఈ మధ్య ఒక హిస్టారికల్ డే గడచిపోయింది. అది మే, 31,2000 నాడు జరిగింది. మన పొరుగున వున్న రాష్ట్రాలకు, మనకు నీటి తగాదా ఏదైతే వుందో, దానికి సంబంధించి ఒక ట్రిబ్యునల్ వేసి, వాళ్లు ఇచ్చిన అవార్డులో 31 మే,2000 లోపుగా మనం కృష్ణానదీ మిగులు జలాలను వాడుకుని, వాటిని సద్వినియోగం చేసుకోవలసిందిగా వుంది. అయితే మనం ఆవిధంగా ఆ నీటిని సద్వినియోగం చేసుకోలేకపోయాము. ఈలోపు మన రాష్ట్రానికి పైన వున్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణానదిపై ప్రాజెక్టులు

కడుతున్నారు. ఆల్మట్టి ప్రాజెక్టు విషయమై మనం సుప్రీం కోర్టుకు పోయాము. సుప్రీం కోర్టు జడ్జిమెంటుగూర్చి, ఎవరికి వారం మనకు అనుకూలంగా వుందని అనుకుంటున్నాము. కానీ వాస్తవంగా కృష్ణానదీ మిగులు జలాల సద్వినియోగం కోసం , ఇంకో కొత్త ట్రిబ్యునల్ వచ్చేలోపుగా ఇప్పుడు మనకు యివ్వబడిన అవార్డును మనం వాడుకునేందుకు అవసరమైన విధంగా ఒక సక్రమమైన ప్రణాళిక మన ప్రభుత్వం దగ్గర వుందాని నేను అడుగుతున్నాను. ఉన్నట్లయితే మనకు వున్న డబ్బు అంతా ఓవరాల్‌గా ఈ స్కీము కొరకే కేటాయించాలని , ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇక ఇరిగేషన్ వైపు ఒక ప్రాజెక్టు పేరు మీరు చెప్పండి? ఇప్పుడు ఒక్క ప్రాజెక్టు అయినా వచ్చిందా? మన ముందు అలాంటి ప్రాజెక్టులేమీలేవు. కనుక ఈ విషయాలను, వాటర్ ట్రిబ్యునల్‌ను దృష్టిలో పెట్టుకుని వెంటనే ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం దృష్టితో చూసినట్లయితే వ్యవసాయరంగంలో పెరుగుదల వుంది. ఒకవైపు ఎకరేజ్ తగ్గింది, రెండోవైపు ఉత్పత్తులు పెరిగాయి అంటున్నారు. వ్యవసాయం కోసం ప్రభుత్వం తరఫున ఏవైనా ప్రణాళికలు వేశారా? సబ్‌కమిటీలు వేస్తున్నామని పేపర్లో యిస్తున్నారు. ఈ కమిటీ రిపోర్టు రిలీజ్ చేస్తున్నామనీ అంటున్నారు. అయితే ఈ సబ్‌కమిటీ రిపోర్టు, పైనుంచి, క్రిందివరకూ ఇంప్లిమెంటేషన్ జరగడంలేదని తెలియజేస్తున్నాను. ఉదాహరణకు వ్యవసాయానికి సంబంధించిన ఒక యాక్షన్ ప్లాన్ రిలీజ్‌చేస్తున్నారా? ఈ రాష్ట్రంలో ఏఏ జిల్లాలలో, ఏఏ పంటలు పండుతున్నాయి? అధిక ఉత్పత్తి కావాలంటే ఏవిధమైన పంటలు వేసుకోవాలి అన్న విషయాలలో ఒక ప్రాపర్ చెక్ వుండాలి . లేకపోతే మనం పొగాకు పంటకుగాను హాలిడే ఇచ్చినట్లుగా , మిగతా పంటలకు కూడా హాలిడే ప్రకటించవలసి వస్తుంది. అందువల్ల రైతులకు గిట్టుబాటు అయ్యేవిధంగా, వారు ఏ పంటలు వేయాల న్న అంశాలపై వారికి ట్రైనింగు ఇవ్వాలి, వాళ్లను ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. అంటే ఈ సంవత్సరం, ఏప్రాంతంలో, ఏవిధమైన పంటలు వేయాలన్న స్కీమ్స్‌కు సంబంధించి , ఈ ప్రభుత్వం ఒక యాక్షన్ ప్లాన్ చేయవలసి వుంది. ఆగస్టు గడుస్తున్నా ఇంతవరకు అది రాలేదు. పోయిన సంవత్సరం మనం సివియర్ డ్రాట్‌కు గురయ్యాము. ఈ సంవత్సరం అదృష్టవశాత్తూ వర్షాకాలం తొందరగా వచ్చి వర్షాలు పడటం జరిగింది. అయితే విత్తనాలు వేసుకోవడంలో మాత్రం కావలసిన విత్తనాలు రైతులకు దొరకలేదు. తెలంగాణాలోని మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలలో కమతాలలో వేసుకునేందుకుగాను అవసరమైన విత్తనాలు లేవు. రాయలసీమలో వేరుశెనగ విత్తనాలు లేవు. ప్రత్తిగింజలు 50 శాతం కూడా దొరకలేదు. వరి విత్తనాలు లేవు. మరి ప్రభుత్వం ఈ విషయమై ఏవిధంగా ప్లాన్ చేసిందని అడుగుతున్నాను. విత్తనాలు సకాలంలో ఇవ్వలేదని, సంబంధిత ఆఫీసర్లను రూములలో పెట్టిన సంఘటనలు పేపర్లలో వచ్చాయి ప్రాపర్ ప్లాన్ లేకపోవడమే ఇందుకు కారణం . ముందుగా కావలసినంత విత్తనాలను ప్రభుత్వం ప్రొక్యూర్ చేయకపోవడం వల్ల ఈవిధంగా జరిగింది. అదేకాకుండా, ఈరోజుల్లో నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు కూడా బాగా వస్తున్నాయి. వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం ఒక ఖచ్చితమైన యాక్షను ప్లానును, ఆగస్టులోపుగానే చేయవలసి వుంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చినెలల్లో ప్లాను చేస్తేబాగుంటుంది. ఎ.ఎ.ఓల ద్వారా రైతులకు పంటల విషయమై అవగాహన కలిగించేందుకుగాను ఎండాకాలంలో వారికి ట్రైనింగు నిర్వహించేందుకుగాను ప్రభుత్వం అవకాశం కల్పించవలసి వుందని కూడా మనవి చేస్తున్నాను. ఎందుకంటే రైతులు ఎండాకాలంలో ఖాళీగా వుంటారు. కనుక అప్పుడు వారిని ఎడ్యుకేట్ చేసినట్లయితే అనువుగా వుంటుంది. ఎంత పెట్టుబడి పెడితే, ఏపంట , ఏకాలంలో, ఏభూమిలో వేస్తేబాగుంటుంది, మంచి గిట్టుబాటువుంటుంది అన్నవిషయాలపై వాళ్లకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనావుంది.

మరో విషయం అధ్యక్షా, ఆగస్టుదాకా యాక్షను ప్లాను రాపోతే, మనము అనుకున్న విధంగా రెవిన్యూ ఎలా వస్తుంది? మనకు రిటర్న్స్ ఎలా వస్తాయని , ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణగా, స్వర్ణాంధ్రగా ఎలా చేస్తారని అడుగుతున్నాను. వ్యవసాయంలో ఈవిధమైన ఇబ్బందులు వుంటే, ఇక పండించిన పంటల విషయంలో మరోరకంగా వుంది . చెరుకు పండించిన రైతుల బాధలు మరోవిధంగా వున్నాయి. ఫ్యాక్టరీలకు చెరుకును తరలించి సంవత్సరకాలం గడచినా, గిట్టుబాటు లేక ఆ రైతులు ప్రభుత్వం మీద ఆధారపడవలసి వస్తున్నది. నిజాము షుగర్ ఫ్యాక్టరీలో కోట్లాది రూపాయలు బకాయిలు రావలసి వుంది. అవి ఇవ్వడం లేదు.

దానిని మూసి వేస్తాము అంటున్నారు. మరి పండించిన పంటలకు బకాయిలు చెల్లించవలసి వుంది . కష్టపడి పంటను పండించిన రైతులకు రావలసిన బకాయిలు చెల్లించక పోయినట్లయితే, ఆ రైతులు ఏవిధంగా ముందుకు పోతారని అడుగుతున్నాను. వ్యవసాయం వైపు ఇలావుంటే, ఇక పరిశ్రమలను చూసినట్లయితే అక్కడ గత 5 సంవత్సరాలుగా ఏమైనా ప్రోగ్రెసు వుందాని ప్రశ్నిస్తున్నాను. చంద్రబాబుగారు ముఖ్యమంత్రి అయినప్పుడు విదేశాలకు వెళ్లారు. అమెరికా ,మలేషియా, సింగపూర్ వెళ్లారు. అక్కడినుంచి తిరిగి వచ్చిన తరువాత, ఆ మొదటి సంవత్సరం ఇండస్ట్రీలు వస్తున్నాయి అన్నారు. 100కు పైగా వస్తాయన్నారు. నేను మానిటర్ చేసాను, 150కి పైగా ఇండస్ట్రీస్ రిజిష్టర్ అవుతాయి అన్నారు. 50 కూడా ఇండస్ట్రీస్ ఇంప్లిమెంట్ కాలేదని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు 2000 సంవత్సరానికి తీసుకు వస్తామన్నారు. ఎన్ని ఇండస్ట్రీస్ వచ్చాయి? ఎంత పెట్టుబడి పెట్టారని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు కూర్చుని మానిటర్ చేసినంత మాత్రాన ఇండస్ట్రీస్ రావు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కావాలి. బేసిక్‌గా ఇండస్ట్రీస్‌కు కావలసినది, కమ్యూనికేషన్, ఎలక్ట్రిసిటీ, నీరు అవి ఇస్తున్నారా? ఒక ప్రణాళిక, రోడ్లు, ఎలక్ట్రిసిటీ, నీరు లేకుండా పరిశ్రమలు రావాలంటే రావు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయకపోతే పరిశ్రమలు అభివృద్ధిచెందడం కష్టం . ముఖ్యమంత్రిగారు పోక్రాన్ కార్ల కంపెనీ వస్తుందని చెప్పారు. అది ఏమైంది? దాని గూర్చి ప్రభుత్వం వివరించాలి. మన రూరల్ రోడ్స్ విషయంలోను, ఇంటర్నల్‌గా రాష్ట్రానికి సంబంధించిన వనరులను డెవలప్‌చేయడంలోనూ ఎటువంటి అభివృద్ధీలేదు. ప్రపంచ బ్యాంకు నిధులు , కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నాబార్డ్ నిధులు మాత్రమే బడ్జెటులో తీసుకుంటున్నామన్నారు. కానీ ఒక్క పైసా కూడా ఖర్చు చేస్తున్నట్లుగా ఈ బడ్జెటులో ఇవ్వలేదు.

ఉ.11.20

వేరే వాళ్ల డబ్బు మీద మనం ఆధారపడినట్లయితే ముందుకుపోలేమని మీద్వారా వారికి చెప్పదల్చుకొన్నాను. మనం చాలా సార్లు ప్రక్కరాష్ట్రాలతో కంపేరు చేసుకొంటూవుంటాము. ఈ రోజు మున్సిపాలిటీస్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. మన ప్రక్కనున్న కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో చూసుకొన్నా 50 వేల పాపులేషన్ ఉన్న టువంటి ప్రతి టౌన్‌కి అండర్ గ్రౌండు డ్రైనేజ్ ఉన్నది. శానిటేషన్ ఫెసిలిటీస్ ఉన్నాయి. మన దగ్గర టౌన్,మున్సిపాలిటి కాదు , మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లేదు, సరైనటువంటి శానిటేషన్ సిష్టమ్ లేదని చెప్పి నేను భావిస్తున్నాను. ఏదైనా కాని ప్రివెంటు సైడ్‌లో ఆదుకోవాలి. ప్రతి సంవత్సరం వర్షాకాలం రాగానే అతిసారవ్యాధి గురించి మాట్లాడుకొంటాము. ఈ ప్రాబ్లమ్ పర్మినెంటుగా ట్యాకిల్‌చేసి ఈ సమస్య రాకుండా చూద్దామనే డైరక్షన్‌లో మనం మాత్రం ఆలోచన చేయడంలేదు. దానిని ట్యాకిల్ చేయాలంటే ప్రతి టౌన్‌లోను అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిష్టమ్‌ను పెట్టాలి. 50 వేల జనాభా మించి ఉన్న ప్రతి మున్సిపాలిటీలో కూడా ఖచ్చితంగా దీనిని ఇంప్లిమెంటు చేయాలి. అప్పుడే శానిటేషన్ ప్రాపర్‌గా కంట్రోల్ చేయగల్గుతాము.అప్పుడే పబ్లిక్‌యొక్క హెల్త్‌ని ఇంప్రూవ్ చేసిన వాళ్లం అవుతామని నేను భావిస్తున్నాను. మున్సిపాలిటీస్‌యొక్క ఆర్థిక పరిస్థితి ఒకసారి ఆలోచించినట్లయితే వాటర్ సప్లయి చేసేటటువంటి మోటార్లకు కరెంటు కట్ చేస్తున్నారు.స్ట్రీటు లైట్సుకు కరెంటు కట్ చేస్తున్నారు. ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్సు కాని మున్సిపాలిటీస్ కాని కమర్షియల్ ఆర్గనైజేషన్సు కావు. ఈ యొక్క సర్వీసెస్ లబ్దిపొందుదామని, లాభం పొందుదామని అనేటటువంటి వ్యవస్థ కాదు. ఈ విద్యుచ్ఛక్తి చూసినట్లయితే వాళ్లు ఇచ్చేటటువంటి స్ట్రీటులైట్సు, మంచి నీటికి ఉపయోగించే పంపుసెట్లకు కమర్షియల్ చార్జీలు వేసియడం వలన ఆర్థిక పరంగా బలహీనంగా ఉన్న టువంటి మున్సిపాలిటీస్ మీద విద్యుత్‌శక్తి చార్జీలు గుదిబండలాగా తయారు అయినాయి. సర్వీస్ ఓరియంటెడ్ గ్రామ పంచాయితీలకు, మున్సిపాలిటీస్‌కు కమర్షియల్ కేటగిరీనుంచి తీసివేసి సర్వీస్ క్రింద ట్రీట్‌చేసి ఆదుకోవాలని చెప్పి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అవి సెల్ఫ్ సఫిషియంట్ కావాలంటే సరైనటువంటి ఫెసిలిటీస్ కల్పించాలి. 73,74 చట్టం ప్రకారం వాటికి నిధులు ఇవ్వాలి. రాజకీయంగా ఆలోచనచేసి కొన్ని ప్లేసెస్‌లో ఇస్తున్నారు, కొన్ని ప్లేసెస్‌లో ఇవ్వడం లేదు. వాటికి ఫైనాన్షియల్‌స్టెబిలిటీ తీసుకొని రావాలని చెప్పి రాజ్యాంగాన్ని ఎమెండుమెంటు చేశారు.కేంద్రంలో నిర్ణయంచేస్తే మిగతా వాళ్లని అడిగేటప్పుడు మనకు హక్కు కావాలని అంటున్న సందర్భంలో ఒక్క విషయం చెప్పదల్చుకొన్నాను. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు ఢిల్లీవెళ్లి వరల్డు ఎకనమిక్ ఫోరంలో మాట్లాడుతూ ''రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెచ్చుకోవడం కోసం కేంద్రం యొక్క పర్మిషన్ అక్కరలేదు, ఈ అప్పుల మీద పరిమితులు

విధించడానికి వీలులేదు, నేరుగా ప్రపంచంలో ఎక్కడనుంచైనా సరే రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెచ్చుకోడానికి కావలసిన సదుపాయం, అవకాశాన్ని కల్పించాలి ''అని చెప్పారు. బాగానే వుంది. కాని మన క్రింద ఉన్నటువంటి మున్సిపాలిటీస్‌కు, గ్రామ పంచాయితీలకు ఏరకమైన హక్కులు ఉన్నాయో అవి ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయడం లేదని నేను అడుగుతున్నాను. ఆ రకంగా ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే వాళ్లు దేనికి అవసరమో దానికే ఖర్చు పెట్టుకొంటారు. అప్పుడు మున్సిపాలిటీస్‌లో, గ్రామ పంచాయితీలలో సరైనటువంటి రోడ్లు, మంచినీరు, స్ట్రీటు లైట్సు ఇవి అన్ని దొరుకుతాయి. ఈ రకంగా ప్రభుత్వం 73,74 ఆర్టికల్ ప్రకారం క్రిందకు ట్రాన్స్‌ఫర్ చేయవలసిన నిధులు కాని విధులు కాని ట్రాన్స్‌ఫర్ చేస్తారా అని నేను ఈ సందర్భంగా అడగదల్చుకొన్నాను. హైదరాబాదు కార్పొరేషన్ మన రాష్ట్రానికి రాజధాని. దీనిని అన్నిటికంటే ఉత్తమైనట్టి నగరంగా ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రిగారు అనేకసార్లు చెప్పారు.ఈ ప్రభుత్వం కమిటెడ్‌గా వుందని చెప్పారు. మన రాష్ట్రానికి రాజధాని అయిన హైదరాబాదు నగరంలో రెండు రోజులకు ఒకసారి నల్లా దగ్గర త్రాగు నీరు పట్టుకొనే పరిస్థితి వుంది. మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించమని చెబుతాము . ఎప్పుడైనా చూడండి, ఏప్రిల్ నెల వచ్చింది అంటే అధికారులను పిలిచి సమావేశాలు ఏర్పాటు చేసి నీరు త్వరగా జంటనగరాలకు తీసురావడానికి ఏమి చర్యలు తీసుకోవాలి చెప్పండని ప్రభుత్వం వారు అడుగుతారు. వార్‌ఫుటింగ్‌లో నీరు తీసుకొనివస్తున్నామని ప్రభుత్వం వారు చెబుతారు. ఆ తరువాత జూన్ నెల రాగానే అది మర్చిపోతారు. మళ్లీ ఎండాకాలం రాగానే మళ్లీ అప్పుడు గుర్తు చేసుకొంటారు. ఈ రోజు అటువంటి పరిస్థితి ఉన్నది. ఇప్పుడు వర్షా కాలంలో కూడా రెండు రోజులకు ఒకసారి మంచినీరు ఇస్తున్నాము. ఈ జంట నగరాలను ఏవిధంగా ముందుకు తీసుకొని వెళతారని నేను అడుగుతున్నాను. చాలాసార్లు మనం ప్రక్క రాష్ట్రాలతో కంపేరు చేసుకొంటున్నాము. ఈ రోజు బొంబాయి నగరంలో 24 గంటలు మంచినీరు ఇస్తున్నారు. ఈ సిటీలో ఎవరైనా మంజీరా నీటితో బట్టలు ఉతుకుతున్నారు అంటే వాళ్లకి చాలా బాగా నీరు వస్తుందని అభిప్రాయం ఉన్నది. ఈ రోజు త్రాగడానికి నీరు లేదు. ఒక పద్ధతి ప్రకారం వెంటనే చర్యలు తీసుకోనట్లయితే ఈ యొక్క రాజధానిని ఏవిధంగా ముందుకు తీసుకొనివెళతారు. ముందుకు తీసుకొని వెళ్లనట్లయితే ఏ విధంగా వరల్డు మ్యాప్‌లో చుక్కపెట్టి చూపించగల్గుతామని చెప్పి నేను అడగదల్చుకొన్నాను. రాష్ట్ర రాజధాని నగరంలో మంచినీటి సమస్యను తీర్చడానికి బడ్జెటులో ఒక్కపైసా కూడా కేటాయించలేదు. ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు వాళ్లకు సంబందించిన స్కీమ్‌ల కొరకు ఏక్కువగా ఒక్క నయాపైసా కూడా కేటాయించలేదు. ఇది నిజంగా దురదృష్టకరమైనటువంటి విషయం .వారి పట్ల ఈ ప్రభుత్వానికి ఏరకమైన ప్రేమ ఉన్నదో ప్రభుత్వం వారు తెలియచేయాలి. ఈ రాష్ట్రంలో వెనుకబడినటువంటి వాళ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం మంచిది కాదని చెప్పి నేను భావిస్తున్నాను.

లా అండ్ ఆర్డరు విషయం చూసినట్లయితే గత రెండు నెలలుగా వాళ్లు ఇష్టం వచ్చినట్లుగా అనేక మసీదులలోను, చర్చిలలోను బాంబులు పెట్టారు. ఈ బాంబులు పెట్టినటువంటి వాళ్లను ప్రాపర్‌గా కంట్రోల్ చేయలేకపోయాము, పట్టుకోలేకపోయాము. ఇప్పుడు ప్రభుత్వంవారు బాగా కంట్రోల్ చేశామని పుస్తకంలో రాశారు . వాళ్లను పట్టుకొంది మన వాళ్లుకాదు . బెంగుళూరులో ఉన్నటువంటి స్పీడ్ బ్రేకర్ వాళ్లను పట్టుకొంది . ఆ స్పీడ్ బ్రేకరే లేనట్లయితే బాంబు అక్కడ పేలనట్లయితే వారు బయటకు వచ్చేవాళ్లు కాదని నేను పదేపదే చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో టెర్రరిస్టు యాక్టివిటీస్‌లో పాల్గొంటున్న ఐ.ఎస్.ఐ. ఏజెంట్సు , ఐ.ఎస్.ఐ. ఫండమెంటలిస్ట్సు, ఐ.ఎస్.ఐ.ప్రేరితమైన వారి మీద ప్రభుత్వం వారు నిఘావేయాలి. దాని కొరకు ఒక ప్రత్యేకమైనటువంటి విభాగాన్ని ఏర్పాటు చేయాలి. అప్పుడు మాత్రమే మన యొక్క కౌంటర్ ఇంటల్‌జన్సీ ద్వారా వీళ్లయొక్క యాక్టివిటీస్‌ను మనం తెలుసుకోగల్గుతామని మేము చెబుతూ వచ్చాము.

ఉ.11.30

''అంజుమన్'' అనే సంస్థ 75 సంవత్సరాల పాతదని చెబుతున్నారు, పేపర్లలో వచ్చింది. అప్పుడే ఈ సంస్థను బ్యాన్ చేశామని చెప్పారు. అటువంటి సంస్థ జరుపుతున్న యాక్టివిటీస్ ఈరోజువరకు మన రికార్డ్స్‌లో ఉండకపోవటం, వారి విషయాలు

తెలుసుకోలేకపోవటం ఎంతో శోచనీయం. మీరు చేస్తున్న చర్యలను ఏవిధంగా సమర్థించుకోగలరో ఒక్కసారి చెప్పాలి. లా అండ్ ఆర్డర్ విషయం ఒక్కసారి పరిశీలిస్తే మహిళలపైన అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వాటిని కంట్రోల్‌చేయాలి.

ఈ బడ్జెట్‌ను మనం పరిశీలిస్తే 1999-2000 సంవత్సరంలో ఈ ప్రభుత్వ రెవెన్యూ లోటు రూ.2725 కోట్లు. వచ్చే సంవత్సరానికి రెవెన్యూ లోటు రూ.2100 కోట్లకు తగ్గిస్తామని ఆ రోజు చెప్పారు. కాని వాస్తవంగా ఈ సంవత్సరం జరిగింది ఒక్కసారి గమనిస్తే ఈ ప్రభుత్వం ఏకాఏకి రూ.3840 కోట్లకు రెవెన్యూ లోటు పెరుగుతుంది ఈ బడ్జెట్‌లో చూపించారు. వారు చెప్పినవిధంగా తగ్గించకపోగా ఉన్నటువంటి దానిని ఇంకా పెంచితే దీనిని ఏరకంగా పాటిస్తారని అడుగుతున్నాను. ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబినుండి గట్టెకించే వ్యూహం మాత్రం ఈ బడ్జెట్ పుస్తకంలో ఎక్కడా కన్పించలేదు. ద్రవ్యలోటు ఇంచుమించు రూ.8500 కోట్లు పెరిగింది. అదేరకంగా ప్రణాళికేతర వ్యయం ప్రణాళికా వ్యయం కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉంది. దీనిని ఏరకంగా కంట్రోల్‌చేస్తారు? ఇది చాలా ఆందోళన కలిగించే అంశం. ప్రణాళికేతర వ్యయంలో మనం 90 శాతం జీతాలకు ఇస్తున్నాము. దీనిని మనం కంట్రోల్ చేసుకోలేనట్లయితే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా తయారయ్యే ప్రమాదం ఉంది. మనకు కావలసిన మొత్తం రూ.3800 కోట్లు ఎక్కడనుండి వస్తాయో, ఎట్లా తీసుకువస్తారో ఈ బడ్జెట్‌లో చెప్పలేదు. అభివృద్ధి వ్యయం పూర్తిగా కుదించారు. ఈరకంగా చేయటంవల్ల మనం ఫర్‌దర్‌గా మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని భావిస్తున్నాను. పాలనా వ్యయాన్ని తగ్గిస్తామని పదేపదే చెప్పారు. కాని ఈ పాలనా వ్యయం పెరిగింది. ఎక్కడెక్కడ నుండో మనం తెచ్చిన అప్పుల మీద ఋణ భారం పెరుగుతుందని దీంట్లో స్పష్టంగా కనబడుతోంది. మనం తెచ్చిన అప్పులవల్ల రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డకు రూ.4500 ఋణ భారం పైనపడుతోంది. దీనిని ఇకనైనా తగ్గించండి, పెంచబోకండి. జీరో బేస్డ్ బడ్జెట్‌ను వాస్తవమైన అంచనాలతో మనముందు ఉంచకుండా అవాస్తవమైన వాటితో చూపించారు. ''నేల విడిచి సాము'' చేసినట్లు మనకు కనిపిస్తున్నది, వాస్తవమైన పరిస్థితులు కన్పించటంలేదు. మన ముఖ్యమంత్రిగారు కన్నకలలకు ప్రతిరూపమైన ''స్వర్ణాంధ్రప్రదేశ్'', ''విజన్ 2020''ల కోసం అనేక రకాల స్కీమ్‌లు తీసుకువస్తున్నారు. డెవలప్‌మెంట్ ఏమీలేనటువంటి ఈరకమైన బడ్జెట్‌ను తీసుకువచ్చి మీరు ఏరకంగా ''విజన్ 2020'' సాధిస్తారు?

విద్యా విషయానికి వస్తే ఈ పుస్తకంలో చాలా విపులంగా విద్యగురించి మాట్లాడారుగాని విద్యకు కేటాయించిన బడ్జెట్ మాత్రం కేవలం రూ.131 కోట్లు . సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తామని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. ఈ కొద్ది మొత్తంతో విద్యా రంగంలో ఏరకంగా ప్రగతి సాధిస్తారు? ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎయిడెడ్ టీచర్స్‌కు గత రెండు నెలలుగా జీతాల్లేవు. అనేక స్కూళ్లలో టీచర్లులేక ఇబ్బందులు పడుతున్నాము. అపాయింట్ చేసుకున్న టీచర్స్‌కు ఈ ప్రభుత్వం ఇస్తానన్న కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ ఇవ్వటంలేదు. ఈరకంగా పరిస్థితులుంటే సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తామా? వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ వచ్చింది కాబట్టి కొన్ని గ్రామాల్లో స్కూల్స్ కట్టారు, కాని అక్కడ టీచర్స్ లేరు. అటువంటప్పుడు ఏరకంగా సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తామో చెప్పాలి.

బడ్జెట్‌లో నిధులు కేటాయించే ముందు వివిధ పథకాలు, ప్రాజెక్ట్‌లకు వాస్తవంగా మనం ఎంత ఖర్చుపెడుతున్నాము, ఏమిటనేది చూసే పద్ధతి కూడా లేదినేది ఇక్కడ కన్పిస్తుంది. జీరో బేస్డ్ బడ్జెట్ అంటే ఇంతకుముందే చెప్పాను, ఖర్చులు తగ్గించుకోవాలి మరియు కరప్ట్ అఫిషియల్స్‌ను కంట్రోల్ చేయాలని చెప్పాను. వాస్తవమైన ప్రాజెక్ట్‌ల మీద ఖర్చుపెట్టాలని అనుకున్నాము. జరిగిన తప్పులను సరిచేసుకోవలసిన అవసరం ఉంది. ఖర్చు పెట్టేవి సక్రమంగా ఖర్చుపెట్టాలని అనుకున్నాము. మన మీద సెంట్రల్ గవర్నమెంట్ ఆడిట్ ఉంది. సి.ఎ.జి. రిపోర్ట్స్ మీద ఈ ప్రభుత్వం ఏవైనా యాక్షన్ టేకన్ రిపోర్ట్స్ ఇచ్చిందా? కాగ్ ఇచ్చిన రిపోర్ట్స్‌పై 45 రోజులలో యాక్షన్ తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏయే వాటి మీద యాక్షన్ తీసుకున్నారో చాలాసార్లు సభముందు పెట్టారు. వీటిమీది, వాటిమీద యాక్షన్ తీసుకున్నామని చెప్పారు. అయితే ఆ రకమైన యాక్షన్ తీసుకున్నట్లు కనిపించటంలేదు. కాగ్ చెప్పినవాటిల్లో, ప్రముఖంగా జీరో బేస్డ్ బడ్జెట్‌లో ప్రధానమైన అంశం, మనకు

రావలసిన బకాయిలు వసూలు చేసుకోవటం, మనకు రావలసిన ఇన్‌కమ్ సోర్సెస్ వచ్చేట్లు కట్టుదిట్టం చేసుకోవాలి. కాని ఈ ప్రభుత్వం రావాల్సిన బకాయిలను సక్రమంగా ఎక్కడా వసూలు చేస్తున్నట్లు కన్పించటంలేదు. నిధుల మళ్లింపు విషయానికొస్తే కాగ్ రిపోర్ట్ నిధుల మళ్లింపు విషయాన్ని ప్రముఖంగా పేర్కొంది. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే నిధులు వేరేవాటికి డైవర్ట్ చేశారని కాగ్ రిపోర్ట్ పేర్కొంది. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లోకొంత డబ్బు మళ్లించారు. అనేకసార్లు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నేను ఈ విషయాలను చెప్పాను. దీనిని ఇంతవరకు రెక్టిఫై చేయలేదు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మన ప్రభుత్వం ఏరకంగా యాక్ట్ చేస్తుందంటే ఏదైనా పనిచేయాలంటే, టెండర్స్‌ను పిలవాలంటే మన ప్రభుత్వ రూల్స్ ప్రకారం ఆ డిపార్ట్‌మెంట్‌లో డబ్బు ఉన్నట్లు చూపించాలి. అందువలన ఏ డిపార్ట్‌మెంట్‌లోనైనా డబ్బు ఉంటే ఆ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న డబ్బును టెంపరరీగా టెండర్స్ పిలవటం కొరకు ఇక్కడకు ట్రాన్స్‌ఫర్ చేసి టెండర్స్ పిలుస్తున్నారు. కాంట్రాక్టర్ పని ప్రారంభించగానే ఈ డబ్బు తిరిగి వెనక్కు తీసుకువెళుతున్నారు. ఈవిధంగా రాష్ట్రాన్ని నడపటంవల్ల ఈ రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఏరకంగా బాగుపడుతుందని నేను అడుగుతున్నాను. ఆరకంగా డబ్బు తీసుకువచ్చి టెండర్స్ పిలిచి పనులు చేయించిన నిమిత్తం కాంట్రాక్టర్స్‌కు ఇవ్వవలసిన మొత్తం రూ.2000 కోట్లు పైచిలుకు ఉందని మనవిచేస్తున్నాను.

ఉ.11.40

ఈరోజు మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ గాని, దానికి సంబంధించిన రేట్ల విషయంలో గాని, కాంట్రాక్టర్స్ ఎవరై తే వున్నారో, వాళ్లు మాడబ్బు మాకు ఇచ్చేయండి, బయట నుంచి మేము అప్పు తెచ్చుకున్నాం, మాడబ్బు మీరు చెల్లించనట్లయితే రోడ్డున పడతామని అంటూ ఊరేగింపులు చేయడం, మెమోరాండాలు యివ్వడం, హంగర్ స్ట్రైక్ చేయడం, ఇన్‌డిఫినెట్ ఫాస్ట్ చేస్తామనే పరిస్థితికి వచ్చారంటే, ఇపుడున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా వుందో ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. ఆవిధంగా పరిస్థితి రాకుండా ప్రభుత్వం కంట్రోల్ చేయవలసిన అవసరం వుంది.

ఖర్చుకు తగ్గ ఆదాయం రాకపోవడంతో ప్రణాళిక వ్యయం కోసం ఈప్రభుత్వం కేవలం అప్పుల మీదే ఆధారపడడానికి ప్రయత్నం చేస్తున్నదే తప్ప ఇంటర్నల్ సోర్సెస్‌ను పెంచుకోవడానికి ప్రయత్నం చేయడం లేదన్నది ఇక్కడ అర్థం అవుతోంది. అదేవిధంగా కేంద్రానికి చెల్లించవలసిన ఋణాలు ఏవైతే వున్నాయో, వాటిని ఎప్పటికప్పుడు వాయిదా వేస్తున్నారు. కాని దానివల్ల మళ్లీ అప్పులు పెంచుకుంటున్నాం . నిధుల మళ్లింపు విషయంలో బయటి నిధులే కాకుండా, ఇక్కడ కేటాయించిన నిధులను కూడా పాప్యులర్ స్కీమ్సు కోసం, లేదా అప్పటికపుడు ఊహకు తట్టిన స్కీమ్సుకు మళ్లిస్తున్నారు. దాని మూలంగా ఒర్జినల్ స్కీములు టేకప్ చేయడం వీలుకాక, అవి కుంటుపడుతున్నాయి. కాబట్టి ఇటువంటి పద్ధతులను నియంత్రించే చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఈ ప్రభుత్వం ఖర్చులను తగ్గించాలనుకున్నప్పుడు, వేస్ట్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించాలనే ఆలోచనతో ఉన్నప్పుడు, రూ .3.50 పైసలకు కిలో బియ్యం వైట్ రేషన్ కార్డుల ద్వారా పొందుతున్న వారు చాలామంది ఉన్నారు, అయితే, ఈ కార్డుల్లో ఎన్నో బోగస్ కార్డులున్నాయి, వాటిని వీడవుట్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఈ విషయం గురించి ప్రభుత్వం చెబుతోంది, అధికారులు చెబుతున్నారు, ఈ అసెంబ్లీలో అనేక సార్లు చర్చకు వచ్చింది, కాని ఈ బోగస్ కార్డులను ఏరివేయడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేకపోతోంది. ఈ బోగస్ కార్డుల గురించి మాట్లాడిన విషయాలను చూస్తే, వీటిని ఏరివేస్తే సుమారు రూ.400 నుంచి రూ.500 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని చెప్పిన సందర్భాలున్నాయి. అటువంటపుడు ఈ బోగస్ కార్డులను ఎందుకు కంట్రోల్ చేయలేకపోతున్నారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వాటిని కంట్రోలు చేస్తే ప్రభుత్వానికి రూ.500 కోట్లు వస్తాయని మనవి చేస్తున్నాను.

రోజువారీ ఖర్చులకు ఓ.డి. తీసుకొంస్తున్నాం, డబ్బులు చెల్లించలేని పరిస్థితి వున్నపుడు వేస్ అండ్ మీన్స్ నుంచి మనం రూ.330 కోట్ల నుంచి రూ .880 కోట్ల వరకు ఓ.డి. తీసుకొంస్తున్నాం, ఇప్పటికైనా ఓ.డి.ని తగ్గించి మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చివరగా రెండు విషయాలు మాత్రమే చెప్పదలుచుకున్నాను. ప్రజల ఆశలకు, అభిప్రాయాలకు అనుగుణంగా ఈ బడ్జెట్ లేదని, డెవలప్‌మెంటుకు ఏ మాత్రం ప్రాముఖ్యత ఇవ్వలేదని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయకపోవడం వల్ల ప్రైవేటు పెట్టుబడులు రాలేదని, రావని, అదే రకంగా ప్రజలు తమకు ఇచ్చిన అయిదు నెలల కాలాన్ని ప్రభుత్వం సరిగా సద్వినియోగం చేసుకోలేకపోయిందని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వ బడ్జెట్‌లో చెప్పినటువంటి నాలుగు మిషన్స్ ఏవైతే వున్నాయో, వాటికి ప్రాధాన్యత ఇవ్వలేదని, నిధులు కేటాయించ లేదని, ఈ రాష్ట్ర స్వర్ణాంధ్ర ప్రదేశ్ కావాలంటే, గోదావరి జలాలను సక్రమంగా వినియోగించుకుంటేనే అది సాధ్యపడుతుందని మనవి చేస్తున్నాను. గోదావరి జలాల్లో 700 టి.ఎం .సి .ల నీరు సముద్రం పాలుగాకుండా చర్యలు తీసుకుని, వాటిని సద్వినియోగం చేసుకుంటే 50 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది, ఆవిధంగా 50 లక్షల ఎకరాలు సాగులోకి వస్తే, కోటి మందికి ఉపాధి దొరుకుతుంది, అపుడు నాలుగు మిషన్స్ ఇంటర్నల్‌గా సోర్సెస్ దొరికి డెవలప్ కావడానికి అవకాశం వుంటుంది. గోదావరి జలాల వినియోగం గురించి ఈ ప్రభుత్వం కొద్దిగా కూడా చెప్పలేదు, అదేవిధంగా హైదరాబాదు సిటీకి కృష్ణా వాటర్ విషయం, పెండింగ్ ప్రాజెక్టుల విషయం గురించి కూడా ఏమీ చెప్పలేదని మనవి చేసుకుంటున్నాను.

చివరగా, ఈ రాష్ట్రాన్ని ప్రోగ్రెసివ్ దిశలో తీసుకపోయేదిగా ఈ బడ్జెట్ లేదని ఈ సందర్భంగా మనవి చేసుకుంటూ, ఈ అవకాశాన్నిచ్చిన మీకు, ఇంతవరకు ఓపిగ్గా విన్న సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN : Now, the House is adjourned for Tea-Break.

( The House then adjourned at 11-46 AM for Tea-Break)

**: సభ తిరిగి 'టీ విరామం' అనంతరం మ. 12.07 ని.లకు సమావేశమైనది :**

**: శ్రీ యం .వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు :**

# సాధారణ చర్చ (కొనసాగింపు)

శ్రీ దాడి వీరభద్రరావు (అనకాపల్లి): అధ్యక్షా, ప్రభుత్వం నిధులను ఖర్చు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వానికి శాసనసభ అనుమతిని ఇవ్వవలసి ఉన్నది. రాజ్యాంగబద్ధంగా శాసనసభకు ఉన్న బాధ్యత, అధికారాలు ఈరెండూ కూడా నిలబెట్టుకోవలసిన సమావేశాలు ఇవి. 6 రోజులు బడ్జెట్‌పై జనరల్ డిస్కషన్, 18రోజులు పద్దులపై చర్చ,-- 24 రోజులు చర్చించుకోవలసిన సమయంలో ఈనాడు బడ్జెట్‌మీద 4వ రోజు మాట్లాడుతున్నాము. నిన్న బి.జె.పి. నాయకులు లాంఛనంగా ప్రారంభించినప్పటికీ, నిజానికి ఈ రోజే చర్చలు ప్రారంభమయినాయి. 3 రోజులు పూర్తిగా బడ్జెట్‌కి కేటాయించినవి దుర్వినియోగమయినాయని చెప్పవచ్చును. అంతేకాకుండా ఈ బడ్జెట్‌పై ప్రజలంతా ఏ విధమయిన నిర్ణయాలు తీసుకుంటున్నారో, బడ్జెట్‌పై ఎవరు ఏ విధంగా చర్చిస్తారో రాష్ట్రం అంతా ఎదురుచూసే తరుణంలో కాంగ్రెసే పార్టీ ప్రతిపక్షనాయకులు బడ్జెట్‌పై చర్చను జరగనివ్వము, మాకు నచ్చిన విషయం గురించే మాట్లాడాలి, బడ్జెట్ గురించి మాట్లాడడానికి వీలు లేదు, ప్రవేశపెట్టనివ్వములనే ప్రకటన చేశారు. రాజ్యాంగబద్ధంగా, అప్రాప్రియేషన్ బిల్లుకానీ, బడ్జెట్‌కానీ ఆమోదించవలసిన శాసనసభలో తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించకుండా వారంతా అలా చేయడం విచిత్రంగా ఉంది. విద్యుత్‌కి సంబంధించిన చర్చలో ఒకే ఒక్క మాట 'రోల్ బ్యాక్' అవుతారా లేదాఅని వారంతా అడిగారు. 5గంటల సేపు వారంతా మాట్లాడి తమకు తోచిన విషయాలుచెప్పి మమ్ములను మాత్రం మాట్లాడడానికి వీలులేదని ముఖ్యమంత్రిగారిని ప్రశ్నిస్తూ, అడుగడునా ఆటంకం కలిగించారు. శాసనసభలో ఒక డిబేట్ జరిగిన తరువాత మంత్రిగాని, ముఖ్యమంత్రిగాని సమాధానం చెప్పాలి. కాని వారు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి వీలు లేదు, మేము ఒక్క మాట కూడా వినము. వారు ఒకే ఒక పదంలో చెప్పాలి, ఏదో పజిల్ చేసినట్లు ఒక పదంతో జవాబు చెప్పాలని ఒక విద్యార్థిని ఆదేశించినట్లు ఆదేశించడం విచారకరమయిన విషయం .

మ.12.10

ఈ శాసన సభ చరిత్రలోనే ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి వీలులేదని ప్రతిపక్షం వారు అడుగడుగునా అడ్డం తగలడమే కాకుండా సుమారు నాలుగు రోజులు సభను స్థంభింపచేశారు. అయితే వారిని ఒకటి ప్రశ్నిస్తున్నాను. నిజంగా ఈ విద్యుచ్ఛక్తి పైన చర్చలు ప్రజలకు తెలుసు. తెలుగు దేశం పార్టీ విధానం ఏమిటో, కాంగ్రెస్ వర్షన్ ఏమిటో , ఇతర పార్టీల వర్షన్ ఏమిటో చాలావరకూ ప్రజలకు తెలుసు. అటువంటప్పుడు 5 గంటల పాటు చర్చకు సమయం తీసుకోకుండా శాసన సభకు హాజరు కాగానే మేము ఏమీ మట్లాడము, ఎజిటేషన్ చేస్తున్నాము కనుక ఏం మాట్లాడకుండా, ఒక్క పదంలో 'రోల్ బ్యాక్' అవుతారా, లేదా చెప్పండి అని స్పీచెస్ ఇవ్వకుండా, డిబేట్‌లో పార్టిసిపేట్ చెయ్యకుండా అడిగినట్లయితే క్రెడిబిలిటీ ఉండేది. అట్లా కాకుండా వారు చెప్పవలసిన అవాకులు చెవాకులు చెప్పి, అన్నీ వారే మాట్లాడి, ప్రభుత్వ వర్షన్ ఏమీ చెప్పడానికి లేదని చెప్పడం చాలా విచిత్రం . ముఖ్యమంత్రి గారు వారి వర్షన్‌ను ఖండిస్తారని, వారి సమాధానంతో ప్రజలు సంతృప్తి చెందుతారని, ముఖ్యమంత్రిగారిని మాట్లాడకుండా చెయ్యడానికి విఫల ప్రయత్నం చేశారు. ప్రత్యేకంగా సభను స్థంభింపచేసే ప్రయత్నం చేశారు. ప్రపంచ పార్లమెంటరీ చరిత్రలోనే మనం ఎథిక్స్ కు ప్రాధాన్యతనిచ్చి, ఈ శాసన సభలో ప్రవేశపెట్టడం జరిగింది.

నాటి శాసన సభలో స్పీకర్‌గా ఉన్న రామకృష్ణుడుగారి ఆధ్వర్యంలో ప్రపంచంలోనే మొదటిసారిగా , ఎథిక్స్‌కు ప్రాధాన్యతనిచ్చి, దానిపై వివిధ రంగాల వారితో చర్చలు జరిపి , శాసన సభ్యుల ప్రవర్తనా నియమావళి ఎట్లా ఉండాలి అనేది నిర్ణయించడం జరిగింది. ఒక సంవత్సరం కాకుండానే ఈ శాసన సభలో కాంగ్రెస్ పార్టీ వారు వాటికి తిలోదకాలిచ్చి, ప్రపంచంలోనే మొదటిసారిగా మన శాసన సభలో ఏర్పాటు చేసుకున్న నియమాలకు భిన్నంగా ప్రవర్తించారు. శాసన సభలో ఏ విధమైన పనులు చెయ్యరాదో, ఏ విధంగా అవరోధాలు కల్పించరాదో, అటువంటివి వారు చేసారు. నిబంధనలు మనం చాలా వ్రాసుకొన్నాం . దానికి అదనంగా ఇటీవల కూడా మనం సేకరించిన, ఆమోదించిన వాటిని ఏకగ్రీవంగా నిబంధనలలో చేర్చడం జరిగింది. అటువంటివి ప్రక్కన పెట్టారు. స్లోగన్స్ బోర్డులు తెచ్చారు. ఇక్కడ ప్రదర్శించారు. వెల్‌లోకి తరచు రావడం, పోడియంలోకి వచ్చి స్పీకర్‌గారిని

ఇబ్బందిపెట్టడం జరిగింది. ఈవిధంగా శాసనసభలో మనం ఏ నిబంధనలను పెట్టుకొన్నామో, వాటికి వ్యతిరేకంగా సభా సమయాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది. ప్రజల సంక్షేమంకోసం ఏర్పాటుచేయబడిన సభ ఇది. వారి సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను చర్చించవలసిన సమయాన్ని దుర్వినియోగంచేసే హక్కు ఎవరికీ లేదు. అయినా ,ముఖ్యమంత్రిగారు చాలా సహనంగా ఉన్నారు. ఇన్ని రోజులు శాసనసభను స్థంభింపజేసినా , నిబంధనలకు వ్యతిరేకంగా వారు వ్యవహరించినా , ముఖ్యమంత్రిగారు ఎంతో సహనంగా ఎట్లా వుండగలిగారో అర్థం కాలేదు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇంతగా సహనం చూపిన సందర్భాలు లేవు. అటువంటిది ఈ ముఖ్యమంత్రిగారు పూర్తిగా సహనంగా ఉన్నారు. సభలో ఎవరు ఎట్లా మాట్లాడినా, ప్రవర్తించినా వారు ఒక్క మాట మాట్లాడలేదు. గతంలో అనేక సాంప్రదాయాలున్నాయి. అపోజిషన్ లీడర్స్ ఒక అంగీకారానికి వచ్చారు. కొన్ని ప్రెసిడెంట్స్ ఉన్నాయి. శాసనసభలో సభా నాయకుడుగానీ, ప్రతిపక్ష నాయకులుగానీ మాట్లాడేటప్పుడు ఎవరు కూడా అభ్యంతరపెట్టరు. అటువంటి విధానాలు ఉన్నాయి . వాటిని అన్ని పార్టీలవారు పాటించేవారు. అటువంటివన్నీ ప్రక్కకు పెట్టి, గత సాంప్రదాయాలు అనవసరం, ఈరోజున ప్రారంభిస్తాము అనే పద్ధతిలో వారు ప్రవర్తించారు.

దాని ప్రకారం చూస్తే ముఖ్యమంత్రిగారి సహనానికి ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. బాధ్యలగల ప్రతిపక్ష నాయకులు అనరాని మాటలు అన్నారు. ప్రపంచ బ్యాంక్ ఏజెంట్ అన్నారు, ప్రపంచ బ్యాంక్ ఉద్యోగా అన్నారు . ముఖ్యమంత్రి ''అబ్బసొత్తా'' అన్నారు. పార్లమెంటరీ విధానాలకే విరుద్ధంగా అన్‌పార్లమెంటరీగా మాట్లాడారు. దానిని ప్రశ్నిస్తే ఎన్.టి . రామారావుగారే ఆ పదాన్ని ప్రవేశపెట్టారు అని అన్నారు. ఆయన వాడారు కనుక నేను కూడా వాడుతున్నాను అన్నారు. అక్కడికి వారు ఎన్.టి. రామారావుగారి అనుంగు శిష్యులు అన్నట్లు మాట్లాడడం చాలా విచిత్రంగా ఉంది . ఆ నాడు దేశంలో కాంగ్రెస్ పార్టీ చాలా విచ్చలవిడిగా రాజ్యం చేసిన పరిస్థితిలో , ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి,రామారావుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన పరిస్థితులలో వారికి ప్రజలు జేజేలు పలికారు. అదే రాజశేఖర రెడ్డిగారు ,బాగారెడ్డిగారు ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు వారికి కూడా విలువ ఇవ్వకుండా, ఎన్.టి. రామారావుగారిని 'నువ్వు' అని సంబోధించడాన్ని ఎవరూ మరచిపోరు. రామారావుగారు ఏనాడూ, ఎవరినీ నువ్వు అని అనేవారు కాదు.చిన్న వారిని కూడా వారు 'మీరు' అని గౌరవించేవారు. అటువంటి వ్యక్తిని అవహేళన చేస్తూ, ప్రజాస్వామ్యాన్నే కించపరిచేట్లు మాట్లాడారు. ఎన్.టి. రామారావుగారి పేరుతో ఆయన బాటలో నడుస్తున్నాము అని వారు చెప్పడం చాలా సిగ్గుచేటు. రామారావుగారు సభ్యతకు కట్టుబడిన వ్యక్తి. ఫూరెస్ట్ ఆఫ్ ది పూర్ కోసం ఆయన ఈ ఒపార్టీ పెట్టారు. టు చేసుకోవాలి. అంతే కాని ఆయన ఈ విధంగా ప్రవరించడం పద్ధతి కాదు. చాలా దురదృష్టకరం . ప్రతిపక్షనాయకులుగా ఆ స్థానంలో సుందరయ్యగారు, బాగారెడ్డిగారు, రామారావుగారు వంటి వారు ఉన్నారు. రాష్ట్రంలోని ప్రజల సమస్యలను వారు చక్కగా ప్రస్ఫుటంగా ప్రదర్శించేవారు. ప్రభుత్వం, ప్రజల మన్ననలను పొందారు. ప్రజల సమస్యలను చాలా చ క్కగా ప్రజంట్ చేసేవారు. మేము స్టూడెంట్స్‌గా ఉన్నప్పుడు, లెక్చెరర్స్‌గా పని చేసేటప్పుడు, ఎం .ఎల్.ఎ కాకముందు, సుందరయ్యగారి ప్రసంగాలు కానీ, జయపాల్‌రెడ్డిగారివి కానీ, వావిలాల వారివి కానీ ఎంతో ఆసక్తిగా చెబుతారోనని గ్యాలరీలో కూర్చుని వినేవారము. ఎంతో ఆకర్షణీయంగా వారి ప్రసంగాలు ఉండేవి. కానీ ఈ నాడు ఏముంది? శాసన సభలో ఏ విధంగా కొట్టుకుంటారో, ఏ విధంగా తిట్టుకుంటారో అనే పద్ధతిని ప్రారంభించారు. ఇటువంటి పరిస్థితిలో కూడా ముఖ్యమంత్రిగారు చాలా సహనంగా, తెలుగుదేశం పార్టీకే నేను నాయకుడిని కాదు అనే విధంగా ఎంతో సహనాన్ని ప్రదర్శించారు. కౌల్ అండ్ షగ్దర్‌లో లీడర్‌గా ఉండే వారి క్వాలిటీస్‌ని చెప్పారు. దాని ప్రకారం 'The responsibility of the Leader of the House is not only to the Government and its supporters in the House but to the Opposition and the House as a whole. He maintains liasion between the Government and the Opposition Groups in the House. He is the Guardian of the legitimate rights of the Opposition as well as those of the Government. As such, he should be among the foremost champions of the rights of the House as a whole and see that the House is not denied despite pressure from any quarter its rightful opportunities.

ఆ విధంగా వారు లీడర్ ఆఫ్ ది హవుస్ ఎట్లా ఉండాలని చెప్పారో, అదే పద్ధతిలో ప్రవర్తించిన ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడుగారు అని ఈ సమావేశాలలో రుజువు చేసుకున్నారు. ఎంతో సహనంగా, ఎంత రెచ్చగొట్టినా, ఎంతో హుందాగా ప్రవర్తించి, ఆ పార్టీ వారి అన్ని చేష్టలను చాలా సహనంగా భరించారు.

కాని అపోజిషన్ లీడర్‌గా మాత్రం రాజశేఖర్ రెడ్డి గారు కాని, కాంగ్రెస్ పార్టీ వారు కాని ఏ మాత్రం వారు సహనాన్ని ప్రదర్శించలేదు. అంతే కాకుండా వారిని సస్పెండ్ చేస్తే వారు రకరకాలుగా స్లోగన్స్ ఇచ్చి, ఇక్కడ సస్పెండ్ చేయడానికి వీలు లేదు, ప్రస్తుతం ఉన్న కాలంలో సస్పెండ్ చేయడం జరగలేదు, గత శాసన సభలో నారాయణరావు గారు సస్పెండ్ చేయలేదు, వారు చాలా కామ్‌గా జరిపారని వారు చెప్పడం జరిగింది. అటువంటిది ఏమీ జరగలేదు. లోక్ సభలో కూడ సస్పెన్షన్ అనే పద్ధతి ఉంది. కామన్‌వెల్త్ పార్లమెంటరీ సంప్రదాయంలో సస్పెండ్ చేసే సంప్రదాయం ఉంది. కామన్‌వెల్త్ పార్లమెంటరీలో ఒక పార్లమెంటు సభ్యుడు స్లోగన్స్ ఇచ్చినందుకు ఏడు రోజుల పాటు వారిని ప్రాసిక్యూషన్ చేసిన సంఘటన కూడ మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. అంతే కాకుండా ఎవరైనా పార్లమెంట్ మెంబర్ కంటిన్యుయస్‌గా మిస్‌బిహేవ్ చేసే పరిస్థితి వస్తే మాత్రం అటువంటి వారి తాలూకు సభ్యత్వాన్ని పార్లమెంటు నుంచి ఎక్స్‌పెల్ చేసే సంఘటనలు కూడ పార్లమెంటు సంప్రదాయంలో ఉన్నాయి. ఇక్కడ నారాయణ రావు గారు కూడ గతంలో అనేక పర్యాయాలు క్రమ శిక్షణా చర్యలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి.

అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ వారు వారి తాలూకు ప్రభుత్వం ఉన్న సమయంలో కూడా ఆనాడు రామచంద్రా రెడ్డి గారు స్పీకర్‌గా ఉన్న సమయంలో వారిని తాము చెప్పినట్లు వినాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గౌరవప్రదంగా ఉండే స్పీకర్ రామచంద్రా రెడ్డి గారు కూడా వారి తాలూకు బాధలను భరించలేక శాసన సభలో కళ్లనీళ్లు పెట్టిన సంఘటన కూడా మనం మర్చిపోలేమని తమ దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది. అసెంబ్లీలో ఉన్నటువంటి వారు అపోజిషన్ లీడర్ ఏ విధంగా ఉండాలి అన్నది కూడా మనకు కౌల్ అండ్ షక్దర్‌లో రాయడం జరిగింది.

"The position and responsibility of the Leader of the Opposition has been summed up by the British Prime Minister, Mr. Harold Macmillan as under:

There is, I suppose, no position more difficult and in some ways more unrewarding than that of a Leader of an Opposition - to criticise,to find fault, and at the same time, of course, to develop his own proposals and policies without the power to implement them. It is in a sense unrewarding, because any man who is conscious of administrative capacity and the desire to operate his own plans must feel all the time a sense of frustration."

అపోజిషన్ పార్టీ లీడర్‌గా ఉండేవారు వారి తాలూకూ అభిప్రాయం ఏమైనా ఉంటే ఉండవచ్చు. కాని ఆ అభిప్రాయాలను ఈ ప్రభుత్వం నిర్వహించాలి, నా తాలూకు పాలసీలు నిర్వహింపబడాలి , నేను అన్న మాటే ఈ ప్రభుత్వం జరపాలి, నేను అన్నదే శాసన సభలో శాసనం కావాలి అని ఆశించినట్లయితే అటువంటి ఆశపడిన నాయకులు నిరాశపడాలి. వారి ఆశ ఫలించే అవకాశం లేదు. లేదని హెరాల్డ్ మెక్‌మిలన్ చెప్పడం జరిగింది. He further added: ' Equally, under our almost unique system of Government the Leader of Opposition has a very special responsibility........'

While saying so, it is further stated, 'While he remains a critic he must in a sense be a partner and even a buttress of the Government to which he is opposed. This dual responsiÂbility he must discharge fidelity. స్పష్టంగా అపోజిషన్ పార్టీ తాలూకూ, వారి లీడర్ తాలూకూ ఆశయాలను, వారి విధానాలను చెప్పడం జరిగింది. కాని వాటిని అన్నిటినీ మర్చిపోయి బయట ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో అదే విధంగా ఇక్కడ కూడా చేస్తున్నారు. హౌస్‌లో, బయట ప్రవర్తించే తీరులో ఏమాత్రం తేడా లేకుండా – మాకు శాసన సభ అయినా ఒకటే – పార్టీ ఆఫీస్ అయినా ఒకటే – శాసనసభ అయినా ఒకటే – నడివీధి అయినా ఒకటే – ఏదయినా మాకు ఒకటే అనే పరిస్థితిలో ప్రవర్తించడం అన్నది మనం అందరం కూడా చాలా విచారించవలసిన విషయం.

స్పష్టంగా అపోజిషన్ పార్టీ తాలూకూ, వారి లీడర్ తాలూకూ ఆశయాలను, వారి విధానాలను చెప్పడం జరిగింది. కాని వాటిని అన్నిటినీ మర్చిపోయి బయట ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో అదే విధంగా ఇక్కడ కూడా చేస్తున్నారు. హౌస్‌లో, బయట ప్రవర్తించే తీరులో ఏమాత్రం తేడా లేకుండా – మాకు శాసన సభ అయినా ఒకటే – పార్టీ ఆఫీస్ అయినా ఒకటే – శాసనసభ అయినా ఒకటే – నడివీధి అయినా ఒకటే – ఏదయినా మాకు ఒకటే అనే పరిస్థితిలో ప్రవర్తించడం అన్నది మనం అందరం కూడా చాలా విచారించవలసిన విషయం.

గతంలో మమ్ములను కూడా సస్పెండ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. కాని సస్పెండ్ చేసినప్పుడు, లిఫ్ట్ చేయవలసిన పరిస్థితి వచ్చినప్పుడు సింబాలిక్‌గా ఉండాలని రాజశేఖర రెడ్డి గారు అన్నారు. సింబాలిక్ చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెవుల్లో పువ్వులు పెట్టుకోవడం సింబాలిక్‌గా ఉందని చెప్పడం జరిగింది. శాసన సభ్యుడు శాసన సభకే క్రెడిబిలిటీ ఉండే విధంగా బిహేవ్ చేయాలి. ఆదర్శ ప్రాయంగా ఉండే విధంగా ఉండాలి. మనలను చూసి ఇతరులు నవ్వే స్థాయిలో ప్రవర్తించకూడదు. లిఫ్ట్ చేసేటప్పుడు మార్షల్స్ వస్తారు. వారు సభ్యులను లిఫ్ట్ చేస్తున్నప్పుడు వారికి సహకరించాలి. వారికి సహకరించకుండా, వారికి లిఫ్ట్ చేసే అవకాశం లేకుండా చేయడం అన్నది చూస్తున్నాము. ఒక్కోసారి 15, 20 మంది ఒక్కో వ్యక్తిని పట్టుకుని లేపి తీసుకుని వెళ్లే పరిస్థితి వస్తున్నది. ఇటువంటి పరిస్థితిలో ఇద్దరి, ముగ్గురి మార్షల్స్ చెయ్యి జారి సభ్యులు క్రిందపడే పరిస్థితి వస్తుంది. వారి మీద చర్యలు తీసుకునే పరిస్థితి వస్తుంది. వారితో సహకరించక పోగా వారితో యుద్ధాలు చేయడం జరుగుతోంది. మార్షల్స్‌కు లిఫ్ట్ చేయడానికి అవకాశం లేకుండా వారికి నాన్ కో ఆపరేషన్ చేయడం జరుగుతోంది. ఇన్‌హ్యూమన్ అట్మాస్ఫియర్ మనం చూస్తున్నాము. మార్షల్స్ డెఫినిట్‌గా మనను మోసుకు వెళ్లే సంప్రదాయం పోదా అని అడుగుతున్నాను. శాసన సభాపతి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. సస్పెండ్ చేసినప్పుడు మన అంతట మనమే వెళ్లే పరిస్థితి ఉండాలి. సింబాలిక్‌గా లిఫ్ట్ చేసే పరిస్థితి ఉండాలి. కాని ప్రాక్టికల్‌గా, ఫిజికల్‌గా తప్పనిసరిగా రెసిస్టెన్స్ చేస్తున్నప్పటికీ తప్పనిసరిగా మోసుకు వెళ్లే పరిస్థితి ఉంది. స్థలం లేదు కాని కొన్నాళ్లు పోతే క్రేన్స్‌తో లోపల నుంచి బయటకు తీసుకువెళ్లే అట్మాస్ఫియర్ క్రియేట్ చేసే పరిస్థితి. ఇది ఎంతవరకు సబబు? అంతేకాకుండా బయటకు వెళ్లిన వారు మళ్లీ రెండో గేటులోనుంచి లోపలికి రావడం అన్నది ఎన్నడూ ఏ శాసన సభలో జరగలేదు. మొట్టమొదటిసారిగా ఇక్కడ జరిగింది. అంతే కాకుండా డోర్ కర్టెన్స్ చింపేశారు. ఈ విధంగా చేయడం ప్రజలు చూసినట్లయితే, ప్రజలు విన్నట్లయితే ఈ శాసన సభ మీద గౌరవం ఏ విధంగా ఉంటుంది? మాకు అనుమానించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శాసన సభ స్థానిక సంస్థలకు ఆదర్శప్రాయంగా ఉండాలి. మునిసిపాలిటీలకు కాని, పంచాయితీలకు కాని, జిల్లా పరిషత్తులకు కాని శాసన సభ ఆదర్శప్రాయంగా ఉండాలి. ఇవ్వాళ స్థానిక సంస్థల ప్రతినిధులు మమ్ములను చూసి నవ్వుతున్నారు. కొంత మంది శాసన సభ్యుల ప్రవర్తన చూసిన తరువాత మీ కంటే మేమే నయం అనిపించుకుంటున్నాము అని స్థానిక సంస్థల ప్రతినిధులు మమ్ములను అపహాస్యం చేసే పరిస్థితికి ఇవ్వాళ రావడం జరిగింది. అటువంటి పరిస్థితులు రాకుండా ఈ ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిందిగా స్పీకర్ గారి దృష్టికి తీసుకు రావాలని తమకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇవ్వాళ ఈ బడ్జెటు గురించి మనం మాట్లాడినప్పుడు – ఈ బడ్జెటు చాలా ప్రధానమైనది. జీరో బేస్డ్ బడ్జెటు అన్న దానిని గతంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు ప్రవేశ పెట్టడం జరిగింది. కాని అప్పుడు హాఫ హార్ట్డ్‌గా ప్రవేశపెట్టడం జరిగింది. ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా జీరో బేస్ మీద వర్కవుట్ చేయలేదు. ఈ దేశంలో రాజస్థాన్ శాసన సభలో కూడా జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. పార్లమెంట్‌లో కూడా జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. అయితే ఇక్కడ ఫైనాన్స్ మినిస్టర్ రామకృష్ణుడు గారు ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు చాలా చిత్తశుద్ధితో ఈ బడ్జెటును ప్రిపేర్ చేయడం జరిగింది. గతంలో చూసినట్లయితే బడ్జెటు పుస్తకాలు ఇక్కడకు వచ్చేవరకు కూడా ఆ బడ్జెటులో ఏముందో సంబంధించిన డిపార్టుమెంటులకు కూడా తెలియని పరిస్థితి. కాని ఇవ్వాళ అన్ని డిపార్టమెంటులతో కూడా చర్చించి ప్రతి డిపార్టుమెంటు కుడా చాలా ఎక్సర్‌సైజ్ చేయడం జరిగింది. సుమారు మూడు నెలల నుంచి బడ్జెటు మీద కూర్చుని, ఈ బడ్జెటు ఈ రాష్ట్రం తాలూకూ

ప్రగతిని సాధించవలసిన, సమస్యలను పరిష్కరించవలసిన బడ్జెటుగా దానిని జాగ్రత్తగా చేయాలనే భావనతో – మంత్రులు, అధికారులు కలిసి కూర్చుని బడ్జెటుని చాలా బాగా కష్టపడి తయారు చేసిన మొట్టమొదటి బడ్జెటుగా నేను భావిస్తున్నాను. ఇంత ఎక్సర్‌సైజు ఏ మంత్రులు,అధికారులు కూడా చేయలేదని నేను చాలాస్పష్టంగా చెప్పగలనని వారు చెప్పడం జరిగింది. ఫైనాన్స్ డిపార్టుమెంట్ అదర్ డిపార్టుమెంటులకు కూడా పెద్ద బెర్లిన్ వాల్ అడ్డుగా ఉండేది. మనం ఏది చెబితే వారు కాదనేది. వారు ఏమి చెబితే మనం కాదనేది. అందరినీ కూర్చోబెట్టి ఫైనాన్స్ డిపార్టుమెంటు ఇతర డిపార్టుమెంటులు కూర్చుని ఈ బడ్జెటు తయారు చేయడం జరిగింది. ఇందులో ఒక సెంటెన్స్ చాలా బాగుంది అధ్యక్షా. "The share-holders and real owners of the Government are 7.5 crore people of Andhra Pradesh."

మ. 12.30

అని చెప్పడం జరిగింది. ఇది హర్షించదగింది . ప్రభుత్వ యంత్రాంగంలో ప్రజలు కూడా భాగస్వాములని, ఏడున్నర కోట్ల ఆంధ్ర ప్రజలు భాగస్వాములని, షేర్‌హోల్డర్స్ అని, వారి తాలూకు డబ్బును మనం ఏవిధంగా ఖర్చు చేయాలనేది చర్చించడం కోసం చాలా శ్రమ తీసుకున్నామని, ఆర్థిక మంత్రిగారు తమ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఈ సంవత్సరానికి రు. 32666 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగింది. దానిలో నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద రు. 24438 కోట్లు, ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద రు. 8228 కోట్లు కేటాయించబడ్డాయి. గతానికి యిప్పటికి వున్న తేడా ఏమంటే ప్రణాళికా వ్యయం 50 శాతం పెంచడం జరిగింది. అదేవిధంగా ప్రణాళికేతర వ్యయాన్ని 8 శాతం వరకు తగ్గించడం జరిగింది. ఇంత ఎక్సర్‌సైజ్ చేసినప్పటికీ రు 328 కోట్లు లోటు బడ్జెట్ రావడం జరిగింది. అయితే గతసంవత్సరం రు. 281 కోట్లు మిగులు వున్నందువల్ల ఈసారి నికర లోటు చాలా భాగం తగ్గింది. రు. 47 కోట్లకు తగ్గింది. ఫైనాన్స్ మినిస్టర్ గారు యితర శాఖల వారితో కలిసి ఎక్సర్‌సైజ్ చేసి చాలా సమర్థవంతంగా ప్రవేశపెట్టిన విషయం స్పష్టంగా కనబడుతోంది. ప్లాన్ లో విద్యుత్తుకు సంబంధించి, మొత్తం రు. 8228 కోట్లలో రు. 2606 కోట్లు కేటాయించడం జరిగింది. అంటే 31.67 శాతం విద్యుత్తుకు కేటాయించడం జరిగింది ( ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో ). శాసనసభ తాలూకు చరిత్రలో యింత పెద్ద మొత్తం పవర్‌కు కేటాయించడం యిదే మొట్టమొదటిసారి అనే విషయం తమ ద్వారా సభదృష్టికి తీసుకువస్తున్నాను. 1999 – 2000 సంవత్సరంలో పవర్ కొరకు రు. 868 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈసారి పవర్ కొరకు కేటాయించిన రు . 2606 కోట్లలో సబ్సిడీ నిమిత్తం రు 1626 కోట్లు కేటాయించడం జరిగింది . ఇంత పెద్ద మొత్తంలో డబ్బు కేటాయించబడినప్పటికీ ఈనాడు రేట్స్ పెంచవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇంత పెద్ద మొత్తంలో కేటాయించకుండా గతంలో లాగా తక్కువ మొత్తంలో కేటాయించినట్లయితే ఇంకా ఎక్కువగా రేట్లు పెంచవలసిన పరిస్థితులు వుండేవి. అప్పుడు పరిస్థితులు యింకా భయంకరంగా వుండేవి.

1999 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారు కొన్ని విషయాలు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎ న్నికల ప్రణాళికలోనే కాకుండా ఎన్నికల ఉపన్యాసంలో కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ' రైతులకు, ప్రజలకు కావలసిన కరెంట్ యిస్తాను. కాంగ్రెస్ వారు రైతులకు ఉచిత కరెంట్ యిస్తామంటున్నారు. కా వాలంటే తీసుకోండి. మేము ఉచితంగా యివ్వలేము. కరెంట్ 24 గంటలు సప్లయ్ చేసే పరిస్థితి కల్పిస్తాము ' అని వారు చెప్పారు. ఎన్నికల సభల్లో చాలామంది రైతులు కానీయండి, ప్రజలు కానీయండి ' మాకు కరెంట్ యివ్వండి . రేటు గురించి కాదు . మాకు ఎక్కువ సమయం కరెంట్ యివ్వడానికి ప్రయత్నం చేయండి ' అని ఆనాడు ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ఈనాడు ఎంతో ఎక్సర్‌సైజ్ చేసి పవర్ ప్రొడక్షన్ పెంచి వీలైనంతవరకు ఎక్కువ సమయం, ఎక్కడా యింటరప్షన్ లేకుండా పవర్ సప్లయ్ చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం సఫలమయింది. ఈ రకంగా రైతులకు కావలసిన కరెంట్ యివ్వడమే కాకుండా , ప్రజలందరికీ డొమెస్టిక్ సప్లయ్ నేరుగా యివ్వడానికి కావలసిన చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు గతంలో ప్రకటన చేసి వున్నారు. ' నేను సపరేట్ లైన్స్ ఏర్పాటు చేసి గ్రామాలలో, పట్టణాలలో వున్న డొమెస్టిక్ లైన్స్ అన్నింటికి కరెంట్ యిచ్చే చర్యలు తీసుకుంటాను ' అని చెప్పడం జరిగింది. నిన్న జరిగిన చర్చల్లో ముఖ్యమంత్రిగారు చాలా హుందాగా హౌస్ కమిటీని ఏర్పాటు చేయడానికి అంగీకరించి , హౌస్ కమిటీలో ఎగ్జామిన్ చేయండి అని చెప్పడం జరిగింది. అక్కడ స్టడీ చేయండి, ఇతర రాష్ట్రాల్లో చూడండి, మన పరిస్థితి

చూడండి, తగు సలహాలు యివ్వండి అని వారు చెప్పారు. రెండు, మూడు నెలల్లో హౌస్ కమిటీ అన్ని విషయాలు చర్చించి శాసనసభకు కాని, ప్రభుత్వానికి గాని నివేదికను సమర్పించినట్లయితే దానిపై తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం యివ్వడం జరిగింది. కానీ ఆ అవకాశాన్ని కాంగ్రెస్ సభ్యులు ఉపయోగించుకోలేదు. 'హౌస్ కమిటీ వల్ల ప్రయోజనం లేదు. పెంచిన విద్యుత్ ఛార్జెస్ తగ్గించవలసిందే . మేము చెప్పినట్లు మీరు వినవలసిందే, ఇవన్ని అనవసరం అని ' కాంగ్రెస్ వారు చెప్పడం చాలా విచారకరమైన విషయం . అంతే కాకుండా ప్రజలకు బిల్స్ చెల్లించవద్దని చెప్పడం ఆశ్చర్యకరంగా వుంది. గతంలో స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చట్ట ఉల్లంఘనం చేయడం జరిగింది. కానీ ఈనాడు చట్టోల్లంఘన చేయండి అని చట్టాలను చేసే శాసనసభ్యులే నినాదాలు యివ్వడం విచారకరమైన విషయం . భారత అణుశక్తి సంస్థ చైర్మన్ శ్రీ ఆర్. చిదంబరం ఇక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి ఒక మాట చెప్పారు. ఈ సంవత్సరం వేసవిలో కూడా విద్యుత్ కొరత లేకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేశారు అని ఆయన కాంప్లిమెంట్ యిచ్చా రు. పవర్ సరఫరా యింటరప్షన్ లేకుండా చేయడం జరిగింది. ముఖ్యమం(గారు పవర్ ఈ విధంగా సరఫరా చేస్తున్నది మర్చిపోయి, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం , వచ్చే ఎన్నికల కోసం ,తమ స్వార్ధ ప్రయోజనాల కోసం , ప్రజలను మభ్యపెట్టడం కోసం , కాంగ్రెస్ వారు ఈనాడు నిరాహారదీక్షకు కూర్చునే పరిస్థితికి దిగజారారు.

ఈనాడు ప్లాన్ ఔట్‌లే చూసినట్లయితే బడ్జెట్‌లో పవర్‌కు 31. 67 శాతం కేటాయించడం జరిగింది. అంతే కాకుండా తరువాతి ప్రయారిటీ ట్రాన్స్‌పోర్టుకు యిచ్చి 17. 91 శాతం కేటాయించడం జరిగింది . ఇరిగేషన్‌కు 17.43 శాతం , సోషల్ సర్వీసెస్‌కు 18.81 శాతం, ఎగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ కొరకు 7.23 శాతం, అదర్స్‌కు 6.92 శాతం యివ్వడం జరిగింది. ఈ ప్లాన్ ఔట్‌లేలో 50 శాతం యింక్రీజ్ చేసి రు. 8228 కి ప్లాన్ ఔట్‌లే తయారుచేయడం జరిగింది. అదే విధంగా నాన్‌ప్లాన్‌లో రు. 24,888 కోట్లు కేటాయించడం జరిగింది. అభివృద్ధి కోసం అత్యధిక ప్రాధాన్యత యివ్వడం జరిగింది. చంద్రబాబు నాయుడు అంటే, తెలుగుదేశం ప్రభుత్వం అంటే అభివృద్ధికి ఒక ఉదాహరణ. అభివృద్ధికి ఒక నిదర్శనం . మనం ఏ గ్రామానికి వెళ్లినా, ఏ పట్టణానికి వెళ్లినా, ఏ వార్డుకు వెళ్లినా తెలుగు దేశం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు చాలా స్పష్టంగా కనబడడం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, తెలుగుదేశం పార్టీవారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో సరిపోల్చడానికి వీలులేనివిధంగా వుంది. ఈనాడు కోట్లాది రూపాయల నిధులను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేటాయించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చడం జరిగింది .

మ.12.40

అదే విధంగా ఈసారి డెవలప్‌మెంట్ కోసం రు. 64.05 కోట్లు కేటాయించడం జరిగింది. నాన్ ప్లాన్ ఔట్‌లేలో రు . 15,937 కోట్లు అంటే 64 శాతం ఎక్కువ ఖర్చు చేయడం కోసం కేటాయించడం జరిగింది. నాన్‌డెవలప్‌మెంట్ క్రింద రు. 35.95 శాతం, అంటే 8,743 కోట్లు కేటాయించడం జరిగింది. నాన్‌డెవలప్‌మెంట్‌లో డెట్ సర్వీసెస్ క్రింద 16 శాతం కేటాయించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఎంతో కష్టపడి నిధులను తెచ్చి అభివృద్ధి చేయడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్ర ఆర్థిక పరిస్థితి చూస్తే ఏమాత్రం సుముఖంగా లేదు. అభివృద్ధి కార్యక్రమాలను మనంతట మనం , మన కాళ్ల మీద మనం నిలబడి , మన తాలూకు వనరులతో చేయడానికి ఏమాత్రం సాధ్యమయ్యే పని కాదని చాలా స్పష్టంగా తెలుస్తోంది. ఆర్థిక పరిస్థితులు ఇక్కడ రాష్ట్ర స్థాయిలో, అక్కడ జాతీయ స్థాయిలో ఏవిధంగా వున్నాయనేది మన ప్రధాని వాజ్‌పాయి గారుచాలా స్పష్టంగా చెప్పడం జరిగింది .

పబ్లిక్ డెట్స్‌కు సంబంధించి మన రాష్ట్రంలో రు. 34,116 కోట్లు వున్నాయి. ఈ అప్పులకు సంబంధించి అసలు తీర్చడమే కాకుండా , వడ్డీ కూడా సకాలంలో చెల్లించడం కోసం బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టడం జరిగింది. వీటిని ఏ రకంగా చెల్లిస్తామనే ప్రశ్నకు తావు యివ్వకుండా విడిగా బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అంతే కాకుండా ఎన్నో గ్యారంటీస్ యిస్తే తప్ప ఇతరులు

ఆర్థికంగా సహాయం చేసే పరిస్థితిలో లేరు. అటువంటి పరిస్థితుల్లో యితర ఆర్థిక సంస్థల నుండి వనరులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలను చేయడమనేది తప్పనిసరి . మనం అలా తీసుకురాకూడదు అనే పరిస్థితే లేదు అధ్యక్షా.

ఫైనాన్స్ కమిషన్ వారి తాలూకు నివేదికను చూస్తే మరీ భయంకర వాతావరణం కనబడుతోంది . కేంద్రప్రభుత్వం వారి ఫైనాన్స్ కమిషన్ నివేదికను గనుక అంగీకరించినట్లయితే మన రాష్ట్రానికి చాలా యిబ్బందులు వస్తాయని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఈరోజు శాసనసభలో అదే అంశంపై చర్చించబోతున్నాము. కేంద్రం నుండి రాష్ట్రాలకు యిచ్చే వాటాకు సంబంధించి సీలింగ్ ఏర్పాటు చేయడం అనేది ఆ నివేదికలో పొందుపర్చడం జరిగింది. కేంద్రం రాష్ట్రాలకుయిచ్చే డబ్బుకు పరిమితి అనేది లేకుండా చేస్తే బాగుండేది. కానీ 37. 5 శాతానికి మించకుండా రాష్ట్రాలకు సహాయం చేయవచ్చుననే నిబంధన , ఈ రాష్ట్రం తాలూకు ప్రయోజనాలకు ఆటంకం కలిగించేవిధంగా వుండడం జరిగింది. ఈరోజు మన రాష్ట్రానికి యిచ్చే రు. 4,34,905 కోట్లు ఐదు సంవత్సరాల్లో రావలసిన పరిస్థితులు వున్నాయి . గత ఐదు సంవత్సరాల కాలంలో ఆంధ్ర ప్రదేశ్‌కు ఈనిబంధన వల్ల వచ్చే నష్టం రు. 3,685 కోట్లు. ఈ సంవత్సరానికి రు. 951 కోట్ల నష్టం మనం భరించవలసిన పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ నిబంధనకు సంబంధించి మన ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తరపున డిమాండ్ చేసేది ఏమంటే, ఇంటర్ స్టేట్ కౌన్సిల్ తాలూకు సమావేశం ఏర్పాటు చేసి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి , తగు చర్యలు తీసుకోవాలని. ఆవిధంగా మనం డిమాండ్ చేయబోతున్నాము. అదే విధంగా సంస్కరణలు చేబడుతున్న రాష్ట్రాలలో, ప్రత్యేక సహాయం చేయడానికి గాను ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, ఆనిధినుండి కేటాయింపులు చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేయదలచుకుంది. ఈ రెండింటిని చేయడం వల్ల కేంద్రం నుండి మనకు ఎటువంటి నష్టం జరిగిందీ, మన రాష్ట్రానికి రావలసిన వాటా సక్రమంగా వచ్చే విధంగా చేయడానికి అవకాశం వుంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల్లో నిరుపేదలకు సహాయం చేసే ప్రభుత్వంగా పనిచేయడం జరుగుతోంది. అందుచేతనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత యివ్వడం జరుగుతోంది. కేవలం సంక్షేమ కార్యక్రమాల కోసం రు. 1625 కోట్లు కేటాయించడం జరిగింది. యస్సిల సంక్షేమానికి రు. 538 కోట్లు, యస్‌టిల సంక్షేమానికి రు. 412 కోట్లు, బిసిల సంక్షేమానికి రు. 280 కోట్లు, వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్‌కు రు. 215 కోట్లు, అదర్ సోషల్ సెక్యూరిటీ మెజర్స్ కోసం రు. 178 కోట్లు కేటాయించడం జరిగింది. ఈరోజు అన్ని రకాల సంస్కరణలతోబాటు ప్రజల తాలూకు సంక్షేమ కార్యక్రమాలకు కూడా అత్యధిక ప్రాధాన్యత యివ్వవలసి వున్నది. ఎప్పుడో ఏదో చేసి రాష్ట్ర ప్రగతి సాధిస్తాము. అప్పుడు ఫలితాలు పొందండి అనడం కాకుండా ఈనాడు పేదరికంలో వుండేటటువంటి వారిని గుర్తించి వారికి తగు సహాయం చేయడం అవసరం . వారికి కూడు, గూడు, గుడ్డ యివ్వడం కోసం తగు ప్రయత్నం చేయాలి. దీన్ని తెలుగుదేశం ప్రభుత్వం ఒక ధ్యేయంగా తీసుకుంది. అదే విధంగా బియ్యాన్ని కూడా కిలో రు . 525 పైసలకు సరఫరా చేయడం కోసం రు. 1,002 కోట్లు కేటాయించడం జరిగింది. కేంద్రప్రభుత్వం తాలూకు పిడియస్ ప్రైస్ వారు తగ్గించిన వెంటనే మనం కూడా రు . 5.50 వుండే ధరను రు. 525 కి తగ్గించడం జరిగింది. పేదల కోసం పనిచేసే ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం రూపుదిద్దుకోవడం జరిగింది. అంతే కాకుండా ప్రతి మనిషికి కూడు, గూడు, గుడ్డ యివ్వాలనేది ధ్యేయంగా పెట్టుకున్న ప్రుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. భారతదేశం మొత్తంగా అత్యధికంగా హౌసింగ్ స్కీమ్స్ చేపట్టిన రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని , పార్లమెంట్‌లో ప్రశ్నలకు సమాధానంగా మంత్రులు చెప్పడం జరిగింది అధ్యక్షా. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఐదు లక్షల ఇళ్లను రూరల్ హౌసింగ్ క్రింద నిర్మించడానికి రు. 874 కోట్లు ఈ బడ్జెటులో కేటాయించడం జరిగింది. పూరిళ్లలో వుండే వారికి, ఇళ్లే లేని వారికి పక్కా గృహ నిర్మాణం చేయడం కోసం అత్యధిక ప్రాధాన్యత యివ్వడం జరిగింది. అర్బన్ హౌసింగ్ క్రింద స్లమ్ ఏరియాస్‌లోని వారికి 20 వేల గృహాలను యివ్వడానికి రు. 50 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రధానమంత్రి గ్రామీణ యోజన కార్యక్రమం క్రింద రు. 21 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ రకంగా కేంద్రప్రభుత్వం కూడా మనకు సహాయం చేయడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం వారు నాన్‌ప్లాన్ క్రింద రు. 270 కొట్లు, ప్లాన్ క్రింద రు. 124 కోట్లు కేవలం పక్కా గృహనిర్మాణం కొరకు కేటాయించడం జరిగింది . దీనివల్ల ఆంధ్రప్రదేశ్‌లో పక్కా గృహనిర్మాణ పథకం మరింత ప్రగతి సాధిస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

అక్షరాస్యత విషయంలో మనం చాలా వెనుకబడి వున్నాము. 1991 సెన్సస్ ప్రకారం మన రాష్ట్రంలో లిటరసీ 44 శాతం మాత్రమే వుండేది. 44 శాతం లిటరసీ రేటుతో రాష్ట్ర ప్రగతి సాధించడం చాలా కష్టసాధ్యమైన విషయం . అంతే కాకుండా ప్రైమరీ ఎడ్యుకేషన్ విషయంలో 50 శాతం డ్రాప్ ఔట్స్ వున్నాయని 1991 సెన్సస్‌లో చెప్పడం జరిగింది. అంటే 44 శాతం లిటరసీ రేటులో డ్రాపౌట్స్ 50 శాతం అన్న మాట. 2005 సంవత్సరం నాటికి 95 శాతం లిటరసీ రేటును సాధించాలనేది రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకోవడం జరిగింది. దాని ప్రకారం ప్రణాళిక తయారు చేయడమే కాకుండా ఆచరించడం కూడా జరుగుతోంది. 'చదువుకుందాం ' అనే కార్యక్రమం క్రింద డ్రాపౌట్ అయిన పిల్లలను తిరిగి స్కూల్స్‌లో చేర్చడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. 'మీ బడి ' అనే స్కీం క్రింద ఒక కిలోమీటర్ దాటి బడి వుండే పరిస్థితి లేకుండా ప్రతి ఒక్క కిలోమీటర్‌కు స్కూల్ అందుబాటులో వుండే విధంగా 'మాబ డి'' పథకం క్రింద పదిహేను వేల క్రొత్త స్కూల్స్‌ను పెట్టడం జరిగింది. అంతేకాకుండా ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించడం కోసం 29,250 మంది టీచర్స్‌ను గత సంవత్సరం అపాయింట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం 27,746 మంది టీచర్స్‌ను నియమించడం కోసం చ ర్యలు తీసుకోవడం జరిగింది. వీటన్నింటికోసం ఈ బడ్జెటులో ప్రొవిజన్ యివ్వడం జరిగింది. అంతే కాకుండా ఈనాడు ఇంజనీరింగ్, మెడికల్, డెంటల్ కాలేజెస్‌కు అనుమతి యివ్వడం జరిగింది. మన రాష్ట్ర విద్యార్థులు యితర రాష్ట్రాలలో డొనేషన్స్ చెల్లించే అవసరం లేకుండా, మన డబ్బు వారికిధారపోసే పరిస్థితి లేకుండా ఈనాడు చాలా లిబరల్‌గా ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 150 ఇంజనీరింగ్ కాలేజెస్‌ను నెలకొల్పడానికి అనుమతి యివ్వడం జరిగింది .

మ. 12.50

అదనంగా మరొక 46 కొత్త కళాశాలలు ఏర్పాటు చేయడానికి ప్లేసెస్ ఐడింటిఫై చేయడం జరిగింది. ఎవరైనా ముందుకు వస్తే ఇంజనీరింగ్ కళాశాలలు పెట్టుకున్నట్లయితే వారికి ఉదారంగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చే పరిస్థితులు చూసినట్లయితే, ఈనాడు అత్యధిక విద్యాధికులు మన రాష్ట్రంలో పెరగడానికి అవకాశం ఉంది. అదే విధంగా మన రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు తగిన సంఖ్యలో లేవు . అటువంటి సమయంలో అనంతపురంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ స్థాపించడం జరిగింది. అంతేకాకుండా, 6 కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటు కొరకు ఎసెన్షియాల్టీ సర్టిఫికేట్స్ ఇవ్వడం జరిగింది. అదనంగా మరొక 7 కళాశాలల్ని స్థాపించడానికి నోటిఫికేషన్ కూడ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా అదనంగా 14 మెడికల్ కాలేజీలను ఇవ్వడానికి తగిన చర్యలను ఈ ప్రభుత్వం తీసుకొన్నది అంటే మన రాష్ట్రం నుండి చదువుల కోసం విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లే పద్ధతికి స్వస్తి చెప్పబోతున్నది అని అర్థం. అంతేకాకుండా డెంటల్ కాలేజీలు కూడ తగినంత సంఖ్యలో లేవు. అందుచేత, ఇప్పటి వరకు 7 డెంటల్ కాలేజీలకు అనుమతి ఇవ్వడం జరిగింది. మొత్తం 18 డెంటల్ కాలేజీల ఏర్పాటు కొరకు తగినటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

ఆ తరువాత ప్రయారిటీ ఇవ్వవలసిన రంగం నీటి పారుదల రంగం . సాగునీరు ఇవ్వడానికి తెలుగుదేశం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈనాడు నడుస్తున్న ప్రాజెక్ట్సు ఏవయితే ఉన్నాయో వాటన్నింటిని పూర్తి చేయడానికి ఈ బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించడం జరిగింది. .మద్దివలస, ప్రియదర్శిని జూరాల, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్, కర్నూలు--కడప కెనాల్, మాధవరెడ్డి కెనాల్, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, వంశధార స్టేజ్--2, చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయరు, తెలుగుగంగ మొదలగు వాటిని త్వరగా పూర్తి చేయడానికి ఈ నిధుల్ని కేటాయించడం జరిగింది. అంతేకాకుండా, కొత్త ప్రాజెక్టుల క్రింద ఈ సంవత్సరం కొన్ని తీసుకోవడానికి గాను బడ్జెట్‌లో నిధుల్ని కేటాయించడం జరిగింది. గాలేరు--నగరి, హంద్రీ నీవా సుజల స్రవంతి, నిజాంసాగర్ లిఫ్ట్ స్కీమ్స్, ఆదిలాబాద్ జిల్లాలోని సుద్దవాగు, ఎర్రవాగు, తూర్పు గోదావరి జిల్లాలోని సూరపపాలెం, కొవ్వాడ కాలువ మొదలగు వాటికి క్లియరెన్స్ తీసుకుని వచ్చి, పనులు పూర్తి చేయడానికి తగినటువంటి నిధుల్ని ఈ బడ్జెట్‌లో కేటాయించడం మనమందరం కూడ హర్షించదగిన విషయం . అంతేకాకుండా, చాల కాలంగా గోదావరి జలాల్ని మనం పూర్తిగా వినియోగించుకోవాలనే డిమండ్ అటు రైతుల నుండి, ఇటు ప్రజల నుండి ఎంతోకాలంగా వినిపిస్తున్నది.

ఇచ్ఛంపల్లి, పోలవరం ప్రాజెక్టులు రెండూ కూడ మెటీరియలైజ్ అవ్వాలని డిమాండ్ ఉంది. కేవలం వర్షాధారం మీద ఆధారపడి వ్యవసాయం చేయడం సాధ్యం కాని ప్రస్తుత పరిస్థితుల్లో శాశ్వత నీటి వనరులు మనకు కావాలంటే ఈ రెండు ప్రాజెక్టులు కావాలి. ఈనాడు ఈ రెండు ప్రాజెక్టులకు క్లియరెన్స్ తీసుకొనిరావడానికి ప్రత్యేకించి శ్రద్ధ తీసుకొంటామని ప్రభుత్వం ఇదమిద్దంగా చెప్పినందుకు ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. కాబట్టి ప్రభుత్వం వెంటనే చిత్తశుద్ధితో చర్యలు తీసుకుని, ప్రజల తాలూకు కోరికను, రైతుల తాలూకు కోరికను మన్నించవలసిందిగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా నీటివినియోగదారుల సంఘాల్ని ప్రయోగాత్మకంగా నెలకొల్పుకోవడం జరిగింది. దాని ప్రకారం చూసినట్లయితే రైతులకే ఈ డిపార్టుమెంట్ యొక్క యాజమాన్యాన్ని అప్పగించాలని, ప్రభుత్వం ఇచ్చే వనరుల్ని ఖర్చు చేయడంలోనూ వారికే సంపూర్ణమైన హక్కు ను కల్పించడం జరిగింది.రైతులకు. ఈ సంఘాల ద్వారా సాగునీటిని నిర్వహించుకోవడం జరుగుతుంది. దీని ప్రకారం 10 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును మనం అభివృద్ధి చేసుకోవడం జరిగింది. సాగునీటి సంఘాల ద్వారా, వినియోగదారుల సంఘాల ద్వారా దీనిని మనం సాధించుకోగలిగాం. అదే విధంగా ఇటీవల మనం 12వ జన్మభూమి కార్యక్రమం క్రింద నీరు మీరు కార్యక్రమం ముఖ్యమంత్రిగారు ప్రయోగాత్మకంగా చేపట్టడం జరిగింది. నీటిని సంరక్షించాలని, నీటిని పొదుపు చేయాలని భవిష్యత్‌లో నీరు ఒక చుక్క కూడ వృథా కావడానికి వీల్లేదనే పద్ధతుల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆ సెన్స్‌ను ప్రజల్లో కల్పించడం జరిగింది. దానిని ప్రజలు చాల చక్కగా రిసీవ్ చేసుకోవడం జరిగింది. ఈవేళ రైతులే కాకుండా, ప్రజలు కూడ మంచినీరు,సాగునీరు సక్రమంగా వినియోగించుకోవడానికి అవకాశం కల్గింది. ఆ కార్యక్రమం వల్ల ఈనాడు కుంటలు, చెరువులు, కొండచరియల్లో కూడ అధిక మొత్తంలో నీటిని నిలువచేసుకొగలిగాం . 14.62 శాతం నీటివనరులుంటే, దానిని 20.30 శాతానికి పెంచడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. 150 కోట్ల రూపాయల ఖర్చుతో మనం 627 లక్షల ఘనపు మీటర్ల నీటిని నిలువ చేసుకోవడానికి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం సఫలీకృతమయింది.

అంతేకాకుండా, 898 కోట్ల రూపాయల ఖర్చుతో మనం రాష్ట్రంలో 5260 వాటర్‌షెడ్ కార్యక్రమాల్ని చేపట్టడం వల్ల 26 లక్షల ఎకరాలకు నీటిని అందించడంలో సరికొత్త రికార్డు సాధించాం . అంతేకాకుండా అనావృష్టి జిల్లాల్లో కూడ తగిన సహాయం అందించడానికి ఇంగ్లాండ్ ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఒక ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగింది అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్, నల్గొండ, ప్రకాశం జిల్లాలు ఈ స్కీమ్ వల్ల లాభం పొందడం జరుగుతుంది.

ప్రముఖ గాంధేయవాది అయిన అన్నా హజారే కూడ ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టబడుతున్న వాటర్‌షెడ్ కార్యక్రమాల్ని చూసి, అధ్యయనం చేసి, దే శంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే, చాల చురుకుగా, సంతృప్తికరంగా వాటర్‌షెడ్ కార్యక్రమాలు సాగుతున్నాయని, ఇంకొక నాలుగేళ్ల కాలంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఆదర్శ రాష్ట్రంగా మిగిలిపోతుందని ఆయన చెప్పడం జరిగింది.అంతేకాకుండా ప్రపంచ బ్యాంక్ వారు కూడ దీనికి తగిన సహాయం చేయడం జరిగింది. ప్రపంచబ్యాంక్ ప్రతినిధి అయిన తేల్ మల్‌హో త్రా కూడ వాటర్‌షెడ్ కార్యక్రమాల్ని చూసి, రాష్ట్రంలోని నీటి వినియోగదారుల సంఘాల పనితీరును చూసి , ఊహించిన దాని కన్నా చాల అద్భుతంగా ఉందని కాంప్లిమెంట్ ఇవ్వడం జరిగింది. పనుల నైపుణ్యంలోనూ, యంత్ర పరికరాల పనితీరు విషయంలోనూ ఎటువంటి రాజీ లేకుండా నిర్ణయించిన గడువు లో పనుల్ని పూర్తి చేయడం గమనార్హం అని చెప్పడం జరిగింది. క్వాలిటీ కంట్రోలు వరకు మాత్రమే ప్రభుత్వం పరిమితం కావాలని మేము షరతు విధించామని, దాని వల్ల కాలువలు, డ్రెయిన్‌లపై రైతుల బాధ్యత పెరుగుతుందని కూడ ఆయన చెప్పడం జరిగింది. చాల మంది మాట్లాడుతూ ప్రపంచ బ్యాంక్ పెడుతున్న ఆంక్షలకు అనుగుణంగా, అవి పెట్టే నిబంధనలకు అనుకూలంగా మనం చేస్తున్నామనే అపోహ ఉంది. అయితే ఆ విధంగా కాకుండా వాళ్లు ప్రాజెక్టులకు నిధుల్ని శాంక్షన్ చేస్తున్నారే తప్ప, అడ్మినిస్ట్రేషన్ మీద ఏ విధమైన అజమాయిషీ లేదని ఈ సందర్భంగా మీ ద్వారా తెలియచేసుకుంటున్నాను. నీటి వినియోగదారుల సంఘాల నిర్వహణలో ఎవరూ చేయి పెట్టకూడదని వారు నిబంధన పెట్టడం జరిగింది . రైతులకే సంపూర్ణమైన అధికారాన్ని ఇవ్వాలని చెప్పడం జరిగింది. రైతుల సంక్షేమ కోసం, రైతుల ప్రయోజనం కోసం, నిధుల సక్రమ వినియోగం కోసం వారు పెట్టిన నిబంధనల్ని మనం తు.చ . తప్పక అమలుచేస్తున్నాం .

మ. 1.00

భారతదేశం మొత్తం మీద చాలా సక్రమంగా ఈ నిబంధనలు అమలు పరుస్తూ రైతులు వాటిపై యాజమాన్యం తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి సోంపాల్ గారు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ దీనిని కన్‌ఫర్మ్ చేశారు. ప్రపంచ బ్యాంకు వారు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ ప్రాజెక్టు 3వ దశ క్రింద రూ. 1300 కోట్లు విడుదల చేసింది; ఎ.పి. లో డ్రైనేజి, నీటి ప్రాజెక్టులు విజయవంతంగా అమలు జరుగుతున్నాయని ప్రపంచబ్యాంకు ప్రశంసించింది -- అని సోంపాల్ గారు లోక్ సభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, చంద్రబాబు నాయుడు గారిని అభినందించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అందరికీ ఆరోగ్యం అందించాలని తెలుగుదేశం ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బాగు చేయడం కోసం, వాటి కి భవనాలు కట్టించడం కోసం ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరిగింది. దీనిని గురించి ఎ. పి. ఆర్. పి. క్రింద రూ 322 కోట్లు ఖర్చు పెట్టి హెల్త్ వర్ కర్లను 8,500 మందిని నియమించి, ప్రతి గ్రామానికి వైద్య సదుపాయం అందించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఏదో ఆషామాషీగా కాకుండా ప్రతి గ్రామంలో పేదప్రజలకు అందుబాటులో ఉండాలని, వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఆసుపత్రుల పరిస్థితులు మెరుగు పంచాలని, అందుకు తగు చర్యలు తీసుకోవడం జరిగింది. గతంలో భవనాలు లేవు. ఉన్నవాటికి సున్నం వేయడానికి డబ్బులు లేని ఆర్థిక పరిస్థితి, ఇబ్బందులు గతంలో ఉన్నవని తమ దృష్టికి తెస్తున్నాను. వరల్డు బ్యాంకు ద్వారా రూ.608 కోట్లు అదనంగా ఆసుపత్రుల భవనాల కోసం ఖర్చు పెట్టడం జరిగింది . 9,960 బెడ్సు ఉన్న పరిస్థితులలో అదనంగా 3,500 బెడ్సు అదనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆసుపత్రులు ఎక్కడా చూసినా చాలా రిచ్‌గా, అందంగా అన్ని సదుపాయాలతో నిర్మించడం జరిగింది. ఈ ఆసుపత్రుల నిర్మాణం చాలా త్వరగా కావడానికి ముఖ్యమంత్రి గారు వారే స్వయంగా మానిటర్ చేసి, వీడియో కాన్ఫరెన్సుల ద్వారా వాటి నిర్మాణాలకు చర్యలు తీసుకున్నారు. ఇవాళ ఆసుపత్రులన్నీ కూడా ప్రజలకు అందుబాటులో ఉండేలాగా , ఎక్కడో దిక్కుమాలిన భవనాలలో ఉండే పరిస్థితులు కాకుండా అన్ని ఎక్విప్‌మెంట్సుతో ప్రైవేటు ఆసుపత్రులలో ఏ విధమైన ఆధునిక పరికరాలు ఉన్నాయో అటువంటి ఆధునిక పరికరాలన్నీ కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో సమకూర్చడం జరిగింది. వాటన్నింటినీ ఉపయోగించుకుని డాక్టర్లు అందరూ ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాన్ని ఉపయోగించుకుని ప్రజలకు ఈ వైద్యం అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవలసివుంది. దీనిని సద్వినియోగం చేసుకుంటే తప్పనిసరిగా పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక సంఖ్యలో మెడికల్ ఫెసిలిటీస్ పొందడానికి అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయడంజరిగింది. డాక్టర్సును నియమించడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. వంద పడకల ఆసుపత్రులు, బిల్డింగులు ఎక్కడ ఉన్నాయో అక్కడ స్పెషలిస్టులను నియమించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కేవలం ఎం.బి.బి.ఎస్. డాక్టర్లను కాకుండా స్పెషలైజేషనుకి ఏర్పాటు చేయాలి. ఎందుకంటే ఒక్కొక్క ఆసుపత్రిలో 14 ఓ.పి. బ్లాకులు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిలో స్పెషలిస్టులు ఉంటే వాటిని సక్రమంగా వినియోగించుకోడానికి అవకాశం ఉంటుంది. స్పెషలిస్టుల నియామకం చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పట్టణాభివృద్ధి చూసే్త , గతంలో ప్రభుత్వాలు పట్టణాలలో ఉండే వారి కొరకు ఏ చర్యలూ తీసుకోలేదు. చంద్రబాబునాయుడు గారు పట్టణాభివృద్ధి మీద తగు శ్రద్ధ తీసుకున్నారు. గ్రామీణాభివృద్ధితో బాటు పట్టణాభివృద్ధి కూడా చేయాలనే భావంతో 113 మునిసిపాలిటీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. గతంలో ఏనాడూ 50 సంవత్సరాలుగా అభివృద్ధి చూడని పట్టణ ప్రజలు గత 5 సంవత్సరాల కాలంలో చంద్రబాబు నాయుడి గారి పనితీరు వల్ల, ఇనీసియేషను వల్ల పలు అభివృద్ధి కార్యక్రమాలు పొందారు. మునిసిపాలిటీలు ఏనాడూ ఒక్క రూపాయి ఖర్చు పెట్టడానికి అవకాశం ఉండేది కాదు. ఉన్న నిధులు వారి జీతాలకు సరిపోయేవి. ఈవేళ మునిసిపాలిటీలు తమ కార్యక్రమాలు తామే చేసుకునే పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం అధిక స్థాయిలో సహకరించడం జరుగుతోంది. అంతే కాకుండా రూ.118 కోట్లతో

ఐదున్నర లక్షల మరుగుదొడ్ల నిర్మాణం చేయడం జరిగింది. దానితో బాటు మంచి నీటి పథకాలను 78 మునిసిపాలిటీలలో చేయడం జరిగింది. పట్టణాలలో మంచినీటి కొరత ఉండి, దుర్భిక్ష పరిస్థితులు ఉండి, కనీసం బోర్‌వెల్ మంజూరు చేయలేని ఆర్థిక దుస్థితి ఉన్నపుడు 78 మునిసిపాలిటీలలో మంచినీటి పథకాలు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలుపుతున్నాను. ఇంగ్లండు వారి ఆర్థిక సహాయం రూ. 745 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. 32 మునిసిపాలిటీలలో లక్ష జనాభా దాటిన వాటిలో మురికివాడల అభివృద్ధి కోసం ఈ నిధులు ఖర్చు చేయడానికి ఈ సంవత్సరంలో చర్యలు తీసుకున్నారు. ఈ బడ్జెటులో ప్రొవిజన్ కల్పించడం జరిగింది. ఒకకోటీ 80 లక్షల మంది మురికివాడల ప్రజలు దీనివల్ల అద్భుతమైన అభివృద్ధి సాధించడానికి అవకాశం కల్పించడం జరిగింది.

రాష్ట్రంలో పరిశ్రమలు చూస్తే మనకు ఈ 1999-2000 లో ఇండస్ట్రియల్ సెక్టారులో తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. ఎలక్ట్రిసిటీ సెక్టారులో 9.8 శాతం గ్రోత్‌ను సాధించడం జరిగింది. మైనింగ్ అండ్ క్వారీయింగ్ 8.1 శాతం గ్రోత్ సాధించడం జరిగింది. మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టారులో 6.4 శాతం సాధించడం జరిగింది. ఈ సంవత్సరంలో కొన్ని సెక్టార్సుకు ప్రాధాన్యతనిచ్చి వాటి విషయంలో తగు శ్రద్ధ తీసుకోడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది . 6 మంది కన్‌సెల్టెంట్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు బడ్జెటులో చెప్పడం జరిగింది. ఆ ఆరుగురు ఎవరో తగిన ప్రచారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆగ్రో ఫుడ్ ప్రాసెసింగ్, బయో టెక్నాలజీ ఆటోమొబైల్సుకు, డ్రగ్ ఫార్మాస్యూటికల్సుకు, టెక్స్‌టైల్స్, ఫైనాన్స్ అండ్ ఇన్సూరెన్సు, మైనింగ్ అండ్ మినరల్సు, ఎలక్ట్రానిక్, హార్డువేర్ అండ్ టెలికం -- ఈ సెక్టార్లకు ప్రాధాన్యత నిచ్చి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం బాగుంది. అయితే తగిన కన్‌సెల్‌టెన్సీ గాని, గైడెన్సు గాని, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడంలో సఫలీకృతం కావడం లేదు. అనేకమంది నిరుద్యోగులు, ఎంటర్‌ప్రెన్యూర్స్ పరిశ్రమలు పెట్టుకోడానికి ముందుకు రావడం జరుగుతోంది కాని వారికి తగిన టెక్నికల్ గైడెన్సు, ఎడ్వయిజు ఇచ్చే సౌకర్యం ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో లేదు.. అటువంటి సౌకర్యాన్ని కల్పించి, సఫలీకృతం అయితే ఎంటర్‌ప్రెన్యూర్స్ లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుంది. మనం ఇచ్చే 'థ్రస్ట్ ' పొందడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి తగిన గైడెన్సు ఎంటర్‌ప్రెన్యుర్స్‌కు ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మ . 1 10

తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకోసం తగు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది , స్వయం సహాయక సంఘాలను రాష్ట్రంలో అధిక సం ఖ్యలో నెలకొల్పడం జరిగింది . ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మహిళలకోసం అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసినదే . మహిళలు ఎక్కువ సంఖ్యలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆదరిస్తున్న విషయం మర్చిపోలేనిది అని మనవి చేస్తున్నా ను 3.34 లక్షల పొదుపు సంఘాలను ఏర్పాటుచేయడం జరిగింది , అందులో 48 వేల మంది పేద మహిళలు పొదుపు సంఘాలలో సభ్యులుగా చేరిన విషయం అందరూ గుర్తుంచుకోవలసినది . లక్షలాది మంది మహిళలు ముందుకు వచ్చి రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈ ఉద్యమంలోకి రావడం జరిగింది ఒక్కొక్క కుటుంబం నుండి ఒక్కరిని తీసుకొని పేదరికం నుండి విముక్తి కలిగించడానికి తగిన ప్రయత్నం చేస్తామని బడ్జట్‌లో చెప్పడం జరిగింది . పేద మహిళలకు డ్వాక్రా గ్రూపు సంఘాలద్వారా ఒక కుటుంటానికి ఒకరిని తీసుకొని వారి కాళ్లమీద వారు నిలబడేలా తగిన ఆర్థికవనరులు కల్పించడానికి తగిన నిధులు కేటాయించడం జరిగింది . 1999-2000 సంవత్సరంలో 43 వేల 137 సంఘాలకు రు. 81 కోట్లు బ్యాంకుల వారి నుండి రుణాలుగా ఇప్పించడం జరిగింది. ఇందులో భారతదేశం మొత్తం మీద బ్యాంకులు మహిళలకు ఇచ్చే రుణాలను పరిశీలించినపుడు 50 శాతం రుణాలు ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలే పొందడం మన అదృష్టం . ఆ విధంగా ఆంధప్రదేశ్‌లో వున్న మహిళా సంఘాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది . ఆ విధంగా రుణాలు ఇప్పించడంలో మన రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకోవడం జరిగింది . ఇది చాలా అభి నందనీయం . అదే విధంగా ఈ సంవత్సరం 75 వేల సంఘాలకు రు 150 కోట్ల రుణసదుపాయం కలిగించడానికి తగినచర్యలు తీసుకొంటామని ఈ బడ్జెట్‌లో చెప్పడం జరిగింది ఈ ప్రభుత్వం వలన లబ్ధిపొందుతున్న మహిళలు , మాకాళ్ల మీద మేము నిలబడి ఆర్థిక ఇబ్బందులు దాటి, పేదరికం నుండి విముక్తిపొందినందుకు ముఖ్యమంత్రిగారు మా పాలిట వరం

మాదిరిగా ఉన్నారని అంటున్నారు . ఈ ప్రభుత్వానికి సహకరిస్తాము, ఈ ప్రభుత్వం వలన మా ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది, మా కుటుంబాలు బాగుపడుతున్నాయని అంటున్నారు . దీనికై ఈ సంవత్సరం రు 150 కోట్లు అందుబాటులో వుండేలా చేయడం జరుగుతుందని భావించడం జరుగుతోంది. వీటిని సక్రమంగా అందించడానికి తగిన యంత్రాంగాన్ని తయారుచేసి బ్యాంకులద్వారా అధికమొత్తంలో రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను . మహిళలకు సంబంధించి రాష్ట్రప్రభుత్వంలో అనేక ఎక్స్‌పర్‌మెంటట్స్ చేశాము . వారికోసం ఎన్నో అనూహ్యమయిన కార్యక్రమాలు అమలుచేశాము .

అంగన్‌వాడి సెంటర్లు పెట్టడంలో కూడా గత సంవత్సరం 1768 అంగన్‌వాడి సెంటర్లు ప్రారంభించడంలో రాషప్రభుత్వం సఫలీకృతం అయింది . తల్లుల కమిటీలను కూడా సుమారు 50,445 సంఘాలను పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం కూడా 35 ఐసిడిఎస్ ప్రాజెక్టులను మంజూరు చేసేందుకుప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకొననందుకు చాలా సంతోషం . మహిళల విషయంలో చూస్తే ప్రతివారు కూడా వివాహాలు చేసుకొనేవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొనే విధానాన్ని మేము పెట్టబోతున్నాము . దానికి తగిన లెజిస్లేషన్ తీసుకొని రాబోతున్నాము అని చెప్పారవా. ఇది చాలా మంచిది. మహిళలకు లీగల్ లిటరసీ ప్రొవైడ్ చేస్తామని చెప్పడం జరిగింది . దీవలన చాలా సదుపాయాలున్నాయి . దీనివలన వారు తగిన విద్యను పొందడం జరుగుతుంది .

సంక్షేమ కార్యక్రమాలు కూడా ఈప్రభుత్వం చాలా పెద్దఎత్తున చేపట్టడం జరుగుతున్నది . ప్రత్యేకించి భారతదేశం మొత్తం మీద విద్యార్థులకు అధికసంఖ్యలో మెస్‌ఫీజులు, స్కాలర్‌షిప్స్ పొందిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ . ఈ నిమిత్తంగా ప్రభుత్వం కేటాయింపును గత సంవత్సరం కంటే 25 శాతం పెంచడం జరిగింది . భారతదేశం మొత్తం మీద ఎక్కువ సంఖ్యలో మెస్‌చార్జీలను, స్కాలర్‌షిప్స్‌ను ఇస్తున్న రాష్ట్రం మన రాష్ట్రమే . ఇది చాలా సంతోషించదగిన విషయం . ఇది కాక ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌ల్యాగ్ పోస్టులను భర్తీచేయడం జరిగింది . వారందరికీ లాంగ్‌టెరం కోచింగ్, బ్రిడ్జికోర్సులు, కంప్యూటరైజేషన్ , ఇంటెన్సివ్ కోచింగ్, ఇతర కోర్సులలో కోచింగ్ ఏర్పాటుచేయడం జరిగింది. సంక్షేమ కార్యక్రమాలు చూస్తే భారతదేశం మొత్తం మీద సంక్షేమ కార్యక్రమాలకు అత్యధిక మొత్తం కేటాయింపులు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.. చైతన్యం ద్వారా ఎస్‌టిలకు తగిన కార్యక్రమాలు చేయడం జరిగింది , 5500 డ్వాక్రా ఎస్‌టి గ్రూపులకు ఆర్థికసహాయం కలిగించడం జరిగింది. 8500 గ్రామాలకు అసోసియేషన్లు ఏర్పాటుచేసి తద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసహాయం అందించడం జరిగింది . గత సంవత్సరం 50 ఆశ్రమ స్కూళ్లను 7 రెసిడెన్షెయల్ స్కూళ్లను ఏర్పాటుచేశారు , ఇది కాకుండా 256 స్కూలు కాంప్లెక్స్‌లను నిర్మించడం, బిసిలకు 6 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటుచేయడం జరిగింది . బిసిలకు ఆదరణ పథకం ద్వారా చాలా ప్రయోజనం కలిగించినా కొన్ని లోపాలు గతంలో జరిగిన వాటిని సవరించి ఈ సంవత్సరం కొనసాగించడానికి చర్యలు తీసుకోవడం చాలా సంతోషించదగిన విషయం . ఈ స్కీములన్నీ వెనుకబడిన తరగతులకు ఆర్థికపరమైన సహాయం అందించడానికి అవకాశం కలిగించేవే . బిసిలలో పూర్తిగా వెనుకబడిన మత్స్యకారుల కమ్యూనిటీకి కొత్తగా 2 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను – ఒకటి అమలాపురం, రెండవది చిత్తూరులో పెట్టడం జరిగింది–. వీరికి తగిన ఆర్థిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది . ఈవిధంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు తగినచర్యలు చేపట్టడం జరిగింది . ఉపాధికల్పన కార్యక్రమాలు కల్పించడం జరిగింది . మైనారిటీలకు కూడా తగు ప్రాధాన్యం కల్పించేవిధంగా మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అనేక కోట్ల రూపాయలు వారి సంక్షేమానికి ఖర్చుచేయడం జరుగుతున్నది అంతేకాకుండా వారి వివాహ కార్యక్రమాలకు, ఇతర కార్యక్రమాలు చేసుకొనేందుకు గాను గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు 304 ఉర్దూ షాదీఖానాలు నిర్మింపజేయడం జరిగింది . దీనివలన మైనారిటీలు అనేక కార్యక్రమాలు చేసుకోడానికి అవకాశం కలుగుతోంది .

మ. 1.20

అదేవిధంగా సి.ఎం .ఇ.వై. గ్రూపుల ద్వారా 20,000 మంది యువకులకు, యూత్ అసోసియేషన్స్ ద్వారా 3.00 లక్షల మంది యువకులకు ఉపాధి కల్పనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అభినందనీయం . ఈ భారత దేశంలో మొట్టమొదటిసారిగా దీపం పథకాన్ని ప్రవేశపెట్టి అమలుపరచిన ఘనత కూడా మన రాష్ట్రానికే దక్కింది. ఎల్.పి.జి. గ్యాస్ కనెక్షన్లు తీసుకోవడానికి అర్బన్ ప్రాంతాలలో వుండేవారు కూడా ''క్యూ'' లలో నిలబడి బుక్ చేసుకుని, 4, 5 సంవత్సరాలకు కూడా పొందలేని పరిస్థితి వుంటే గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు వంట పొయ్యి దగ్గరకు వెళ్లే పరిస్థితి లేకుండా వారు గ్యాస్ స్టవ్ పొందాలనే భావనతో 'దీపం' పథకం ద్వారా గ్యాస్ స్టవ్ ఇవ్వడం అందరూ గర్వించదగిన విషయం .

అర్బన్ ప్రాంతాలలోని వారికి 5.00 లక్షల గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం టార్గెట్‌గా పెట్టుకుని 1.47 లక్షల గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా గ్రామీణ ప్రజలకు 10.00 లక్షల గ్యాస్ స్టవ్ కనెక్షన్లను లక్ష్యంగా పెట్టుకుని 5.52 లక్షల కనెక్షన్లను ఇవ్వడం జరిగింది. 50.00 లక్షల గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడానికి ఈ బడ్జెట్‌లో కేటాయింపులను చేయడం జరిగింది. మొత్తం మీద 15.50 లక్షల గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. 6.99 లక్షల కనెక్షన్లను ఇప్పటికే ఇవ్వడం జరిగింది. వీటన్నిటినీ మించి ధరల స్థిరీకరణలో రాష్ట్ర ప్రభుత్వం సఫలీకృతం అయింది. ధరలను స్థిరీకరించడంలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరిగింది.

రైతు బజారులను స్థాపించి వాటి ద్వారా ప్రతిరోజూ ధరలను మానిటర్ చేసి, కన్‌ట్రోల్ చేయడమే కాకుండా కొన్ని ముఖ్యమైన బియ్యం, చింతపండు, ఉల్లిపాయలు, మిరపకాయలు, గ్రౌండ్‌నట్ ఆయిల్ వంటి నిత్యావసర వస్తువులను, బ్లాక్‌లో వాటి రేట్లు పెరగకుండా, స్టాక్ చేసి కొరత ఏర్పడినపుడు వాటిని విడుదల చేసి, ధరలను స్టెబిలైజ్ చేసే పరిస్థితిని ముఖ్యమంత్రిగారు తీసుకురావడం జరిగింది. ఈ క్రమంలో విజయం పొందడం జరిగింది. ధరల స్థిరీకరణ విషయంలో భారత దేశం మొత్తం మీద ఎక్కువ శ్రద్ధ తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం .

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

అంతే కాకుండా భారతదేశంలో జన్మభూమి కార్యక్రమాలద్వారా, ప్రజల వద్దకు వెళ్లిన ప్రభుత్వం క్రింద మన రాష్ట్రం మంచి పేరు సంపాదించడం జరిగింది. భారత ప్రధాని వాజ్‌పాయ్‌గారు స్థానిక సంస్థల గురించి ఇటీవల ఐ.ఎ.ఎస్. అధికారుల సమావేశం ఏర్పాటు చేసి, వారికందరికీ కూడా ముఖ్యమంత్రిగారిని రిఫర్ చేయడం జరిగింది. చంద్రబాబు నాయుడుగారి పరిపాలన గురించి భారత ప్రధాని మాట్లడుతూ ఈ విధంగా అన్నారు. '' స్థానిక సంస్థల యొక్క సమస్యలను వీలైనంతవరకు ఎక్కడికక్కడ పరిష్కరించడానికి చంద్రబాబు నాయుడుగారు ప్రారంభించిన విధానం మనకు ఆదర్శం కావాలి. అధికారులు ప్రజల ముందుకు వచ్చి వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. అందుచేత అటువంటి ప్రయత్నాన్ని తమ సమస్యలపట్ల సానుభూతి చూపించి బాధ్యతతో వ్యవహరించే యంత్రాంగం కావాలని ప్రజలు కోరుకుంటారు. సమస్యలను అధికారులు సత్వరం పరిష్కరించాలి. ప్రజల అంచనాలకు తగినట్లుగా మీరు అంకితభావంతో కష్టించి పనిచేయాలి. స్థానిక, జిల్లా స్థాయిలలో సమస్యలను పరిష్కరించేందుకు చంద్రబాబు నాయుడుగారి మార్గంలో పయనించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి '' అని ఐ.ఎ.ఎస్. అధికారులకు వాజ్‌పాయ్‌గారు సూచనలు చేయడం జరిగింది .

అటువంటి పరిస్థితులలో ఈనాడు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి పేద ప్రజల సంక్షేమం కోసం, భారతదేశం మొత్తం మీద ప్రతి ఒక్కరు కూడా అభినందించే విధంగా పరిపాలన చేయడం జరుగుతోంది. అమెరికా అధ్యక్షులు బిల్

క్లింటన్‌లాంటివారు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని పొగడడం మన రాష్ట్ర ప్రజలందరూ గర్వించదగిన విషయం . అటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా జీరోబేస్డ్ బడ్జెట్‌ను ఈవాళ ప్రవేశపెట్టి పేద ప్రజల సంక్షేమం కోసం ఈ బడ్జెట్‌లో కోట్లాది రూపాయలను ఖర్చు చేయడం కోసం ప్రతిపాదన చేసినందుకు ఆర్థిక శాఖామంత్రి గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : మేడమ్ స్పీకర్, ఈ సాయంత్రం మనం 11వ ఫైనాన్స్ కమిషన్ గురించి డిస్కస్ చేయాలని చెప్పారు. ఇంతకు ముందు బి.ఎ.సి.లో కాని, లేక ఆల్ పార్టీ మీటింగులో కాని మేము స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇది మన రాష్ట్రానికి సంబంధించింది కాబట్టి అందరూ వుండాలని, సి పి ఎం వారిని, కాంగ్రెసు వారిని కాన్ఫిడెన్సులోకి తీసుకుని మాట్లాడాలని, మనం తీసుకునే నిర్ణయం యునానిమస్‌గా వుండాలని చెప్పాము. ఈ రోజు వారు రాలేదు కాబట్టి, ఫైనాన్స్ మినిస్టర్‌గారు కాని, లేక ఇంకా ఎవరైనా కాని, వారిని కలసి మిగతా ఇష్యూస్‌కు, దీనికి డీ--లింక్ చేసి వారు ఇక్కడకు వచ్చి డిస్కస్ చేసేలాగ ఏర్పాటు చేస్తే బాగుంటుందని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇటు సైడ్ వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. అలాగే, మీడియా ద్వారా, సభద్వారా, సి.పి.ఎం , కాంగ్రెసు సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. 11వ ఫైనాన్స్ కమిషన్‌కు మనమందరం త్వరత్వరగా రిజల్యూషన్ పాస్ చేసుకుని పంపించాలి. రాష్ట్రానికి రాబోయే 5 సంవత్సరాలలో దాదాపు రు 3500.00 కోట్ల నష్టం జరగబోతోంది. ఈ సంవత్సరం రు.750, 800 కోట్ల నష్టం జరగబోతోంది కాబట్టి దానిని సెట్ రైట్ చేసుకోవలసిన అవసరం వుంది. వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. అదే రకంగా గవర్నమెంటు వైపున, ముఖ్యంగా ఫైనాన్స్ మినిస్టర్‌గారు పర్స్యూ చేస్తే బాగుంటుంది.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, 11వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టును డిస్కస్ చేయాలని మొట్టమొదటగా బి.ఎ.సి.లో మేము అడగడం జరిగింది. దానికి ఇంచుమించు అందరూ ఒప్పుకున్నారు. ఆ రోజున ప్రధాన ప్రతిపక్షం వారు కూడా 16న కాని, 17న కాని పెట్టుకుందామని చెప్పడం జరిగింది. వారి సూచనల మేరకు, ఒక్క శాసన సభలో డిస్కషనే కాకుండా డిస్కషన్ జరగకముందు కూడా దీనిమీద ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలిస్తే బాగుంటుందని ప్రధాన ప్రతిపక్షం, మిగతా పార్టీల నాయకులు సజెస్ట్ చేసారు. ఆ విధంగానే 16 వ తారీఖు ఈవెనింగ్ ముఖ్యమంత్రిగారు మీటింగ్‌కు పిలిచారు. ఆ మీటింగ్‌కు కొంతమంది నాయకులు వచ్చారు, కొంత మంది నాయకులు రాలేదు. ఆరోజునే అనుకున్నాము, ఎట్లా అయినప్పటికీ దీనిని డిస్కస్ చేయాలని. ఎందుచేతనంటే 25 వ తారీఖుతో పార్లమెంటు అయిపోతోంది. 21న ఎఫెక్టెడ్ స్టేట్స్ ముఖ్యమంత్రులు, వారి రిప్రజంటేటివ్స్‌తో ఢిల్లీలో మీటింగ్ వుంది. 21వ తారీఖు లోపల డిస్కషన్ కావాలనే ఉద్దేశ్యంతో మనం అనుకోవడం జరిగింది.

దాని మీద ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులు అందరూ కూడా 19వ తారీఖు సాయంత్రం పెట్టుకుంటే బాగుంటుందని అనుకోవడం జరిగింది. ఆ ప్రకారంగానే ఈ రోజు సాయంత్రం 4.30 గంటలకు 11వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టు మీద డిస్కషన్ చేయాలనుకుంటున్నాం . రాబోయే 5 సంవత్సరాలలో రు.3690.00 కోట్ల వరకు రెవిన్యూ లాస్ వస్తుంది. రెవిన్యూ లాస్ అంటే అది ఒక్క ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కో మరెవరికో కాదు. రు.3690 కోట్లు మన దగ్గర వుండి వున్నట్లయితే దానివల్ల మనకు ఎన్నో డెవలప్‌మెంటల్ యాక్టివిటీ స్ చేపట్టడానికి, పేద కుటుంబాలకు సహాయం చేయడానికి ఉపయోగపడుతుంది. ఇంత అమౌంట్ లాస్ అవుతున్నాము అంటే, డె వలప్‌మెంట్‌లో కాని, వెల్ఫేర్‌లో కాని తీరని లోటు జరుగుతుందని గ్రహించిన తరువాత ఎట్టి పరిస్థితులలోనూ 21వ తారీఖు కంటె ముందే డిస్కస్ చేయాలని ఈ రోజు ఎజండాలో పెట్టడం జరిగింది. అది కూడా అన్ని పార్టీల వారినీ సంప్రదించి, సి.ఎల్.పి . నాయకులు రాజశేఖరరెడ్డిగారు, అందరూ సజెస్ట్ చేసిన తరువాత పెట్టడం జరిగింది. అయితే నిన్న జరగకూడని సంఘటనలు

జరిగాయి. అయినప్పటికీ ఈ రోజు రాగానే గౌరవ సభ్యులు సస్పెన్షన్ రివోక్ చేయమని చెప్పారు. మా ఆలోచన ఒకటే. 11వ ఫైనాన్స్ కమిషన్ గురించి అందరూ డిస్కస్ చేసి ఒక యునానిమస్ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. దాని మీద న్యాయం జరిగేటట్లు చూడాలి. ఇతర రాష్ట్రాల సి .ఎం .లతో మాట్లాడాలనే ఉద్దేశ్యంతో ఈ విధంగా నిర్ణయించడం జరిగింది. వారిని ఫెసిలిటేట్ చేయడానికి వీరు కూడా పార్టిసిపేట్ చేయవలసిన అవసరం వుంది. ఇది ఒక్క గవర్నమెంట్కో, పొలిటికల్ పార్టీకో సంబంధించింది కాదు. It belongs to the entire State and all the people of the State of Andhra Pradesh.

మ.1.30

శ్రీ వై. రామకృష్ణుడు : ప్రతి ఒక్కరూ చెప్పిన తరువాత, యునానిమస్గా రెజల్యూషన్ని పంపించిన తరువాత ప్రభుత్వం దానిమీద ప్రెషర్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఉదయం వారి సస్పెన్షన్ని రివోక్ చేయాలని గౌరవ సభ్యులు చెప్పిన తరువాత ప్రభుత్వం తరఫున అన్కండీషనల్గా రివోక్ చేయాలని ఒప్పుకున్నాము. ఈ ఉదయం జరిగిన సెషన్కి మాత్రమే సస్పెండ్ చేయడం జరిగింది. ఈ 11వ ఫైనాన్స్ కమీషన్ మీద జరిగే చర్చలో అన్ని పార్టీలకు చర్చించే అవకాశం ఉంది. Once again I request the Hon'ble Members who are agitating now, to kindly come to the House and particiapate in the debate with regard to the report given by 11th Finance Commission. అందుచేత వారు వచ్చి పార్టిసిపేట్ చేయవచ్చు. ఈ సభ ద్వారా వారిని request చేస్తున్నాను. తప్పకుండా they are invited to do so.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః సభ ద్వారా కాకుండా పర్సనల్గా ప్రభుత్వం నుండి ఎవరినయినా రిప్రజెంటేటివ్ని పంపించినా సరే లేదా ఆర్థిక శాఖామాత్యులే వెళ్లి వారిని రిక్వెస్ట్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయము.

SRI Y. RAMAKRISHNUDU : Madam, we have no objection if Sri Indrasena Reddy would mediate the things.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః నేను అడిగాను. నేను ఉదయం కూడా వెళ్లాను. వెళ్లమంటే వెళతాను అలాకాదు, రూలింగ్ పార్టీ నుండి వెళితే బాగుంటుంది.

Sri Y. RAMAKRISHNUDU : Madam, we have already revoked the suspension and invited the opposition Members to come and participate in the debate. Beyond that we can not do anything.

MADAM SPEAKER : Now, the House is adjourned to meet again at 4-30 pm in the eveining.

( The House then adjoured at 1-32 PM to meet again at 4-30 PM on the same day)

[The House re-assembled at 4.30 PM with the Hon. Speaker in the Chair.]

## ప్రభుత్వ తీర్మానం
## పదకొండవ ఆర్థిక సంఘం సిఫారసుల గురించి

SRI N.CHANDRABABU NAIDU: Madam Speaker, I beg to move :

" That the House unanimously expresses serious concern on the adverse impact of the recommendations of Eleventh Finance Commission on the finances of the State. The House feels that the recommendations discourage progressive States, rewards non-performance and encourages perpectuation of poverty and backwardness. The recommendations penalises the States that have taken up economic reforms and made sincere efforts for improving fiscal performance. It is felt that such system would be counter productive for achievement of progress and development.

The House unanimously resolves to request the Government of India to withhold further action on the recommendations of Eleventh Finance Commission and initiate detailed deliberations on all aspects of the recommendations of the Eleventh Finance Commission in a suitable forum in the interest of national development. "

MADAM SPEAKER: Motion moved.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ రోజు పదకొండవ ఆర్థిక సంఘం వల్ల ముఖ్యంగా ఏ రాష్ట్రంలో అయితే బాగా రిఫామ్స్ కానీ, పర్ఫామెన్స్‌లో గాని ముందుకు పోతున్నాయో అటువంటి రాష్ట్రాలకు బాగా నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. ఈ రోజు మన దేశంలో ఎకనమిక్ రిఫామ్స్ అన్ని 1991లో ప్రారంభించడం జరిగింది. అంతకు ముందే కొన్ని రాష్ట్రాలు ఈ పర్ఫామెన్స్‌లో ముందుకు పోవడం జరిగింది. ఫస్ట్ జనరేషన్ రిఫామ్స్ ఢిల్లీ లో ప్రారంభమయినాయి. సెకండ్ జనరేషన్ రిఫామ్స్ రాష్ట్రాలు లీడ్ తీసుకోమని చెప్పి ముందుకు పోతున్నాము. ప్రపంచమంతా రిఫామ్స్‌ని సమర్ధవంతముగా ఎచీవ్ చేస్తే తప్ప పావర్టీ ఎరాడికేషన్ చేయలేమని ముందుకు వెళ్లడం జరిగింది. రిఫామ్స్ ఉన్నప్పుడు కొన్ని కష్టాలు, కఠిన నిర్ణయాలు తీసుకొనే పరిస్థితికి మనము వచ్చాము. ఆ విధంగానే ప్రధాన మంత్రి , ఆర్థిక శాఖ మంత్రి మరియు ప్లానింగ్ కమీషన్ వైస్ ఛైర్మన్ రిఫామ్స్‌ని యింప్లిమెంట్ చేస్తేనే తొందరలో పేదరికాన్ని నిర్మూలించగల్గుతామని, ఆ రకంగానే ప్రజలకు సంపద గానీ, ఉపాధి గానీ కల్గించగల్గుతామని అనేక పర్యాయాలు చెప్పారు. చైనా దేశంలో పొలిటికల్ ఫ్రీడం లేకపోయినా, ఒకే పార్టీ డామినేషన్‌లో ఉన్నప్పటికీ ఎకనమిక్ రిఫామ్స్‌కి వెళ్లారు. ప్రపంచమంతా ఇన్‌వెస్ట్‌మెంట్స్‌ని అట్రాక్ట్ చేశారు. అదే మాదిరిగా ముందుకు వెళ్లారు. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రములో బాధపడుతున్నామంటే కారణం పదవ మరియు పదకొండవ ఆర్థిక సంఘం సిఫారసులు

చూసుకోవాల్సిన అవసరం ఉంది. గడచిన 5 సంవత్సరాలలో మనము అనేక రిఫామ్స్ తీసుకువచ్చి, పేదరిక నిర్మూలనకు కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. వాటి ఫలితాలు కొద్దిగా ప్రారంభమయ్యాయి. ఫలితాలు ప్రారంభమయిన వెంటనే పదకొండవ ఆర్థిక సంఘం రావడం జరిగింది. దీని వల్ల పెద్దెత్తున నష్టపోవడమే కాకుండా ఏవైతే రిఫామ్స్ ద్వారా పర్‌ఫార్మెన్స్ ఇస్తున్నామో దానికి విఘాతం కలిగే పరిస్థితి వచ్చిందన్నది అందరికీ తెలుసు. కేంద్ర రాష్ట్రాలకు సంబంధించిన ట్యాక్స్ రెవెన్యూ అలకేషన్స్ మరియు గ్రాంట్స్ – ఇన్ – ఎయిడ్ ఏ విధంగా ఇవ్వాలి, అలాగే కన్‌సాలిడేటెడ్ ఫండ్స్ మొదలగునవి లోకల్‌బాడీస్‌కి ఇవ్వాలా వద్దా ,అలాగే వేస్ అండ్ మీన్స్ తదితర అంశాలపై పదకొండవ ఆర్థిక సంఘం వేయడం జరిగింది. పదకొండవ ఆర్థిక సంఘాన్ని 1998 జూలై మాసంలో ఏర్పాటు చేయగా, రిపోర్టుని అది జూలై 7, 2000 లో ఇచ్చింది. రికమండేషన్స్‌లో మెయిన్‌గా చెప్పింది 28 శాతం నెట్ సెంట్రల్ ట్యాక్స్ రెవిన్యూ ని రాష్ట్రాలకు ఇవ్వాలనీ, 1.5 శాతం నెట్ సెంట్రల్ ట్యాక్స్ ఆడెడ్ ఎక్సైజ్ డ్యూటీస్ ఏవైతే ఉన్నాయో (షుగర్, టొబ్యాకో, టెక్స్‌టైల్స్ తదితరాలు) వీటన్నిటిని రాష్ట్రానికి ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో ఆంధ్రరాష్ట్రాన్ని చూస్తే, 9.5 శాతం లో 7.701 శాతం మనకు వస్తుంది. పదవ ఆర్థిక సంఘం, పదకండవ ఆర్థిక సంఘం రికమండేషన్స్‌ని పరిశీలించినప్పుడు కొన్ని సమస్యలు ఇక్కడ వచ్చాయి. పేజీ నెం. 4 లో పదవ ఆర్థిక సంఘం క్రైటీరియా ఎట్లా తీసుకొన్నదీ, పదకొండవ ఆర్థిక సంఘం క్రైటీరియా ఎట్లా తీసుకొన్నదీ చూస్తే జనాభాకి 20 శాతం పదవ ఆర్థిక సంఘం తీసుకొంటే పదకొండవ ఆర్థిక సంఘం 10 శాతం వెయిటేజ్ అని పెట్టారు. ఆ విధంగా మన దగ్గరకి వచ్చినప్పుడు 25 శాతం తీసుకోవాల్సినదిగా మనం రికమండేషన్ చెసాము. జనాభా నియంత్రణకు ఏప్రియల్ ఒకటవ తేదీ, 2000 సంవత్సరం నాడు కఠిన నిర్ణయాలు తీసుకొంటామనీ, రాష్ట్రములో ప్రభుత్వం ఇచ్చే అన్ని ఇన్సెంటివ్‌లని ఫ్యామిలీ ప్లానింగ్ కి లింక్ చేయడం జరుగుతుందని చెప్పాము. ఈ విషయం సభలో ఉన్న సభ్యులందరకూ జ్ఞాపకం ఉండే ఉంటుంది. భారత ప్రధాని దేశ ప్రజలనుద్దేశించి జనాభా నియంత్రణ గురించి మెసేజ్‌లు ఇచ్చారు. జనాభా విషయంలో కేరళ రాష్ట్రం చాలా ముందుకు పోతోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన నివేదికలోని పేజీ నెం. 4 లో 10వ ఆర్థిక సంఘం 20 శాతమనీ, 11వ ఆర్థిక సంవత్సరం 10 శాతమని ఉంది. మనం రికమండ్ చేసింది 25 శాతమా ?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- ఔను. మన దగ్గరకి డిస్కషన్‌కి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి 25 శాతం వెయిటేజీ ఇస్తే బాగుంటుందని చెప్పాము. వారు 1971 సెన్సెస్ ని సీలింగ్ పెట్టుకొన్నారు. రాష్ట్రములోనే కాకుండా దేశంలో కుడా ఏ కార్యక్రమాలు తీసుకొన్నా 1971 జనాభా తీసుకొంటే అక్కడికి ఫ్రీజ్ అయిపోతుంది. అది కటాఫ్ డేట్ కానీ, వీరు 1971ని కుడా తీసుకొన్నట్లు లేదు. 1994-95 పర్‌క్యాపిటా తీసుకొన్నారు.

مسٹر سید سجاد- اردو کے ساتھ بلکل نا انصافی ہو رہی ہے - آج تک بھی اردو میں ہمیں ایجنڈہ اور سوالات کی فہرست نہیں دی جارہی ہے - اس تعلق سے میں نے کئی بار آپ کو لیٹر لکھا لیکن اس پر کوئی عمل نہیں ہوا - یہاں پر اردو ٹرانسلیٹر اور اردو رپورٹرس کی جائیداد یں خالی ہیں اس کو پر کیوں نہیں کیا جارہا ہے - ابھی ہمیں ایوان میں گیارھویں فائنانس پلاننگ کمیشن کے تعلق سے جو نوٹ دیا گیا ہے وہ صرف تلگو اور انگلش میں دیا گیا ہے - اردو میں کیوں نہیں دیا گیا ؟ ایوان میں جو بھی پیپرس انگلش اور تلگو میں دیئے جاتے ہیں اسی طریقہ سے اردو میں بھی دینا چاہیے - چیف منسٹر صاحب تو اردو کو دوسری سرکاری زبان کا درجہ تو دے دیئے لیکن اس پر عمل نہیں ہو رہا ہے - میڈم اسپیکر صاحبہ آپ اردو رپورٹرس اور اردو ٹرانسلیٹر کا فوری تقرر کریں -

సా.4.40

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః- పాప్యులేషన్ తీసుకుని 1971 కటాఫ్ డేట్ పెట్టుకున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఏ కార్యక్రమాన్ని తీసుకున్నా పాప్యులేషన్ గురించి అప్పుడు మనం ఎవరూ బాదర్ కాలేదు. తరువాత మనమంతా

అవేర్ అయి పాప్యులేషన్‌ను తగ్గించాలనుకొన్నాము. అప్పుడు యూనీఫార్మ్‌గా వుంది కాబట్టి, కటాఫ్ డేట్ 1971 తీసుకుని, అన్ని ప్రోగ్రాములను తీసుకున్నాము. అయితే వెయిటేజ్ 10 శాతం యిచ్చారు. 10 వ ఫైనాన్షియల్ కమీషన్‌లో 20 శాతం ఇచ్చారు. మనం 25 శాతం ఇవ్వమని అడిగాము. 10 వ ఫైనాన్స్ కమిషన్ 20 శాతం ఇచ్చింది. వీళ్లు దీనిని 10 శాతానికి తగ్గించి , వేరేవాటికి క్రైటీరియా ఎక్కువ యిచ్చారు. ఆవిధంగా వెయిటేజ్ పాప్యులేషన్‌ను తీసుకున్నారు. కాబట్టి వేరేదానికి, పావర్టీకి, ఏరియాకు పెంచారు. ఏరియా మనది పెరగలేదు. ఏరియా ఎక్కువ వుంది కాబట్టి 5 శాతం .........

(అంతరాయం)

మీరు మొత్తం వినండి. తరువాత ఒక అయిడియా వస్తుంది. పాప్యులేషన్‌ను ప్రకారం, 10 వ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం 20 శాతం వుంటే, వీళ్లు దీనిని 10 శాతానికి తగ్గించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 25 శాతం అడిగింది. ఏరియా ప్రకారం 5 శాతం 10 వ ఫైనాన్స్ కమిషన్ యిస్తే, ఇప్పుడు 7.5 శాతం 11వ ఫైనాన్స్ కమిషన్ పెంచింది. అంటే పెద్ద రాష్ట్రాలకు ఎక్కువ వచ్చింది. చిన్న రాష్ట్రాలకు తగ్గింది. పావర్టీ డిస్టెన్స్ 60 శాతం అదివరకు వుంటే ఇప్పుడు 62.5 శాతానికి పెంచారు. ఈ విధంగా చేయడం మూలంగా, మనం ఏమంటున్నామంటే, పావర్టీని పెర్‌పెక్చ్యుయేట్ చేస్తే ,కొన్ని రాష్ట్రాలలో పెరిగిపోతూ వుంటే , ఎవరైతే కష్టపడి పనిచేస్తారో వారికి కాకుండా, అంటే ఇక్కడ మనం పేదరికానికి వ్యతిరేకమని కాదు, పేదరికాన్ని పెంచడమే ఏకైక ధ్యేయంగా పెట్టుకుని ప్రభుత్వాలు పని చేయ కూడదు. పావర్టీ నిర్మూలన కోసం మనం పనిచేయాలి. ఆవిధంగా పని చేస్తున్నపుడు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదు. అందువల్ల మనం తగ్గించమన్నాము. ఇప్పుడు 25 శాతం తగ్గించమని అడిగాము. అయితే వాళ్లు 62.5 శాతం చేశారు. Infrastructure 5 శాతం వుంటే 7.5 శాతం చేశారు. మనం 10 శాతం అడిగాము. టాక్స్ ఎఫెక్ట్స్ 10 వుంటే, ఇప్పుడు 5 కి తగ్గించారు. మనం 15 శాతం అడిగాము. టాక్స్ ఎఫర్ట్స్ పెంచి వుంటే అన్ని రాష్ట్రాలూ టాక్సలు పెంచడానికి ప్రయత్నించేవి. అదేవిధంగా ఫిజికల్ డిసిప్లిన్‌కు అంతకు ముందు లేదు. 7.5 శాతం పెట్టారు. ఈవిధంగా వేరియస్ డెసిషన్స్ తీసుకున్నారు. అందువల్ల మన ఈ నార్మ్స్ అన్నీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పెడుతున్న రిఫార్మ్స్‌కి , అదేవిధంగా ప్లానింగ్ కమిషన్ రిఫార్మ్స్‌కి విరుద్ధంగా వుండే పరిస్థితి వచ్చింది. దీనివల్ల ఏ రాష్ట్రంలో అయితే కష్టపడి పని చేస్తారో అక్కడ నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. అందుకని 4 వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ లేట్ జస్టిస్ పి.వి. రాజమన్నార్ ఒక మాటన్నారు. " The Chairman of the Fourth Finance Commission Late Justice P.V.Rajamannar described the choice of the criteria as a gamble of the personal views of five persons or majority of them. " అదే పేజ్‌లో మీరు చూస్తే inconsistency inter se allocation ) క్రైటీరియాలో దానిపైన రెండవ పేరాలో " The Chairman of the Fourth Finance Commission Late Justice P.V.Rajamannar described the choice of the criteria as a gamble of the personal views of five persons or majority of them. " ఈరోజు ఐదుమంది కలిసి తీసుకున్న ఈ డెసిషన్స్ పైన 5 సంవత్సరాలు ఆధారపడవలసిన పరిస్థితి వస్తుంది. ఆ విధంగా అవన్నీ వచ్చాయి. అయితే ఈ రోజు ఇవి తీసుకోవడం వల్ల first tabular కాలమ్స్ మీరు చూసినట్లయితే, Transfer of Annexure 1-A ఇక్కడ ఇయర్ వైజ్‌గా మొత్తం ఇచ్చారు. The total shares in central tax, statutory grants, transfers under finance commissions, plan grants, discretionary grants and other grants etc. టోటల్ కాస్ట్స్ మీరు తీసుకుంటే, మొత్తం 1990-91 నుంచి 39.88 శాతం, 1991-92లో 39.48 శాతం, 1992-93లో 40.49 శాతం, 1993-94లో 44.06 శాతం, 1994-95లో 38.72 శాతం, 1995-96లో 36.27 శాతం,1996-97లో 36.08 శాతం, 1997-98లో 37.12 శాతం, 1998-99లో 32.52 శాతం, 1999-2000లో 34.75 శాతం వుంది .

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః- ఇది బడ్జెట్ ఎస్టిమేటా? లేక రివైజ్‌డ్ ఎస్టిమేటా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః– ఇది రివైజ్డ్ ఎస్టిమేట్. ఇప్పుడు ఈ రిపోర్టులో 37.5శాతం ఔటర్ సీలింగ్ పెట్టారు. మనకు ఇచ్చే టాక్సస్ అన్నీ డీవాల్యూషన్‌తో సహా ఇంకా పెంచాలని over a period of time 50 శాతం యివ్వాలని మనం డిమాండు చేస్తూవుంటే , ఒకసారి 44.06 శాతం యిచ్చి, ఈరోజు ఈ రిపోర్టులో ఔటర్ సీలింగ్ అని పెట్టడం జరిగిందని నేను తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా వేరియస్ కమిషన్స్‌లో ఏవిధంగా తగ్గిందో కూడా ఎనెక్సర్ 2 చూస్తే తెలుస్తుంది, share of States in the central tax under various finance commissions పెరిగిందా, తగ్గిందా? ఫస్ట్ నుండి 10 వరకు చూసినట్లయితే బేసిక్ ఎక్సైజ్ డ్యూటీస్ ఏవిధంగా పెరిగాయో, తగ్గాయో డీటేల్స్ యిచ్చారు. అయితే ఈరోజు ఆల్ టాక్సెస్ 29.5 శాతానికి కలిసాయి కాబట్టి 11వ ఫైనాన్స్ కమిషనుకు సెపరేట్‌గా లేదు. ఆవిధంగా అన్నీ ఇక్కడ కలిసాయి. అదే విధంగా తరువాతి పేజ్ 13, ఎనెక్సర్ థర్డ్ అండ్ ఫోర్త్ చూస్తే క్రైటీరియా ఆఫ్ టాక్సెస్ అండర్ ఫైనాన్స్ కమిషన్ అని యిచ్చారు. ఇది కొంచెం రెలెవెంట్‌గావుంది. At page 13, Annexure IV, if we see the statement showing the percentage of inter se devolution of taxes on total transfer made by the Tenth Finance Commission and Eleventh Finance Commission ఇప్పుడు ఇవి తీసుకోవడం వల్ల ఇందులో నాలుగు రకాలైన స్టేట్స్‌గా విభజించారు. మొదటిది హయ్యర్ ఇన్‌కం గ్రూపుకు చెందిన రాష్ట్రాలు. అందులో గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర, పంజాబ్, గోవాలు వున్నాయి. ఈరోజు difference of all these things ఇవన్నీ క్లియర్‌గా ఎంతెంత వస్తుందో యిచ్చారు. మధ్యలో మీరు చూసినట్లయితే, మిడిల్ ఇన్‌కం గ్రూపుకు చెందిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, వెస్ట్ బెంగాల్ వున్నాయి. అదేవిధంగా మూడవ రకమైన లోయర్ ఇన్‌కం గ్రూపుకు చెందిన రాష్ట్రాలు, బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లు వున్నాయి. ఇక ప్రత్యేక కేటగిరీకి చెందిన స్టేట్స్ కూడా కొన్ని వున్నాయి. అవి అరుణాచల ప్రదేశ్, అస్సాం, హిమాచల ప్రదేశ్, జమ్మూ అండ్ కాశ్మీర్, మిజోరం, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం, త్రిపురలు. ఈ విధంగా మొత్తం డిఫరెంట్ స్టేట్స్ వచ్చాయి. అయితే ఓవరాల్‌గా ఏవిధంగా పెరిగాయన్నది మీరు చూడవలసి వుంది. 10వ ఫైనాన్స్ కమిషన్‌లో ఏవైతే గ్రూప్స్ వున్నాయో అందులో హయ్యర్ ఇన్‌కం గ్రూపు వారికి 13.06 శాతం వుంటే వాళ్లకు 9.62 శాతానికి తగ్గింది. మొత్తం షేర్స్ మిడిల్ ఇన్‌కం గ్రూపు వారికి 28.63 శాతం వుంటే అది 27. 56 శాతానికి తగ్గింది. అయితే ఇక్కడ ఒకసారి గమనించినట్లయితే ఆంధ్రప్రదేశ్ -- మిడిల్ ఇన్‌కం గ్రూపుకు చెందిన రాష్ట్రాలలో నంబర్ వన్ పొజిషనులో వున్నట్లు తెలుస్తోంది. ఇంతకు మునుపు 10వ ఫైనాన్స్ కమిషనులో 7.98 శాతం వుంటే, మనకు టోటల్‌గా వచ్చింది.

సా.4.50

ఈ యొక్క మిడిల్ ఇన్‌కమ్ గ్రూపులో బాగా బెనిఫిట్ అయినది పశ్చిమ బెంగాల్, వారికి 6.61 శాతం నుంచి 8.10 శాతానికి . పెరిగింది. ఇక్కడ కూడా బాగా 6 శాతంపైన పెరిగే అవకాశం వుంది. స్పెషల్ క్యాటగిరీ స్టేట్సుకు సంబంధించి 15.17శాతం ఉంటే అది 13.48 శాతానికి తగ్గింది. ఏఏ రాష్ట్రాలలో రిఫారమ్స్ చేశారో వారికి బాగా తగ్గే అవకాశం వచ్చింది. మిడిల్ ఇన్‌కమ్ గ్రూపులో ఆంధ్రప్రదేశ్, కర్నాటక,కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఈ 5 రాష్ట్రాలు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ వారికి పెరిగే అవకాశం వచ్చింది. ఇవి అన్నీ కూడా నోషనల్ ఫిగర్సు బేసిస్‌లో తీసుకొన్నాము. పదవ ఆర్థిక సంఘంలో వచ్చిన శాతం పదకొండవ ఆర్థిక సంఘంలో వచ్చిన శాతం మధ్య ఎంత డిఫరెన్సు ఉన్నదో క్యాలిక్లేట్ చేశాము. ఆ విధంగా మొత్తం మీద హయ్యర్ ఇన్‌కమ్ స్టేట్సు చూస్తే గుజరాత్ మైనస్ 5031.12, హర్యానా మైనస్ 1153.92, మహారాష్ట్ర మైనస్ 6918.81, పంజాబు మైనస్ 1459.29,గోవా మైనస్ 372.47 కోట్ల రూపాయలలో ఉన్నాయి. మిడిల్ ఇన్‌కమ్ స్టేట్సు లూజింగ్ చూస్తే ఆంధ్ర ప్రదేశ్ 7.70 నుంచి 7.13 వస్తుంది కాబట్టి 368 కోట్లు మనకు తక్కువ వస్తుంది . కర్నాటక మైనస్ 496.40, కేరళ మైనస్ 2500.63,తమిళనాడు మైనస్ 4036.12, పశ్చిమ బెంగాల్ ప్లస్ 6473.98కోట్ల రూపాయలు-- వీరికి బాగా పెరుగుతుంది. లో ఇన్‌కమ్ స్టేట్సు మీరు ఒకసారి చూస్తే ప్లస్ 9416.44, మధ్యప్రదేశ్ ప్లస్ 4115.72, ఒరిస్సా ప్లస్ 2128.64,రాజస్థాన్ ప్లస్1711.54, ఉత్తర ప్రదేశ్ ప్లస్ 9124.10 కోట్ల రూపాయలు, స్పెషల్ కేటగిరి స్టేట్సు చూస్తే అరుణాచల ప్రదేశ్ మైనస్ 1078.12 కోట్లు, అస్సాం మైనస్ 2699.80, హిమాచల ప్రదేశ్ మైనస్ 1676.70, జమ్మూ అండ్ కాశ్మీర్ ప్లస్2377.91,

మణిపూర్ మైనస్ 884.04,మేఘాలయ మైనస్ 663.10,మిజోరామ్ మైనస్ 922.60, నాగాల్యాండ్ మైనస్ 909.79, సిక్కిమ్ ప్లస్ 292.82, త్రిపుర మైనస్ 1152.35 కోట్ల రూపాయలు. 10వ ఫైనాన్సు కమీషన్‌కు 11వ ఫైనాన్సు కమీషన్‌కు మధ్య తేడాగా ఈ ఫిగర్సు వస్తున్నాయి. మనం పేదరికానికి వ్యతిరేకం కాదు. మనం పేదరికాన్ని నిర్మూలించాలన్నా , పేదరికాన్ని పెంచిపోషిస్తే వాళ్లకి ఎక్కువ డబ్బులు వచ్చే పరిస్థితి వస్తే అది కూడా కరక్టు కాదు. రిఫారమ్స్ తీసుకొని పేదరికాన్ని నిర్మూలించడం కోసం మనం ముందుకు పోతున్నాము. చాలా అప్పులు తీసుకొచ్చాము, అప్పులు ఖర్చు పెట్టాము, పర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెంచాము. కొంతవరకు రిఫారమ్స్ చేస్తూ ఫిసకల్ డిసిప్లేన్ పెట్టుకొని ముందుకు పోయే పరిస్థితిలోకి వచ్చాము. ఈ రోజు ఆఫ్‌ది వే మనం ఉన్నాము. ఈ రోజు మీరు చూస్తే సౌత్ ఇండియాలో ఎప్పుడు కూడా మనం లోయస్టులో ఉన్నాము. ఎనక్జర్ 5లో వివరంగా చెప్పడం జరిగింది. సెంట్రల్ టాక్స్,డ్యూటీస్, రెవెన్యూ గ్యాప్, గ్రాంట్సు ఇన్ ఎయిడ్ ఆల్ దీజ్ థింగ్సు చెప్పడం జరిగింది. 10వ ఫైనాన్సు కమీషన్‌కి, 11వ ఫైనాన్సు కమీషన్‌కి కంపారిజన్ ఇవ్వడం జరిగింది. Annexure -V-A indicates 'Transfers to Andhra Pradesh under E F C for 2000-5.' ఏవిధంగా వస్తున్నాయి .రాబోయే5 సంవత్సరాలలో మొత్తం ఫిగర్సు ఇచ్చాము. ఈ 5 సంవత్సరాలలో 31011.93 కోట్ల రూపాయలు వస్తే ప్రతి సంవత్సరం ఏ విధంగా వస్తుంది బ్రేకప్ కూడా ఇవ్వడం జరిగింది. 11వ ఫైనాన్సు కమీషన్ ఫిగర్సు బడ్జెటులో పెట్టిన ఫిగర్సు కూడా ఒకసారి ఇచ్చాము. రెవెన్యూ గ్యాప్ గ్రాంట్సు అండర్ ఇ.ఎఫ్.సి. ఇది కూడా చాలా ముఖ్యం-- 35,359.07 కోట్ల రూపాయలు రెవెన్యూ గ్యాప్ క్రింద స్టేట్సుకు ఇస్తున్నారు. మనకు 10వ ఫైనాన్సు కమీషన్‌లో 686.45 కోట్ల రూపాయలు వచ్చింది. మనకు 11వ ఫైనాన్సు కమీషన్ లో ఒక్క పైసా కూడా రావడంలేదు. 35,359.07కోట్ల రూపాయలలో ఆంధ్రప్రదేశ్‌కు ఏమిరాలేదు, మిగిలిన స్టే ట్సు అన్నీ ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్ చూస్తే 1026.74 కోట్లు, పశ్చిమ బెంగాల్ 3246.09 కోట్ల రూపాయలు. ఇక్కడ కూడా మిడిల్ ఇన్‌కమ్‌లో మనకు సమానంగా ఉన్న దగ్గర ఎక్కువ వచ్చింది. రెవెన్యూ డిఫిసెట్‌లో కూడా వాళ్లు ముందున్నారు. ఆ విధంగా రెవెన్యూ డిఫిసెట్ గ్యాప్‌ని పెంచినా 3246 కోట్ల రూపాయలు వాళ్లకి వస్తున్నాయి.

ఇన్ని సంవత్సరాలు మీరందరూ కూడా క్రిటిసైజ్ చేసినా డిఫిసెట్ లేకుండా ఫైనాన్సు డిసిప్లేన్ తేవడం కోసం కొంతవరకు ప్రయత్నం చేశాము. మన ఇబ్బందులు మనకు ఉన్నాయి , అయినా కూడా కొంతవరకు ప్రయత్నం చేశాము. కాని ఆ ప్రయత్నంలో ఇంకా ముందుకు పోవలసిన చాలా సమయం వుంది. అంతలోనే మనకు దెబ్బతీసే పరిస్థితులు రావడం జరిగింది. పేజి 19లో చాలా స్పష్టంగా ఇవ్వడం జరిగింది.డెట్ జి.ఎస్.డి.పి లో 1998-99లో ఆంధ్రప్రదేశ్ 20.29, గుజరాత్ 18.13, కర్నాటక 17.48, కేరళ 27.13, మధ్యప్రదేశ్ 18.63, మహరాష్ట్ర 13.08,రాజస్థాన్28.85, తమిళనాడు16.41, ఉత్తర ప్రదేశ్27.97, పశ్చిమ బెంగాల్ 26.19 ప్రక్కన ఇంకో కాలంలో టాక్స్ జి .ఎస్.డి.పి. రేషియో యావరేజ్ ఆఫ్ 1994-95 టు 1996-97లో ఆంధ్రప్రదేశ్ 5.45 -- అన్ని రాష్ట్రాలవివరాలు ఇచ్చాము.ప్రభుత్వం వారు తీసుకొన్న బారోయింగ్స్ ఇక్కడ ఇన్‌క్లూడ్ చేశారు. పవర్ కార్పొరేషన్ -ట్రాన్సికో కాని లేకపోతే కార్పొరేషన్సు కాని అవి అన్నీ తీసుకోలేదు. మనకు పర్చేజింగ్ కెపాసిటీ వుందని బయట మార్కెట్ మొబలైజ్ చేయగల్గుతామని కొన్ని బారోయింగ్స్ ఔటుసైడు తీసుకొన్నాము. అవి క్యాలిక్లేట్ చేశారు. దీనివల్ల మనం కొంత నష్టపోయాము. అల్టిమేటుగా ఈ రోజు ఒకసారి చూస్తే ఫైనాన్సు కమీషన్ 29.5 శాతం మొత్తం టాక్స్ పెడితే డివాల్యుయేషన్ చేయడం జరిగింది. రెవెన్యూ డిఫిసెట్ ఉన్నవారికి 35,359 కోట్ల రూపాయలు ఇస్తే ఆర్టికల్ 275 (1) క్రింద మనకు ఏ మాత్రం రావడంలేదు. మనకు వచ్చిన దాంట్లో కూడా స్పెషల్ ప్రాబ్లమ్ గ్రాంట్సులో 972 కోట్ల రూపాయలు ఉంటే ఆంధ్రప్రదేశ్‌కి 285 కోట్ల రూపాయలు వచ్చింది. లోకల్ బాడీస్‌కు 2000-2005 వరకు 10వేల కోట్ల రూపాయలు వస్తుంది. కలామిటీస్ రిలీఫ్ ఎక్స్‌పెండిచర్ క్రింద 8257 కోట్ల రూపాయల్లో 820 కోట్ల రూపాయలు వస్తుంది.ఈ రోజు చూస్తే మొత్తం ట్రాన్సఫర్ రిసోర్‌సెస్ ఆల్ ఇండియా లెవెల్లో 2000-2005లో 4,34,905 కోట్ల రూపాయలు ఉంది. టాక్స్ డివాల్యుయేషన్ క్రింద 3,76,318 కోట్ల రూపాయలు ఇస్తున్నారు. అదర్ గ్రాంట్సు రిలీఫ్ ఎక్స్‌పెండిచర్ క్రింద 58,587 కోట్ల రూపాయలు ,అదే మాదిరిగా ఇంప్లికేషన్సు ఫర్ ఆంధ్రప్రదేశ్ మీరు చూస్తే పదవ ఫైనాన్సు కమీషన్‌లో 28,980 కోట్ల రూపాయలు మనకు వచ్చింది. ఆ రోజు మనకు 7.91 శాతం ఇవ్వడం జరిగింది. నోషనల్ లాస్ క్రింద పదవ ఫైనాన్సు కమీషన్ 2000-2001లో 113 కోట్ల

రూపాయలు ఓన్లీ టాక్స్ డివాల్యుయేషన్ చెబుతున్నాను. 2000-2005 లో 794 కోట్ల రూపాయలు, అదే మాదిరిగా ఫైనాన్సు కమీషన్ మొత్తం 31,011కోట్ల రూపాయలు పెడితే మనకు 7.13 శాతం వచ్చే అవకాశం ఉంది. పదవ ఫైనాన్సు కమీషన్‌లో 7.98 శాతం వుంటే 11వ ఫైనాన్సు కమీషన్‌లో 7.13 శాతం మనకు వస్తుంది. 2000-2001లో బడ్జెటు ఎస్టిమేటు పెట్టింది 736 కోట్ల రూపాయలు. నోషనల్ లాస్‌లో 10వ ఫైనాన్సు కమీషన్‌కు 11వ ఫైనాన్సు కమీషన్‌కు కంపేర్ చేసుకొంటే 951 కోట్ల రూపాయలు మనకు న ష్టం వస్తుంది.10వ ఫైనాన్సు కమీషన్ నార్మ్స్ ప్రకారం వస్తే 951 కోట్ల రూపాయలు రావలసివుంది. 11వ ఫైనాన్సు కమీషన్‌లో 3687 కోట్ల రూపాయలు నోషనల్ లాస్ మనకు వచ్చే అవకాశం వుంది.
సా. 5.00

11వ ఫైనాన్స్ కమిషన్‌ను 10వ ఫైనాన్స్ కమిషన్‌తో పోల్చిచూసుకుంటే మనం దీనివల్ల సుమారు రూ.3685 కోట్లు నష్టపోయే పరిస్థితి ఉంది. 37.5%గా పెట్టిన సీలింగ్ మనల్ని చెడుగా ఎఫెక్ట్ చేస్తుంది. రాష్ట్రాలన్నీ దీనిని 50%కు తీసుకుపొమ్మని ఎప్పటినుండో అడుగుతున్నాయి. ఒక ఫేజ్‌డ్ మేనర్‌లో తీసుకుపొమ్మంటున్నాము. గతంలో 40 శాతం నుండి 44 శాతం వరకు కూడాపోయాయి. అయితే ఈరోజు 37.5% అవుటర్ సీలింగ్‌గా పెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టిన దానికంటే ఫైనాన్స్ కమిషన్‌వారు తక్కువగా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వమే లిబరల్‌గా పోయింది తప్ప ఫైనాన్స్ కమిషన్ పోలేదు. పావర్టీ డిస్టెన్స్, టాక్స్ ఇఫర్ట్ మొదలైనవి తగ్గటంవల్ల కూడా మనం దెబ్బతిన్నాము. హై ఇన్‌కం, మిడిల్ ఇన్‌కం, లో ఇన్‌కం, స్పెషల్ కేటగిరి స్టేట్స్‌గా విభజించటం గురించి నేను చెప్పాను. వెస్ట్ బెంగాల్‌గాని, ఫోర్ లోయర్ ఇన్‌కం స్టేట్స్ ఆఫ్ బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌లకు మొత్తం షేర్‌లో చూస్తే రూ.2,26,325 కోట్లు వచ్చాయి. అంటే టోటల్ టాక్సెస్ డివాల్యుయేషన్‌లో 52.4% ఈ రాష్ట్రాలకు పోయే పరిస్థితి ఉంది. ఆవిధంగా ఓవరాల్‌గా చూస్తే హై ఇన్‌కం స్టేట్స్‌కు 9.62% నుండి 3.44 శాతం లాస్ వస్తుంది. మిడిల్ ఇన్‌కం స్టేట్స్‌కు 2.46 శాతం లాస్ వస్తుంది. మిడిల్ ఇన్‌కం గ్రూపులో అన్ని స్టేట్స్ డబ్బు ఒక్క వెస్ట్ బెంగాల్‌కు వెళ్లే పరిస్థితి వచ్చింది. లో ఇన్‌కం స్టేట్స్ విషయానికొస్తే 6.09% పెరిగింది, స్పెషల్ కేటగిరీ స్టేట్స్‌కు 1.69% తగ్గిందని మీకు తెలియచేస్తున్నాను. రెవెన్యూ గ్యాప్ కూడా కొన్ని రాష్ట్రాలకే వస్తుంది. ఈవిధంగా మనం ఆలోచిస్తే గడచిన 5 సంవత్సరాల్లో ఎన్నో రిఫామ్స్ కష్టపడి కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవటం ద్వారా తెచ్చాము. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుని ఎక్స్‌టర్నల్ ఎయిడ్‌గాని, బారోయింగ్స్‌గని తెచ్చుకున్నాము. ఆ డబ్బంతా ఇన్‌వెస్ట్ చేసి మనం ముందుకుపోతున్నాము. దేశంలోని బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో సమానంగా ఈరోజు ముందుకుపోయే పరిస్థితికి వచ్చాము. ఈ సందర్భంగా మీ అందరినీ కోరుతున్నాను. ఇక్కడ మనం రాజకీయాలు చేయటంలేదు, ఆర్థిక సమస్యలపైన మాట్లాడాము. ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఆర్థికపరమైన ఇబ్బందులు తొలగించుకోవటానికి మన రాష్ట్రానికి నిధులు వచ్చేవిధంగా ప్రయత్నంచేయాలి. అంతేకాకుండా ఏ రాష్ట్రాలైతే పెర్ఫార్మెన్స్‌లో, రిఫామ్స్‌లో ముందుకుపోతున్నాయో వారికి చేయూత ఇస్తే తప్ప, వారికి కూడా ప్రిఫరెన్స్ ఇస్తే తప్ప మనం అనుకున్న ప్రగతిని సాధించలేము. ఈరోజు ప్రపంచం అంతా కాంపిటేటివ్ స్పిరిట్‌తో ఉంది. ప్రగతివైపు పయనిస్తున్న రాష్ట్రాలను డిస్కరేజ్ చేయకుండా ఎంకరేజ్ చేస్తూ వాటిని ముందుకుపోవటానికి సహకరించకపోతే అవి అనుకున్న ప్రగతిని సాధించలేవు. ఈ విషయాలన్నీ డిస్కస్‌చేయడం కోసమనే అసెంబ్లీ సమావేశం అయిపోయిన మొదటి రోజునే బి.ఎ.సి.లో చెప్పాము. ఆరోజున అందరూ ఒప్పుకున్నారు, అన్ని రాజకీయపార్టీలవారు ఒప్పుకున్నారు. 16వ తేదీన ఈ ఇష్యూని పెట్టమని కోరటం జరిగింది. ఆరోజున మీటింగ్ పెడితే కాంగ్రెస్, కమ్యూనిస్ట్‌లు త ప్పితే మిగిలినవారందరూ వచ్చారు, అందరితో మాట్లాడాము. ఎల్లుండి 20వ తారీఖునఢిల్లీలో మీటింగ్ పెట్టాము. నష్టపోయిన రాష్ట్రాల తరపున ఫైనాన్స్ కమిషన్‌ను, ప్రధామంత్రిని, ఫైనాన్స్ మినిష్టర్‌ను కలుస్తాము. అందరం కలిసి ఏవిధంగా సహాయంచేయగలరో ఆవిధంగా సహాయం చేయమని కోరతాము. ఆవిధంగా మనం ప్రయత్నంచేస్తున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం ఈరోజు సభలో లేకుండాపోవటం బాధాకరం.

కేంద్రం నుండి రావాల్సిన వనరులు వస్తే తప్ప రాబోయే సంవత్సరాలలో ప్రగతిని సాధించలేము. రేపు సభ ముందు డిమాండ్స్‌లో పెట్టబోతున్నాను, అందరూ ఆలోచించండి. 37.5% సీలింగ్ సరైనది కాదు. దీనిని 40%కుగాని

అవసరమైతే ఇంకా ఎక్కువగాగాని తీసుకుపోవాలి. ఆవిధంగా ఇంతకుముందు కూడా ఇచ్చారు. మరొక ముఖ్య విషయం ఏమంటే 11వ ఫైనాన్స్ కమిషన్‌వారు 1971 జనాభా లెక్కల ప్రాతిపదికగా కాకుండా వేరే లెక్కలు ప్రాతిపదికగా తీసుకున్నారు. అన్నింటికీ 1971 ఫిగర్స్‌నే ప్రాతిపదికగా తీసుకుంటారు. అదేవిధంగా వీరు కూడా ఈ ఫిగర్స్‌నే ప్రాతిపదికగా తీసుకోవాలి. దీనిపైన నేషనల్ డిబేట్ జరగాలి. ఎన్.డి.సి., ఇంటర్ స్టేట్ కౌన్సిల్ మీటింగ్ పెట్టమని ప్రధానమంత్రిని కోరుతున్నాము. రాష్ట్రంలో ప్రత్యేకమైన పరిస్థితులవల్ల పేదరికం నెలకొని ఉన్న విషయాన్ని మనం విస్మరించలేము. పేదరికాన్ని పెంచి పోషించే పరిస్థితిలో కాకుండా పేదరిక నిర్మూలన జరగాలి. దీనిపై కూడా నేషనల్ లెవెల్లో చర్చ జరిగి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయం ఒక కటాఫ్ డేట్ పెట్టుకుని సక్రమంగా అందేట్లు చేసినట్లయితే బాగుంటుందినే అభిప్రాయం ఉంది. దీనికై ప్రయత్నంచేయాలి. ఫైనాన్స్ కమిషన్‌వారు రిపోర్ట్ ఒకటి ఇచ్చారు, ఇంకా ఇంట్రీమ్ రిపోర్ట్ ఇస్తామని చెబుతున్నారు. ప్రోగ్రెసివ్ స్టేట్స్, నష్టపోయిన స్టేట్స్ కొరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ లేక మరొక ఫండ్ ఏదైనా క్రియేట్‌చేసి, ఒక ఫార్ములా ఇవాల్వ్‌చేసినట్లయితే ఈ రాష్ట్రాలు కూడా ఆర్థికంగా ముందుకుపోవటానికి సహకరించినట్లవుతుందిని కేంద్రానికి తెలియచేస్తున్నాము. బారోయింగ్స్‌పైన కూడా ఈరోజు కండిషన్స్ పెట్టారు. ఆర్థిక వనరుల మీద సీలింగ్‌పెట్టి, బారోయింగ్స్ కూడా పూర్తిగా రానివ్వకుండా చేస్తే అభివృద్ధి ఏవిధంగా సాధ్యమో ఒక్కసారి మెంబర్స్ ఆలోచించాలి. రిలీఫ్ స్కీమ్స్ చేపడుతున్న స్టేట్స్‌కు ఇన్‌సెంటివ్స్ ఇచ్చి అవి ఇంకా ఇఫెక్టివ్‌గా పనిచేయటానికి సహకరించాల్సిందిగా కేంద్రాన్ని కోరుతున్నాము. రిఫామింగ్ స్టేట్స్‌కు, పెర్ఫామింగ్ స్టేట్స్‌కు డెట్ రీషెడ్యూల్‌మెంట్ కన్‌సిడర్ చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాము. రిఫామ్స్ మీద మనం ముందుకుపోతుంటే ఈరోజు ఇంత పెద్ద నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. రూ.3,685 కోట్ల గురించి కేంద్రం, ఫైనాన్స్ కమిషన్ పునరాలోచించకపోతే మనం దెబ్బతింటాము. మనం పవర్ మీద ఎక్కువ డబ్బులు పెడుతున్నాము. ఈ విషయాన్ని బడ్జెట్‌లో మీరు గమనించే ఉంటారు. రూ.2,364 కోట్లు సబ్సిడి ఇస్తున్నాము. రూ.3350 కోట్లు ఒక్క పవర్ సెక్టార్‌లోనే పెట్టాము. ఈరోజు మన బడ్జెట్ రూ.3,500 కోట్లు డెఫిసిట్‌లో ఉంది. రూ.736 కోట్లు బడ్జెట్‌లో షార్ట్‌ఫాల్ వచ్చింది, ఇది ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈవిధంగా మనకు ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. ఆర్థికంగా డబ్బులేకపోతే ఏ పనీ చయలేము. గత సంవత్సరం బారోయింగ్స్ పెంచటంవల్ల వడ్డీ పెరుగుతోంది. పర్‌క్యాపిటా ఇన్‌కం పెరగటం, ఎకనమిక్ డిసిప్లిన్ పెరగటంవల్ల నష్టపోయే పరిస్థితులు వస్తున్నాయి. ఇవన్నీ ఫైనాన్స్ కమిషన్ కన్‌సిడర్ చేయాలి. ఈ విషయాలన్నీ చర్చించుకోవటం కోసం అందరం ఈరోజు సమావేశమయ్యాము. ప్రతిఒక్కరూ మీ అమూల్యమైన సలహాలను, సూచనలను ఇవ్వాలని కోరుతూ మీ వద్ద సె లవుతీసుకుంటున్నాను.

సా .5.10

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, కొన్నికొన్ని సార్లు మంచి జరగాలని, ఇండిపెండెంటుగా వుండి డెసిషన్ తీసుకోవాలని, అందరి ఆర్గుమెంట్సు వినాలనే సదభిప్రాయంతో కమిటీలు వేస్తుంటాం, అథారిటీస్ వేస్తుంటాం, కొన్నిసార్లు ఆ అథారిటీసే మనకు ఇబ్బందికరమైన నిర్ణయం తీసుకుని అందరినీ ఇబ్బంది పెడుతుంటాయి. ఈరోజు 11వ ఫైనాన్స్ కమిషన్ కేంద్రానికి వచ్చే రెవెన్యూస్ ఏవైతే ఉన్నాయో, వాటిని రాష్ట్రాలకు ఏ రకంగా పంచాలి, ఎవరికి ఏవిధంగా రూపాయిని డిస్ట్రిబ్యూట్ చేయాలనే విషయం వచ్చినపుడు, చాలా సందర్భాలలో ప్రజలతో సంబంధం లేనివారు, వాస్తవాలు తెలియని వారు, ప్రెజుడీస్ పెట్టుకున్న వారు, ఇతరత్రా వాళ్లందరూ ఏరకంగా ఇన్‌ఫ్లుయెన్స్ చేస్తారో తెలియదు కాని, వారు తీసుకున్నటువంటి నిర్ణయాలు, లాజికల్‌గా, ఒక రేషనల్ థింకింగ్‌లో వున్నట్లు కనిపించవు.

మనం అనేకసార్లు సబ్సిడీలు ఇస్తాం, మీరు ఈ విత్తనాలు వేయండి, ఈరకంగా ప్రొడక్షన్ పెంచండని చెబుతుంటాం, గ్రామాలలో ఈ ఎలక్ట్రిసిటీ కాదు, సోలార్ ఎనర్జీని వాడుకోండి, మేము మీకు సబ్సిడీలు ఇస్తామని చెబుతుంటాం . అదే రకంగా పాపులేషన్ తగ్గించండి, హెల్త్ కండిషన్స్ పెంచండి, పర్ కేపిటా ఇన్‌కమ్ పెంచండి అని ఒకవైపు చెబుతూ, సబ్సిడీలు ఇస్తూ ఎంకరేజ్ చేసే వాళ్లు, తీరా డిస్ట్రిబ్యూషన్‌కు వచ్చేసరికి నీవు బాగున్నావు, నీవు మంచిగా వున్నావు, నీవు చదువుకున్నావు కాబట్టి నీకు

తక్కువగా ఇస్తామనే పద్ధతి మంచిది కాదు.  ఊర్లలో ప్రాపర్టీస్ డిస్ట్రిబ్యూట్ చేస్తుంటారు, అక్కడ కూడా నీవు బాగున్నావు, నీకు ఉద్యోగం వుంది, వాడు చదువుకోలేదు కాబట్టి వాడికి ఎక్కువ ఆస్తిని ఇవ్వాలని అంటారు, అదే పద్ధతిలో ఈ 11 వ ఫైనాన్స్ కమిషన్ కూడా మన మంచిని చూసి, మన రాష్ట్రం ముందుకు పోతుంటే, మనం చేసినటువంటి పనులన్నీ చూసి అడ్డంపడి మనకు రావలసిన దానిని రాకుండా ఏదైతే నిర్ణయం తీసుకున్నారో అది సక్రమంగా లేదని, అది మన రాష్ట్రానికి నష్టం కలిగించే నిర్ణయమని నేను చెప్పదలుచుకున్నాను.

ఈ ఫైనాన్స్ కమిషన్ కూడా మనం గత అయిదారు రోజుల నుంచి డిస్కస్ చేస్తున్నటువంటి ఎలక్ట్రిసిటీ  రెగ్యులేటరీ కమిషన్ లాగే  వుంది. రేట్లను ఫిక్స్ చేయమని  వాళ్లకు  చెప్పే హక్కు ప్రభుత్వానికి  లేదు, ఒకవేళ చెప్పినా కచ్చితంగా వినాలనేది లేదు.  నాకు తెలిసినంత వరకు 11 వ ఫైనాన్స్ కమిషన్ కూడా  రెగ్యులేటరీ కమిషన్ లాగే వనిపిస్తోంది.  మనం పాపులేషన్ విషయంలో గాని, రీఫార్మ్స్ విషయంలో, పావర్టీ ఇరాడికేషన్ విషయంలో చర్యలు తీసుకుంటున్నాం . కాని ఇక్కడ ముఖ్యమైన విషయమేమంటే, అక్కడ  ఎక్కువ పావర్టీ వుంది కాబట్టి వారికి ఆ బేసిస్ మీద  వారికి ఎక్కువ  పైసలిస్తామని వేరే రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని అంటున్నారు, ఇది వినడానికి బాగానే వుంటుంది, అయితే ఒక స్పెషల్ ప్రోగ్రాం కింద  స్పెషల్ ఫండ్ను ఇస్తూ, ఈ పావర్టీ ఇరాడికేషన్ తీసుకుని నిధులు ఇస్తే బాగుంటుంది, అంతేగాని జనరల్ పూల్ నుంచి పూర్ పీపుల్ పేరు మీద ఇస్తున్నాం, వాటిని మీరు దేనికైనా ఖర్చు చేసుకోండని చెప్పే విధానం సరైంది కాదని నేను భావిస్తున్నాను.

ఇంతకుముందు  ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, అప్పుల గురించి చెప్పారు . గవర్నమెంటు నుంచి, వరల్డ్ బ్యాంకు నుంచి, లేదా స్మాల్ సేవింగ్స్ ద్వారా అప్పులు తీసుకొస్తే, వాటిని డెట్ కింద తీసుకుని, లెక్కలు వేసి, వీళ్లకు అప్పులున్నాయి, రాష్ట్రాన్ని ప్రోగ్రెసివ్గా ముందుకు తీసుకరావడానికి వీళ్లు అప్పులు చేశారు, వీళ్లను ఆదుకోవాలని దానికి వెయిటేజ్ ఇచ్చి ఆ బేసిస్ మీద  ఆయా రాష్ట్రాలకు డబ్బులు ఇస్తున్నారు.  ఈరోజు గ్రామాలకు వెళ్లి చూస్తే, పంటలు నష్టపోయినపుడు ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వండంటే, కేవలం బ్యాంకుల్లో నుంచి అప్పులు తీసుకున్నవారికే ఇన్సూరెన్స్ డబ్బులు ఇస్తున్నారు, బయట నుంచి అప్పుతెచ్చిన వారికి, సొంతంగా ఖర్చు చేసిన వారికి ఇవ్వడం లేదు.  అదే పద్ధతి అక్కడ ఫైనాన్స్ కమిషన్ వాళ్లు పాటిస్తున్నారు.   ఈ పద్ధతి సరిగా లేదు.    మన ఇన్ఫ్లుయెన్స్తో  గవర్నమెంట్ ఏజెన్సీస్ నుంచి అప్పు తెచ్చుకున్నాం, కలకత్తాలో వున్నటువంటి ప్రైవేట్ ఇన్సూరెన్స్ ఏజన్సీ పీర్లెస్ నుంచి అప్పు తెచ్చుకున్నాం, అదేవిధంగా మిగతా ప్లేసెస్ నుంచి కూడా తెచ్చుకున్నాం, అయితే వాటిని ఈరోజు 11వ ఫైనాన్స్ కౌంట్ లోకి తీసుకోకపోవడం వల్ల, పరిగణలోకి తీసుకోక పోవడం వల్ల మన రాష్ట్రానికి నష్ట ం వస్తోందని చెప్పక తప్పదు.  కాబట్టి మన రాష్ట్రానికి ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం రాకుండా చూసుకోవాలి .  ఈ సంవత్సరం రూ.800 కోట్లు కావచ్చు, అది టోటల్గా రూ.4వేలు కోట్లు కావచ్చు, మనకు నష్టం కలుగకుండా, మనకు రావలసిన డబ్బులు తెచ్చుకోవడానికి కృషి చేయాలని చెప్పి, ఈ రెజల్యూషన్ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాని మనవి చేస్తూ,  మరొక విషయాన్ని చెప్పదలుచుకున్నాను.

ఇంతకుముందు పదవ ఫైనాన్స్ కమిషన్లో కూడా లక్డావాలా రిపోర్టును ఆధారంగా చేసుకుని మనం నష్టం చేయడం జరిగింది.  మన రాష్ట్రంలో ఉన్న పేదవారికి తినడానికి సక్రమైన, సరైన న్యూట్రిషియస్ ఫుడ్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో  మిగతా వాళ్ల పొట్టను కొట్టి, మిగతా వాళ్ల దగ్గర టాక్స్లు వసూలు చేసి, పేదవాళ్లకు యిచ్చి, వాళ్ల హెల్త్ను పెంచాలని మనం  ఆలోచిస్తే , మీకు న్యూట్రిషియస్ ఫుడ్ వుంది కాబట్టి బియ్యం తక్కువ ఇస్తామని చెప్పి అలాగే చేశారు .  అభివృద్ధి పథంలో పయనించే వారి విషయంలో ఈవిధంగా  కాలిక్యులేషన్స్ వేసి అన్యాయం చేయడానికి ప్రయత్నం చేయరాదు.  వెనుకబడిన వాళ్లకు పర్టిక్యులర్ ఏరియాలో, న్యూట్రిషియస్ ఫుడ్ కావచ్చు, ఎడ్యుకేషన్ విషయం కావచ్చు, వీటికి వెయిటేజ్ ఇచ్చి ప్రత్యేకంగా ఫండ్స్ ఇవ్వవచ్చు, అలాగాకుండా జనరల్గా ఇస్తూ పావర్టీ ఇరాడికేషన్కు ఈ డబ్బులు ఖర్చు చేయండి, లేకపోతే వేరే దానికైనా ఖర్చు చేసుకోండని చెబితే పర్పస్ నెరవేరదు.  ప్రోగ్రెసివ్ స్టేట్స్ రీఫార్మ్స్ తీసుకొచ్చి అమలుపరుస్తున్నాయి, వాటిని ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఇది రాజకీయాలు కాదని చెప్పారు, అది వాస్తవం, రాజకీయాలతో దీనికి సంబంధం లేదు . అదేవిధంగా ఈరోజు మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మనం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లవలసిన అవసరం లేదు. మన ముఖ్యమంత్రిగారికి అక్కడ ఇన్‌ఫ్లుయెన్స్ వుంది, కేంద్రంలో ప్రధాన మంత్రిని, ఫైనాన్స్ మినిష్టర్‌ను, ప్లానింగ్ కమిషన్‌ను కన్‌విన్స్ చేస్తే మనకు న్యాయం జరగవచ్చు, కాబట్టి మిగతా ముఖ్యమంత్రులతో మీటింగు పెట్టనవసరం లేదని నేను భావిస్తున్నాను. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి ఒక చిన్న రిక్వెస్ట్ చేస్తున్నాను . మన ముఖ్యమంత్రిగారు అవతలివైపు క్యాంపులో ఏమి జరుగుతోందో తె లుసుకోగల సమర్థులు, కేంద్రంలో ఏమి జరుగుతోందో తెలుసుకోగల సమర్థులు, ఆయన ఎప్పుడూ కూడా కౌంటర్ ఇంటెలిజెన్స్‌ను అన్ని ప్లేసెస్‌లో పెడుతుంటారు. కాని 11వ ఫైనాన్స్ కమిషన్ ఈవిధంగా మనకు నష్టం వచ్చేలా నిర్ణయం తీసుకుంటున్నపుడు ముఖ్యమంత్రిగారు ఎందుకు కౌంటర్ ఇంటెలిజెన్స్ పెట్టలేదో నాకు అర్థం కావడం లేదు. ఏది ఏమైనప్పటికీ, ముఖ్యమంత్రిగారు రాష్ట్ర సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, ఎర్లీగా మమ్మల్నందరినీ పిలిచి ఎక్స్‌ప్లెయిన్ చేసి, ఈరోజు అసెంబ్లీ ద్వారా ఈవిషయానికి సంబంధించి యునానిమస్‌గా ఒక రెజల్యూషన్ పాస్ చేయడానికి ప్రయత్నం చేశారు.

సా. 5.20

ప్రతిపక్షసభ్యులం కూడా దాన్ని యునానిమస్‌గా పాస్ చేద్దాం . ఏ యిబ్బందీ లేకుండా పాస్ చేద్దామని బిఏసిలో అనుకోవడం జరిగింది. దానికి ముందుగా సంబంధిత పేపర్స్ యివ్వండి. మేము స్టడీ చేయడానికి వీలుంటుంది. మేము 11 వ ఫైనాన్స్ కమిషన్ విషయంలో ప్రభుత్వానికి సపోర్టు చేస్తాము, వ్యతిరేకం కాదు అని చెప్పిన కాంగ్రెస్ వారు దురదృష్టవశాత్తు ఈరోజు హౌస్‌లో లేరు. కానీ వారి టోటల్ సపోర్ట్ వుంటుంది కనుక ఈ రిజ్యూల్యూషన్‌ను పాస్ చేసుకొని కేంద్రానికి పోదాము. మన ముఖ్యమంత్రిగారు తప్పకుండా ఈ నష్టాన్ని భర్తీ చేసుకొని వస్తారనే నమ్మకం, ప్లానింగ్ కమిషన్ వారిని, ఆర్థికమంత్రిని కన్విన్స్ చేస్తారనే నమ్మకం నాకుంది. అందుకని వారికి ముందుగానే బెస్ట్ విషెస్ తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

వారు లీడర్ కాబట్టి వారికి చెప్పాము. ఆల్ పార్టీ డెలిగేషన్‌కు వారు పిలుస్తే వస్తామని మా సమ్మతి తెలిపాము. ఆల్ పార్టీ మీటింగ్‌లో చెప్పాము. సభ ద్వారా వారికి నా అభిప్రాయం తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr. Chairman, Sir, the determine extent of resource transfer and inter-state distribution, the Constitution enjoins the appointment of a Commission every five years and even at shorter intervals. A state gets its revenues in the form of various taxes and duties and the Central Government also gives its share to the state out of its taxes and duties. It is a fact that the Eleventh Finance Commission has done some injustice to our state. It has recommended devolution of 28% of revenue from Central taxes to States annually for five years commencing from April this year and an additional 1.5% of net proceeds of central taxes to those states who do not levy sales tax on sugar, tobacco and textiles which is going to be benefited to the states. The bone of contention is that the Eleventh Finance Commission has recommended that the overall transfer of resources from the Center to the states of both taxes and grants should have an upper limit of 37.5% of the gross receipts of the Center. It is also a fact that 61.1% of central taxes and duties is being given to the poorer states like Orissa whereas our share is only 7.7.%

Mr. Chairman, Sir, let me start with what we have discussed with the Hon'ble Chief Minister when he had called for a meeting with all the Floor Leaders, to which I too had attended on behalf of my party. Though I am not called as a Floor Leader, I am called as the Leader of MIM party. I thank Sri Y. Ramakrishnudu for having remembered me at least when the state is in a crisis.

Regarding 17 state Chief Ministers' conference to be convened at New Delhi by our Hon'ble Chief Minister, my apprehension, Mr. Chairman, is that what benefit are we going to get by convening this meeting? After going through all the documents, in my opinion, and it is our party's opinion also,

that it is better if only the southern states Chief Ministers from north India, Punjab, Haryana, Maharastra and Gujarat, are called for the meeting to discuss about the anomalies in the report of the Eleventh Finance Commission for the year 2000-2001, otherwise, the whole issue will get diluted. For northern states, two different special packages have already been announced by the Hon'ble Prime Minister and Hon'ble Home Minister, respectively, in various forms. The state of Jammu and Kashmir is a different one. Therefore, let the Hon'ble Chief Minister think over this matter and call only the 8 state Chief Ministers to the meeting at Delhi, so that these states can really focus their attention on the main issue and they can rightfully put-forward their demand, in unison, before the Government of India. Calling of 17 state Chief Ministers to the meeting will not help our state and the whole issue will get diluted.

Mr. Chairman, Sir, the Hon'ble Finance Minister, in his budget speech, has also mentioned that the revenue allocations will be done on the basis of receipt of funds from the Government of India, as its rightful share. That argument cannot be sustained. Even in the note of Eleventh Finance Commission circulated to us that particular sentence has been mentioned. I don't know as to why the Government is repeatedly telling that thing. If tomorrow Maharastra contributes 30% to central taxes, and if our share is based on our contribution to the Center, what will we get from the Center? Kindly
refrain from making such statements. If the Union Government accepts and gives it, what will be the fate of the state of Andhra Pradesh. In this note, it is particularly mentioned. The Hon'ble Chief Minister has just now read the brief analysis of the areas of concern __ Low Overall Ceiling of transfer of central shares and grants. Sir, I totally agree with what the Chief Minister has reiterated in the Inter-state conference and in the National Development Council meetings held at New Delhi, some time back, that it should be increased to 50%. We are also for it and 50% of central taxes and duties which include both plan and non-plan. Also, Sir, a rider should be added that special inflow should be given to both higher and lower income states. You are the 'King Maker' now and before 1996 and that the central politics belonged to the Andhra Pradesh Chief Minister. But, I am afraid that when historians write history, I don't want them to write that the Chief Minister is the 'King Maker'. The Chief Minister can't say that the King is always right. What I mean to say is that there should not be any overall ceiling on central transfers to the states. In this connection, we totally agree with the view of the Chief Minister.

Regarding Inconsistent inter-se allocation criteria for distributing the share of the States among different States, there is a clear disparity in the flow of resources, which we are totally agreeing with the contention of the Hon'ble Chief Minister. Yes, it is a more concern area. Eleventh Finance Commission has unnecessarily penalised for controlling population and for various other reasons. But, it is also a fact that the Government should keep in mind what is our position when it comes to the per capita income. The GSDP is not the real indicator of the development of the state. The per capita income is only the real indicator of the development of the state. We have to know our position first of all. Though, I am not an economist, but, my knowledge says it. Now, the third area of concern is that the Eleventh Finance Commission has loaded in favour of fiscally imprudent states in allocation of revenues, deficits and grants. I was hearing the speech of the Hon'ble Chief Minister that just now he has gone through various annexures of this note. He has gone through right from Annexure I to V and he has very conveniently ignored the Annexure VI. I request the Government to please take all my suggestions in a positive manner.

సా.5.30

If we look at Page 17, at Annexure-6, the Eleventh Finance Commission's assessment under Revenue Receipts is Rs.12451.96 crores and the Vote on Account Budget is Rs.12117.36 crores. The assessment of EFC under Non-Plan Expenditure is Rs13144.41 crores and the Vote on Account Budget is Rs.16923.65 crores. Is the Government trying to say that Eleventh Finance Commission has made lower projections of State expenditure and higher projections of State Revenues? Sir, kindly be careful with the bureaucracy. Whatever the bureaucracy writes is not a word of God. There is a bundle of confusion in this document. I request the Government to kindly re-examine the whole thing. If that is the case, then is it not rational on the part of the EFC to give us the said allocation. This Government

talks so much of fiscal prudence. Then what is this? Regarding fiscal revenue deficit estimated by EFC, it is lower than what is actually projected. We can go through the Budgetary document.

SRI N.CHANDRABABU NAIDU: That is what has exactly happened to our State. We are giving a subsidy of Rs.2364 Crores. But the problem is that they are calculating that we are getting a profit of Rs.1000 crores. This is the biggest problem. We have produced all our figures. But EFC has taken it in a wrong way. There also they have penalised us. I can explain all the details to you. Last time also, I have told you.

SRI ASADUDDIN OWAISI: The Hon'ble Chief Minister has now clarified. Madam Speaker, through you, I would like to bring to the notice of the Government that under the Budgetary document, Rs.1600 crores is shown as subsidy given to A.P.TRANSCO and the same is shown under Plan expenditure. I am amazed. Madam Speaker, our Annual Plan is Rs.8,000 crores and odd. If we take out Rs.1600 crores, then what remains is Rs.6,000 crores.

SRI N.CHANDRABABU NAIDU: This is what I am telling right from the very beginning. Rs.738 crores has been kept under non-plan expenditure for debt servicing and also towards payments of interest, we have kept Rs.1606 crores. But you the Opposition Parties were not at all listening to what we are saying. అపోజిషన్ వారు యాజిటేషన్ చేస్తున్నారు. రోల్ బ్యాక్ లేదా స్టే అంటున్నారు. నేను చెప్పేది రు. 2,364 కోట్లు సబ్సిడీ ఇస్తునే, రు.3334 కోట్లు పవర్‌కి ఇస్తున్నాము. ఫిగర్స్ చూడండి. ఇంతకు ముందు ఇంత ఎక్కువ బడ్జెట్‌లో ఎప్పుడూ పెట్టలేదు. ఇంత పెట్టినా కూడా మళ్లీ పవర్‌కి లేని పరిస్థితి ఉంది. అప్పు తెచ్చుకుంటున్నాము. రు. 8500 కోట్లు బారో చేసి, మనం ప్లాన్‌ని సప్లిమెంట్ చేసుకున్నాము. అదే పెద్ద ప్రాబ్లమ్. ప్రతి సంవత్సరం రు. 8500 కోట్లు బారో చేస్తున్నాము. రేట్లు విత్‌డ్రా చేయండి . అ డబ్బు కూడా బారో చెయ్యండి అంటే ఇచ్చే వారు డబ్బు ఇవ్వరు కదా? అల్టిమేట్‌గా అన్నీ సిక్ అవుతాయి. మనం కూడా ఇంట్లో పడుకోవచ్చు. నేను ఇదే రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి అర్థం చేసుకోవాలి. రు. 2364 కోట్లు పెట్టాము. ఇంక పెట్టలేము. డెవలప్‌మెంట్ కోసం పెట్టలేకపోతున్నాము. మేజర్‌గా పవర్ సెక్టార్‌కి ప్లాన్‌లో పెట్టి, ఎస్టాబ్లిష్‌మెంట్‌కు పెట్టి, ఇంట్రెస్ట్‌కి పెడితే, స్టేట్ ప్లాన్‌లో ప్రాక్టికల్‌గా స్ట్రగుల్ అవుతున్నాము. నిల్‌గా ఉంది . అల్టిమేట్‌గా సెంట్రల్ ప్లాన్‌కి పోతున్నాము. వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ చేస్తున్నాము. మిగతా డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ చెయ్యలేని పరిస్థితి ఉంది. నిస్సహాయంగా ఉన్నాము. డ్రింకింగ్ వాటర్‌కి అడిగినా, దేనికి అడిగినా నిధులు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఎక్కడ నుంచి డబ్బు ఇవ్వాలి? ఒవైసీగారే ఎన్నో సార్లు అన్నారు. ట్యాక్స్‌లు వేసినా ఫరవాలేదు. పనులు చెయ్యాలి అని నాతో అన్నారు. హైదరాబాదులో ప్రధానమైన సమస్యలు డ్రింకింగ్ వాటర్ వంటి సమస్యలున్నాయి, ప్రజలు కూడా డబ్బు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు, అవసరమైన డబ్బు బారో చేయండి అని అన్నారు,అలా అని రెండున్నర నెలలు అయింది . వారు కూడా మారిపోయారు. యాజిటేట్ చేస్తున్నారు. సస్పెండ్ చెయ్యండి, రోల్‌బ్యాక్ చెయ్యండి అంటున్నారు. కనీసం వీరయినా అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ వారు కావాలని రాజకీయం చేస్తున్నారు. మజ్లిస్ వారు రాజకీయం చేసినా వచ్చేదేం లేదు. వారికి తెలుసు. కావాలని రోల్ బ్యాక్ అనీ, సస్పెండ్ చెయ్యమనీ అంటున్నారు. వారయినా మా బాధలు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. పవర్ ఇవ్వకపోతే మళ్లీ సమ్మర్‌లో ఆందోళన చేస్తారు. శ్రీశైలంలో కానీ, నాగార్జునసాగర్‌లో కానీ వాటర్ లేదు. హైడల్ జనరేషన్ పడిపోతున్నది. బడ్జెట్‌లో ఎంత ఇచ్చినా, ఇంకా ఎక్కువ పెట్టి పవర్ కొనాలనేదే వర్రీ . ఆ పరిస్థితిలో ఇంత డబ్బు పోతుంటే కనీసం వారినయినా ఆలోచించమని, అర్థం చేసుకోమని కోరుతున్నాను. న్యాయం చెప్పమనండి అపోజిషన్ పార్టీల వారి బాధ్యత లేదా? బాధ్యత గల అపోజిషన్‌గా ఉండాలా, వద్దా? 'మీ పని మీరు చెయ్యండి, ఇక్కడ మాత్రం రోల్‌బ్యాక్ ' అంటే న్యాయమా? మనస్ఫూర్తిగా ఆలోచించాలని కోరుతున్నాను. అపోజిషన్ సేక్ కోసం, కాంగ్రెస్‌ను సపోర్ట్ చేస్తే ప్రజలు అంగీకరించరు. ఒవైసీగారు ఇప్పుడయినా అర్థం చేసుకోవాలి. వారు లండన్ వెళ్లి వచ్చారు. ప్రోగ్రెసివ్‌గా ఉన్నారు. మామూలు వ్యక్తులు అర్థం చేసుకోలేరు. వారి వంటి వారు అర్థం చేసుకోవాలి . సహకరించాలి. చాలా సంతోషం . ఒవైసీగారు బాగా స్టడీ చేశారు. ఇంత డీప్‌గా స్టడీ చేసే వారు తక్కువ. ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి. ప్రాక్టికల్‌గా మనం ముందుకు పోతున్నాము. దీనిని వారు సపోర్ట్ చెయ్యాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: I thank the Chief Minister for complimenting me. If he hold me in such a high esteem, if he holds my opinion in such a high esteem, through you, I request the Government to suspend the hike in the power tariff. I am not requesting for roll back. I am only requesting for implementation the suspension in implementation of the hike in the power tariff.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః రేపు మే నెలలో పవర్ ఇవ్వకపోతే ఫరవాలేదు, సమస్య ఉన్నా ఫరవాలేదు అని అపోజిషన్ వారు అంటే సరే. రెగ్యులేటరీ కమిషన్‌ను సస్పెండ్ చెయ్యాలని అన్నారు. పవర్ ట్యారిఫ్ మనం చేసింది కాదు. రెగ్యులేటరీ కమిషన్ వచ్చిన తరువాత సస్పెండ్ చెయ్యలేము కానీ ఆ డబ్బు కూడా సప్లిమెంట్ చెయ్యాలి. అట్లా చేస్తే ఏమవుతుంది? 'హిందూ' ఎడిటోరియల్ చదివితే తెలుస్తుంది. ఈ రాష్ట్రంలో రాజకీయాలు ఎక్కువయినాయి, యాజిటేషన్స్ ఎక్కువయినాయి, ఎక్కువ సబ్సిడీలు ఇచ్చినట్లయితే వేరే రాష్ట్రాల నుంచి కానీ, ప్రపంచ దేశాల నుంచి కానీ ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చే పరిస్థితి లేదు, చాలా మంది ఆంధ్రప్రదేశ్‌లో పెట్టాలంటే భయపడుతున్నారు, ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు సరిచెయ్యాలి' అని వ్రాసింది. రెగ్యులేటరీ కమిషన్‌ను 17 రాష్ట్రాల వారు పెట్టిన తరువాత, మనం తీసేస్తే ఎట్లా? ఎవరైనా వచ్చి ఒక్క రూపాయి పెట్టుబడి పెట్టాలంటే పెడతారా? హైదరాబాదులో నాలుగయిదు సంవత్సరాల నుంచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కోసం ప్లాన్ చేశాము. హైటెక్ సిటీ పెట్టాము. ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌లో ఐ.టి ప్రొఫెషనల్స్ అమెరికాలో ఉన్నవారిలో 23 శాతం మంది ఇక్కడ ఉన్నారు. హైటెక్ సిటీస్ ఇక్కడకు వస్తున్నాయి . ఇటువంటి పరిస్థితిలో ఆ డెసిషన్ తీసుకుంటే ఒక్కటి కూడా రాదు. By this what is the message we are going to give in the International arena డెవలప్‌మెంట్ జరగకపోతే మంచిదా? నేను అడుగుతున్నాను. హైటెక్ సిటీ పెట్టాలన్నప్పుడు అపోజిషన్ వారు వద్దు అన్నారు. ఐ.ఎస్.బి అంటే వద్దు అన్నారు. ట్రిబుల్ ఐ.టి అంటే వద్దు అన్నారు. నేను ధైర్యం చేసి, ముందుకు పోయాను కనుక ఫలితాలు వచ్చాయి.

సా. 5.40

ఈ రోజు కూడా నేను మిమ్ములను అందుకే కోరుతున్నాను. దయచేసి అర్థం చేసుకోండి. నేను రాజకీయం చేయడానికి సిద్ధంగా లేను. ఇప్పుడు కూడా మీరు అర్థం చేసుకోండి. మొత్తం సస్పెండ్ చేయమంటే సస్పెండ్ చేసి రేపు ఆంధ్ర రాష్ట్రాన్ని అంధకారంలో పెట్టినా ఫర్వాలేదు, రాష్ట్ర ప్రజలు ఏమైనా అవసరం లేదు అనుకుంటే నేను చెప్పలేను. కాని సానుకూలంగా మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మీలాంటి వారైనా అర్థం చేసుకోవాలి. మీరు రాజకీయం చేసినా మీకు వచ్చేది ఏమీ లేదు. దయచేసి అర్థం చేసుకోవాలని ఒవైసీ గారిని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: I still stand my word. But regarding bringing of Krishna Waters to twin cities of Hyderabad and Secunderabad can Sri B.V.Mohan Reddy stand as to what he has said in the year 1996 ? He stated that if Krishna waters is not brought to the twin cities, we can catch hold of his ears? But the Chief Minister is very progressive. He has still made him a Minister.

(INTERRUPTIONS)

Now, I will come back to the subject. Sir, on Page 38 of the Brief Analysis of the Recommendations of Eleventh Finance Commission (For 2000-2005), it was stated that the Government has accepted this ceiling on total Revenue account transfers from the Centre to the States. However, the acceptance does not imply the establishment of a principle of mandatory sharing of a fixed percentage of Centre's revenue receipts with the States. How should we read this statement? If tomorrow, Mr.Yaswant Sinha recedes that no, it has to come down to 32% or 35%, he is leaving the door open. Sir, injustice is being done to Andhra Pradesh. By stating this, the doors are being kept open. My apprehension is that he might do it.

Regarding fourth point, i.e. Restrictive recommendations on States' borrowings, I would like to request the Hon'ble Chief Minister, for God's sake, not to ask for removal of ceiling. Our Party will not support the Government on that point. We cannot have removal of ceiling. For example, in the Memorandum to the Eleventh Finance Commission, Volume-II, at page 21, under Non-Plan Expenditure on Revenue Account, under Statement L.3, under the Head Total 2000-05, it was stated that interest payments will be Rs.2809094 lakhs. Who is going to pay? The Government talks about fiscal prudence. At the same time, they should also say about fiscal imprudence. Who will be responsible for this? Sir, at Page 65 of the aforesaid document, it was stated that the debts outstanding as on 31-3-2005 would be Rs. 5518915.70 lakhs. But the Government has put the figure in the Vote on Account Budget as Rs.32000 lakhs. They are at the helm of the affairs. Why are they borrowing? Who is responsible for it?

(INTERRUPTIONS)

Sri Krishna Yadav is saying, Don't borrow? He is the Minister for Labour and he is giving such a statement. God save the Labour Department.

Sir, the Hon'ble Minister for Finance has rightly pointed out that the revenue deficit during the financial year 2000-2001 will be Rs. 3840.90 crores. The Government should examine it and ensure that justice is done to Andhra Pradesh. Sir, we would like to support the Government in one point. That is with regard to borrowings. Sir, the same is detrimental to the interests of the State. With regard to borrowings, every time, we have to approach the Central Government. For issuing Bonds also, we have to approach the Central Government. Even if the State Government wants to give guarantee to a particular Department , they have to approach the Central Government. Where is the need for all this? If the Central Government is committed to Federalism, then they should leave all these things to the States. Moreover, the borrowings of the States will be calculated based on three aspects. They are State borrowings where State stands as guarantee for the Departments and also Public Undertakings borrowings. That should be taken up. I request the Government not to insist on the removal of ceiling. Sir, the financial situation of our State is very bad. I have already mentioned as to what would be our debt in the year 2005? Sir, what would be the amount we are going to pay towards interest payment? We are totally against it. Sir, we should be free enough to tap the market. If this provision is taken off, then we will not be in a position to get borrowings or loans at a low rate of interest. This can be done. We will have more manoeuverability.

Sir, just now, the Hon'ble Chief Minister has said that injustice is being done to the reforming States and unnecessary specia□□l grants or allocations are being given to Backward States. I request him not to rake up the issue of backward states, reforming states, etc. because by saying so, we tend to lose more. Sir, the State of Uttar Pradesh has also gone for World Bank loan . The World Bank has stated in the year 2000 with regard to the reformist agenda of the Government of Uttar Pradesh. Sir, I would like to submit that we are not the only reforming State. One more World Bank document, in the South Asia Brief it was stated that so many States have gone for reforms and there have also been more allocations. I request the Government not to rake up the argument of progressive, reforming States. This sort of argument is wrong. Finally, if we talk of backwardness, Telangana is the most backward area. If we have a debate on that, our friend and ally will also support my contention. We can strongly put forth our points. We can ask for special inflows for the high and middle income levels.

Sir, another point I would like to bring to the notice of the Government is with regard to the estimated damages due to heavy rains, floods and cyclones. It has been stated at Page 43 of the Memorandum to the Eleventh Finance Commission that the estimated damages due to heavy rains, floods and cyclones from 1990-91 to 1998-99 is Rs.2831.19 crores. We asked foRs.2000 crores from

the Central Government. But we could get less than Rs.100 crores. What is the right of Andhra Pradesh? Our Hon'ble Chief Minister boasts of himself and claims that he is a performing Chief Minister. But the perormance really counts when our State gets monetary gains. I would request the Hon'ble Chief Minister to kindly think as the Chief Minister of Andhra Pradesh and not as the President of the Telugu Desam Party. He is the President of the Telugu Desam Party outside the House. He should look into the matter. This type of injustice cannot be tolerated. Some sort of strong political message should be sent to the Union Government. Mere political armtwisting will not help. It is a matter involving the interests of the State. We cannot just keep quiet. Sir, the Chief Minister has for a second forgotten the minorities when he supported the NDA Government.

సా.5.50

But, at least, when it comes to the State's interests remember the people of the State. You have forgotten us. We are very proudly call you as ex friend. When it comes to the State interests kindly protect. I hope you understand what I have been saying. If you want to be more clear and precise there is need for a message to be sent out by you, being the Chief Minister of the State of Andhra Pradesh representing seven crore people, that if this is not done you are going to withdraw your support to the Government at the Centre headed by the National Democratic Alliance. When Mamatha Benarjee could shout and get additional railway budget for West Bengal why can't you? Is Mr.Chandrababu Naidu weaker than Mamatha Benerjee? I do not think so. You are not getting any railway budget over here. The people of Nizamabad are unhappy. The concerned Minister is here. He faced the wrath of the people there during the Municipal elections with regard to conversion from narrow gauge to broad gauge.These are the important and major things which the King Maker should look into. When the people praise you, you feel happy.The Newsweek has written. The Wall Street Journal has written. We are also happy that the Chief Minister of Andhra Pradesh is being projected in proud terms. But, what is the reality? You are very happy about the honour and distinction of sitting beside Bill Clinton and addressing the people of the State with regard to their problems. We belive that you are very happy. But, what is the ground reality? The ground reality is this. In 2005 the State debt will be Rs.28,000 crores given on interest payment. The total State debt will turn into Rs.34,000 crores by then.But, you still talk of fiscal prudence and fiscal imprudence. But, it is totally wrong. But, this is not the right time to rake up all these issues.Our Party fully supports the resolution which has been moved by the Government and I hope that the Chief Minister will be able to ,atleast, deliver the goods for the people of Andhra Pradesh this time. Thank you.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, 11వ ఆర్థికసంఘం చేసిన సిఫారసులపై చర్చించేందుకై ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. 11వ ఆర్థికసంఘం చేసిన సిఫారసులవల్ల అభివృద్ధి పథంలో నడుస్తున్న రాష్ట్రాలకు, సంస్కరణలు చేపట్టిన రాష్ట్రాలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్రవంటి రాష్ట్రాలు తీవ్ర నష్టానికి గురవుతున్నాయి. మధ్యప్రదేశ్, ఒరిస్సా, యు.పి., వెస్ట్‌బెంగాల్‌వంటి ముందుచూపులేని రాష్ట్రాలు లాభపడుతున్నాయి. కేవలం ఇన్ని రాష్ట్రాలకే నిధులలో 52.02% అందుతున్నాయి. కేంద్రం నుండి వివిధ రాష్ట్రాలకు వచ్చే గ్రాంట్ రూ.4,34,905 కోట్లు ఉండగా అందులో మన రాష్ట్రానికి వచ్చే వాటా రూ.31,011 కోట్లుగా ఉంది. 10వ ఆర్థికసంఘం సిఫారసులవల్ల 7.98%రాగా 11వ ఆర్థికసంఘంవల్ల అంతకంటే తక్కువగా, కేవలం 7.13% వచ్చింది. దీనివల్ల మన రాష్ట్రానికి రూ.3,880 కోట్లు 5 సంవత్సరాలలో నష్టం వస్తుంది. అసలే తీవ్రమైన కరువుకాటకాలతో, ప్రకృతి వైపరీత్యాలతో అల్లాడిపోతున్న ఈ ప్రజానీకంపై పడబోతున్న ఈ భారం "మూలుగుతున్న నక్కపై తాటిపండు పడినట్లు" ఉంది. ఈ సిఫారసులను అంతర్ రాష్ట్ర మండలికి నివేదించి మనకు జరిగిన అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు కృషిసల్పుతున్న ముఖ్యమంత్రిగారిని ప్రధానంగా అభినందించాలి. ప్రస్తుతం ఇంద్రసేనారెడ్డిగారు సభలో లేరు. వారి ప్రభుత్వం కేంద్రంలో ఉంది కాబట్టి వారు కూడా చొరవ తీసుకుని ప్రయత్నం చేసి అంతర్ రాష్ట్ర మండలి సమావేశంలో వారిని ఒప్పించి మన రాష్ట్రానికి రావలసిన వాటా తెప్పించాలని కోరుతున్నాను. ఒవైసీగారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను, వారు కాంగ్రెస్‌వారివలె కాకుండా నిర్మాణాత్మకమైన చర్చలో పాల్గొంటున్నారు. రేపటినుండి కూడా ఇదేవిధంగా పాల్గొంటూ సభను విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాను. ఈ సందర్భంగా ఒక చిన్న కథ చెప్పదలచాను. ఇల్లాలి కథ ఒకటి ఉంది. " ఒక

ఇల్లాలి భర్త చనిపోతే స్మశానం దగ్గర ఉన్న అరుగుపై కూర్చుని విసనికర్ర ఊపుతూ ఉంటుంది. నాలాంటి వాడు ఒక డు దారినపోతూ చూసి ఆమె దగ్గరకు వెళ్లి ''భర్త చనిపోయినప్పుడే ఇంత ఆప్యాయత, ఇంత ప్రేమ చూపిస్తున్నావంటే నువ్వు భర్త బ్రతికుండగా ఇంకెంత ప్రేమ, ఆప్యాయత, వాత్సల్యం చూపించేదానివో, నీలాంటి పతివ్రత ఈ దేశానికి తలమానికం తల్లీ'' అని అంటే ''ప్రేమలేదు, నా బొందలేదు, నా భర్త చనిపోతూ ఒక మాట చెప్పాడు. ఈ తడి ఆరేదాకా నువ్వు పెళ్లిచేసుకోవద్దు'' అని చెప్పాడు, అందుకని ఈ తడి అరడానికి విసనికర్ర ఊపుతున్నాను'' అని ఆమె చెప్పిన విషయం నాకు ఈ కాంగ్రెస్‌వారిని చూస్తే గుర్తుకువస్తోంది. ఎప్పుడూ ప్రజలగురించి మాట్లాడే వీరు ఇప్పుడు రూ.3,880 కోట్లు రాష్ట్రానికి నష్టం వస్తుంటే పట్టించుకోవటంలేదంటే వారికి రాష్ట్ర ప్రజల మీద ఎంత అభిమానం, ఎంత ఆప్యాయత, ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. వారి రాజకీయలబ్ధి కోసమే, వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకునీ ఈవిధంగా చేస్తున్నారు, నిరాహారదీక్షను చేస్తున్నారు. దీనిని నేను ఖండిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి కృతజ్ఞతలు తెలియచేస్తూ సె లవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. గత 20 సంవత్సరాలుగా మనం రాష్ట్రాల హక్కులకు, ప్రయోజనాలకు నష్టంజరగకుండా ఉండాలని పోరాడుతున్నాము. దానిని అమలుచేయటానికి బదులు రివర్స్‌లో వెళ్లే పద్ధతిలో 11వ ఆర్థికసంఘ సిఫారసులు రావటం నిజంగా చాలా దురదృష్టకరం. ఏ రాష్ట్రాలైతే సమర్థవంతంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయో, ఏ రాష్ట్రాలైతే ఆర్థిక ప్రగతిని, సాంఘిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుకువెళుతున్నాయో ఆ రాష్ట్రాలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని తగ్గించటం నిజంగా చాలా దురదృష్టకరం. ఎన్నో సంవత్సరాలుగా మనం పోరాడాము. సర్కారియా కమిషన్ ఏర్పాటుచేసుకుని రాష్ట్రాల కాపాడటం కోసం ప్రయత్నంచేశాము. కాని దురదృష్టం ఏమిటో తెలియదుగాని ఈమధ్య కాలంలో కొన్ని స్థాయిలలో జరుగుతున్న కార్యక్రమాలు మనలాంటి రాష్ట్రాలకు చాలా నష్టం కలిగిస్తున్నాయి. ఈమధ్య లకడావాలా కమిషన్ సిఫారసులను మనం చూశాము. మనం రాష్ట్రంలో అభివృద్ధి సాధించటం కోసం 30 లక్షల పైచిలుకు పక్కా గృహాలు నిర్మించటం, పేదవారికి తక్కువ ధరకు బియ్యం ఇవ్వటంవంటి కార్యక్రమాలు మనం అమలుచేస్తే దానివల్ల పేదరికం తొలగిపోయింది కాబట్టి మన రాష్ట్రానికి ఇచ్చే వాటాను తగ్గిస్తామనిచెప్పి మనకు దాదాపుగా కోతపెట్టారు. అది సరైన విధానం కాదని మనం చెప్పాము. పేదరికం పూర్తిగా నిర్మూలించాలంటే అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయాల్సిన అవసరం ఉంది, మనకు రావాల్సిన వాటాను ఖచ్చితంగా ఇవ్వాలి. దీనికి భిన్నంగా పేదరికం ఉండనీయండి, ఎక్కడివారిని అక్కడే ఉండనీయండి, గోచి పెట్టుకునేవారిని గోచీలతోనే ఉండనీయండి అనే విధానం సరైనది కాదు. మొత్తం మీద పెరిగే వాటాను చూస్తే మనకు ఎక్కువగా అన్పించవచ్చు. కాని గతంనుండి పర్సంటేజ్‌వారీగా చూస్తే మన వాటా తగ్గిపోతున్నది. మొత్తం రూ.4,34,905 కోట్లలో కేవలం 8 రాష్ట్రాలకు ఇచ్చే వాటా రూ. 2,67,860 కోట్లుకాగా మనలాంటి 17 రాష్ట్రాలకు ఇచ్చే వాటా రూ.1,67,000 కోట్లు. ఎంత వ్యత్యాసమో చూడండి. మూడింట రెండు వంతులు కొన్ని రాష్ట్రాలకు ఇచ్చి పేదరికం హద్దని చెబుతున్నారు. మనం చేసిన సిఫారసులను ఖాతరుచేయటంలేదు. జనాభా ప్రాతిపదికన 25% ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. హెచ్.ఆర్.డి. 15%, స్థానికసంస్థలకు 10% మొదలగునవి కోరితే వాటన్నింటినీ ప్రక్కనపెట్టి పేదరికం పాతిపదికన చేశారు. 11వ ఆర్థికసంఘం పేదరికంలో ఉన్న రాష్ట్రాలకు పెద్దయెత్తున సహాయంచేస్తానన్నది. ఆ రాష్ట్రాలకు పేదరికాన్ని నిర్మూలించటానికి సహాయం చేయవద్దని నేను అనను. ఆ రాష్ట్రప్రభుత్వాలుసక్రమంగానిధులు ఉపయోగిస్తున్నాయా, లేదా ? ఆయా రాష్ట్రా లు తమ రాష్ట్రాల్లో పేదరికాన్ని తొలగించడంకోసం సరైన కార్యక్రమాలు అమలుచేస్తున్నాయా, లేదా? ఇటువంటి విషయాలన్నీ గమనంలోకి తీసుకోవాలి. ఏ రాష్ట్రాలైతే అభివృద్ధిపథంలో నడుస్తూ, కేంద్రానికి సహకరిస్తూ కార్యక్రమాలు అమలుచేస్తున్నాయో ఆ రాష్ట్రాలకు నష్టం వస్తోంది. అధిక రాబడి, మధ్య తరహా రాబడి సాధిస్తున్న రాష్ట్రాలకు కోత పెట్టడం జరిగింది. ఇది సరైన విధానం కాదు. గతంలో 13.14% రాష్ట్రాల వాటా ఉండగా అది 11వ ఆర్థికసంఘంవల్ల 9.75% పడిపోయింది. మొత్తం బదలాయింపు చూసుకుంటే 13.6% నుండి 9.62% పడిపోవటం చాలా దురదృష్టకరం. మన షేర్ కూడా 7.978 నుండి 7.130కు తగ్గిపోయిందిని ఇప్పుడే మిత్రులు చెప్పారు.

సా.6 .00

జీరో బేస్డ్ బడ్జట్ అని ఎక్సర్‌సైజ్ చేసుకుని అన్ని ప్రధానాంశాలను నిర్ణయించుకొని, వెళ్లవలసి వస్తే, నడ్డి విరగొట్టినట్లుగా, 3,680 కోట్లు రాబోయే 5 సంవత్సరాలలో నష్టపోతున్నాము . అంటే మనం ఎంత నష్టపోతున్నామో ఆలోచించాలి . కేంద్ర ప్రభుత్వం కూడా ఇటువంటి జటిలమైన సమస్యలున్నపుడు అంతర్‌రాష్ట్ర మండలిలో చర్చించి నిర్ణయం తీసుకుంటె బాగుండేది . ఏది అయితేనేమి దీనిని రివైజ్ చేయవలసిన అవసరం వుంది . ఫెడరల్ స్పిరిట్‌తో వ్యవహరించాలి . సెంట్రల్ గవర్నమెంటు అంటె, ఇట్ ఈజ్ ఎ యూనియన్ గవర్నమెంట్ -- అనేక రాష్ట్రాల సమైక్యత వల్ల ఏర్పడిన గవర్నమెంటు . సెంట్రలైజ్ చేస్తామంటె సరైంది కాదు . కేంద్రప్రభుత్వం నిధులను విడుదల చేయవలసిన అవసరం వుంది . రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో ఖర్చు పెడతాయి . బాధ్యతలు ఎక్కువగా కలిగి వుండె రాష్ట్ర ప్రజలకు నిధులు తగ్గించడం సరైంది కాదు . 37 పర్సెంటుకు కుదించి ఈ విధంగా పెట్టడం సరైంది కాదు . 5౦ పర్సెంటు రాష్ట్రాలకు ఇవ్వాలి . ఎందుకంటె, ప్రాధాన్యతలను స్థానిక సంస్థలు గాని, లోకల్‌గా వుండె ప్రభుత్వాలు గాని నిర్ణయించుకోవలసి వుంటుంది . దురదృష్టం ఏమిటంటె, రెస్ట్రిక్టెడ్‌గా ఇంత పర్సెంటు కంటె ఎక్కువ ఇవ్వమనడం సరిగా లేదు . పేదరికాన్ని పెంచి పోషించిన రాష్ట్రాలకు మేము బహుమతులను ఇస్తాము -- అభివృద్ధిలో ముందుకు వెళ్లే వారిని నిరుత్సాహపరుస్తామనడం సరైంది కాదు . ' అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు ' అన్నట్లు వుంది . మనం ఎన్నో ప్రధానాంశాలకు ఖర్చు పెట్టాల్సిన అవసరం వుంది . మీకు తెలియనిది కాదు, సర్‌ఛార్జి పేరుతో ఇన్‌డైరెక్టు టాక్సుల పేరుతో చాలా నిధులు కేంద్రానికి వస్తాయి . సరిగా మనకు వాటా రావడం లేదు . రాష్ట్రాలకు బాధ్యతలున్నాయి . కరువులు వస్తాయి,వరదలు వస్తాయి, ఏ ది వచ్చినాసరె, రాష్ట్రాల మీద బాధ్యతలున్నాయి . ఖరాఖండిగా ఇస్తామనడం – చిప్పపట్టుకుని ఢిల్లీకి దేబరించడం బాగా లేదు . రాష్ట్రాలకు హక్కులున్నాయి . రాష్ట్రాలు బలపడినప్పుడే కేంద్రం కూడా బలంగా వుంటుంది . దయచేసి, ఎన్‌డిఏ ప్రభుత్వం అర్థం చేసుకోవలసిన అవసరం వుందని స్పష్టం చేస్తున్నాను . ఈ సందర్భంగా , అవసరం అయితే అంతర్ రాష్ట్ర మండలిలో కూర్చుని చర్చించి, కేంద్రప్రభుత్వానికి రిప్రజెంట్ చేయవలసిన అవసరం వుంది . రివైజ్ చేయడానికి వీలు లేదంటె, ఎడిషనల్ గ్రాంట్సును విడుదల చేయవలసిన అవసరం వుంది . రా ష్ట్రాల అభివృద్ధి కోసం ఎడిషనల్ గ్రాంట్సును రిలీజ్ చేయాలి . అర్థం చేసుకోగలిగిన ప్రధానమంత్రి ఢిల్లీలో వున్నారు . కనుకనే మనం కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిద్దాము . రాష్ట్రాల హక్కులను, రాష్ట్రాల ఆర్థికి పరిస్థితిని కాపాడుకొందామని మన వి చేస్తున్నాను . ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.– ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

డా . కోడెల శివప్రసాదరావు :– అధ్యక్షా, 11వ ఫైనాన్సు కమిషన్ వారి సిఫార్సుల ప్రకారం మనకు వచ్చే కేటాయింపుల్లో, మన రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోంది . ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను . 11వ ఆర్థిక సంఘం సిఫార్సులు 2000 నుంచి 2005 సంవత్సరం వరకు మన రాష్ట్రానికి కేంద్రం నుంచి రావలసిన నిధులు గురించిన అంశం ప్రాముఖ్యా న్ని సంతరించుకోవడం జరిగింది . సహజంగా, ఒక ఆర్థిక సం ఘం నుంచి ఇంకో ఆర్థిక సంఘం వస్తుంటుంది . 9 నుంచి 10 ఆర్థిక సంఘానికి వచ్చినప్పుడు రాష్ట్రాలకు గతం కన్నా మేలు కలుగుతుంది . కాని 10వ ఫైనాన్సు కమిషన్ నుంచి 11వ ఫైనాన్సు కమిషన్‌కు వచ్చేసరికి, చాల నిరాశా నిస్పృహలను కలిగించినందుకు విచారిస్తున్నాను . 5 సంవత్సరాలలో సుమారు 3,685 కోట్ల రూపాయలు మనకు కోత విధించడం జరిగింది . నాకు బాగా గుర్తు వుంది -- 11వ ఆర్థిక సంఘం జూలైలో గత సంవత్సరం మన రాష్ట్రానికి రావడం జరిగింది . అపుడు మునిసిపల్ శాఖాధికారులతో, పంచాయతిరాజ్ శాఖాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు . ఆరోజు నేను మంత్రిగా సమావేశంలో ఉన్నాను . 11వ ఆర్థిక సంఘంలో ఆర్థిక నిపుణులు, న్యాయనిపుణులు, మేధావులు, ఐఏఎస్ అధికారులు అందరూ వున్నారు . కాని వారు మాట్లాడిన విధానం ఆరోజు మాకు కొంచెం నిరాశ కలిగిందని తెలియచేస్తున్నాను ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు, రివాల్వింగ్

ఫండ్సు తక్కువ ఇస్తున్నదని అనుమానం వ్యక్తం చేసినపుడు సర్పంచులు , ఛైర్మన్లు, రాజకీయ పక్షం వారు, సర్పంచులు అంతా కూడా ఈ ప్రభుత్వం నుంచి మాకు సక్రమంగా నిధులు వస్తున్నాయి – ఇస్తున్నారు – చా లా సంతోషంగా వున్నామని, చెప్పడం జరిగింది . ఎందుకంటె, ఈ రాష్ట్రంలో సకాలంలో, సక్రమంగా, ఎన్నికలు జరగడం కాని, వారికి కావలసిన నిధులు కాని, 11వ షెడ్యూలు లోని 29 అంశాలలో దాదాపు 15 అంశాలను స్థానికసంస్థలకు బదలాయించడం జరిగింది . సహజంగా చూస్తే, మొత్తం రాష్ట్రాలలో కూడా, ప్రత్యేకంగా, అందరూ ప్రభుత్వం మీద వ్యతిరేకతగా వుంటారు . చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో స్థానిక సంస్థలకు , ముఖ్యంగా పంచాయతిలకు తగిన నిధులు ఇచ్చి సహాయ సహకారాలు అందించి సన్మానం చేశారు . ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారి వల్ల మాకు గ్రామస్థాయిలో నిధులు బాగా వచ్చాయి, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పడం జరిగింది . ఆ విధంగా మనం చేస్తుంటె, వారు అనుమానం వ్యక్తం చేయడం ఆరోజుల్లో నిరాశ కలిగింది . 4వ ఫైనాన్సు కమిషన్ అధ్యక్షులు జస్టిస్ పి . రాజమన్నార్ గారు ఉన్నప్పుడు వారు చెప్పారు '' కమీషన్‌లోని ఐదుగురి వ్యక్తులలో మెజారిటి వ్యక్తుల ఇష్టాఅయిష్టాల అభిప్రాయం ఉచితంగా వుంటుందా '' అని అన్నారు. అంటె, వారి లైక్స్, డిస్‌లైక్స్‌కు ఏవిధంగా నష్టంకలుగుతుందో, ఉదాహరణ చెబుతాను –– 10వ ఫైనాన్సు కమిషన్ ద్వారా వచ్చే నిధులు 7. 95 శాతం అయితే 11వ ఫైనాన్సు సంఘం 7 . 13 శాతం మాత్రమే వుంది . దీని వల్ల మనకు వేలాది కోట్లరూపాయలు 5 సంవత్సరాలలో నష్టం వస్తుంది . ఈ సంవత్సరం 900 కోట్లు సుమారుగా వనరుల్లో కోత విధించడం జరిగింది . చాలా మంది అనుకుంటున్నారు – ఇది ఏదో ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేశారని,. మన రాష్ట్ర పరిస్థితిని తెలియచేయడం జరిగింది . ' తల్లిని బిడ్డలు అడిగినట్లు ' మాకు ఇంకా సహాయం చేయాల్సిందిగా అడగడం జరుగుతోంది . కాని రాజకీయంగా కాదని మనవి చేస్తున్నాను . కేంద్రప్రభుత్వం అనవచ్చు – ఈ ఫైనాన్సు కమిషన్ అటానమస్ బాడీ అనవచ్చు . ఆ సిఫార్సులను ఆమోదించడం తప్ప చేయగలిగింది ఏమి లేదని చెప్పవచ్చు . కాని, 10వ కమిషన్ వారు చేసన సిఫార్సులను కేంద్రప్రభుత్వం ఆమోదించకుండా వున్న సందర్భంకూడా వుంది . కేంద్రానికి వచ్చే పన్నుల్లో – గ్రాసు రెవిన్యూలో ఇవ్వమనే విభిన్నమైన నిర్ణయం తీసుకోవడం గుర్తు చేస్తున్నాను .

## సా .6.10

కాబట్టి ఈనాడు 11వ ఫైనాన్స్ కమీషన్ చేసిన సిఫార్సులను కేంద్రప్రభుత్వం పునరాలోచించుకోవాలి. దేనికంటే, ఈ రోజున మన రాష్ట్రం చేస్తున్న అభివృద్ధి కేంద్రం నుండి వనరుల్ని పొందడానికి ఆటంకం కాకూడదు. ఆ విధంగా మన స్వంత వనరుల్ని సమకూర్చుకొనో , లేకపోతే వరల్డ్ బ్యాంక్ , ఓ.ఇ.సి.ఎఫ్. గాని , డిఐఎఫ్‌డిఐ వంటి సంస్థల నుండి సహాయం పొందడం వల్లనో మనం అభివృద్ధి చెందుతూ ఉంటే, మనం చేసిన బకాయిలన్నింటిని ఆస్థులుగా చూపించి, మీరు ధనికులు,కాబట్టి మీకు తక్కువ ఆర్థిక వనరుల్ని సమకూరుస్తామని ప్రయత్నానికి కేంద్రప్రభుత్వం పూనుకోవడం చాల దురదృష్టకరం . ఎవరయినా బాకీలు ఇవ్వాలన్నా క్రెడిబిలిటీ ఉంటేనే ఇస్తారు. ఈదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలవారు వరల్డ్ బ్యాంక్ నిధుల కోసం ,బాకీలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు పార్టీలకతీతంగా. కాని వరల్డ్ బ్యాంక్ ఇచ్చే బకాయిలుకాని, సహాయం కాని, సహకారం కాని – మన రాష్ట్ర ప్రభుత్వం ఆ కార్యక్రమాల్లో ఎటువంటి దుర్వినియోగం కాకుండా చేస్తున్న విధానాన్ని చూసే అప్పులు ఇస్తున్నారు తప్ప వేరేకాదు. గత సంవత్సరం వరల్డ్ బ్యాంక్ సుమారు 900 కోట్ల రూపాయలు గ్రాంటుగా ఇచ్చిన సంగతిని మీకు గుర్తుచేస్తున్నాను. డిఐఎఫ్‌డిఐ క్రింద ఈ సంవత్సరం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం 620 కోట్ల రూపాయలు, మున్సిపాల్టీల అభివృద్ధి కోసం 720 కోట్ల రూపాయాల్ని గ్రాంటుగా ఇచ్చి మన అభివృద్ధి కోసం సహాయం చేస్తున్నారు అంటే మన అభివృద్ధి కార్యక్రమాల్లో నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని కృషి చేస్తున్నాం అనే దానికి ఒక ఉదాహరణగా మనవి చేస్తున్నాను.

11వ ఫైనాన్స్ కమీషన్ రికమెండేషన్స్ చూస్తూ ఉంటే, పేద రాష్ట్రాలకు ఎక్కువ నిధుల్ని కేటాయిస్తున్నారు. వీ ఆర్ నాట్ అగెనెస్ట్ దట్. ఒక చిన్న గీతను పెద్దదిగా చేయాలంటే, ప్రక్కన ఉన్న పెద్ద గీతను తుడిపి చూపించవలసిన అవసరంలేదు. చిన్న గీతను కూడ పెంచడానికి ప్రయత్నం చేయాలి. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి ఆర్థిక సంకెళ్లు వేసి, పేద రాష్ట్రాలకు సహాయపడవలసిన అవసరం లేదు. ఇక్కడ నాకు ఒక సంగతి గుర్తుకొస్తున్నది. బీహార్ వంటి రాష్ట్రంలో కేంద్రం ప్రభుత్వం ఇ.ఎ.ఎస్. క్రింద, డ్వాక్రా కింద ఇచ్చిన నిధుల్ని కూడ జీతభత్యాల క్రింద ఖర్చు పెట్టిన సంగతి గుర్తు చేస్తున్నాను. ఒకవేళ ఆ నిధుల్ని కూడ ఖర్చుచేయలేకపోతే, కేంద్రప్రభుత్వం ఇచ్చే 75 శాతం నిధులకు తోడు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 25 శాతం మ్యాచింగ్ కూడ ఇవ్వలేని పరిస్థితుల్లో కేంద్రం ఇచ్చే ఆ 75 శాతం నిధుల్ని కూడ వదులుకున్న సంగతి ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను. ఆనాడు అడిగాం, దేశంలోని మిగతా రాష్ట్రాలు కేంద్రం ఇచ్చే నిధుల్ని ఉపయోగించుకోలేకపోతున్నాయి అంటే, సక్రమంగా నిధుల్ని ఖర్చు పెట్టి, అభివృద్ధి చేసే రాష్ట్రాలకు మరిన్ని నిధుల్ని ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం ఆమోదించిన సంగతి మీకు గుర్తుచేస్తున్నాను. అంటే కష్టపడి పనిచేసే రాష్ట్రాలకు సహాయం చేయవలసిన అవసరం ఉంది. కాని కేంద్రం ఇచ్చే అవకాశాల్ని కొన్ని రాష్ట్రాలు ఉపయోగించుకోలేక, వెనుకబడి పోతే, ఆ రాష్ట్రాలకు మరిన్ని నిధుల్ని సమకూర్చాలని 11వ ఫైనాన్స్ కమీషన్ చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఉదాహరణకు, వెస్ట్ బెంగాల్‌లో రేషన్ షాపుల ద్వారా ఇచ్చే బియ్యం, గోధుమలు గాని 19 శాతం కంటె ఎక్కువ పంచిపెట్టడం లేదన్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అదే విధంగా, పేద రాష్ట్రంగా ఉంటే, అలా ఎందుకు తయారయిందో తెలుసుకొని, వాటిని కూడ మోటివేట్ చేయడానికి ప్రయత్నం చేయాలే తప్ప , మరిన్ని నిధుల్ని ఆయా రాష్ట్రాలకు ఇచ్చినట్లయితే అవి ఖర్చుచేయలేక, మురుగిపోయి దుర్వినియోగం అయ్యే ప్రమాదం కూడ ఉంది. దానిని కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలి.

అదే విధంగా మనం అధిక మొత్తంలో డబ్బును జీతభత్యాల క్రింద ఖర్చుపెడుతున్నాం . దానికి కారణం, కేంద్రప్రభుత్వం యొక్క పే రివిజన్ కమీషన్‌ను యధాతథంగా అమలుచేశాం . దానివల్ల 2005 సంవత్సరం నాటికి జీతాల కంటె, పెన్షన్‌ల క్రింద చెల్లించే డబ్బే అధికమవుతుంది. ఆ విధంగా ఇలాంటి ఇన్‌ఈక్వాలిటీస్, డిస్క్రిమినేషన్ అన్నీ పోవలసిన అవసరం ఉంది . మన రాష్ట్రం ఆ విధంగా కష్టపడి, అభివృద్ధి కోసం తపన పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకుపోతున్నాం . ఈ రోజున మనం కేంద్రప్రభుత్వాన్ని ఒకటే కోరవలసి ఉంది. 11వ ఫైనాన్స్ కమీషన్ రికమెండేషన్స్ ఆమోదించే ముందు నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ లో అన్ని రాష్ట్రాలతో చర్చించిన తరువాతనే నిర్ణయం తీసుకొంటే బాగుంటుందని. లేదా, దాని వల్ల కలిగే నష్టం ఏదయితే ఉందో , మన రాష్ట్రానికి ఏదయితే రాబోతున్నదో వాటిని కూడ గ్రాంట్ రూపంలో అయినా కాంపన్సేట్ చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. లేకపోతే మన రాష్ట్రానికి రాబోయే నష్టం చాల తీవ్రంగా ఉంటుంది . కాబట్టి ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వాన్ని నేను కోరేది వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కేటాయింపులు చేయవలసి ఉంది.

గతంలో ఒకసారి మనం చూశాం లక్డావాలా రిపోర్టును. బియ్యం పథకం, పర్మినెంట్ హౌజింగ్ మొదలైన పథకాల్ని పేద వాళ్ల ఆస్థులుగా చూపించి, కేటాయింపుల్లో కోత విధించడం జరిగింది. అప్పుడు కూడ తీరని నష్టం జరిగింది రూరల్ డెవలప్‌మెంట్ అలొకేషన్స్ విషయంలో. ఇలాంటి వాటిని ఆపడానికి మనమంతా రాజకీయాలకతీతంగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని చెపుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, గౌ. ముఖ్యమంత్రిగారు ఈ సభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను మన స్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. అయితే ఇక్కడ మనం ఒక విషయాన్ని ఆలోచించాలి. ఏవయితే పర్‌ఫార్మెన్స్ స్టేట్స్ ఉన్నాయో, ఏ రాష్ట్రాలయితే దేశ జి.డి.పి.కి ఎక్కువగా కంట్రిబ్యూట్ చేస్తున్నాయో, ఆ రాష్ట్రాలు ఏ విధంగా కష్టపడి అభివృద్ధి చెంది, జి.డి.పి.ని పెంచుతున్నాయో ఒకసారి సమీక్ష చేసుకోవలసిన అవసరం ఉంది. అయితే, 11వ ఆర్థిక సంఘ సిఫార్సుల వల్ల పర్‌ఫార్మింగ్ స్టేట్స్ చాల తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయి. దానికి సంబంధించి గౌరవ సభ్యులు మాట్లాడటం జరిగింది. గతంలో లక్డావాలా

రిపోర్టు వల్ల రైస్ ఇష్యూ ప్రైజ్ పెరిగిన విషయాన్ని మనం ఒకసారి ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో కిలో బియ్యం రూ.3.50 లకు వైట్ కార్డ్ హోల్డర్స్‌కు ఇస్తూ ఉంటే,లక్డావాలా సిఫార్సుల వల్ల రేటును పెంచవలసి వచ్చింది. విధిలేని పరిస్థితుల్లో రేటు పెంచవలసి వచ్చింది. దానిని ఈ రాష్ట్ర ప్రజలంతా గమనించారు. ఈనాడు రాష్ట్రంలో ప్రజల జీవనప్రమాణాలు మెరుగుకావడానికి కారణం వారికి కావలసిన అవసరాలన్నింటిని ఈ ప్రభుత్వం తీరుస్తున్నది కాబట్టే అది సాధ్యమయింది. ఆ వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, మనం అభివృద్ధి చెందాం కాబట్టి, నిధుల్లో కోత విధించడం వల్ల రాష్ట్రానికి తీరని నష్టం కలుగుతున్నది. ఈనాడు 11వ ఫైనాన్స్ కమీషన్ సిఫారుసుల వల్ల పర్‌ఫార్మింగ్ స్టేట్స్ అయిన ఆంధ్రప్రదేశ్ తో సహా మిగతా రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినంతవరకు 10 వ ఫైనాన్స్ కమీషన్‌లో టోటల్ ట్రాన్స్‌ఫర్స్, డివొల్యూషన్ ఆఫ్ ఫండ్స్ 7.98 శాతం ఉంటే, అది ఈనాడు 7.13 శాతానికి తగ్గింది. దాని వల్ల దాదాపు 3685 కోట్ల రూపాయల మేరకు ఈ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతున్నది. ఈనాడు సమాజంలో ఉన్న అట్టడుగు ప్రజలకు, అణగారిన ప్రజలకు అండగా ఉంటున్న ఈ ప్రభుత్వం , అదే విధంగా అటు దళితుల అభివృద్ధికి అయితేనేమి,ఇటు సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల కోసం అయితేనేమి ఈనాడు అన్ని రకాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తున్న సంగతి మీకు తెలిసిందే. అయితే 11వ ఫైనాన్స్ కమీషన్ సిఫార్సుల వల్ల మనకు వచ్చే నిధుల్ని కోల్పోతే, గవర్నమెంట్ యాక్టివిటీస్ ఏ విధంగా సఫర్ అవుతాయో గమనంలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. గతంలో మన ఆంధప్రదేశ్ రాష్ట్రం అక్షర క్రమంలో మాత్రమే మొదటి స్థానంలో ఉంటే, ఇప్పుడు మన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అన్ని విషయాల్లోనూ ప్రజల్ని భాగస్వామ్యం చేస్తూ, వారి యొక్క తోడ్పాటు, అండదండలతో ఈనాడు దేశంలోనే అగ్రగామిగా ఉండడానికి ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఈ సిఫార్సుల వల్ల రాష్ట్రానికి తీరని నష్టం కల్గుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సా. 6.20

ప్రత్యేకంగా ఈ సందర్భంగా మనం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి తీర్మానం చేస్తే బాగుండేది. కాని దురదృష్టవశాత్తు ప్రధాన ప్రతిపక్షం సభలో లేరు. ఈ నేపథ్యంలో గమనిస్తే కేవలం రాజకీయం కోసమే చేస్తున్నారు తప్ప రాష్ట్రాభివృద్ధికి వారు ఎప్పుడూ సహకరించలేదు. ప్రగతి పథంలో ఈ రాష్ట్రం ప్రయాణం చేస్తూ వుంటే, దానికి వాళ్ల కంట్రిబ్యూషను ఏమీ లేదు.

ఈ నేపథ్యంలో విద్యుత్ రంగం గురించి ఒకసారి ప్రస్తావించవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. మరి ఈనాడు 2000 - 2001 సంవత్సరానికి ప్లాను అవుట్‌లే రూ.8,228 కోట్లు ఉంటే ఒక్క ట్రాన్స్‌కో యొక్క యాన్యువల్ రెవెన్యూ రిక్వయిర్‌మెంటు రూ.8,336 కోట్లు ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంటే ఈ రాష్ట్ర మొత్తం వార్షిక ప్లాను అవుట్‌లే కంటే ట్రాన్స్‌కో వారి యాన్యువల్ రెవెన్యూ రిక్వయిర్‌మెంటు ఎక్కువ ఉందని గమనించాలి. ఎలక్ట్రిసిటీ బోర్డు రెగ్యులేటరీ కమిషన్ టారిఫ్ ఆర్డరులో అనుమతించింది ఎక్కువగా ఉందని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు చూశాం, ఎలక్ట్రిసిటీ యాక్టు 1948లో నిర్దేశించబడింది. యుటిలిటీ 3 పర్సంట్ ఆఫ్ రేట్ ఆఫ్ రిటర్న్ చూపించాలని కండిషన్ ఉంది. గతంలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఒక్కపైసా కూడా సహాయం చేయకుండా కేవలం బుక్ అడ్జస్టుమెంట్సు చేసి 3 శాతం రేట్ ఆఫ్ రిటర్నును చూపించడం జరిగింది. అయితే ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాములో1996-97 నుంచి యాక్చ్యువల్‌గా ట్రాన్స్‌కోకు ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఆర్థికంగా ప్రభుత్వం సహాయం చేస్తూ వస్తోంది. మొట్టమొదటిసారిగా, మరి ప్లాన్ అవుట్‌లే దాదాపు రూ.8,228 కోట్లలో అత్యధిక మొత్తం రూ.2,606 కోట్లు విద్యుత్ రంగానికి చూపించిన ప్రభుత్వం ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం . అత్యంత ప్రాధాన్యత ఈనాడు ఎలక్ట్రిసిటీ సెక్టారుకు ఇవ్వడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో చూస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో నెట్ డెఫిసిట్ రూ.328.93 కోట్లు ఉండే అవకాశం ఈ బడ్జెటులో చూస్తున్నాము. 11వ ఫైనాన్సు కమిషన్ సిఫార్సులను యధాతథంగా ఆమోదిస్తే మనం చాలా నష్టపోతాం . అన్ని రంగాలలో, ఆర్థిక వ్యవస్థలో రెవెన్యూ డివల్యూషన్సు వల్ల నష్టపోతాము. దీనితోబాటు 37.5 ఓవరాల్ సీలింగ్ సెంట్రల్ ట్రాన్స్‌ఫర్స్ మీద విధించడం చాలా శోచనీయం. దానిని ఇప్పుడు

సమీక్షించవలసిన అవసరం ఉంది.  కనీసం 40 శాతం సీలింగు పెట్టాల్సిన అవసరం ఉంది.  అదే మాదిరిగా సిఫార్సులు చేసే క్రైటీరియా చూస్తే ఇన్‌కన్‌సిస్టెన్సీ కనిపిస్తోంది.  దీనివల్ల సెంట్రల్ టాక్సు రెవెన్యూ డివల్యూషన్ చేసే దానిలో,  గ్లేరింగ్ డిస్పారిటీస్ రాష్ట్రాల మధ్య కనిపిస్తాయి.  ఇంకా బారోయింగ్ కెపాసిటీ తగ్గిపోయే అవకాశం ఉంది.  ప్రధానమైన అంశం ఏమిటంటే రెస్ట్రిక్షన్ ఆన్ స్టేట్ బారోయింగ్స్ .  ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం బారోయింగ్స్ ద్వారా మిగులు సమీకరించుకుని సోషల్ రంగంలో గాని, ఎకనామిక్ రంగంలో గాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్  చేసేదానికి ఇతోధిక ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో ఈనాడు రాష్ట్రం తీసుకున్న బారోయింగ్స్ మీద రెస్ట్రిక్షన్స్ విధించడం గాని, డెట్ రిలీఫ్, అదే మాదిరిగా ప్రైవేటుగా ఎక్స్‌టర్నల్ సోర్సెస్ మీద రెస్ట్రిక్షన్సు విధించడం వంటివి జరుగుతోంది.  వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది.  అదే మాదిరిగా ప్రత్యేకమైన నిధి ఏర్పాటు చేసి పెర్ఫార్మింగ్ స్టేట్స్‌కి, రిఫారమ్సుకి పోయిన స్టేట్సుకి సహాయం అందించడానికి, తద్వారా ఈ దేశ జి.డి.పి. ని పెంచడానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.  ఈనాడు డిస్‌పారిటీస్ తొలగిపోవాలని ఇంట ర్‌స్టేట్ కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుంటున్నారు.  మరొకసారి చర్చలు రీఓపెన్ చేసి ఈ రాష్ట్రానికి, అదే మాదిరిగా ఫెర్ఫార్మింగ్, రిఫార్మింగ్  స్టేట్సుకు న్యాయమైన వాటా రావడానికి అందరూ కృషి చేయాలి.  ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి .రాములు :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. భారతదేశం రాష్ట్రాల కలయిక.  రాష్ట్రాలు తమకున్న ఆర్థిక వనరులతోను, కేంద్రం నుంచి వచ్చే ఆదాయం పైన ఆధారపడి తమ ప్రణాళికను తయారుచేసుకుని, అన్నివిధాలా అభివృద్ధి చేసుకునే ప్రయత్నంలో  ఉన్నాయి.  అందులో భాగంగానే  ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధిని   సాధించినా ఈ రోజు కేంద్రప్రభుత్వం, ఈ ఆర్థిక సంఘం రాష్ట్ర ప్రగతిని గుర్తించనట్టు ఉంది.

SRI ASADUDDIN OWAISI :  Madam,  this is the fate of the State  with  regard to supply uninterrupted power.

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, వన్‌మినిట్ పవర్ లేకపోతేనే అది ఎంత ఇంపార్టెంటోనని  ఇమీడియెట్‌గా లోపలికొచ్చి చెబుతున్నారు.  అందువల్లనే పవర్ విషయంలో రిఫామ్స్‌కి పోయి, స్ట్రీమ్‌లైన్ చేసుకుంటున్నాం .  ఎప్పుడూ పవర్‌కట్ అనేది లేకుండా, లోఓల్టేజి లేకుండా మంచి క్వాలిటీతో ఇవ్వాలని ఈ చర్యలు తీసుకుంటున్నాం .  పవర్  ప్రాధాన్యత ఇప్పటికైనా తెలిసింది,  కీపిట్ అప్ .

SRI ASADUDDIN OWAISI :  Madam, we have to remember the fact that it is the fate even after reforms.  So,  there is every reason to believe that the situation would further aggravate  in future.

శ్రీ పి . రాములు :-  ఈ రోజు అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపు తగ్గిస్తున్నారు.  దానితో బాటు పేదరికంతో ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ ఆర్థిక సహాయం చేసే విధంగా లేనందున ఈ 11వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులు సమగ్రమైన  అభివృద్ధికి దోహదం చేయని విధంగా ఉన్నాయని మీద్వారా తెలియజేస్తున్నాను.  ఎందుకంటే, ఈ సంవత్సరంలో రూ.951 కోట్లు మన రాష్ట్రానికి వచ్చే వాటా తగ్గడం, అదే విధంగా ఈ 5 సంవత్సరాల కాలంలో రూ.3,685 కోట్లు ఈ రాష్ట్రానికి రెవెన్యూ లోటు తగ్గితే, మన ప్రణాళికలు, రాష్ట్ర బడ్జెటులో చేస్తున్న కేటాయింపులకు దీని ద్వారా నష్టం  కలిగే అవకాశం ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి ఈ సంఘ సిఫార్సులు రాష్ట్రాల అభివృద్ధికి వ్యతిరేకంగా గొడ్డలి పెట్టులా ఉన్నాయని, ఈనాడు ఈ అంశాన్ని శాసన సభలో చర్చకు పెట్టి రాష్ట్రాభివృద్ధి కొరకు కమిషను ద్వారా మరిన్ని నిధులు తెచ్చే ప్రయత్నం చేసిన ముఖ్యమంత్రి గారి కృషి అభినందనీయం .

సా . 6 .30

ఈరోజు ఇద్దరు విద్యార్థులు చదువుతూ వుంటే మొదటి విద్యార్థి కష్టపడి చదివి ఫస్ట్‌క్లాస్‌లో పాసయినప్పుడు, రెండవ విద్యార్థి అసలు చదవకుండా సమయం వృధాచేసి ఫెయిల్ అయినప్పుడు ఉపాధ్యాయుడు నిన్ను కూడా ఫస్ట్‌క్లాస్‌లో పాస్ చేస్తాను నువ్వు బాధపడకు అనేవిధంగా ఈ ఆర్థికసంఘం కేటాయిపులు, సిఫారసులు ఉన్నాయని మనవిచేసున్నాను. ఆర్థిక సంస్కరణలు చేసుకొంటూ, ప్రగతిశీల విధానంలో పోతున్న రాష్ట్రాలను నిరుత్సాహపరుస్తూ పేద రాష్ట్రాలకు సరైన కేటాయింపులు చేస్తే ఎవరికీ అభ్యంతరం వుండదు గానీ, ఈనాడు రాష్ట్రప్రభుత్వం ప్రజలను భాగస్వాములను చేసి ,అభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రపంచ చరిత్రలోనే మన రాష్ట్రానికి సమున్నతమైన స్థానం కల్పించి ప్రగతి పథంలో నడిపిస్తున్నప్పుడు , ఆంధ్రప్రదేశ్ ఫరవాలేదు, తగ్గించినా ఫరవాలేదు అని తక్కువ కేటాయింపులు చేసున్నారు, ఇది సరైన విధానం కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఈనాడు సమస్యలను అధిగ మించాలంటే నాయకత్వ లక్షణాలు, సమస్యలను అర్థం చేసుకొనే సమర్థత , పరిపాలనా దక్షత ఉండాలి . అటువంటి నాయకత్వం ఈ రాష్ట్రానికి ఉంది కాబట్టి సంస్కరణలు చేసి రాష్ట్రాన్ని విద్యాపరంగా, వైద్యపరంగా సామాజికంగా అన్నివిధాల అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల జాబితాలో ఉంచడం జరిగింది తప్ప, ఇతర రాష్ట్రాల మాదిరిగా ఉంటే, ఏ అభి వృద్ధి కార్యక్రమాలు చేయకుండా, ప్రజలను భాగస్వాములను చేయకపోతే ఈ రాష్ట్రం కూడా వెనుకబడి వుండేది. బీహారు, ఉత్తరప్రదేశ్‌లకు మాదిరిగా మనం వెనుకబడి లేము . అన్నివిధాల అభి వృద్ధి చెంది నిధులు సద్వినియోగం చేసుకున్నాము కాబట్టి కేంద్రం నుండి తెచ్చుకొనే నిధులు ఎక్కువ తెచ్చుకోవాలని భావిస్తున్నాము. ఆర్థికసంఘం స్వయం ప్రతిపత్తి కల సంఘం కావచ్చు . అయినా మనకు రావలసిన కేటాయింపులు పూర్తిగా ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రిగారు , వారి శక్తిసామర్థ్యాలతోపాటు రాష్ట్రానికి రావలసిన నిధులుతెస్తారని అనడంలోఏటువంటి సందేహం లేదు. ఢిల్లీలో జరగబోయే సమావేశంలో రాష్ట్రానికి న్యాయం చేస్తారని ముఖ్యమంత్రిగారిని ఈ సందర్భంగా కోరుతూ, చాలా మంది ఉద్యమాలు చేస్తున్నారు . దేని కొరకు ఉద్యమం చేయాలి ? రాష్ట్ర అభి వృద్ధి కొరకు, సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలు చేయాలి తప్ప, అభ్యుదయాన్ని ఆపడం కోసం ఉద్యమాలు చేస్తే అభివృద్ధి కాదని , రాష్ట్రాన్ని అభివృద్ధిపరచే అసలు ఉద్యమకారుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారని సవినయంగా మనవిచేస్తున్నాను. బస్సులు తగులబెట్టి ఉద్యమం అనుకోవచ్చు, కాని అది కాదు . పదిమందికి చదువుచెబితే ఉద్యమకారుడు ,. పదిమందిలో చైతన్యం తెస్తే ఉద్యమకారుడు, రైతులకు సహకరించితే ఉద్యమకారుడు అవుతారు . రాష్ట్రాన్ని ఆవిధంగా పయనింపజేస్తూ, రాష్ట్రానికి వచ్చే నిధులు సక్రమంగా రావాలని కోరుకొంటూ ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రిగారి ప్రయత్నం సఫలం కావాలని కోరుకొంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మరొక సారి బలపరుస్తునాను .

డా . జి . ఉమ ః అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను . 11వ ఆర్థికసంఘంలో మన రాష్ట్రానికి రు . 3645 కోట్లు నష్టం వాటిల్లుతోంది . దీనివలన మన కార్యక్రమాలు చాలావరకు కుంటుపడే అవకాశం ఉంది . కాబట్టి మన ముఖ్యమంత్రిగారు ఈ నష్టాన్ని పూరించేందుకు తగినచర్యలు చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది . కేరళ, తమిళనాడు వంటి 8 రాష్ట్రాలలో కేంద్రం కోత విధించడం జరిగింది . కొన్ని పేదరికాన్ని పెంచిన రాష్ట్రాలయిన బీహార్, ఉత్తరప్రదేశ్, వెస్ట్‌బెంగాల్ వంటి రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించడం జరిగింది . వారి ప్రభుత్వాలు రాజకీయంగా వైరుధ్యాలు పెంచుకొని, అభి వృద్ధి కుంటుపరిచి, ఉన్న వనరులను వినియోగించుకోకుండా అభి వృద్ధి పథంలో చాలా వెనుకంజలో వున్నాయి . రాష్ట్రాల అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని ఆర్థికసంఘం ఆయా రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో సూచనలు ఇచ్చింది 11వ ఆర్థికసంఘం ఛైర్మన్ ఖుస్రోగారు . 10వ ఆర్థిక సంఘంలో కూడా కొన్ని రాష్ట్రాలకు ప్రతికూలంగా నిధులు కేటాయించినప్పటికి అది గుర్తింపుకు రాలేదు . ఇది స్వయం ప్రతిపత్తి కల సంఘం కాబట్టి 11వ కమిషన్‌లో మార్పులు జరిగాయి వెస్ట్‌బెంగాల్ వారి తీరుచూస్తే, ప్రభుత్వనిధులు చాలావరకు దుర్వినియోగం చేసి కంట్రోలర్

అండ్ ఆడిటర్ జనరల్ వారిచే కామెంట్ చేయబడింది . 1994 నుండి 99 వరకు వారి ద్రవ్యలోటు రు 56 కోట్లను అధిగమించింది . ఇందుకు వెస్ట్‌బెంగాల్‌ప్రభుత్వ వైఫల్యమే కారణం . మన రాష్ట్రం ఐటి రంగంలో ఎంతో ముందుకుపోతూ మారుమూలగ్రామాలకు కూడా సమాచారం పంపగలుగుతున్నాము. చివరకు అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్‌ను మన రాష్ట్రం సందర్శింపజేయడంలో కృతకృత్యులం కాగలిగాము . అభి వృద్ధి పథంలో ముందుకు పోతున్న దక్షిణాది రాష్ట్రాలపై ఈ విధమయిన కోత విధించడం క మిషన్‌కు ఎంతవరకు సమంజసం ? ఈ విధమయిన చర్యల వలన ఆ రాష్ట్రాల అభివృద్ధి ఆదిలోనే కుంటుపడుతుంది . అందువలన 11వ ఆర్థికసంఘం సిఫారసులను కేంద్రం తప్పనిసరిగా సవరించవలసి ఉంది . దీనివలన నష్టపోయే ముఖ్యమంత్రులందరూ ఈనెల 21వ తేదీన సమావేశం అవుతున్నారు . కేంద్రంలో బిజెపి అధికారంలో వున్నా మన తెలుగుదేశం పార్టీ నుండి చాలామంది ఎంపిలు ఉన్నారు , వారంతా కూడా ఈ విషయంలో సమాయత్తమై మన రాష్ట్రానికి రావలసిన నిధులు తేవడంలో పూర్తికృషి చేసి, రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడపాలి . మనం నష్టపోయిన మేర నిధుల ద్వారాగా గానీ, లేక గ్రాంట్ల ద్వారా గానీ సాధించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదలు తెలియజేస్తున్నాను .

డా . ఆర్. రవీంద్రనాథ రెడ్డి : అధ్యక్షా, 11 వ ఆర్థిక సంఘం సూచనల మీద తీర్మానం ప్రవేశపెట్టారు . దీనిని సమర్థిస్తూ,-- now we are in a diabolic situation --వొ కవైపు అభి వృద్ధి చెందుతూ రిఫాంస్ చేస్తున్నాము, అభి వృద్ధి చెందుతున్నాము కనుక ఏదయితే రెవిన్యూ తగ్గించారో దానివల్లూ మాకు అన్యాయం చేస్తున్నారు అని ఒకవైపు అంటున్నాము .
సా.6.40
That is one side of the situation. రెండవ సైడ్ చూస్తే, మాకు డెవలప్‌మెంట్ జరగలేదు, అండర్ డెవలప్డ్ ఏరియా, మేము డవలప్ కావలసి వుంది, మేము వెనుకబడి వున్నాము, మాకు నిధులు ఎక్కువ కావలసి వుంది అనేది రెండవ బాధ . తెలంగాణా ప్రాంతంలోనో, లేకపోతే రాయలసీమ ప్రాంతంలోనో, లేకపోతే ఆంధ్ర మెట్ట ప్రాంతంలోనో -- ఈ విధంగా వెనుకబడ్డ ప్రాంతాలకు ఎక్కువ నిధులు కావాలనే డిమాండ్ వుంది. కాబట్టి మనం ఈ రెండు సిట్యువేషన్స్ మధ్యలో వుండిపోయాము.

కాబట్టి 11వ ఫైనాన్స్ కమిషన్‌తో కుస్రోగారు వచ్చినపుడు, 24-6-99న మన స్మార్ట్ గవర్నమెంట్ నుంచి మన ముఖ్యమంత్రిగారు రిప్రజంట్ చేయడం జరిగింది. కమిషన్ ముందు వారు చాలా చక్కగా తన వాదనను వినిపించడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కాని, రిసోర్స్ డవలప్‌మెంట్‌లో కాని రీజినల్ డవలప్‌మెంట్‌లో కాని, అగ్రికల్చర్ డవలప్‌మెంట్‌లో కాని, జన్మభూమి కార్యక్రమాలు కాని ఇలా అన్ని విషయాలను చక్కగా ఎలా డవలప్ చేసామో, ఇంకా ముందు ముందు ఏమి చేయబోతున్నామో బహు చక్కగా రిప్రజంట్ చేయడం జరిగింది. అందువల్ల 11వ ఫైనాన్స్ కమిషన్ నుంచి మనకు రావలసిన వాటా సక్రమంగా వస్తుందని ఆశించాము. కాని కమిషన్ రిపోర్టు చూసిన తరువాత మనకు అసంతృప్తి కలిగింది. ఇక్కడ అందరూ అన్నట్లు 'నార్త్' కు మేలు చేసినట్లో, లేక 'సౌత్'కు మేలు చేసినట్లో లేకపోతే రీజినల్ పార్టీ పరిపాలించే రాష్ట్రాలకు అన్యాయం చేసినట్లో కాకుండా కొన్ని పారామీటర్స్ ప్రకారమో, లేక నార్మ్స్ ఫాలో అయ్యో ఫైనాన్స్ కమిషన్ చేసిన సిఫార్సులు ప్రోగ్రెసివ్ స్టేట్స్‌కు, రిఫార్మింగ్ స్టేట్స్‌కు అశనిపాతంలా పరిణమించాయి. అండర్ డవలప్డ్ , ఫైనాన్షియల్‌గా మిస్-మేనేజ్‌మెంట్ వున్న రాష్ట్రాలకు మాత్రం మేలు జరిగింది.

బీహార్ వంటి 5 రాష్ట్రాలకు 50 శాతం నిధులు రికమండ్ చేస్తే, మిగతా 19 రాష్ట్రాలకు మిగతా 50 శాతం రిసోర్సెస్ వెళుతున్నాయి. 9వ, 10వ ఫైనాన్స్ కమిషన్ రికమండేషన్స్ చూసుకుంటే, 9వ ఫైనాన్స్ కమిషన్‌లో 30.5 శాతం వస్తే, 10వ ఫైనాన్స్ కమిషన్‌కు వచ్చేసరికి అది 22 శాతానికి తగ్గిపోవడం జరిగింది. ఆ విషయాన్ని కూడా ముఖ్యమంత్రిగారు 11వ ఫైనాన్స్ కమిషన్ ముందు చెప్పడం జరిగింది. ప్రస్తుతం మన రాష్ట్రానికి 11వ ఫైనాన్స్ కమిషన్ రికమండేషన్స్ వల్ల

సుమారు రు.3690.00 కోట్ల నష్టం జరుగుతుంది. మనకు రావలసిన వాటా రావడంలేదు. 11వ ఫైనాన్స్ కమిషన్ రికమండ్ చేసిన సెంట్రల్ ట్రాన్స్‌ఫర్స్ మనకు ఆమోదయోగ్యంగా లేవు. రికమండేషన్ చేసేముందు నేషనల్ డవలప్‌మెంట్ కౌన్సిల్‌లో కాని, ఇంకా మిగతా బాడీస్‌లో పెట్టి వుంటే బాగుండేది. కాని పారామీటర్స్ ప్రకారం పాపులేషన్, పోవర్టీ, అండర్ డవలప్డ్, అండర్ ప్రివిలేజ్డ్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవడం వల్ల ఈనాడు మనకు నష్టం వచ్చింది.

ఫైనాన్స్ కమిషన్ అనేది కాన్‌స్టిట్యూషనల్ బాడీ. దీనియొక్క అథారిటీని మనం ప్రశ్నించగలుగుతామా అనేది మొట్టమొదటి ప్రశ్న. This is a Constitutional Body. We cannot question the authority of the recommendation of the Constitutional Body. We cannot challenge in the court. ఒక ట్రిబ్యునల్ అవార్డ్‌కు వుండే పవర్ దీనికి వుంటుంది. మనం యాజిటేషన్స్ చేసి కాని, మరొక విధంగా కాని, కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రెషర్స్ తీసుకువచ్చి మనకు రావలసిన వాటా తీసుకోవడం వీలవుతుందా అనేది ఆలోచించాలి. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను మనం ఒకసారి నియమించిన తరువాత అది చేసిన నిర్ణయాలకు మనం బద్ధులమై వున్నాము. క్వశ్చన్ చేసే అధికారం ప్రభుత్వానికి లేదు. అటువంటప్పుడు కాన్‌స్టిట్యూషనల్‌గా ఏర్పాటైన 11వ ఆర్థిక సంఘం యొక్క రికమండేషన్స్‌ను క్వశ్చన్ చేసే అధికారం మన ప్రభుత్వానికి వుందా? కనుక ఇది ఫస్ట్ పార్ట్. 11వ ఫైనాన్స్ కమిషన్స్ రిపోర్ట్ ఈజ్ ది ఫస్ట్ పార్ట్ ఆఫ్ ది రికమండేషన్. ఇంకా ఎఫెక్టివ్‌గా మనం రిప్రజంట్ చేయలేదు కాబట్టి మనకు సరియైన ఎఫెక్ట్ రాలేదని అనుకుంటున్నాము. సెకండ్ రికమండేషన్ వచ్చే లోపల మన ఆర్గుమెంట్ 11వ ఫైనాన్స్ కమిషన్ ముందు, ప్లానింగ్ కమిషన్ ముందు వినిపించాల్సి వుంది. వారు ఫిక్స్ చేసుకున్న నార్మ్స్, పారామీటర్స్, చేస్తున్న అలొకేషన్స్ మనకు సమ్మతమైనవి కావు, అది సరియైంది కాదు. That will be detrimental to the development of the State అని స్ట్రాంగ్‌గా చెప్పవలసిన అవసరం వుంది . రెండవ విడత రికమండేషన్ చేసే ముందు మన స్టేట్ గవర్నమెంట్ రికమండేషన్ వారి ముందు వినిపించాల్సిన అవసరం వుంది. అందుకని, 11వ ఫైనాన్స్ కమిషన్ is nowhere concerned with the Central Government. స్టేట్స్‌ను సమీకరించి మనం సెంట్రల్ గవర్నమెంటు మీద ఒత్తిడి తీసుకువద్దామనుకుంటే అది పొరపాటు చేసినట్లవుతుంది. ఈనాడు మనం లోకల్ బాడీస్‌కు సరియైన అలొకేషన్స్ ఇవ్వలేకపోతున్నాము. They are demanding since long time. మన చేతిలో డబ్బు వుంది . వాటిని స్ట్రెంగ్దెన్ చేయాలనుకుంటున్నాము. వాటిని స్ట్రెంగ్దెన్ చేస్తేనే డెమాక్రసీ నిలబడుతుందని అంటున్నాము. Still they are crying for the funds. But we are not giving sufficient funds. వారికి మనం 29 అధికారాలు ఇవ్వవలసి వుంది. ఆ అధికారాలను మనం ఇంకా వారికి ట్రాన్స్‌ఫర్ చేయలేకపోతున్నాం 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం వాటికి మనం ఇవ్వాలి. మన పరిధిలో వున్నదానినే మనం ఇవ్వలేకపోతున్నాం.

11వ ఫైనాన్స్ కమిషన్ అనేది ఒక కాన్‌స్టిట్యూషనల్ బాడీ. దానిని అడిగే పద్ధతిలో అడిగి రాబట్టుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. వాటిమీద ప్రెషర్ తీసుకురావలసిన అవసరం వుంది. ప్రెషర్ తీసుకురావాలంటే, not in the form of agitation or something else. మన ఆర్గుమెంట్‌ను వారు వినిపించుకోవాలి. రెండవ విడత వారు కూర్చుంటున్నా రో లేదో చూసి అప్పుడు మన ఆర్గుమెంట్‌ను వారి ముందుకు స్ట్రాంగ్‌గా తీసుకు వెళదాము. డవలపింగ్ స్టేట్స్‌కు, పెర్‌ఫార్మింగ్ స్టే ట్స్‌కు వారు పెట్టుకున్న నార్మ్స్, పారామీటర్స్, గైడ్‌లైన్స్ మార్చుకుని సరియైన న్యాయం చేకూర్చమని అడుగుదాము. ఒకవేళ ఫైనాన్స్ కమిషన్‌లో న్యాయం జరగకపోతే ప్లానింగ్ కమిషన్‌కు వెళ్ల వచ్చు. ప్లానింగ్ కమిషన్‌లో మన ఆర్గుమెంట్ వినిపించి ఒత్తిడి తీసుకురావడానికి అవకాశం వుంది. ఆ విధంగా మనకు రావలసిన నిధులను రాబట్టుకుందామని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు దీనిని చర్చకు పెట్టకుండా అందరు పొలిటికల్ పార్టీ లీడర్స్‌ను తీసుకువెళ్లి మన ఆర్గుమెంట్ వినిపించి వుంటే బాగుండేది. ఈ చర్చ అనవసరమైన చర్చ అని

భావిస్తూ రిజల్యూషన్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపించి అన్యాయాన్ని సరిచేయమని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

సా. 6.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, 11వ ఫైనాన్స్ కమీషన్ మీద ఏదయితే రిపోర్ట్ ఇచ్చారో దాని మీద చాలా మంది సభ్యులు ఎం.ఎల్.ఏలు మాట్లాడారు. అందరూ మనకు న్యాయం జరగాలనే మాట్లాడారు. అందరూ యునానిమస్‌గా రెకమెండ్ చేయాలని చెప్పడం జరిగింది. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, లక్డావాలా రిపోర్ట్ గురించి అన్నారు. ఆనాటి నుండి మనం కన్‌సిస్టెంట్‌గా ఫైట్ చేస్తున్నాము. ఆంధ్ర రాష్ట్రంలో రు.2.00 లకు కిలో బియ్యం ఇచ్చాము. కాబట్టి పర్చేజింగ్ కెపాసిటి పెరిగింది. మామూలుగా కామన్‌మ్యాన్ కొనడానికి అందుబాటులో ఉంది కాబట్టి పర్చేజింగ్ పవర్ పెరిగిందనే ఉద్దేశ్యంతో పావర్టీ తక్కువగా ఉందని ఎస్టిమేట్ చేయడం, ఆ విధంగా ఆ రిపోర్ట్‌ని బేస్ చేసుకొని ఈనాడు రూరల్ డెవలప్‌మెంట్‌లో గ్రాంట్స్‌ని పొందుతున్నాము. అప్పుడు మనకు అన్యాయం జరిగింది. దాని మీద ఎన్నోసార్లు పోరాడాము. ఎన్.డి.సిలో చెప్పాము. దాని మీద సబ్ కమిటి వేస్తామన్నారు. ఇంకా ఫాలోఅప్ చేయవలసిన అవసరం ఉంది. ఇంకొకమాట కూడా అన్నారు. ముందుగానే మనం ప్రయత్నం చేయాలని అన్నారు. వారు ఏ విధంగా రిపోర్ట్ ఇస్తారో మనకు ముందుగా తెలియదు. ఈ రిపోర్ట్‌ని ఇంతకుముందే తెప్పించాను. ఎప్పుడయితే 11వ ఫైనాన్స్ కమీషన్ రిపోర్ట్స్‌లో వేరియేషన్ వచ్చిందో అప్పుడు మనకు ఫండ్స్‌లో రు.3,600 కోట్లు దెబ్బతినే పరిస్థితి వచ్చింది. 10వ ఫైనాన్స్ కమీషన్‌లో కొన్ని నార్మ్స్, గైడ్‌లైన్స్‌తీసుకున్నారు. దానికన్నా ఇంకా ఇంప్రూవ్ చేయడానికి రిఫార్మ్స్‌కి పోతున్నాము. పేదరికాన్ని నిర్మూలించడంకోసం అవసరమయితే అన్ని రాష్ట్రాలలో కొన్ని నిర్ణయాలు తీసుకొని ముందుకు పోవలసిన అవసరం ఉంది. పేదరికాన్ని పెంచడం, అభివృద్ధి కార్యక్రమాలను జరగనివ్వకుండా ముందుకు పోవడం కరెక్ట్ కాదు. ఆ విధంగా దెబ్బతిన్నాము. 10వ ఫైనాన్స్ కమీషన్‌కన్నా ఇంకా ఇంప్రూవ్ అవుతుందని అనుకున్నాము. కాని కాలేదు. ఇంకా వేరే విధంగా గైడ్‌లైన్స్ పెట్టుకోవడంలో నష్టపోయాము. ఈనాడు డైరెక్ట్‌గా వారి దగ్గర మాట్లాడే పరిస్థితి లేదు. 11వ ఫైనాన్స్ కమీషన్‌కి మనం చెప్పవలసిన వాదనలన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున హైదరాబాదులో, ఢిల్లీలో మనం చెప్పాము. అయినా కూడా ఈ నిర్ణయం తీసుకున్నారు. చాలా మంది దీని మీద మాట్లాడారు. ఈ విషయం అసెంబ్లీ సమావేశమైన మొదటిరోజునే బి.ఏ.సి. సమావేశంలో అందరిని అడిగాను.

ఈనాడు రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ, మనం మీటింగ్‌లో పెట్టకుండా పంపవలసింది అని అన్నారు. ప్రజాభిప్రాయాన్ని మనందరం సింగిల్‌వాయిస్‌తో కేంద్రానికిగానీ, అదే విధంగా ఫైనాన్స్ కమీషన్‌కి చెప్పగలిగితే కొంతవరకయినా న్యాయం జరిగే అవకాశం ఉందని ఇక్కడ తీర్మానాన్ని పెట్టాము. ఇంద్రసేనారెడ్డిగారు ఆల్‌పార్టీ డెలిగేషన్‌అని మాట్లాడారు. నాకు తీసుకుపోవడానికి అభ్యంతరం లేదు. ఈనాడు ప్రధాన ప్రతిపక్షం ఇక్కడకువచ్చే పరిస్థితి లేకపోతే ఇక ఢిల్లీకి వస్తారన్నది నాకు నమ్మకం లేదు. ఏది ఏమయినా, రేపు ప్రధాన మంత్రితో కలుస్తాము. వారికి చెబుతాము. అవసరమయితే మళ్లీ ఆలోచిద్దాము. అసదుద్దీన్ ఒవైసీ పావర్టీ గురించి మాట్లాడారు. ఈరోజు భారతదేశంలో ఒకవైపు కొన్ని బ్యాక్‌వర్డ్ స్టేట్స్ ఏవైతే ఉన్నాయో వాటికీ, సదరన్ స్టేట్స్‌కి మధ్యన మనం ఉన్నాము.

ఆంధ్రప్రదేశ్ పర్ క్యాపిటా జి.ఎస్.డి.డిలో 11వ స్థానంలో ఉన్నాము. దేశం మొత్తం చూసినట్లయితే, ఆంధ్రరాష్ట్రంలో మూడు సంవత్సరాలు యావరేజ్‌గా తీసుకున్నట్లయితే అంటే 94-95-96-97లో మనం రు.11,366 లు ఉన్నాము. గోవా రు.25,075, మహారాష్ట్ర రు.19,098, గుజరాత్ రు.16,331, పశ్చిమ బెంగాల్ రు. 10,171, రాజస్థాన్ రు.10,377, పంజాబ్ రు.18,568, తమిళనాడు రు.13,926, కర్ణాటక రు.12,367, కేరళ రు.13,091. మనం 11వ స్థానంలో ఉన్నాము. 5 సంవత్సరాలు మనం కొన్ని ప్రయత్నాలు చేశాము, నిర్ణయాలు తీసుకున్నాము. దానివల్ల పాజిటివ్‌గా రాగలిగాము. 10,11వ

ఫైనాన్స్ కమీషన్ల పాలసీలో మనకు వచ్చే గ్రాంట్స్ బాగా తగ్గాయి. ఈనాడు మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, ఆంధ్ర ---ఈ నాలుగు రాష్ట్రాలకు డబ్బులు బాగా తగ్గాయి. ఈనాడు నార్త్ ఈస్టన్ స్టేట్స్‌కి సంబంధించి స్పెషల్ ప్యాకేజ్ ఉంది. ఈ దక్షిణాన ఉన్న 4 రాష్ట్రాలు, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్ ఈ 8 రాష్ట్రాలు కలిసి బ్యాక్‌వర్డ్ రాష్ట్రాలకు వ్యతిరేకంగా కాకుండా ముందుకు పోవడానికి ఏ విధంగా సహకరించాలోఅని కేంద్రాన్ని, 11వ ఫైనాన్స్ కమీషన్‌ని కోరడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టాము.

సభ్యులు 50 శాతం ట్యాక్సెస్ గురించి మాట్లాడారు. ఎప్పటి నుండో ప్రయత్నం చేస్తున్నాము. ఆ విధంగానే ముందుకు పోతున్నాము. ఈనాడు ఎన్.డి.ఏతో సపోర్ట్ విత్‌డ్రా చేయడమో, ఇంకో మాట చెబుతూ ఈజీ అవుతుందని అన్నారు. అలా ఊరికే ఒక మాట అనవచ్చు. దాని తరువాత పర్యవసానం కూడా ఆలోచించాలి. ఓవైసి ఎప్పుడూ ఏదో ఒక రాజకీయం కావాలని అంటారు. వారు చెప్పింది సొల్యూషన్ కాదు. వారిది యం .ఐ.యం పార్టీ , హైదరాబాదులో ఉంది.మాది తెలుగుదేశం పార్టీ .స్టేట్ పార్టీగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాము. ఒక్కోసారి బి.జె.పి కాంప్రమైజ్ కావచ్చు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కాంప్రమైజ్ అవుతున్నారు. సి.పి.ఐ.యం అయితే పశ్చిమ బెంగాల్‌లోతప్ప, ఆంధ్ర విషయంలో ఎప్పుడూ మాట్లాడరు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం జరిగినా, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అన్యాయం జరిగినా ఎలాంటి రాజీలేని పోరాటం అయినా చేస్తుంది. ఆ విషయంలోసమస్య లేదు. ఎప్పటి నుండో చేస్తున్నది. ఎక్కడా, ఏ మాత్రం కాంప్రమైజ్ ఉండదని తెలియచేస్తున్నాను.

ఇక్కడ ఇప్పుడు ఎంతో మేజర్ ఇష్యూ మీద మనం మాట్లాడుతున్నాము. ఈ కాంగ్రెస్‌వారు ఇక్కడి కి రాకుండా పోవడం ఎంతో బాధాకరమయిన విషయం . అందరూ అంతా చూస్తూనే ఉన్నారు. ఉదయం ఓవైసీ, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్షం బయట ఉన్నప్పుడు ఇటువంటి ఇష్యూ మీద మాట్లాడడం సరయినది కాదు, వారిని పిలిపించండిఅని అన్నారు. ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే ఫైనాన్స్ మినిస్టర్ రెజల్యూషన్‌ని మూవ్ చేస్తూ, సస్పెన్షన్‌ని విత్‌డ్రా చేశారు. ఈ రాష్ట్రంలో, ఈ విధానసభలోదీని కన్నా ముఖ్యమయిన కార్యక్రమం ఏదయినా ఉన్నదాఅని నేను అడుగుతున్నాను. ఎంతో పెద్ద ఎత్తున మనం నష్టపోతున్నాము. దీనిని పట్టించుకోకుండా కేవలం రాజకీయం కోసమే ఈనాడు విద్యుత్ గురించి వారు మాట్లాడుతున్నారు.ఇది ఎంత బాధాకరమయిన విషయమో ప్రతిఒక్కరూ ఆలోచించాలి. ఈనాడు పర్‌క్యాపిటా ఇన్‌కమ్ గురించి చెప్పాను. మనం ప్రణాళికలలో ఎక్కడెక్కడ పర్ క్యాపిటా ఇన్‌కమ్‌ని పెంచగలమో, ఎంప్లాయిమెంట్ జనరేట్ చేయగలమోఅనేవి అన్నీ ఆలోచించినట్లయితే ఇంకా భారీ ఎత్తున చేయగలము.

ఓవైసీగారు మాట్లాడుతూ, డెట్ బాగా పెరుగుతోంది, ఇంట్రస్ట్ రీపేమెంట్ పెరుగుతోందని అన్నారు. పదేపదే చెబుతున్నాను. అప్పులు పెంచితే తిరిగి పే చేయాలి. ఈనాడు ఎక్కడి నుండి డబ్బు తెచ్చినా తిరిగి పే చేస్తేనేతప్ప మరొక పరిస్థితి లేదు. కొన్ని రాష్ట్రాలు ఈనాడు ఈ డెట్ ఊబిలో కూరుకుపోయాయి. ఈనాడు పశ్చిమ బెంగాల్‌లో క్లియర్‌గా తెలుస్తుంది.రు.6,500 కోట్లు ఆ రాష్ట్రానికి అదనంగా వచ్చింది. అంటే రెవెన్యూ డెఫిసిట్ క్రింద రు.3,600 కోట్లు ఆ రాష్ట్రానికి పోయిందని అంటే వారు ఏ పరిస్థితిలో ఉన్నారో చెప్పాలి. కాబట్టి మనం జాగ్రత్తగా ఉండాలి. రాబోయే రోజులలో డెట్ ట్రాప్‌లో పడకుండా ఏ విధంగా మనం ముందుకు పోవాలో ఆలోచించాలి. ఒకవైపు అభివృద్ధిని సాధిస్తూ, అప్పు తగ్గించుకోకపోతే మొత్తం రాష్ట్రం దెబ్బతినే పరిస్థితి వస్తుంది.

రా. 7.00

అందుకని, కొన్ని కొన్ని నిర్ణయాలలో మీరెంత వత్తిడి తెచ్చినా ఈ ప్రభుత్వము అంగీకరించలేకపోతోంది. ఈ విషయాలను ప్రజలు అర్థం చేసుకొంటారు. రాష్ట్ర ప్రజానీకాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లేందుకు తగు ఆలోచనలు చేస్తున్నాము.

పర్క్యాపిటాని పెంచడం కోసం, వారి కాంట్రిబ్యూషన్ ఇవ్వడం కోసం మనము ముందుకు పోతున్నాము. రైల్వే మంత్రితో పోరాటం చేశాము. '' మాస్ ట్రాన్స్‌పోర్టు టు హైదరాబాద్ '' కి బడ్జటులో కేటాయించడమే కాకుండా వారు మనకి ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. ఈ ప్రాజక్టుల విషయంలో నిధుల విషయంలో పోరాడుతున్నామని తెలియజేస్తున్నాను. **'జీరో బేస్‌డ్ బడ్జటు '** విషయమై బుచ్చయ్య చౌదరిగారు వాస్తవాలు చెప్పారు. మూడు నెలల పాటు కష్టపడ్డాము. 12 టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశాము. అన్ని శాఖాధికారులతో ఆర్థిక శాఖ మంత్రి గారు చర్చించారు. అన్ని శాఖలలో జీరో బేస్డ్ బడ్జటునిచ్చి ఎంతెంత ఖర్చు చేస్తున్నారు, ప్రెయారిటీ ఎక్కడెక్కడ ఉందన్న విషయాలను తెలుసుకొన్నారు. నాన్ ప్లాన్‌లో ఎక్కడెక్కడ తగ్గించగలమో అన్న అంశాలపై చాలా ఎక్సర్‌సైజ్ చేశారు. 1999-2000 సంవత్సరానికి 25 శాతం నాన్ ప్లాన్ గ్రోత్ ఉంటే దానిని నేడు 18.5 శాతానికి (2000-2001కి) తగ్గించాము. అంటే 6.5 శాతం నాన్ ప్లాన్‌లో తగ్గించుకోగలిగాము. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్‌లో సాలరీస్, పెన్షన్స్, మెయింటెనెన్స్ గ్రాంట్లు ఉన్నాయి. వీటి విషయంలో తక్కువగా రిస్ట్రిక్ట్ చేసినా, అన్ ప్రొడక్టీవ్ ఎక్స్‌పెండీచర్ ఉంది. ప్లాన్ సైజ్ పెంచుకొన్నాము. ఓవైసీ గారు మాట్లాడుతూ 'ట్రాన్స్‌కో ' కి ఇచ్చిన డబ్బులు ప్లాన్‌లో ఏ విధంగా పెట్టారని అడిగారు. రూ.738 కోట్లు డెట్ గానీ, ఇంట్రస్ట్ గానీ పవర్ సెక్టార్‌కి ఇచ్చింది. నాన్ ప్లాన్‌లో పెట్టాము. రాష్ట్ర మొత్తానికి సంబంధించిన హౌసింగ్ ప్రోగ్రాం ప్లాన్ లో ఉంది. ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రోగ్రాం కూడా ప్లాన్‌లో ఉంది. 1626 కోట్ల రూపాయలు క్యాష్ సబ్సిడీ ట్రాన్స్‌కోకి ఇచ్చాము. దీనిని ప్లాన్‌లోకి తీసుకు వచ్చాము. ఆ విధంగా డబ్బులంతా ప్లాన్ క్రింద చూపించడం జరిగింది. ప్లాన్ సైజ్ 8,828 కోట్ల రూపాయలు పెట్టుకొని రూ.1626 కోట్ల రూపాయలు ఇచ్చి బ్యాలెన్స్ ప్లాన్ రూ.6,602 కోట్లయితే 1999-2000 సంవత్సరంలో రూ. 5480 కోట్లు ఉండేది. పోయిన సంవత్సరానికీ ఈ సంవత్సరానికీ ప్లాన్ సైజ్ ఇంక్రీజ్ అయ్యింది. ఈ రోజు పవర్‌ని తీసివేసిన తరు వాత కుడా 20.47 పర్సెంట్ ఇంక్రీజ్ చేశాము. గత సంవత్సరపు ఇంక్రీజ్ చూస్తే 17.1 శాతం ఉంది. ఇంత ఇంక్రీజ్ చేసినప్పటికీ చాలా సమస్యలు ఉన్నాయి. ప్లాన్ సైజ్ పెంచినా, బారోయింగ్స్ కూడా విపరీతంగా తెస్తున్నాము. ఎట్టి పరిస్థితుల్లోనైనా డెట్ కంట్రోల్ చేయాలి. లేకపోతే మనం కూడా అప్పుల ఊబిలోకి కూరుకుపోయే పరిస్థితి వస్తుంది. ప్రతి ఒక్క రూపాయిని సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశ్యముతో ఈ కార్యక్రమాలను చేపట్టే ఎక్సర్‌సైజ్ చేశామని తెలియజేస్తున్నాను. **విజన్ 2020** రాష్ట్రములో పెట్టుకొని, రాబోయే రోజుల్లో గ్రోత్ ప్యారామీటర్లు ఎట్లా ఉండాలీ, ఎకనమిక్ ఇండికేటర్లు ఎట్లా ఉండాలి, హెల్త్ డె వలప్‌మెంట్ ఇండికేటర్ తదితరాలన్నింటినీ టార్గెట్‌గా పెట్టుకొన్నాము. మనం రిఫామ్స్ మధ్యలో ఉన్నాము. సమర్థతని పెంచి పేదరిక నిర్మూలనను ఏవిధంగా చేయాలన్నది ఆలోచిస్తాము.

పేదరికంతో ఉన్న జిల్లాలు రాష్ట్రములో చాలా ఉన్నాయి. వాటిని కూడా సమతుల్యముతో ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఆంధ్రాలోనూ, తెలంగాణాలోనూ కుడా బ్యాక్‌వర్డ్‌నెస్ ఉందని తెలియజేస్తున్నాను. మనం ప్రియారిటీని పెట్టుకొని, బ్యాలెన్స్ చేసుకొంటూ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా ఏవిధంగా చేయాలన్న నిర్ణయంతో ప్రణాళికలు రూపొందించుకొంటున్నాము. ఆయా వెనుకబడిన ప్రాంతాలలో కాలేజీల ఏర్పాటు, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, రోడ్స్, ట్రాన్స్‌పోర్టు, ఇరిగేషన్ తదితరాలకు ప్రాధాన్యత ఇచ్చాము. ఆ విధంగా వర్కవుట్ చేస్తున్నాము. శాఖావారీగా టార్గెట్స్ పెట్టుకొని ముందుకు పోతున్నాము. జిల్లాల వారీగా, మండలాల వారీగా నిర్దిష్టమైన టార్గెట్ పెట్టుకొని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని చేయాలని ముందుకు పోతున్నాము. ఈ సందర్భములో రాత్రింబవళ్లు అవస్థలు పడి ఎఫీషియన్సీ పెంచుకొని ప్రతి ఒక్కరూపాయినీ సద్వినియోగం చేయాలని అనుకొంటున్నాము. ఇంతలో ఈ **11వ ఆర్థిక సంఘం** వల్ల ప్రాబ్లం వచ్చిందని తెలియజేస్తున్నాను. ఇది ఎవరూ ఊహించని పరిణామం. దీని వల్ల రాష్ట్రానికి పెద్ద ఎత్తున నష్టం వస్తోంది. మొత్తంగా మనం రాష్ట్ర పరిస్థితిని చూస్తే , పోయిన సంవత్సరం పి.ఆర్.సి వల్ల 1800 కోట్ల రూపాయలు ఎస్టాబ్లిష్‌మెంట్‌కి ఇచ్చాము. అలాగే డి.ఏ. కి గాను 250 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి వస్తోంది. కానీ ఆదాయం ఆ విధంగా పెరగడం లేదు. రాష్ట్రానికి కమర్షియల్ ట్యాక్స్, సేల్స్ ట్యాక్స్, ఎక్సైజ్, మైనింగ్, ట్రాన్స్‌పోర్ట్, రిజిస్ట్రేషన్ తదితర నాలుగైదు శాఖల ద్వారానే ముఖ్యమైన ఆదాయం వస్తోంది. ఎస్టాబ్లిష్‌మెంట్ కాస్ట్ , రెవిన్యూ ఎక్స్‌పెండీచర్ ఏవిధంగా అయితే పెరుగుతోందో దానికి సమానముగా రాబడి పెరగడం లేదు. భారతదేశంలో ఏరాష్ట్రం వసూలు చేయని విధంగా మన రాష్ట్రం ట్యాక్స్‌ని ఎఫీషియంట్‌గా

వసూలు చేస్తోంది. అయినప్పటికీ ఎక్స్‌పెండిచర్ విపరీతంగా పెరిగింది. పి.ఆర్.సి. మరియు డి.ఏ., కేంద్రప్రభుత్వం ఇచ్చింది కాబట్టే ఇక్కడ మనము ఇస్తున్నాము. ఇవ్వాలి. ఇటువంటి పరిస్థితులలో మన రాష్ట్రములో ఒకప్రక్క అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకుండా ఎన్నో ఇబ్బందులతో ముందుకు పోతున్న పరిస్థితులలో ఈ సంవత్సరం రూ. 950 కోట్లు రెవిన్యూ లోటు పెట్టాము. దీంట్లో మళ్లీ 736 కోట్ల రూపాయలు అదనంగా కలిస్తే ఏ విధంగా ప్లాన్ చేయగల్గుతామో మీరే ఆలోచించాల్సి ఉంది. కొన్ని నెలలు కష్టపడి **'జీరో బేస్డ్ బడ్జటు'** పెట్టాము. వెంటనే 736 కోట్ల రూపాయలు తక్కువ వచ్చింది. ఆ లోటుని ఎట్లా భర్తీ చేసుకోవాలో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. 11వ ఆర్థిక సంఘం కాన్స్టిట్యూషనల్ బాడీ అని అందరికీ తెలుసు. వారు ఇంకో రిపోర్ట్ గట్టిగా పోరాడితే ఇస్తారని అన్నారు. ఇంకో రిపోర్టు ఇచ్చే ప్రయత్నం చేసినా వారు మనని పిలిచి మాట్లాడరు. వారు ఏ రిపోర్టు ఇవ్వబోతున్నారో మనకు తెలియదు. కానీ ఏదో రిపోర్టు ఇవ్వబోతున్నారని రూమర్స్ మాత్రం ఉన్నాయి. ఫైనల్ రిపోర్ట్ ఇస్తారని, ఏవైతే రాష్ట్రాలు నష్టపోయాయో వాటిని ఆదుకోవాలిని చెప్పడం కోసం మనం వెళుతున్నామని చెపుతున్నాను. లోకల్ బాడీస్‌కి ఇంకా అధికారాలు ఇవ్వాలి అన్నారు. 74,75 కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ ప్రకారం ఆ సబ్జక్టులన్నీ చేస్తున్నాము. ఇంకా స్ట్రెంథెన్ చేయాలని అనుకొంటున్నాము. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా లోకల్ బాడీస్‌కి పవర్స్ ఇవ్వడమే కాకుండా స్టేక్ హోల్డర్స్ ఇన్‌వాల్వ్‌మెంట్ తీసుకువచ్చి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మనం క్రియేట్ చేశాము. ప్రజాస్వామ్యములో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే తప్ప, ఎప్పటికప్పుడు డీసెంట్రలైజేషన్ ఉంటే తప్ప, అకౌంటబిలిటీ ఉంటే తప్ప ఇవన్నీ సాధ్యం కావని తెలియజేస్తున్నాను. వీటిని సాధించే ఉద్దేశ్యముతోనే మనం ముందుకు పోతున్నాము. ఈ యాంగిల్‌లో మనం వచ్చినప్పుడు రాష్ట్రములో వచ్చిన ఇబ్బందులను మనం అర్థం చేసుకోవాలి. చాలా వరకు మాట్లాడిన వారు ప్లానింగ్ కమీషన్‌ని అప్రోచ్ కావాలని అంటున్నారు. దానికీ లిమిటెడ్ వనరులు ఉంటాయి. ఫైనాన్స్ కమీషన్ విషయాలలో ప్లానింగ్ కమీషన్ ఇంటర్‌ఫియర్ కాదు. ఇవి రెండు ప్యార్లల్ గా పనిచేస్తాయి. ఫైనాన్స్ కమీషన్ ఇచ్చిన రికమండేషన్స్‌ని యింప్లిమెంట్ చేస్తూనే ప్లానింగ్ కమీషన్ కూడా, ఇయర్లీ ప్లాన్ అలకేషన్ కానీ, ఎక్కడైనా మ్యాచింగ్ గ్రాంట్స్‌కానీ వనరులన్నీ ఒక ఫార్ముల్యా పెట్టుకొని ఇస్తున్నారని తెలియజేస్తున్నాను. ఆ విధంగా వారిని కలుస్తున్నాము. ఇన్ని సంవత్సరాలుగా కేంద్రములో కానీ, రాష్ట్రములో కానీ, ప్రతిఒక్కరూ ప్రోగ్రెసీవ్‌గా మందుకు వెళ్లాలని , దానికి విఘాతం కలిగే పరిస్థితి నేడు వచ్చింది కాబట్టే ఇవన్నీ మనం టేకప్ చేశామని తెలియజేస్తున్నాను.

రా. 7.10

అదే విధంగా ఇందులో చాలా వరకు నేషనల్ డిబేట్ జరగాలి. ప్రజలలో ఒక చర్చ జరగాలి. ఒక కన్సెన్స్ రావాలి. రాబోయే రోజులలో, ప్రజాప్రభుత్వాలు ఏ రాష్ట్రాలలో వున్నాయో, రాజకీయ పార్టీలు వున్నాయో, యివన్నీ పెర్ఫార్మ్ చేసి, పేదరికం నిర్మూలన చేయకుండా దానిని పెంచి పోషించే పరిస్థితి వుంటే , ఆ రాష్ట్రాల ప్రజలు దెబ్బ తింటారని తెలియజేసుకుంటున్నాను. అందువల్ల ఈ విషయాలన్నీ , ఈ క్యాలిక్యులేషన్స్ పెట్టడం, అలాగే కేంద్రంతో డిస్కస్ చేసి, వారు కూడా ఆలోచించే విధంగా, కార్యక్రమాలను చేసి, రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి ఆగిపోకుండా చూడాలని వారిని రిక్వెస్టు చేస్తున్నామని , ఆవిధంగా ప్రపోజ్ చేయడం జరిగిందని తెలియ జేసుకుంటున్నాను. అదే విధంగా మీరంతా యిచ్చిన సజెషన్స్‌ను దృష్టిలో పెట్టుకుని ఏ విధంగానైనా కేంద్రం వద్ద, ఫైనాన్స్ కమిషను వద్ద ఒత్తిడి తెచ్చి మన రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూసి, మనం ముందుకు పోవాలని తెలియజేసుకుంటున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి:- ఇప్పుడు స్టేట్ ఏర్పాటు చేసుకున్న రెగ్యులేటరీ కమిషన్ మీద వారు పెంచిన ధరల గూర్చి మనం అడిగే అవకాశం లేదు. వారు ప్రతి సంవత్సరం జనవరిలో రెవ్యూ చేస్తున్నారు. దానిని బట్టి ధరలు పెంచడం, తగ్గించడం జరుగుతుంది. అదే విధంగా అది కాన్సిస్టిట్యూషనల్ బాడీ. కనుక మనం 11 వ ఫైనాన్స్ కమిషనును ప్రశ్నించగలమా? అలా ప్రశ్నించేప్పుడు మనం ఆందోళన, ఆరాటం, పోరాటం కన్నా, ప్లానింగ్ కమిషను ద్వారా దాని మీద ఒత్తిడి తేవడం, ఆర్గ్యుమెంట్

చేయడం ఒక పద్ధతి. అలాగే ప్రధానమంత్రి ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి ఒక మాట చెప్పించవచ్చు. దానివల్ల లాభం వుంటుందని అనుకోవడం లేదు.

రెండో ప్రశ్న -- ఒవైసీగారు అన్నట్లు మీరు ప్రభుత్వం నుంచి విత్‌డ్రా అవుతారా? కేంద్ర ప్రభుత్వంతో జాయిన్ అవుతారా? ఆ సమస్య ఎప్పుడూ వుంటుంది. మీరు కేంద్ర ప్రభుత్వంలో జాయిన్ అయితే ఇటువంటి డిస్క్రిపెన్సీస్ భవిష్యత్తులో రాకుండా సాల్వ్ చేయడానికి అవకాశం వుంటుంది కదా?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, even if the Chief Minister joins, it makes no difference. When marriage is done, they have to go ahead.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- రవీంద్రనాథరెడ్డిగారు చెప్పినట్లు 11వ ఫైనాన్స్ కమిషన్ స్టాట్యుటరీ బాడీ. ఇంకో రిపోర్టు యిస్తారు అంటున్నారు. దానిపై ఒత్తిడి తేవలసిన అవసరం వుంది. రెగ్యులేటరీ కమిషన్ యిచ్చినపుడు కూడా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా డబ్బులు యిచ్చాము. రూ. 281 కోట్లు రెగ్యులేటరీ కమిషను యిచ్చిన దానికన్నా టారిఫ్ యిచ్చి ఆదుకున్నాము. అలాగే రాబోయే రోజులలో ప్రతి సంవత్సరం రిప్రజెంట్ చేస్తాము. కాబట్టి, ఫైనాన్స్ కమిషన్ యిచ్చే రిపోర్టు చూడమని , కేంద్ర ప్రభుత్వానికి టాక్సులు రావాలంటే ,కొన్ని రాష్ట్రాలు బాగా పనిచేయాల్సి ఉంటుందని తెలియజేస్తున్నాను. కొన్ని స్టేట్స్ బాగా పని చేయడం వల్ల వేరే స్టేట్స్‌కు ఉపయోగం వస్తుంది. ఈ విధంగా స్టేట్స్ దెబ్బ తింటే మొత్తం పరిస్థితులు కుంటుపడే ప్రమాదం వుంటుంది. కాబట్టి దీనివల్ల కేంద్ర ప్రభుత్వాన్ని కోరేది, ఫండ్స్ యిచ్చి, ఏవిధంగా చేయాలో ఎక్సర్‌సైజ్ చేసి, ఆవిధంగా నష్టపోయిన రాష్ట్రాలను ఆదుకోవాలని కోరుతున్నాను. అది డిస్కస్ చేస్తామని తెలియజేస్తున్నాను. క్యాబినెట్‌లో చేరితేనే సమస్య పరిష్కారం అయితే ఎప్పుడో చేరేవాళ్లము. కానీ సమస్య ఇంకా జటిలం ఔతుందని తెలియజేసుకుంటున్నాను. కాబట్టి మీరందరూ ఇన్‌ఫ్లుయన్స్ ఉపయోగించి, ఈ రాష్ట్రానికి ఎక్కువ డబ్బులు తెప్పించండి. అది చాలా ముఖ్యం . అది వస్తే క్యాబినెట్‌లో చేరినట్లవుతుంది. మేము అధికారం కోసం ఎప్పుడూ ఆరాట పడలేదు. రాష్ట్రం కోసమే పోరాటం చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు ఎప్పుడూ కూడా అధికారం కావాలని టి . డి . పి . ఆశించలేదు. ఏ గవర్నమెంటులోనూ టిడిపి ఆసక్తి చూపలేదు. ప్రజలు మామీద నమ్మకం వుంచారు. కాబట్టే పార్లమెంటులో మొత్తం 42 సీట్లు వుంటే 36 సీట్లు గెలిపించారు. మరి అలాంటప్పుడు మన రాష్ట్రానికి మనం న్యాయం చేయాలి, అవసరం అయితే ఢిల్లీకి పోయి, అక్కడ వుండే నాయకులను ఒప్పించి, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను.

ఒవైసీగారు ఎప్పుడూ స్టాండర్డ్ డైలాగ్ చెపుతారు. మీరు సపోర్టు విత్‌డ్రా చేసుకుంటారా, లేకపోతే గెలిచిపోయారు కదా అని ఊరుకుంటారా అని అంటారు. ఒవైసీగారూ, మీరు మీ ఆత్మసాక్షిగా ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడటంలోనూ, మైనారిటీల హక్కులను కాపాడటంలోనూ ప్రత్యేకమైన స్థానం కల్పించింది మేమే. ఈ విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి. కాంగ్రెసు పార్టీకి అన్ని సంవత్సరాలు మీరు ఓట్లు వేసినా, వారు ఎప్పుడూ మీకు ఏ పనులూ చేయలేదు. కానీ ఈరోజు మేము మైనారిటీలకు అన్ని పనులూ చేసి పెడుతూ, ఫండ్స్ ఎలాట్ చేస్తూ, అన్ని విధాలా ఆదుకుంటున్నాము. ఈ విషయాన్ని మీరు మరచి పోరాదు. ఊరికే మాట్లాడటం కాదు. మీరు ఏదో రాజకీయంగా ఆలోచిస్తున్నారు తప్ప వేరే విధంగా కాదు. కనుకనే మైనారిటీ వాళ్లంతా మాకే ఓట్లు వేయడం సంభవించింది. వాళ్లకు మా మీద నమ్మకం వుంది. కాబట్టి మాకు ఓట్లు వేశారు. మీరంతా మాతో సహకరించండి . ఆదుకుంటామని తెలియజేస్తున్నాను. ఈ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టును గూర్చి ఇక్కడ పెట్టిన తీర్మానాన్ని మీ అందరూ బలపరచవలసిందిగా కోరుతూ దీనిని మీ ముందు పెడుతున్నాను. I request all the Members to support this resolution:

MADAM SPEAKER:. The question is

"That the House unanimousy expresses serious concern on the adverse impact of the recommendations of the Eleventh Finance Commission on the finances of the State. The House feels that the recommendations discourage progressive states, rewards non-performance and encourages perpetuation of poverty and backwardness. The recommendations penalise the States that have take up economic reforms and made sincere efforts for improving fiscal performance. it is felt that such system would be counter productive for achievement of progress and development.

The House unanimously resolves to request Government of India to withhold further action on the recommendations of Eleventh Finance Commission and initiate detailed deliberations on all aspects of the recommendations of Eleventh Finance Commission in a suitable forum in the interest of National Development"

(Pause)

The resolution was adopted.

MADAM SPEAKER :The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 21st August, 2000.

(Then the House adjourned at 7.24 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 21st August, 2000.)

---------